సమావేశము - VI
వాల్యూము - IV
నెం. 5

వెల : రూ. 41-00
21 డిసెంబర్, 2016
బుధవారం,
(శక సం. 1938,
అగ్రహాయణ - 30)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | ప్రభుత్వ బిల్లు :<br>తెలంగాణ చట్టాల (రద్దుచేయు) బిల్లు, 2016(ప్రతిపాదించబడినది) | ... | 16 |
| 3. | సభా కార్యక్రమము :<br>వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 16 |
| 4. | జీరో అవర్ | ... | 17 |
| 5. | లఘు చర్చ :<br>"వ్యవసాయ ఆధునికీకరణ, రుణ మాఫీ మరియు పెట్టుబడి రాయితీ చెల్లింపు" గురించి | ... | 23 |
| 6. | ప్రభుత్వ బిల్లులు :<br>1. కరీంనగర్ (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.15/2016)<br>2. నిజామాబాద్ (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.16/2016)<br>3. రామగుండం (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.17/2016)<br>4. సిద్ధిపేట (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.18/2016)<br>5. తెలంగాణ పురపాలక శాసనాలు మరియు పట్టణాభివృద్ధి సంస్థల శాసనాల (సవరణ) బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.20/2016)<br>6. తెలంగాణ జీతాలు, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (రెండవ సవరణ) బిల్లు,2016 (ఎల్.ఎ.బిల్లు నెం.13/2016)<br>7. శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.21/2016)<br>8. తెలంగాణ జిల్లాల (ఏర్పాటు) (సవరణ) బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.14/2016) (ఆమోదించబడినది) | ... | 60 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (ఆరవ సమావేశము - ఐదవ రోజు)

## బుధవారం, డిసెంబరు 21, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్.

### ఆంధ్ర మహిళా సభ

ప్రశ్న నెం. 41 (1980)

సర్వశ్రీ వి.శ్రీనివాస్ గౌడ్, (మహబూబ్‌నగర్) – గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) ఆంధ్ర మహిళా సభ హైదరాబాదులో ఏర్పాటై, గత 50 సంవత్సరాల నుండి పని చేస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) ఆంధ్ర మహిళా సభ క్రింద వైద్య, విద్యా సంస్థలు పని చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా, అయితే ఆ వివరాలు ఏమిటి?

(ఇ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం తరువాత ఆంధ్ర మహిళా సభ, అది నిర్వహిస్తున్న సంస్థలకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలేమిటి?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా.లక్ష్మారెడ్డి):- (అ) అవునండీ.

ఆంధ్ర మహిళా సభను 1962వ సంవత్సరంలో స్వచ్ఛంద సంస్థగా ఏర్పాటు చేయడమయింది.

(ఆ) మూడు మల్టీపర్పస్ హెల్త్‌వర్కర్ (స్త్రీలు) శిక్షణా సంస్థలు అంటే 1) ఆంధ్ర మహిళా సభ, హైదరాబాదు (2)ఆంధ్ర మహిళా సభ, సంగారెడ్డి (3) ఆంధ్ర మహిళా సభ, మహబూబ్‌నగర్‌లు, ఆంధ్ర మహిళా సభ యాజమాన్యం క్రింద పని చేస్తున్నాయి.

(ఇ) ఆంధ్ర మహిళా సభ మరియు దాని సంస్థలు, స్వచ్ఛంద సంస్థ ద్వారా నడుస్తున్నందున, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం నిబంధనలు ఈ సంస్థకు వర్తించవు.

శ్రీ వి. శ్రీనివాస గౌడ్: అధ్యక్షా, ఆంధ్ర మహిళా సభను దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ గారు 1965లో స్థాపించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కొన్నివేల మంది ఎ.ఎన్.ఎమ్‌లకు ట్రైనింగ్ అందించి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నంత వరకు గ్రాంట్స్‌ను అందించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అదే గ్రాంట్‌నే ఇచ్చారు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ నుంచి వివరాలను సేకరించాము. మూడు సంవత్సరాలు ఒకే రకమైన గ్రాంట్ ఇచ్చారు. ఆ మాట వాస్తవమా, కాదా అనే విషయాన్ని మంత్రి గారు తెలపాలని కోరుకుంటున్నాను. 2014లో రూ.2కోట్ల,57లక్షలు, 2015లో రూ.85లక్షలు, 2016లో రూ.85లక్షలు మూడు విడతలుగా వచ్చాయి. ఇండియా మొత్తం సేమ్ గ్రాంట్‌తో ఈ సంస్థలు నడుస్తున్నాయి. కేవలం తెలంగాణలో మాత్రమే గ్రాంట్ రాలేదని, సురేష్ చంద ప్రిన్సిపల్ సెక్రటరీ గారు, మంత్రి గారిని తప్పుదోవ పట్టించి గ్రాంట్ రాలేదని, సంస్థను నడిపేందుకు వీలు కాదని ప్రభుత్వానికి, ఈ సంస్థలకు సర్క్యూలర్ పంపడం జరిగింది. దీని మూలంగా సంస్థలో పనిచేస్తున్న వారికి రెండున్నర సంవత్సరాలుగా వేతనాలు మరియు అంతకు మునుపు ఆరు నెలల వేతనాలు కూడా రావడం లేదు. ప్రభుత్వం తరపు నుంచి 50శాతం, సంస్థ తరుపు నుంచి 50శాతం, అందించే విధంగా చూస్తామని తెలిపినప్పటికీ, ఆ ఫైలును కూడా తప్పుదోవ పటించారు. ఆ ఫైలు పెండింగ్‌లో ఉంది. వేలమంది వితంతువులకు, మహిళలకు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి శిక్షణను ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించే సంస్థను గ్రాంట్ పేరుతో ఆ అధికారి తప్పుదోవ పట్టించిన కారణాలు ఏమిటో తెలపాల్సి ఉంది. ఆంధ్ర మహిళా సభ పేరును మార్చమని అడిగాము. తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్ర ప్రదేశ్ అనే పేరు మాకు అవసరం లేదు. ఆంధ్ర మహిళా సభ పేరును తెలంగాణ మహిళా సభగా లేదా

దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ అనే పేరు పెట్టమని అడిగాము, ఈ పేరుతో సంస్థను మార్చారు. మహబూబ్ నగర్, హైదరాబాద్, సంగారెడ్డి, మహవీర్ ఆసుపత్రిలో ఇవేకాకుండా ఇతర జిల్లాల్లో కూడా గ్రాంట్‌తో నడువబడుతున్న సంస్థ పూర్తిగా రెండున్నర సంవత్సరాలుగా మూతపడింది. కనుక ఎప్పటిలోగా వీరికి వేతనాలు అందిస్తారు? సంస్థ మరల ఎప్పుడు తెరవబడుతుంది? నిధులు వచ్చినా కూడా నిధులు రాలేదని తప్పుదోవ పట్టించిన అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకుంటారు? సెక్రటేరియట్‌లో కొంత మంది ఆంధ్ర అధికారులు, క్రింది స్థాయి నుంచి ఐఏఎస్ స్థాయిలో ఉన్న అధికారులు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంలో విచ్చలవిడిగా వారి జులుం చలాయించిన వాళ్లున్నారు. నేడు కూడా ఇటువంటి తెలంగాణ కార్యక్రమాల వివరాలను లీకు చేయడం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ఉప్పు అందిస్తూ మా ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే విధంగా చేస్తున్న అధికారులున్నారు. వారిపై చర్యలు చేపట్టాలని, వారిని ఇటువంటి కీలకమైన బాధ్యతల నుంచి తప్పించి వేరే బాధ్యతలను అప్పచెప్పాలని కోరుతున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, ఆంధ్ర మహిళా సభకు సంబంధించి ఎనిమిది ఎయిడెడ్ స్కూల్స్‌కి గతంలో కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం జరుగుతూ ఉండేవి. మార్చి 2015 వరకు రావడం, ఆ తరువాత సెంట్రల్ గవర్నమెంట్ అందిస్తున్న గ్రాంట్స్ ఆగిపోయాయి. సంస్థ వారితో మాట్లాడాము. సంస్థను నడుపమని తెలిపాము. ప్రభుత్వ పరంగా ఫీ రీఇంబర్స్‌మెంట్ ద్వారా సహాయం చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. కాని వారు ఈ విషయమై ముందుకు రాలేదు. ప్రభుత్వం 50శాతం, సంస్థ 50శాతం ఇస్తామన్నా కూడా వారు ఈ విషయానికి స్పందించకపోవడం జరిగింది. సెంట్రల్ గవర్నమెంట్ నుంచి నిధులు రావడం లేదు. బి.ఎస్.సి నర్సింగ్ కోర్సు వచ్చిన తరువాత ఈ కోర్సుకు కొంత ప్రాధాన్యత తగ్గినందున ఎ.ఎన్.ఎమ్ విద్యార్థులు ఉన్న స్కూళ్లల్లో విద్యార్థులు సరిగా లేరు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం కొంత సహాయం అందిస్తున్నది తెలుస్తోంది. ఎక్కడా కూడా మిగిలిన రాష్ట్రాల్లో ఇంప్రూవ్‌మెంట్ గ్రాంట్స్ వచ్చాయి, తప్ప మెయిన్‌టెనెన్స్‌కి గ్రాంట్స్ రాలేదు.

శ్రీ వి. శ్రీనివాస గౌడ్: అధ్యక్షా, వందశాతం గ్రాంట్స్ వచ్చిన పేపర్స్‌ను మీకు అందజేస్తాను. మీరు పరిశీలించాలి. ఇండియా మొత్తం ఎఎన్ఎమ్‌ల సంస్థ నడుపబడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఎఎన్ఎమ్‌లు, ఆశా వర్కర్లు పనిచేస్తారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్నంత వరకు ఫుల్ స్ట్రెంత్‌తో, ర్యాంకుల పరంగా మొదటి, రెండవ స్థానాలు ఈ సంస్థకే వచ్చాయి. 28 రాష్ట్రాల్లో ఈ సంస్థ నడుస్తున్నది. ఆనాటి ప్రభుత్వం 99సంవత్సరాలు ఈ సంస్థకు లీజుకి ఇవ్వడం జరిగింది. ఈ సంస్థలో భాగంగా ఆసుపత్రులు, కాలేజీలు, రిసెర్చ్ ఇన్‌స్టిట్యూషన్స్ నడుస్తున్నాయి. 8 ప్రాంతాల్లో సమర్థవంతంగా నడుస్తున్నాయి. వీటిని మూతవేయలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఇచ్చిన లీజు భూముల్లో వ్యాపార సంస్థలు పెట్టుకున్నారు. వాటిని ఖాళీ చేయించి, లేదా వచ్చిన ఆదాయం సంస్థకు ఇచ్చినట్లైతే, తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది నిరుపేదలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉంటుంది.

**10.10 ఉ.** ఇందులో మహిళలకు ఫీజు లేదు. హాస్టల్ వసతి కూడ కలదు. ఇంత సమర్థవంతంగా ఉన్న ఈ మహిళా మండలిని కొనసాగించాలి. రెండున్నర సంవత్సరాలుగా వారు జీతాలు లేక బాధపడుతున్నారు. ఆ జీతాలను వెంటనే చెల్లించాలి. గ్రాంట్లను వాడుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ (ఉప్పల్): గౌరవమంత్రిగారు పదవి బాధ్యతలు స్వీకరించిన మూడవ రోజున నేను వారిని కలవడం జరిగింది. నాతోపాటు ఆంధ్ర మహిళ సభకు సంబంధించిన బృందాన్ని ముఖ్యమంత్రిగారి దగ్గరకు తీసుకొని వెళ్లాను. ప్రక్క రాష్ట్రంలోని వారు నిధులు అదనంగా కేంద్రం నుంచి పొందుతున్నారు. మన రాష్ట్రంలో ఒక అధికారి తప్పుడు నివేదిక ఆధారంగా ఆ మహిళసభకు అన్యాయం జరిగిన మాట వాస్తవం. ప్రిన్సిపల్ సెక్రటరీ, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ వారిని కలిశాము. వీళ్లంతా గిరిజన మహిళలు, వెనుకబడిన ప్రాంతాలలో ఈ మహిళ సభను నెలకొల్పి నడుపుతున్నారు, వీళ్లంతా తెలంగాణ బిడ్డలే. ఆంధ్రమహిళసభ అని పేరు మాత్రం ఉన్నది. ఇక్కడ శిక్షణ పొందుతున్నవారందరూ తెలంగాణ బిడ్డలే, ఒక అంశాన్ని లేవనెత్తడం ద్వార నిధులు ఆగిపోయాయని చెప్పితే గౌరవ మంత్రిగారు మూడవసారి నన్ను పిలచి ఇంకో ఫామ్‌లో రండి, దీన్ని ఫీజు రియంబర్స్‌మెంట్ క్రిందకు తీసుకొని వస్తామని చెప్పారు. దానికి ఆ నియమ నిబంధనలు వర్తించవు. ఇవి కేంద్రం యొక్క గ్రాంట్లు, రాష్ట్రం యొక్క సహకారంతో నడుస్తున్నటువంటి ఎన్‌జివో సంస్థ ఈ రోజు నల్గొండ, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, హైదరాబాద్, అదిలాబాద్, నిజామాబాద్‌లో చేస్తున్నటువంటి సంస్థ అని నేను మళ్లీ చెబితే నేను కొంత అధ్యయనం చేసిన తర్వాత ఈ సమస్యకు పరిష్కారం తీసుకు వస్తానని స్వయంగా మంత్రిగారే చెప్పారు. ఇప్పుడు కొన్ని వందలాదిమంది యువతులకు ఉపాధి కల్పిస్తుంది. ప్రభుత్వ పరంగా కొన్ని తాండాలకు రీచ్ కాలేకపోతున్నాము. కొన్ని డయేరియా, మలేరియా, అంటువ్యాధులు ప్రబలుతున్నటువంటి అదిలాబాద్ ప్రాంతాలల్లో ప్రభుత్వం రీచ్ కాలేకపోతున్నది. కానీ, ఆంధ్రమహిళ

సభ రీచ్ కాబోతుంది. రీచ్ అయి చేయగలుగుతుంది. ఆంధ్రమహిళా సభ అన్న పేరు ఉండడం వలన వాళ్లకు అన్యాయం జరుగుతుందని భావించి వాళ్లు మథర్ ఎన్‌జివోగా పేరు పెట్టుకొని సిస్టర్ ఎన్‌జివోగా తెలంగాణప్రాంతంలోనే పని చేస్తున్నామని అన్ని రకాల ఆధారపత్రాలతో పంపించినా, ప్రభుత్వంలో ఉన్న ఒక అధికారి ఫార్వర్డ్ చేయకపోవడం వలన వచ్చినటువంటి గ్రాంట్లను ప్రక్క రాష్ట్రానికి పరిమితం చేస్తూ తెలంగాణ రాష్ట్రానికి ఉపయోగించుకోకుండా చేయడం వలన ఈ రోజు వాళ్లకు అన్యాయం జరిగింది. మీ ద్వారా మంత్రిగారు సవరించాలి. అధికారులను నిలదీయలేను. ఖచ్చితంగా వారిని ఆదుకుంటే మనం చాలా మందికి న్యాయం చేసిన వాళ్లమవుతామని చెబుతున్నాను.

శ్రీ సి.లక్ష్మారెడ్డి: సభ్యులు గ్రాంట్లు వచ్చాయని చెబుతున్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కొరకు గ్రాంట్లు రావడం జరిగింది. ట్రైనింగ్ కొరకు కాదు. రాష్ట్రంలో కేవలం ఆంధ్రమహిళ సభలకే కాదు మిగతా 5సంస్థలకు గతంలో గ్రాంట్లు రావలసి ఉండేది. ప్రభుత్వ సెక్టారులో 5 ఎఎన్ఎమ్ స్కూళ్లు ఉండేవి. వీటిలోనే అడ్మిషన్లు రావడం లేదు. అయినా మీరు అడుగుతున్నారు కాబట్టి వాళ్లకు ఏమైన సహాయం చేయడానికి అవకాశం ఉంటే మీతోపాటు అధికారులను పిలిపించి కూర్చోపెట్టి మాట్లాడి నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ వి. శ్రీనివాస్‌గౌడ్: గ్రాంట్లకు సంబంధించి 1965 నుంచి ఒకే హెడ్ క్రింద డబ్బులు రావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌కు కూడ అదే హెడ్ నుంచి డబ్బులు రావడం జరిగింది. మిగతా 25 రాష్ట్రాల్లో కూడా ఇదే హెడ్ నుంచే డబ్బులు ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాగానే ఇవన్నీ ఎందుకు గుర్తు వచ్చాయని చెప్పవలసి ఉంది. ఒక ఆంధ్రా అధికారి సురక్షణ్ అనే అధికారి మంత్రిగారిని తప్పు దోవ పట్టించాడు. మంత్రిగారు పరిశీలిస్తే వందశాతం అనుకున్న విధంగా నడుపుతారని నాకు నమ్మకం ఉంది. ప్రభుత్వానికి ఒక రూపాయి ఖర్చు లేకుండా వేల మందికి ట్రైనింగ్ ఇచ్చి వేల మంది జీవితాలను ఆరోగ్యాలను కాపాడేటువంటి ఎఎన్ఎమ్ ట్రైనింగ్‌ను కంటిన్యూ చేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ సి.లక్ష్మారెడ్డి: సభ్యులు చెప్పిన విషయం వాస్తవము అయితే అధికారులతో మాట్లాడి తప్పకుండా వాటిని పరిశీలిస్తాము.

## కంట్రిబ్యూటరీ పింఛను పథకం

ప్రశ్న నెం. 42 (1868)

శ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి (కల్వకుర్తి), డా జి. చిన్నా రెడ్డి (వనపర్తి), సర్వశ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్ (అలంపూర్), తమ్మన్నగారి రాంమోహన్ రెడ్డి (పరిగి)– గౌరవనీయులైన ఆర్థిక & ప్రణాళిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలోని అనేకమంది ప్రభుత్వోద్యోగులు కాంట్రిబ్యూటరీ పింఛను పథకాన్ని వ్యతిరేకిస్తూ, పాత పింఛను పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, పాత పింఛను పథకాన్ని ఆమోదింపచేయడానికి ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదనలు ఉన్నాయా?

(ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

ఆర్థిక & ప్రణాళికశాఖ మంత్రి గారు శాఖ మంత్రి (శ్రీ ఈటెల రాజేందర్):– (అ) పాత పింఛను పథకాన్ని పునరుద్ధరించాలని కొంతమంది ఉద్యోగులు అభ్యర్థించారు.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సి. వంశీచంద్ రెడ్డి: అధ్యక్షా, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ విధానం ప్రకారం ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం ఉన్నప్పుడు 2004, సెప్టెంబర్1నుంచి చేరినటువంటి ఉద్యోగస్తులందరికి ఈ పెన్షన్ స్కీమ్ వర్తిస్తుంది. ఈ స్కీమ్ వలన మన రాష్ట్రంలో దాదాపు 32 శాఖలలో పని చేసే లక్షా ఇరవైవేల మంది ఉద్యోగస్తులకు పెన్షన్ మాత్రం మిగిలిస్తుంది. ఇందులో మన రాష్ట్రప్రభుత్వ పాత్ర లేకపోయిన కొత్త విధానం వల్ల ఉద్యోగస్తులకు గతంలో ఉన్న డైరెక్ట్ పెన్షన్ స్కీమ్‌లో ఉన్న రిటైర్‌మెంట్ గ్రాట్యుటీ కానీ, పెన్షన్ కానీ, ఎవరైన ఉద్యోగస్తులు చనిపోయినప్పుడు వారికి వచ్చే డెత్‌గ్రాట్యుటీ కానీ, వారి కుటుంబానికి వచ్చే ఫ్యామిలి పెన్షన్‌కానీ ఈ నూతన విధానంలో వచ్చే అవకాశం లేదు. ప్రతి నెల ఉద్యోగస్తులకు సంబంధించిన బేసిక్, డి.ఎ పదిశాతం పెన్షన్ ఫండ్‌కు కాంట్రిబ్యూట్ చేయవలసి ఉంటుంది. ప్రభుత్వం మరో 10శాతం కాంట్రిబ్యూట్‌చేసి రిటైరయ్యే సమయానికి జమ అయిన దాంట్లో 60 శాతం వన్‌టైమ్ ఇన్‌సెంటీవ్‌గా ఇవ్వడం జరుగుతుంది. మిగిలిన 40శాతం షేర్ మార్కెట్లో పెట్టుబడిగా పెట్టి షేర్ మార్కెట్ ఆధారిత పెన్షన్ పద్ధతి ద్వారా మనకు వస్తుంది. ఈ లక్షా ఇరవైవేల మంది ఉద్యోగస్తులు ఎవరైతే ఈ సిపిఎస్ స్కీమ్‌లో ఉన్నారో వాళ్లందరూ కూడా మాకు ఈ సిపిఎస్ విధానం వద్దు. పాత పెన్షన్ పద్ధతినే మాకు వర్తించే విధంగా చేయాలని అనేక సందర్భాల్లో విజ్ఞప్తి చేస్తున్నారు.

నాకు తెలిసి గౌరవ ఆర్థిక మంత్రి గారిని చాలా మంది ఉద్యోగ సంఘాలు విన్నవించుకొని ఉంటారు. గౌరవ మంత్రిగారు ఏ అంశమైనా సరే, రాజకీయంగా కాదు, మానవీయ కోణంలో ఆలోచిస్తారు. వారి జిల్లాకు సంబంధించిన ఒక విషయాన్ని చెబుతాను. కరీంనగర్ జిల్లా ఇల్లందుకుంట రేపాక గ్రామంలో మంత్రి

గారి గ్రామానికి దగ్గరలో ఉంటుంది. మీసాల భూమయ్య అనే తెలుగు టీచర్ 2007లో ఉద్యోగంలో చేరితే 2016లో 8 సంవత్సరాల తర్వాత ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఆ వ్యక్తి ఈ కొత్త విధానం ద్వార పెన్షన్ లెక్క కడితే కేవలం నెలకు రూ.650 మాత్రమే పెన్షన్ వస్తుంది. అతనికి ఒక భార్య మూడు సంవత్సరాల బాబు, ఆరు నెలల పాప ఉన్నది. నెలకు రూ650 వస్తే అది చిన్నపిల్లలకు పాల డబ్బాలకు కూడ సరిపోనటువంటి పరిస్థితి ఉంది. మన రాష్ట్రంలో ఇలా 133 మంది మరణించడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో జి.వో నెం.653,654,655 ద్వారా ఈ నూతన విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. రాష్ట్ర పునర్ విభజన బిల్లు ప్రకారం గతంలో ఏమైన నిర్ణయాలు తీసుకుంటే వాటిని సమీక్షించుకునే అవకాశం మన రాష్ట్రానికి ఉంది కాబట్టి దయచేసి వాటిని పునఃపరిశీలించాల్సింగా కోరుతున్నాను. ఈ ఉద్యోగులందరూ తెలంగాణ ఉద్యమంలో చాలా కీలకపాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రం తీసుకొని రావడానికి సహకరించిన వాళ్లు. వాళ్లందరికి అండగా నిలబడివారి కుటుంబాలకు భరోస కలిగించే బాధ్యత మనం తీసుకోవాలి.

**10.20 ఉ.** ఈ మూడు జి.ఓ.లను రద్దు చేసి పాత విధానానికి వెళ్లడానికి కృషిచేయాలి. 2009వ సంవత్సరం మే 5 నాడు ఒక మెమోరాండం ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ గ్రాట్యుటీ ఇచ్చే ఏర్పాటును కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. దాన్ని ఆసరాగా తీసుకొని మన రాష్ట్రంలో సి.పి.ఎస్. స్కీమ్ క్రింద ఉన్న లక్షా 25 వేల మంది ఉద్యోగస్తులందరికీ కూడా 10వ పి.ఆర్.సి. ప్రకారం రూ.12 లక్షల గ్రాట్యుటీ వస్తుందో ఆ గ్రాట్యుటీని కూడా ఈ సి.పి.ఎస్. స్కీమ్ వారికి వర్తింప చేసే విధంగా మంత్రి గారు చొరవ తీసుకోవాలి. అలాగే దీనికి సంబంధించి అన్ని విషయాలు పరిగణనలోకి తీసుకొని అన్ని విషయాలు చర్చించి సి.పి.ఎస్. విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానమే అమలయ్యే విధంగా ఒక హైపవర్ కమిటీని ఏర్పాటు చేసి రాష్ట్రంలో 32 శాతం ఉన్న లక్షా 20వేల మంది ఎవరైతే కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి జీతాలు తీసుకుంటున్నారో వారందరికీ భరోసా కలిగించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

డా. జి. చిన్నా రెడ్డి: గౌరవ ఆర్థిక శాఖ మంత్రి గారికి నా విజ్ఞప్తి. ఇది వారికి తెలియని విషయం కాదు. ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ తరువాత ప్రభుత్వం చెల్లించే జీవన భృతిని పెన్షన్ అంటాము. ఆ పెన్షన్ రెండు రకాలు, 1.1.2004 వరకు డిఫైన్డ్ బెనిఫిట్ పెన్షన్ స్కీమ్ ఒకటి. 1.1.2004 తరువాత డిఫైన్డ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రెండవ రకము. ఈ రెండిట్లో చాలా వ్యత్యాసాలున్నాయి. దాదాపుగా 124 దేశాల్లో ప్రభుత్వ ఉద్యోగస్తులకు పెన్షన్ స్కీమ్ అమలవుతుంటే దాంట్లో 46 దేశాల్లో ఈ కొత్త పద్ధతి డిఫైన్డ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అమలవుతోంది. మిగిలిన 82 దేశాల్లో పాత పద్ధతిలోనే పెన్షన్ చెల్లించడం జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా లక్షా 20 వేల మంది ఉద్యోగస్తులకు సంబంధించిన విషయం. 13 సంవత్సరాల నుంచి అపాయింట్‌మెంట్ అయిన వారికి వారు రిటైర్ అయిన తరువాత మేము ఎలా బ్రతకాలి మేము చనిపోయిన తరువాత మా భార్య పిల్లలు ఎలా బ్రతకాలనే ఆందోళన చాలా ఉపయుక్తంగా ఉందన్న మాట కూడా మీకు మనవి చేస్తున్నాను. పాత కొత్త స్కీమ్‌లను చూస్తే ఈ కొత్త స్కీమ్ ద్వారా ఉద్యోగి జీతంలో పది శాతం ప్రతి నెలా కట్ చేస్తారు. ప్రభుత్వం ఇంకొక పది శాతాన్ని కలిపి ఈ ఇరవై శాతాన్ని స్టాక్ మార్కెట్లో డిపాజిట్ చేస్తున్నారు. ఇది చాలా దారుణము. స్టాక్ మార్కెట్ ధర ఎప్పుడూ స్థిరంగా ఉండదు, ఒకనాడు పెరుగుతుంది, ఒకనాడు తగ్గుతుంది. జూదం లాగా ఉంటుంది. ఉద్యోగి చనిపోయినప్పుడు ఆ డిపాజిట్ చేసిన మొత్తంలో ఒక 60 శాతం అతనికి ఇవ్వగా మిగిలిన 40 శాతాన్ని వారి దగ్గర ఉంచుకొని దానిపైన వచ్చే వడ్డీనే వారి కుటుంబానికి ఇవ్వడం జరుగుతోంది.

పాత స్కీమ్‌లో జి.పి.ఎఫ్ ఖాతాలో మెచ్యూరిటీ సొమ్ముకు ఇన్‌కం ట్యాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదు. కొత్త పెన్షన్ స్కీమ్‌లో రిటైర్‌మెంట్ తరువాత వచ్చిన 60 శాతం మీద కూడా పన్ను, వేయడం జరుగుతోంది. మిగిలిన 40 శాతం ఆన్యువల్ మెచ్యూరిటీ పైన కూడా ఇన్‌కం ట్యాక్స్ ఉంటుంది. పాత స్కీమ్‌లో రిటైర్‌మెంట్ గ్రాట్యుటీ, డెత్ గ్రాట్యుటీ, సర్వీస్ గ్రాట్యుటీ ఉంటాయి. కొత్త స్కీమ్‌లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే డెత్ కమ్ సర్వీస్ గ్రాట్యుటీ ఉంటుంది, కానీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ అవకాశం ఇవ్వలేదు.

మిస్టర్ స్పీకర్: చిన్నారెడ్డి గారు వారు చెప్పింది కాకుండా కొత్తగా ఏమన్నా ఉంటే చెప్పండి.

డా. జి. చిన్నా రెడ్డి: ఇంత వ్యత్యాసం ఉన్న కొత్త స్కీమ్‌ను మన దేశంలో ఢిల్లీలో గాని, వెస్ట్ బెంగాల్‌లో గాని, త్రిపుర గాని పాటించడం లేదు. మనమెందుకు పాటించాలి. తమిళనాడు మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలు కూడా వారి ఉద్యోగుల అభ్యర్థన మేరకు వారు కూడా ఈరోజు ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అవకాశముంటే మన తెలంగాణ శాసన సభ ఒక రెజల్యూషన్ తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి పంపమని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ రెజల్యూషన్‌కు మా కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా సహకరిస్తుందని నేను మనవి చేస్తున్నాను. ఉదాహరణకు నా పక్కనున్న పొదెరు మండలంలో సింగరాయపల్లి గ్రామంలో కిరణ్ మనోహర్ అనే వ్యక్తి చనిపోయాడు, కానీ ఈనాటికి

కూడా ఎలాంటి కంపెన్సేషన్ వారికి ఇవ్వడం జరుగలేదు. అదేవిధంగా శ్రీరంగాపురం అని నా నియోజక వర్గంలోని గ్రామంలో హాస్టల్‌లోని వ్యక్తి చనిపోతే ఆ కుటుంబానికి కేవలం రూ.70 వేలు మాత్రమే చెల్లించడం జరిగింది. ఈ స్కీమ్‌లో 70 సంవత్సరాల వరకే మనకు మెడికల్ ఎయిడ్ అని వ్రాసుకున్నారు. పాత స్కీమ్‌లో మాత్రం ఉద్యోగి చనిపోయే వరకు ఆ కుటుంబానికి మెడికల్ ఎయిడ్ ఇచ్చే అవకాశం ఉంది. పాత స్కీమ్‌కు కొత్త స్కీమ్‌కు మధ్య ఇన్ని వ్యత్యాసాలున్నందున, తమరి ద్వారా గౌరవ మంత్రి వర్యులను, పెద్దలను కోరుతున్నాను పాత స్కీమ్‌కే ఈ ఉద్యోగులందరినీ కూడా కన్సిడర్ చేయాలని సవినయంగా నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ.ఎస్.సంపత్ కుమార్: గౌరవ ఆర్థిక మంత్రి గారు సమాజంలో ఉన్న అనేక ఆర్థిక అసమానతలను ఛేదించుకొని ఈరోజు శాసనసభ వరకు వచ్చారు మేము కూడా అలాంటి పరిస్థితుల నుంచే వచ్చాము. ప్రభుత్వ ఉద్యోగమనేది ఆ ఒక్క కుటుంబానికే కాకుండా వారి అన్నదమ్ముల కుటుంబాలకు రాబోయే తరాలకు కూడా ఒక భరోసాగా ఉంటుంది. సి.పి.ఎస్. స్కీమ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ 13 సంవత్సరాల్లో అపాయింట్ అయిన వారి వయసును చూస్తే దాదాపు 20, 22 నుంచి మొదలు పెడితే 35, 40 లోపే ఉంటుంది. తెలంగాణ అనే ప్రత్యేక రాష్ట్రం రావడానికి ఈ వయసు ఉద్యోగులంతా కూడా ఉద్యమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు, సకల జనుల సమ్మెలో పాల్గొన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, మనం ఈరోజు ఈ శాసనసభలో కూర్చొన్నాము. ఉద్యోగస్తులకు లాభం చేకూరే విధంగా ఏ మాత్రం చేయగలిగే అవకాశం ఉన్నా చేయాల్సిన అవసరం కనీస ధర్మం ఈ శాసనసభ మీద మనందరి మీద ఉంది. ఆనాడు కేంద్ర ప్రభుత్వం బలవంతంగా రాష్ట్ర ప్రభుత్వాలపై ఒక ప్రభుత్వ ఉద్యోగికున్న హక్కును లెఫ్టినెంట్ రైట్‌ను అణగ దొక్కి వారి డబ్బులు తీసుకొని వివిధ రకాలుగా వారికి తోచినట్టుగా ఉపయోగించుకొనే ప్రయత్నం చేసింది. దాన్ని వ్యతిరేకించి ఉద్యమ పక్షంలో నిలబడ్డ మూడు శాసనసభలు కేంద్ర ప్రభుత్వ కీలక నిర్ణయాన్ని కాదని స్వతంత్రంగా ఉద్యోగస్తులకు పాత పెన్షనే ఇవ్వడం జరుగుతోంది. అదేవిధంగా ఈ రాష్ట్రప్రభుత్వం కూడా పాత విధానాన్నే ప్రవేశ పెట్టి 1 లక్షా 20 వేల మంది ఎదురు చూస్తున్న ఈ సమస్యకు పరిష్కారం చూపించాల్సిందిగా కోరుతున్నాను. షేర్ మార్కెట్లో పెట్టడమనేది ఎంత దుర్మార్గమైన ఆలోచన. దాదాపు 30,40 సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగిగా పని చేసిన ఉద్యోగికి అతని కష్టానికి ఫలితంగా వచ్చిన డబ్బును కొద్దిగా ఇచ్చి మిగతా 40 శాతాన్ని షేర్ మార్కెట్లో పెట్టి జూదంగా వాడుకొని ఆరోజు షేర్ వాల్యూ ఎంత ఉంటే అంతే ఇస్తాము, నీ కర్మ షేర్ మార్కెట్ మీద ఉందంటే ఎలా అధ్యక్షా.

శ్రీ ఈటల రాజేందర్: గౌరవ సభ్యులు చాలా సమాచారాన్ని మనకు చెప్పారు. దేశంలో 1.1.2004వ సంవత్సరంలో ఈ కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని నిర్ణయం తీసుకోబడింది.

**10.30 ఉ.**

అధ్యక్షా, జీఓఎంఎస్ నెం. 655, తేది. 22.09.2004న జారీ చేయబడింది. ఆ జీఓను మనం అడాప్ట్ చేసుకున్నాము. 1.9.2004 న రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఉద్యోగుల డబ్బును షేర్ మార్కెట్‌లో పెడుతున్నారని అన్నారు, అది కరెక్ట్ కాదు. ఉద్యోగులు కాంట్రిబ్యూట్ చేసిన అమౌంట్‌ను పెన్షన్ ఫండ్ రెగ్యులేటర్ డెవలప్‌మెంట్ అథారిటీ అనే సంస్థలో జమ చేయబడుతుంది. ఆ సంస్థ అధికారులు, ఆ డబ్బుతో ఎక్కడ పెట్టుబడి పెడతారో, ఏమి చేస్తారో తెలియదు. ఈ డబ్బును షేర్ మార్కెట్‌లో పెడతారేమో, షేర్ మార్కెట్ మునిగిపోతే ఏమవుతుందో అని బయట ఆందోళన ఉంది. ఇది ప్రభుత్వం, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కాదు. ప్రభుత్వానికి జిమ్మేదారితనం ఉంటుంది. ఉద్యోగులు జమ చేసిన డబ్బును అమౌంట్‌ను రిటైర్డ్ అయిన సందర్భంలో ఇస్తారు. భయం అవసరం లేదు. ఈ రాష్ట్రంలో 2.64 లక్షల మందికి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేస్తున్నాము. రాష్ట్రంలో రూ. 10,800 కోట్లు ప్రతి సంవత్సరం పెన్షన్ రూపంలో ఇస్తున్నాము. కొత్త పెన్షన్ విధానంలోకి లక్షా పది వేల మంది ఉద్యోగులు వస్తారు. ఎంప్లాయి చనిపోయినప్పుడు వారసత్వంగా వచ్చే ఉద్యోగాలు వారి కుటుంబసభ్యులకు ఇస్తారు. ఒక కంపేరిటీవ్ స్టేట్‌మెంట్ చూపిస్తాను. పాత పెన్షన్ విధానంలో రిటైర్డ్ అయిన ఉద్యోగికి రూ.31,000 పెన్షన్ వస్తుంది. రూ. 12 లక్షలు గ్రాట్యుటీ, రూ.10 లక్షలు లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ వస్తుంది. కొత్త సిస్టమ్‌లో కూడా లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ సిస్టమ్ ఉంది. అదే విధంగా కమ్యుటేషన్ రూ. 20 లక్షలు వస్తుంది. గ్రూప్ ఇన్సూరెన్స్ క్రింద లక్ష రూపాయలు వస్తాయి. మొత్తం కలిపి రూ. 43 లక్షలు అన్నమాట. అదే కొత్త పెన్షన్ విధానం ప్రకారం ఒక హెడ్ మాస్టర్ రిటైర్డ్ అయితే వారికి రూ. 78 లక్షలు వస్తాయి. ఉద్యోగి అరవై శాతం జమ చేసుకుంటే, నలభై శాతం గవర్నమెంట్ పెట్టుకొని పెన్షన్ రూపంలో ఇస్తారు. వారికి ప్రతి నెలా రూ. 53 వేలు పెన్షన్ వస్తుంది. అంతేకాకుండా భర్త చనిపోయిన తరువాత భార్యకి రూ. 53 లక్షలు ఇవ్వడం జరుగుతుంది. పాత పెన్షన్ విధానంలో గ్యారెంటీ ఉంది, పాత పెన్షన్ విధానంలో వేరే బెనిఫిట్స్ ఉన్నాయంటున్నారు. అది కొంతవరకూ వాస్తవమే కాని రిటైర్డ్ అయిన తరువాత వచ్చే బెనిఫిట్స్‌లో కొత్త పెన్షన్ విధానంలోనే ఎక్కువ డబ్బు వస్తుందని మీ ద్వారా సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.జి. చిన్నా రెడ్డి: అధ్యక్షా, ఢిల్లీ, వెస్ట్ బెంగాల్, త్రిపుర రాష్ట్రాల మాదిరిగా ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తే

బాగుంటుందని మేము చెప్పాము. అందుకు రిజల్యూషన్ పాస్ చేయడానికిమేము సిద్ధంగా ఉన్నాము అని చెప్పాము. కేంద్రప్రభుత్వం ఇస్తున్న డెత్ కమ్ డిసెబులిటీ గ్రాట్యూయిటీని మన రాష్ట్రంలోని ఉద్యోగులకు కూడా అమలు చేయమని కోరుతున్నాము. కొత్త పెన్షన్ స్కీమ్ ప్రకారం ఉద్యోగి రిటైర్డ్ అయితే రూ. 78 లక్షలు, నలభై శాతం ప్రభుత్వం వద్ద డిపాజిట్ చేసిన అమౌంట్‌ను రూ. 53 లక్షలు ఇస్తామని చెబుతున్నారు. మరి ఎందుకు ఉద్యోగస్తులు పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయమని కోరుతున్నారు? వాళ్ల అనుమానాన్ని నివృత్తి చేయమని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, చిన్నారెడ్డి గారికి అనుమానం ఉంటే, మా ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ శాఖకు వెళ్లి అధికారుల నుండి లెక్కలు తీసుకోవచ్చు. మన రాష్ట్రంలోని ఎంప్లాయిస్ చైతన్యవంతులు అని వారే చెప్పారు. మొదటి నుండి తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర మరువలేనిది. ఎంప్లాయిస్ పట్ల తెలంగాణ ప్రభుత్వానికి ప్రేమ ఉంది. ఎంప్లాయిస్‌కి ఏదైనా చెయ్యాలనే తపన ప్రభుత్వానికి ఉంది. రాజకీయాలు మాట్లాడవద్దు. ఆనాడు మీరు కూడా ఎంఎల్‌ఏగా ఉన్నారు, నేను కూడా ఎంఎల్‌ఏగా ఉన్నారు. మీ ప్రభుత్వం ఆనాడు అధికారంలో ఉంది. అప్పుడు జీఓ నెం. 654,655 లు ఎందుకు తీసుకొచ్చారు. సదరు జీఓలను ఎందుకు అమలు చేశారు? పది సంవత్సరాల నుండి మీరు అమలు చేసి, అధికారంలో నుండి వెళ్లిపోగానే ఈ డిమాండ్ చెయ్యడం మంచిది కాదు. ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి డిమాండ్ చేస్తున్నారు, బాగానే ఉంది. మా కోసం (ఉద్యోగులు) డిమాండ్ చేస్తున్నారు, కాబట్టి మా కోసమే వాళ్లు ఉన్నారు అనే భావన ఉద్యోగులలో మాత్రం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే, తెలంగాణ ఉద్యోగులు గౌరవప్రదంగా ఉండాలని 43 శాతం ఫిట్‌మెంట్‌ను ఇచ్చి అన్ని రాష్ట్రాలలో కంటే ఎక్కువ జీతాలను పెంచిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని మనవిచేస్తున్నాను. వారు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కాలాన్ని లీవ్ క్రింద కన్వర్ట్ చేసి జీతం ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిది. మహిళా ఉద్యోగులకు కేవలం మెటర్నిటీ లీవ్ కాకుండా, పిల్లలను పెంచుకోడానికి మూడు నెలల వరకూ లీవ్‌ను మంజూరు చేయడం జరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్రం తరపున అనేక సౌకర్యాలు కల్పించడం జరిగింది.

## ప్రధాన మంత్రి క్రిషి సించాయి యోజన

ప్రశ్న నెం. 43 (2038)

సర్వశ్రీ ఆళ్లవెంకటేశ్వర్ రెడ్డి (దేవరకద్ర), ఆరూరి రమేష్, రాథోడ్ బాపూరావు (బోథ్)– గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలో ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన (పిఎంకెఎస్‌వై) క్రింద చేర్చిన సాగునీటి ప్రాజెక్టుల సంఖ్య ఎంత?

(ఆ) ప్రాజెక్టు వివరాలు ఏమిటి, రాష్ట్రం నాబార్డు నుండి పొందే నిధుల పరిమాణం ఎంత,

(ఇ) ఈ ప్రాజెక్టు ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

సాగునీటి శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్ రావు):- (అ) పీఎంకెఎస్‌వై – ఎఐబిపిలో కొనసాగుతున్న 11 సాగునీటి ప్రాజెక్టులను చేర్చడమయింది.

(ఆ), (ఇ) ప్రాజెక్టు వారీ వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

అనుబంధం

ప్రశ్న నెం.2038 (టిఎస్) కి సమాధానం

| క్రమ సంఖ్య | ప్రాజెక్టు పేరు | మిగిలిన ప్రాజెక్టు వ్యయం రూ. కోట్లలో | కేంద్ర సహాయం రూ. కోట్లలో | 2016-17 వరకు ఇప్పటివరకు విడుదల చేసిన మొ. రూ. కోట్లలో | రాష్ట్ర వాటా నాబార్డు రుణం రూ. కోట్లలో | పూర్తి చేయుటకు ప్రతిపాదించిన తేదీలు |
|---|---|---|---|---|---|---|
| 1. | ఇందిరమ్మ వరద నీటి కాలువ | 1476.427 | 0.000 | 0 | 1476.427 | డిసెంబరు, 2019 |
| 2. | జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం | 4923.098 | 966.639 | 470 | 3956.46 | డిసెంబరు, 2017 |
| 3. | రాజీవ్ భీమా ఎత్తిపోతల పథకం | 651.086 | 161.970 | 54 | 489.116 | డిసెంబరు, 2017 |
| 4. | ఎస్ఆర్ఎస్‌పి-II | 161.792 | 48.365 | 10.398 | 113.42 | డిసెంబరు, 2017 |
| 5. | నీల్వాయి వద్ద పెద్దవాగు | 100.680 | 0.000 | 0.607 | 100.68 | మార్చి, 2018 |
| 6. | రాలివాగు | 13.830 | 0.000 | 0 | 13.830 | మార్చి, 2018 |
| 7. | మత్తడివాగు | 10.825 | 5.347 | 2.67 | 5.478 | మార్చి, 2017 |
| 8. | శ్రీ కొమరం భీం | 116.467 | 0.000 | 0 | 116.467 | మార్చి, 2018 |
| 9. | పాలెంవాగు | 36.310 | 0.000 | 0 | 36.310 | మార్చి, 2018 |
| 10. | జగన్నాథపురం వద్ద పెద్దవాగు | 153.293 | 3.892 | 0 | 149.40 | మార్చి, 2018 |
| 11. | గొల్లవాగు | 25.850 | 10.415 | 0 | 15.435 | మార్చి, 2018 |
| | మొత్తం | 7669.658 | 1196.627 | 537.675 | 6473.03 | |

శ్రీ ఏ. వెంకటేశ్వర్ రెడ్డి : అధ్యక్షా, దశాబ్దాల క్రితం చేపట్టిన ప్రాజెక్టులు గత ప్రభుత్వాలు కావాలని పెండింగ్‌లో పెట్టాయి.వాటికి ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి, హరీష్‌రావు గార్ల చొరవ తీసుకున్నారు. ప్రధాన మంత్రి కృషి సింఛాయి యోజన క్రింద భారతదేశంలో 99 ప్రాజెక్టులు టేకప్ చేస్తే తెలంగాణలో 11 ప్రాజెక్టులు టేకప్ చేశామని చెబుతున్నారు. ప్రాజెక్టుల వారీగా మనకు ఎంత ఆయకట్టు వస్తుంది. మూడు సంవత్సరాలలో వాటికి కంప్లీట్ చేస్తామని ప్రతిపాదనలున్నాయి కాబట్టి ఇయర్ వైజ్‌గా ఏ ప్రాజెక్టులను కంప్లీట్ చేస్తున్నారు? సదరు ప్రాజెక్టులు కంప్లీట్ అయితే ఎంత ఆయకట్టుకు నీరు వస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఇస్తామన్న షేర్ ప్రకారం కేటాయించిన నిధులు మన రాష్ట్రానికి వచ్చాయా? ముందు ప్రభుత్వాలు లాగ మాటలు చెప్పి తప్పించుకుంటున్నారా అనేది క్లారిటీగా చెప్పాలి. రూ. 700 కోట్లు నాబార్డ్ నుండి వచ్చిన రుణాలు ప్రాజెక్టుల వారీగా వచ్చాయా? చిట్టచివరి ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో 11 ప్రాజెక్టులు తీసుకున్నారు, అవి కాకుండా ఇంకా కొత్త ప్రాజెక్టులు తీసుకునే అవకాశం ఉందా? ఆ విషయమై పరిశీలన చేస్తున్నారా? మహబూబ్‌నగర్‌లోని కోయిల్‌సాగర్ ప్రాజెక్టును కూడా టేకప్ చెయ్యాలి. గత ప్రభుత్వంలో సదరు ప్రాజెక్టుకు సంబంధించి డిజైన్ చెయ్యలేదు. పేరుకు మాత్రమే యాభై వేల ఎకరాలకు ఆయకట్టు ఇస్తామని చెప్పారు. నా అంచనా ప్రకారం రూ. 200 కోట్లు ఇప్పుడు పెట్టినవి కాకుండా, ఖర్చుపెడితే తప్ప చివరి ఆయకట్టు వరకూ నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఉంది.

**10.40 ఉ.** లెఫ్ట్ కెనాల్ గానీ రైట్ కెనాల్ గానీ కోయిల్‌సాగర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ వల్ల గానీ కొత్తగా 20 నుంచి 30వేల ఎకరాల ఆయకట్టు పెరిగే అవకాశమున్నది. కాబట్టి దానికే ఇప్పటివరకు ఖర్చు పెట్టిన రూ.450 కోట్లు కాకుండా అదనంగా రూ.200 కోట్లు ఖర్చు పెడితే తప్ప మొత్తం ఆయకట్టుకు సాగునీరు అందించే పరిస్థితి లేనందున ఒక సమగ్ర సర్వే చేసి అవకాశముంటే ఈ ప్రాజెక్టుల కింద దానిని కూడా ఇంక్లూడ్‌చేస్తే నా నియోజకవర్గానికి, జిల్లాకు సంబంధించిన త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ఉంటుంది. కాబట్టి గౌరవ మంత్రిగారు ఆ విధంగా చర్యలు తీసుకొని వివరాలు తెలియజేయాలని కోరుకుంటూ మరొక్కసారి పదకొండు ప్రాజెక్టులను ఇంక్లూడ్ చేయడానికి ప్రయత్నం చేసిన మంత్రిగారికి, ఇరిగేషన్ అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ రాథోడు బాపూరావు: అధ్యక్షా, ప్రధాన మంత్రి కృషిసింఛాయి యోజన కింద రాష్ట్రంలో 11 ప్రాజెక్టులకు రూ.7వేల కోట్ల రుణం ఒప్పందం చేయడం వాటిలో నా నియోజకవర్గంలో ఉన్న మత్తడివాగును కూడా తీసుకోవడం పట్ల సంతోషం ప్రకటిస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ప్రధాన మంత్రి కృషి సంచాయ్ యోజనలో చేర్చిన నీటిపారుదల ప్రాజెక్టులెన్ని? అలాగే నాబార్డు రుణం కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు వార్తలొచ్చాయి. నాబార్డు నుంచి ప్రభుత్వం రుణం కోసం ప్రయత్నం చేస్తున్న విషయం వాస్తవమేనా? అయితే వాటి వివరాలను తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ కోయిల్‌సాగర్ ప్రాజెక్టును కూడా ప్రధాన మంత్రి కృషిసంచాయ్ యోజనలో చేర్చితే ఇంకా అదనపు ఆయకట్టు వచ్చే అవకాశముంటుంది కాబట్టి అందులో చేర్చాలని కోరారు. అయితే దీంట్లో ముఖ్యంగా AIDP మొట్టమొదలు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించినప్పుడు కేవలం దేవాదుల ప్రాజెక్టు మాత్రమే ఇందులో ఉండేది. కానీ కేంద్ర ప్రభుత్వం కాన్‌స్టిట్యూట్ చేసిన కమిటీ మార్గదర్శకాలను తయారు చేయడానికి మూడు రాష్ట్రాలకు చెందిన ఇరిగేషన్ శాఖ మంత్రులతో సబ్‌కమిటీ వేయడం జరిగింది. దాంట్లో చత్తీస్‌ఘడ్ రాష్ట్ర ఇరిగేషన్ శాఖామంత్రి బ్రిజ్‌మోహన్ గారు ఛైర్మన్‌గా మహారాష్ట్ర ఇరిగేషన్ శాఖామంత్రి గిరీష్ మహాజన్ గారు మరియు మన తెలంగాణ రాష్ట్రం నుంచి నేను సభ్యుడిగా ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఒక్క దేవాదుల ప్రాజెక్టే కాకుండా మొత్తం 11 ప్రాజెక్టులను దీంట్లో ఇంక్లూడ్ చేసుకోవడం జరిగింది. ఇప్పటికే కేంద్ర కేబినెట్ 99 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపి అమలులోకి వచ్చింది గనుక ఇంకా కొత్తగా ప్రాజెక్టులను చేపట్టే అవకాశం లేదు.

అయితే గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కోయిల్‌సాగర్‌లో నీరు ఉన్నందున అవసరమైతే రాష్ట్రప్రభుత్వ నిధులతోనైనా గౌరవ సభ్యుడు కోరిన విధంగా పనులు చేపడతామని తెలియజేస్తున్నాను. అయితే ఈ 11 ప్రాజెక్టులు పూర్తయినప్పుడు మనకు అదనంగా ఎంత ఆయకట్టు వస్తుందని గౌరవ సభ్యులు అడిగారు. దీనిద్వారా 3 లక్షల 66వేల 49 హెక్టార్ల అదనపు ఆయకట్టును సదరు ప్రాజెక్టులు పూర్తి చేయడం వల్ల మనం పొందుతామని తెలియజేస్తున్నాను. ఈ 11 ప్రాజెక్టుల కింద కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.1,197 కోట్లు గ్రాంటు కింద రావలసి ఉంది. దాంట్లో ఇప్పటివరకు రూ.537 కోట్లు కేంద్రప్రభుత్వం విడుదల చేసింది. మిగిలిన రూ.659 కోట్లు వచ్చే ఒక సంవత్సరంలోగా ఆ డబ్బును కూడా విడుదల చేస్తాం. గౌరవ సభ్యులు అడిగినట్లుగా కొత్త ప్రాజెక్టును ఇందులో చేర్చే అవకాశం

లేకపోయినప్పటికీ ఈ పదకొండు ప్రాజెక్టులలో క్యాడ్‌వాం యాక్టివిటీ కింద కూడా మరిన్ని నిధులు తీసుకునే అవకాశమున్నది. మనం ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం కానీ చిట్ట చివరి ఆయకట్టుకు నీళ్లు అందకపోవడం, ముఖ్యంగా పంట కాల్వల మీద స్ట్రక్చర్లు పూర్తి చేయకపోవడం, కొమరంభీం వంటి ప్రాజెక్టులో నీళ్లు ఉన్నా కూడా భూమి లెవలింగ్‌గా లేకపోవడం వల్ల అక్కడుండే ట్రైబల్ రైతులు ఆ నీటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. అందువల్ల ఈ క్యాడ్‌వాం యాక్టివిటీ కింద పంట కాల్వలకు కూడా సిమెంట్ లైనింగ్ గానీ స్ట్రక్చర్స్ గానీ ల్యాండ్ లెవలింగ్ పనులు తీసుకునే అవకాశముంది. కేంద్రప్రభుత్వం ఈ ప్రాజెక్టులో రూ.28వేల కోట్లు క్యాడ్‌వాం యాక్టివిటీ కోసం కేటాయించింది. మన రాష్ట్రం కూడా ఈ 11 ప్రాజెక్టులకు క్యాడ్‌వాం యాక్టివిటీ కింద మరో రూ.475 కోట్లు తీసుకోవడానికి ప్రతిపాదనలు పంపిస్తున్నాం. ఇప్పటికే మనకు AIDP కింద వస్తున్న రూ.1197 కాకుండా రూ.475 కోట్లు కూడా గ్రాంటుగా తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాం.

గౌరవ సభ్యులు బాపూరావు గారు మత్తటి వాగు గురించి చెప్పారు. దానిని వచ్చే జూన్ మాసం వరకు వంద శాతం పూర్తిచేసి నీటిని అందిస్తామని తెలియజేస్తూ, నాబార్డు నుంచి రుణం తీసుకుంటున్నారా లేదంటే మిగతా డబ్బు గురించి ఏం చేస్తున్నారని అడిగారు. వాస్తవానికి కేంద్రప్రభుత్వం గ్రాంటుగా కాకుండా మన రాష్ట్రానికి రూ.6,857 కోట్లు నాబార్డు నుంచి 6 శాతం వడ్డీతో రుణం ఇస్తామని చెప్పారు. కానీ అది FRBM పరిమితికి లోబడి మాత్రమే తీసుకోవాలని కేంద్రప్రభుత్వం అంటున్నది. అప్పటికే మన ఆర్థిక శాఖామంత్రి రాజేందర్ గారు శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. మన FRBM వివిధ కార్యక్రమాలకు టైఅప్ చేసుకోవడం జరిగింది. అందువల్ల కేంద్ర ప్రభుత్వాన్ని ఏం కోరుతున్నామంటే నాబార్డు నుంచి ఇచ్చే రుణం అవుటాఫ్ FRBM ఇవ్వగలిగితే గౌరవ ప్రధానమంత్రిగారు అనుకున్న విధంగా 99 ప్రాజెక్టులు దేశంలో పూర్తయ్యే అవకాశముంటుంది. ముఖ్యంగా మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారు ఇప్పటికే ప్రధానమంత్రి గారిని, కేంద్ర మంత్రి ఉమా భారతి గారిని కలిసి ఇది అవుటాఫ్ FRBM ఇవ్వాలని వారిని కోరడం జరిగింది. ఇంకా మేం పర్స్యూ చేస్తున్నాం. ఇది అవుటాఫ్ FRBM ఇవ్వగలిగితే రాష్ట్రానికి ఎంతో మేలు జరిగే అవకాశముంటుంది. గ్రాంటు వరకు ఇచ్చారు అందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను కానీ అవుటాఫ్ FRBM కేంద్రప్రభుత్వం ఇచ్చినట్లైతే రాష్ట్రానికి ఇంకా ఎక్కువ మేలు జరిగే అవకాశముంటుంది. ఆ రకంగా రాష్ట్రప్రభుత్వం ప్రయత్నాలను కొనసాగిస్తున్నదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Question No.2085 Minister for Housing.

## బ్రాహ్మణుల సంక్షేమం

ప్రశ్న నెం. 45(2085)

శ్రీ ఒడితెల సతీష్ కుమార్ (హుస్నాబాద్) – గౌరవనీయులైన గృహ నిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలోని పేద బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలను ప్రారంభించిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గృహ నిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ ఏ. ఇంద్రకరణ్ రెడ్డి):- (అ) అవునండీ

(ఆ) బ్రాహ్మణుల సంక్షేమ నిధి నిమిత్తం 2016-17 బడ్జెట్ అంచనాలలో రూ.100 కోట్లను ఏర్పాటు చేయడమైంది. సాధ్యమైనంత త్వరలో ఇందుకోసం ఒక అనుకూలమైన సంస్థను ఏర్పాటుచేయడానికి ప్రణాళికను రూపొందించడమవుతున్నది.

శ్రీ ఒడితెల సతీష్ కుమార్: అధ్యక్షా, గత బడ్జెట్‌లో బ్రాహ్మణ సంక్షేమం గురించి రూ.100 కోట్లు ఇవ్వడం జరిగింది. అది పురస్కరించుకొని భారతదేశంలోనే ఎక్కడ కూడా జరగని విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు బ్రాహ్మణ సంఘాలతో ప్రప్రథమంగా భారతదేశంలో 60 సంవత్సరాలుగా ఎప్పుడూ ఇటువంటి సమావేశం జరగలేదని చెప్పుకుంటూ ఆరోజు వారివారి విషయాలను గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు కమిటీకి వివరించడం జరిగింది. వెంటనే ముఖ్యమంత్రి గారు ఒక అడ్‌హాక్ కమిటీని ఏర్పాటుచేసి రూ.100 కోట్లను ఏ విధంగా ఉపయోగించుకోవాలని చర్చించడం జరిగింది. ఇప్పటివరకు ఆ కమిటీకి అప్పజెప్పిన పనులు ఎంతవరకు వచ్చాయి? 21 ఎకరాల స్థలాన్ని కేటాయించి "బ్రాహ్మణ సదన్" ను నిర్మించడంతోబాటు దాంట్లో విద్యార్థులకు అకామడేషన్ కల్పిస్తామని చెప్పారు. కాబట్టి ఈ విషయాల గురించి గౌరవ మంత్రిగారు వివరణనివ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రసాధనలో బ్రాహ్మణుల పాత్ర కూడా చాలా కీలకమైనది. First time in the history of the country గుడి గంటలను కూడా ఆపేసిన సందర్భం, సంఘటనలు మన తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమంలో

జరిగింది. ఆ తరువాత కాలక్రమంలో మన రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్తగా ముఖ్యమంత్రిగారు బాధ్యతలు స్వీకరించిన ముదటి రోజు నుంచి కూడా బ్రాహ్మణ వర్గానికి న్యాయం చేయాలి, ఈ వర్గానికి కావలసిన అన్ని రకాల సహకారాలను అందిస్తామని చెప్పారు. రెండున్నర సంవత్సరాల కాలం గడిచింది. ఈ మధ్య కాలంలోనే గౌరవ ముఖ్యమంత్రి గారు కొన్ని సంఘాలతో సమావేశమై సదరు విషయంలో ముందుకు వెడతామని చెప్పడం, గత వార్షిక బడ్జెట్ సమయంలో రూ.100 కోట్లు కేటాయించడం జరిగింది. మనమిప్పుడు డిసెంబర్ మాసంలో ఉన్నాము.. మార్చి మాసం వరకు ఈ వార్షిక బడ్జెట్ క్రయ విక్రయాలు దానికి సంబంధించిన వాటన్నింటినీ మళ్లా ప్రజెంట్ చేస్తాము. రూ.100 కోట్లు మురిగిపోయే ప్రమాదం కూడా ఉన్నదని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బ్రాహ్మణ ఫెడరేషన్ ఏర్పాటు చేసుకోవడం, వాళ్లు కేటాయించిన బడ్జెట్‌లో సుమారు రూ.40 కోట్లు చెల్లింపులు జరిపి 30వేల మంది పేద బ్రాహ్మణులను అన్ని రకాలుగా ఆదుకున్న సందర్భాన్ని మీద్వారా ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను. లాస్ట్ టైం గుడి గంటలు ఆపినప్పుడు కూడా వారికి సంబంధించి ఒక సమ్మె జరిగినప్పుడు ఇదే ప్రభుత్వం మన ముఖ్యమంత్రి గారు, సంబంధిత శాఖ మంత్రిగారు కచ్చితంగా వారికి ట్రెజరీ నుంచి నిధులను అందించడం కోసం ఈ అర్చకులు "లోకా సమస్తా సుఖినోభవంతు" అంటూ రోజూ మంత్రోచ్ఛారణ ద్వారా, అటు యజ్ఞ యాగాదుల ద్వారా మన తెలంగాణ సస్యశ్యామలం కావడం కోసం చేసినటువంటి కృషికి ఫలితంగా ట్రెజరీ నుంచి అర్చకులకు జీతభత్యాలను అందిస్తామని చెప్పారు. దీని గురించి ఒక కమిటీ వేశారు. కమిటీ వేసిన తరువాత దాని రిపోర్టుకు సంబంధించి అతీ గతీ లేని పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో ఎప్పటివరకు నివేదిక సమర్పిస్తారు? అర్చకులకు ఆయొక్క ఫలాలు ఎప్పుడు అందాలి? ఇంకా కూడా ధూప దీప నైవేధ్యాల ద్వారా, హుండీలో వచ్చే ఆదాయం ద్వారా మరియు హారతి పల్లెం మీద వచ్చే ఆదాయంతో వారి జీవనం గడుపుతున్న విషయం మనందరికీ తెలుసు.

**10.50 ఉ.** పెళ్లి చేసే స్థోమత లేకపోవడం వల్ల పేద బ్రాహ్మణులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. అర్చకులకు వెంటనే ట్రెజరీల ద్వారా జీతభత్యాలు అందించాలని మంత్రి గారిని కోరుతున్నాను. బ్రాహ్మణ ఫెడరేషన్‌ను ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారనే విషయాన్ని వివరించాలని, గత బడ్జెట్‌లో కేటాయించిన 100 కోట్ల రూపాయలు, వచ్చే బడ్జెట్‌కు అదనంగా మరో 100 కోట్ల రూపాయలు కేటాయించే విధంగా చేయడానికి తీసుకునే చర్యల గురించి తెలియజేయాలని కోరుతున్నాను. వచ్చే సంవత్సరం సంక్రాంతి నాడైన బ్రాహ్మణ భవన్‌కు శంఖుస్థాపన చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు శ్రీ వి. సతీష్‌కుమార్ గారు, శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ గారు అర్చకుల గురించి మాట్లాడారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా వివిధ కులాలా మతాల అభివృద్ధికై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. బ్రాహ్మణుల స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో కేవలం బ్రాహ్మణ్యంపై ఆధారపడి జీవిస్తున్న వారి కుటుంబాల సంక్షేమంపై దృష్టి సారించింది. పేద బ్రాహ్మణుల అభివృద్ధికై గౌరవ ముఖ్యమంత్రి గారు బ్రాహ్మణ ప్రతినిధులు, వేద పండితులతో చర్చించడం జరిగింది. తేది 24.10.2016 జి.ఓ.ఆర్.టి.నెం .2343ను విడుదల చేయడం జరిగింది. హైదరాబాద్‌లో బ్రాహ్మణ సదనంకైసంకల్పించి స్థల సేకరణ జరిగింది. సదరు స్థలంలో సదనం నిర్మాణానికై హైదరాబాద్ మునిసిపల్ శాఖకు ప్రతిపాదనలు పంపించడానికి చర్యలు చేపడుతున్నాము. గౌరవ సభ్యులు ప్రభాకర్ గారు అర్చకుల జీతభత్యాల గురించి అడిగారు గౌరవ ముఖ్యమంత్రి గారు ఐదుగురు మంత్రులతో సబ్‌కమిటిని నియమించారు. ఇప్పటికే ఆ విషయంలో రెండు సార్లు సమావేశం నిర్వహించాము. ఆ విషయంలో అతి తొందరలోనే నిర్ణయం తీసుకొని వారి జీతభత్యాల గురించి, వారి బెనిఫిట్స్ గురించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అర్చకులు ఉన్నత చదువులు చదువుకోవడానికి, పూజలకు, పెళ్లిల్ల కోసం రుణానికి ధరఖాస్తులు పెట్టుకున్న వారందరికి రుణాలు అందించడం జరుగుతోంది. గౌరవ సభ్యుల దృష్టిలో ఈ అంశానికి సంబంధించిన సమస్యలు వచ్చినట్లైతే ధరఖాస్తు చేసుకున్న వెంటనే ఆ సమస్యలు పరిష్కరించ బడుతాయి. సంవత్సరానికి 100 కోట్ల రూపాయలను బ్రాహ్మణ ఫెడరేషన్‌కు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ ధూప,దీప నైవేద్యాల విషయంలో గతంలో అర్చకులకు నెలకు 2500 రూపాయలు మాత్రమే ఇచ్చేవారు. గతంలో ఇచ్చే 2500 రూపాయలను గౌరవ ముఖ్యమంత్రి గారు 6000 రూపాయలకు పెంచారు. 1805 ఆదాయం లేని గుళ్లలోని అర్చకులకు నెలకు రూ.6000 చొప్పున ధూపదీప నైవేద్యం క్రింద అందిస్తున్నారు. ఇంకా గుళ్ల సంఖ్యను పెంచాలని కమిటి ప్రతిపాదనలో ఉన్నది. వీటన్నింటిపై సత్వరమే నిర్ణయం తీసుకుంటాము. సిజిఎఫ్ కింద బడ్జెట్‌లో 50 కోట్ల రూపాయలను మొట్టమొదటిసారిగా మందిరాల అభివృద్ధికి కేటాయించడం జరిగింది.

## రోడ్డు ప్రమాదాల నివారణ

ప్రశ్న నెం. 46(2150)

సర్వశ్రీ దాస్యం వినయ్ భాస్కర్ (వరంగల్), చింతా ప్రభాకర్(సంగారెడ్డి), కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి (మునుగోడు), మలిపెద్ది సుధీర్ రెడ్డి (మేడ్చల్) – గౌరవ నీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రోజురోజుకి పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలేమిటి;

ఆ) సదరు నివారక చర్యలలో భాగంగా జాతీయ రహదారుల వెంబడి ట్రాఫిక్ పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

ఈ) రోడ్డు ప్రమాదాలకు బాధ్యులైన వ్యక్తులపై కఠిన శిక్షలు విధించడానికి వీలుగా ప్రస్తుత చట్టాలను సవరించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

హోం శాఖ మంత్రి( శ్రీ నాయిని నరసింహా రెడ్డి):- అ) రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రత్యేక డ్రైవ్‌లను ప్రారంభించి, వారి సంబంధిత పరిధిల లోపు రోడ్డు ప్రమాదాలను దుర్ఘటనలను నివారించడానికి నిరోధక చర్యలను చేపట్టాలని, రోడ్డు డిఫాల్టరు పై ఎమ్.వి. చట్టం కింద కేసులను దాఖలు చేయాలని కూడా యూనిట్ అధికార్లందరికి సూచనలు చేయడమయింది.

ఆ) అవునండీ

ఇ) ట్రాఫిక్ & రోడ్డు భద్రత శాఖ ( డి.టి.ఆర్.ఎస్ ) ఏర్పాటు మరియు జాతీయ రహదారులపై ప్రతి 51 కి.మీ. లకు 50 రహదారి ట్రాఫిక్ పోలీసు స్టేషన్ల ఏర్పాటు ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

ఈ) లేదండీ.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం, పోలీసు మరియు వివిధ అనుబంధ శాఖలు అనేక చర్యలు తీసుకొంటున్నాయి. అయినప్పటికి వివిధ కారణాల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అతి వేగంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, గూడ్స్ వాహనాలలో ఓవర్ లోడ్ వేసి నడపడం, సిగ్నల్ జంపింగ్ చేయడం, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలను నడపడం, హైవేలపై అతివేగంగా, నిర్లక్ష్యంగా, తగుజాగ్రత్తలు పాటించకుండా ఓవర్ టేకింగ్ చేయడానికి ప్రయత్నించడం, రోడ్డు నిబంధనలు పాటించకపోవడం,

పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి, ట్రాన్స్‌పోర్ట్, మునిసిపల్ మరియు వివిధ శాఖల సమన్వయముతో వాహనాలు రోడ్లపై సాఫీగా సాగుటకు, ప్రమాదాలు నివారించుటకు అనేక చర్యలు తీసుకుంటోంది. అదే విధంగా సౌకర్యాల మెరుగు కొరకు నిరంతరం కృషి చేస్తోంది.

అవసరమైన చోట్ల, సిగ్నళ్లు, ఆస్కారమున్న చోట్ల సిగ్నళ్ల రహితంగా చేయుటకు యూ టర్నులు ఏర్పాటు చేస్తున్నాము.

ట్రాఫిక్ నియంత్రణ, చలాన్ల కొరకు సి.సి.టివి కెమెరాలు అన్ని ప్రధాన కూడళ్లలో, ముఖ్యప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. ఆన్‌లైన్ ట్రాఫిక్ ఈ–చలాన్ వ్యవస్థను హైదరాబాద్, సైబరాబాద్ లలో దేశంలోనే మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేశాం.

నిబంధనలు పాటించని వారిపై జరిమానాలను వేయడమే కాకుండా, చట్టపరంగా వివిధ చర్యలు తీసుకోవడం జరుగుతోంది. తీవ్ర లేదా మరలా మరలా ఉల్లంఘనలకు పాల్పడినవారి లైసెన్సులు రద్దు చేయడం జరుగుతోంది. అవసరమైన కేసులలో ప్రాసిక్యూషన్ చేస్తున్నాం.

మద్యం సేవించి డ్రైవింగే చేస్తున్న వారిని గత సంవత్సరం సెప్టెంబర్ నుండి ఈ సంవత్సరం ఆగష్టు వరకు దాదాపు రెండు వేల మందిని ప్రాసిక్యూట్ చేశాము. 4.60 లక్షల మంది హెల్మెట్ ధరించని వారిని కౌన్సిలింగ్ చేశాం, ఒక లక్షపది వేల మంది సీట్ బెల్ట్ ధరించని వారిని కౌన్సిలింగ్ చేశాము. మన్నెగుడ, కోడంగల్‌లో ఒక్కొకటి చొప్పున రెండు రోడ్ సేఫ్టీ ఔట్–పోస్టులను ఇటీవల ప్రారంభించాం.

రోడ్‌పై వాహనాల నియంత్రణ, వాహనాల వేగం పరిశీలన, నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై చర్యలు, ప్రమాదాలు జరగకుండా తగు సూచనలు, చర్యలు తీసుకోవడంతో పాటు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సత్వర సహాయం అందించడం, ప్రాణాలను కాపాడటం, గాయపడిన వారిని ఆసుపత్రులకు వెంటనే పంపి చర్యలు తీసుకోవడం ఈ రోడ్ సేఫ్టీ అవుట్ పోస్టుల కర్తవ్యం.

ప్రత్యేకంగా, రాష్ట్రంలోని జాతీయ రహదారులు, రాష్ట్ర రాజీవ్ రహదారి, ఔటర్ రింగ్ రోడ్డులపై మొత్తం 50 హైవే పోలీస్ స్టేషన్ల ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు ప్రభుత్వ క్రియాశీల పరిశీలనలో ఉన్నాయి. ఇవి జాతీయ హైవేలపై నలభై, రాజీవ్ రహదారి ( స్టేట్ హైవే ) పై ఏడు, ఔటర్ రింగ్ రోడ్‌పై మూడింటిని ఏర్పాటు చేస్తున్నాము.

**11.00 ఉ.** జిల్లాల వారీగా హైవే లపై వచ్చే హైవే ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు ఈ విధంగా ఉన్నాయి, ఆదిలాబాద్ 6, కరీంనగర్ 6, వరంగల్ అర్బన్ 1, వరంగల్ రూరల్ 4, ఖమ్మం 2, నిజామాబాద్ 4, మెదక్ 5+2 (మరొకటి ఔటర్ రింగ్ రోడ్‌పై) సైబరాబాద్ 5+1 (మరొకటి ఔటర్ రింగ్ రోడ్డుపై), నల్గొండ 7, 3000 హైవే రోడ్డును కవర్ చేస్తాయి. ఈ హైవే ట్రాఫిక్ స్టేషన్లు దాదాపు మూడు వేల కిలో మీటర్ల హైవే రోడ్‌ను కవర్ చేస్తాయి. ఈ హైవే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లకు పోలీస్ ఇంటర్ సేఫ్టీ వాహనాలతో పాటు, క్రేను, కెమెరాలు, ఫస్ట్ ఎయిడ్ కిట్ మరియు వివిధ ఉపకరణాలు సమకూర్చడం జరుగుతుంది. స్వచ్ఛంద సంస్థల ద్వారా ఇట్టి ప్రతి పోలీసు స్టేషన్‌కు ఒక అంబులెన్స్ చొప్పున ఇవ్వబడుతుంది. ప్రతి హైవే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఇరవై రెండు మంది వివిధర్యాంకులతో సిబ్బంది ఉంటారు. ఇవి ఇరవైనాలుగు గంటలు పని చేస్తాయి. ఈ హైవే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు సంవత్సరానికి రికరింగ్ ఖర్చు డెబ్బై ఐదు కోట్ల రూపాయలు, నాన్ రికరింగ్ ఖర్చు అరవై ఐదు కోట్ల రూపాయలు మొత్తం సుమారు నూట నలభై కోట్లుగా ప్రతిపాదించబడింది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సహాయంతో రోడ్ సెక్టార్ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తోంది. ఈ నేపధ్యంలో, హైదరాబాద్–బీజాపూర్ రాష్ట్ర హైవే నంబర్ 4ను డెమో కారిడార్‌గా గుర్తించింది. ఈ ప్రాజెక్ట్ నిమిత్తం, పోలీస్ శాఖకు ఆరు కోట్ల ముప్పై మూడు లక్షలు కేటాయించారు. ఈ నిధులతో ఈ ప్రాజెక్ట్‌కు కావాల్సిన వాహనాలు, ట్రాఫిక్ సంబంధ సామగ్రి సమకూర్చడం జరుగుతోంది. వాహనాలకు కావాల్సిన కనీస ఉపకరణాలు సమకూర్చడం జరుగుతుంది. మన్నెగూడ, కోడంగల్‌లో ఒక్కొక్కటి చొప్పున రెండు రోడ్ సేఫ్టీ ఔట్ పోస్టులు ప్రారంభించాం, రోడ్ పై నియంత్రణ, వాహనాల వేగం పరిశీలన, నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై చర్యలు, ప్రమాదాలు జరుగకుండా తగు సూచనలు, చర్యలు తీసుకోవడం జరుగుతోంది. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, సత్వర సహాయం అందించడం, ప్రాణాలను కాపాడడం, గాయపడిన వారిని ఆసుపత్రులకు వెంటనే పంపే చర్యలు తీసుకోవడం ఈ రోడ్ సేఫ్టీ అవుట్ పోస్టుల కర్తవ్యం. ఎస్సై నుండి కానిస్టేబుల్ వరకు పోలీస్ శాఖ నుండే నియమించడం జరుగుతోంది. మిగిలిన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఆర్ అండ్ బీ డిపార్టుమెంటు నుండి జీతం చెల్లించే విధంగా తీసుకోవడం జరుగుతోంది. సిబ్బందికి అయ్యే రికరింగ్ ఖర్చు ఒక కోటి ఎనభై ఐదు లక్షలు, వాహనాల కొనుగోలుకు ఖర్చు ఒక కోటి అరవై ఏడు లక్షలు, పెట్రోలు, డీజిల్ కొరకు దాదాపు 16 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా సామగ్రి కొరకు ఒక కోటి పది లక్షలు ఖర్చు చేయడం జరిగింది. బిల్డింగ్‌ల నిర్మాణం కొరకు ఒక కోటి ఇరవై లక్షలు ఖర్చు అయింది.

శ్రీ డి. వినయ్ భాస్కర్ : అధ్యక్షా, రోజు రోజుకు రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్న విషయం మనందరికి తెలుసు. ఈ ప్రమాదాల్లో అత్యధిక శాతం బంగారు భవిష్యత్తు కలిగిన యువకులు మరణించడం చాలా బాధాకరం. ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్డు మీద, నేషనల్ హైవేల మీద, కార్పొరేషన్ రోడ్లు, ఇంటర్నల్ రోడ్ల మీద కూడా చాలా శాతం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా రాష్ డ్రైవింగ్, రూల్స్ ఉల్లంఘించడం, యువకులు సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన వాళ్లు ప్రమాదానికి గురి అవుతూ, ఎదుటి వారిని కూడా ప్రమాదాలకు గురి చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కూడా పెరిగిపోయాయి. ఈ మధ్య కాలంలో 01.07.2016 లో బేబి రమ్య అను పాపను తన తండ్రి స్కూల్ నుండి తీసుకువస్తున్న సమయంలో యాక్సిడెంట్‌కు గురై పాప తోబాటు తండ్రి రాజేష్ మరియు తాతయ్య కూడా అకాల మరణం చెందారు. ఇటువంటి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలి. అంతే కాకుండా నా సొంత అల్లుడు రోహన్ కాలేజి నుండి వస్తుండగా రాష్ డ్రైవింగ్ కారణంగా మరణించడం జరిగింది. ఇప్పటికే మంత్రి గారు కొన్ని చర్యలు చేపట్టడం జరిగింది. ఈ విధంగా చనిపోయిన వారి తల్లిదండ్రులు డిప్రెషన్‌లోకి వెళ్లిపోతున్నారు. చనిపోయిన రమ్య కుటుంబానికి రూ.15లక్షలు ఇచ్చి ఆదుకోవడం కూడా జరిగింది. రాబోయే రోజుల్లో ఇటువంటి ప్రమాదాలు కఠిన చర్యలు తీసుకోవాలి. మంత్రి గారు ఈ విషయమై పూర్తి వివరణ ఇచ్చినప్పటికీ ఇంకా కఠినంగా చర్యలు చేపట్టే విధంగా చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చింతా ప్రభాకర్ : అధ్యక్షా, రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన డిపిఆర్ సరిగ్గా లేనందున, సర్వీసు రోడ్లు లేని కారణంగా గ్రామాలకు సంబంధించి మ్యాప్ గాని డివైడర్లు సరిగ్గా లేక జరుగుతున్న ప్రమాదాల విషయంలో హోమ్ శాఖా మాత్యులు ఒక్కరే కాకుండా ట్రాఫిక్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ మరియు పోలీసు డిపార్టమెంటు వారు సమన్వయంతో ప్రమాదాల నివారణకు సంబంధించి చర్యలు చేపడితే బాగుంటుంది. అంతే కాకుండా రోడ్లు వేసిన తరువాత జీబ్రా క్రాసింగ్ లైన్లు, బ్లింకింగ్ సిస్టం, సిగ్నల్స్, సిసి కెమెరాలను గ్రామాల్లోను, పట్టణాల్లోను అమర్చడానికి అత్యవసరంగా, అనివార్యంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. బైపాస్ రోడ్లు ఏర్పాటు చేసిన తరువాత గ్రామాలకు వెళ్లే దగ్గర అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు సరిగ్గా లేవు కాబట్టి, వీటి మీద చర్యలు తీసుకుంటే కొంత ప్రమాదాలు నివారించడానికి

సమిష్టిగా అందరూ కలిసి ఆలోచిస్తే బాగుంటుందని మంత్రి గారిని కోరుతున్నాను.

11.10 ఉ. శ్రీ కె.ప్రభాకర్ రెడ్డిః అధ్యక్షా, రోడ్డు ప్రమాదాలకు సంబంధించి మాట్లాడేందుకు సమయం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. సురక్షిత ప్రయాణం చేసేందుకు, ప్రయాణ సమయాన్ని తగ్గించుకోవడం కోసం, డిఓటి సిస్టమ్‌లో నేషనల్ హైవేస్ నిర్మాణాలు చేపట్టడం జరిగింది. కాని నేషనల్ హైవేస్ మా నియోజకవర్గం తూప్రాన్ నుంచి మొదలుపెడితే దాదాపు 40కిలోమీటర్ల దూరంలో, జాతీయ ప్రమాణాలతో రోడ్ల నిర్మాణం చేయాలి. గత ప్రజాప్రతినిధుల పుణ్యమా అని, జాతీయ ప్రమాణాలతో నిర్మాణాలు జరగలేదు. అంటే, వెహికల్ అండర్ పాస్‌ల నిర్మాణాలు, పియూసి (ప్రిడెన్షియల్ అండర్ క్రాస్)లు ఏర్పాటు చేయలేదు. ఈ విధమైన నిర్మాణాలు చేయకపోవడం వల్ల అనేక గ్రామాల నుంచి ప్రజలు, మూగజీవాలు, రోడ్డు దాటుతున్న సమయంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. చౌటుప్పల్ ప్రాంతంలో మా నియోజక వర్గ సర్పంచ్ గారు రోడ్డును ఉదయాన దాటుతున్న సమయంలో ప్రమాదం జరిగినందున రెండు నెలల నుంచి ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్నాడు. కోయిల గూడెం అనే గ్రామం వద్ద ఇటువంటి ప్రమాదాలు జరిగి రెండు వందల మంది ప్రజలు చనిపోయారు. కైతాపురం గ్రామం వద్ద మూగజీవాలు దాదాపు ఒకేసారి 60గొర్రెలు, 10బర్రెలు మరణించడం జరిగింది. అక్కడ సేఫ్టీ గ్రిల్స్, సర్వీస్ రోడ్లు, పియూసిలు లేవు. కేవలం వీటిని నిర్మించిన సంస్థ టోల్‌గేట్ వసూళ్ల గురించి మాత్రమే ఆలోచించింది. టోల్‌గేట్‌ను ఏర్పాటు చేసిన తొంభై రోజుల్లోపు మిగిలిన వసతులను ఏర్పాటు చేయాలి. కాని ఎటువంటి వసతులు కల్పించ లేదు. దగ్గరలో ఒక అత్యవసర ఆసుపత్రి లేకుండా రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. మేము చాలాసార్లు నేషనల్ హైవేస్ జనరల్ మేనేజర్‌కు ఈ విషయలపై విన్నవించడం జరిగింది. పోలీసు డిపార్ట్‌మెంట్ సహాయంతో మాత్రమే ప్రమాదాల నివారణ జరగదు. అన్ని డిపార్ట్‌మెంట్లు కోఆర్డినేషన్‌తో పని చేయాలని కోరుకుంటున్నాను. నేషనల్ హైవేస్‌పై 50ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల నిర్మాణాలను చేపడుతున్నారు, కాని వాటిని పెంచాలని, 50కిలోమీటర్లకు ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషనును నిర్మించే విధంగా చూడాలని, అదే విధంగా బార్లు, వైన్ షాపులకు అనుమతులివ్వవద్దని కోరుతున్నాను. దయచేసి ఈ చర్యలన్నింటినీ చేపట్టి, అమలు చేసే విధంగా ముందుకు వెళ్లాలని కోరుతున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, రోడ్డు ప్రమాదాలను నివారించడం కోసం నేషనల్ హైవేస్‌పై ఉన్న వైన్ షాపులను, బార్ల షాపులను, వెంటనే తొలగించాలని సుప్రీం కోర్టు ఒక ఆదేశాలు ఇచ్చింది. దీనిని ఎప్పుడు మొదలుపెడతారు. స్టేట్ హైవేస్‌పై కూడా బార్ షాపులనువైన్ షాపులను తొలగించే నిర్ణయం తీసుకునే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందా అనే విషయాన్ని తెలియజేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డిః అధ్యక్షా, అభివృద్ధి చెందిన దేశాల్లో రోడ్డు సేఫ్టీని ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ వారు పరిశీలిస్తారు. కాని మన వద్ద పోలీస్ డిపార్ట్‌మెంట్‌వారు ఎన్‌ఫోర్స్‌మెంట్ చేస్తారు. రోడ్డు నిర్మాణాలను ఆర్‌బిఐ డిపార్ట్‌మెంట్‌వారు చేపడతారు. అన్ని శాఖలకు సమన్వయం అవసరం, దీని కోసం తప్పకుండా ప్రయత్నం చేస్తాము. కె. ప్రభాకర్ రెడ్డి గారు తెలిపిన విధంగా హైవేలపై పశువులు, మనుషులు చనిపోతున్నారన్న మాట నిజమే. ప్రజలు రోడ్డు దాటేందుకు సిగ్నల్స్ ఏర్పాటు చేస్తామని, హైవేలపై గల బార్ల షాపులను, వైన్ షాపులను తీసివేసే కార్యక్రమాన్ని ఇంప్లిమెంట్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

రమ్య విషయంలో జరిగిన ఉదంతంపై కేసుకు సంబంధించిన వారిపై కేసులు పెట్టడం, మరియు కఠిన చర్యలు తీసుకోవడం జరిగింది. తల్లితండ్రులను పిలిపించి, మైనర్లకు వాహనాలను నడపడానికి ఇవ్వవద్దని హెచ్చరించడం జరిగింది. అదే విధంగా స్కూళ్లు, కాలేజీల్లో ట్రాఫిక్ సేఫ్టీ గురించి తరగతులను నిర్వహించడం జరుగుతోంది. స్కూళు బస్సు డ్రైవర్లకు చైతన్యం కలిగించే విధంగా క్లాసులను నిర్వహించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. పగటిపూట మధ్యాన్ని సేవించి డ్రైవింగ్ చేసే వారిపై చట్ట పరంగా చర్య తీసుకోవడం జరుగుతోంది. సేఫ్టీ మరియు ట్రాఫిక్ రూల్స్ విషయంలో ఆర్‌అండ్‌బి, ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ వారితో నిరంతరం కోఆర్డినేట్ చేసుకుంటూ అన్ని చర్యలను తీసుకుంటున్నాము. హైవేస్‌పై ఉన్న వైన్ షాపులను, బార్ల షాపులను తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నాము. పదే పదే ప్రమాదాలకు గురవుతున్న వాహనాల డ్రైవర్ల లైసెన్సులను రద్దు చేసే కార్యక్రమం చేయడం జరుగుతోంది. హైవేలపై కొత్త పోలీసు స్టేషన్లను నిర్మించి, రోడ్డుపై పెట్రోలింగ్ చేసేందుకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి, ప్రమాదాలను అరికట్టేందుకు తప్పకుండా కృషి చేస్తామని తెలియజేస్తున్నాను.

## "మన కూరగాయలు" పథకం

ప్రశ్న నెం.47 (2039)

సర్వశ్రీ మలిపెద్ది సుధీర్ రెడ్డి(మేడ్చల్), మాధవరం కృష్ణారావు(కూకట్‌పల్లి) – గౌరవనీయులైన సాగునీటి, మార్కెటింగు శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) సామాన్య మానవునికి భరించగలిగే ధరలలో నాణ్యమైన తాజా కూరగాయలను సరఫరా చేయడానికి ప్రభుత్వం ఇటీవల హైదరాబాదులో మన కూరగాయలు పథకాన్ని ప్రారంభించిన విషయం వాస్తవమేనా ;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) ఈ పథకాన్ని రాష్ట్రంలోని ఇతర నగరాలకు వర్తింప చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా ?

సాగునీటి, మార్కెటింగు శాఖ మంత్రి (శ్రీ టి.హరీష్‌రావు):– (అ) అవునండీ.

(ఆ) మునుపటి మూడు జిల్లాలు రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్‌లలో 21 సేకరణ కేంద్రాలను, బోయిన్‌పల్లి, వ్యవసాయ మార్కెట్ కమిటీలో 01 పంపిణీ కేంద్రాన్ని, జంట నగరాలలో 19 రిటైల్ అవుట్‌లెట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 100 క్వింటాళ్ల రైతు ఉత్పత్తులను ప్రతీ రోజు సేకరించి, మార్కెటింగు చేయడమవుతున్నది.

(ఇ) ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన జంట నగరాల అవసరాలను తీర్చడంపై దృష్టిని కేంద్రీకరించడమయింది. హైదరాబాదులో మన కూరగాయల ప్రాజెక్టు నిర్వహణలో స్థిరత్వం ఏర్పడిన తర్వాత శాఖ రాష్ట్రంలోని ఇతర నగరాలకు తన సర్వీసులను పొడగించాలని యోచించడం జరుగుతున్నది.

శ్రీ మలిపెద్ది సుధీర్ రెడ్డి: అధ్యక్షా, మన కూరగాయల పథకం యొక్క ముఖ్య ఉద్దేశాలు ఏమిటి ? మన కూరగాయల పథకం వల్ల రైతులకు కలిగే ఉపయోగాలు ఏమిటి? రాష్ట్రంలో కూరగాయలు, పండ్లు, పూల సాగుకు ఉన్న అవకాశాలు ఏమిటి? రాష్ట్రంలో కూరగాయల డిమాండ్ ఎంత? రాష్ట్రంలో డిమాండ్‌కి తగిన కూరగాయలు ఎక్కడెక్కడ నుండి దిగుమతి చేసుకుంటున్నారు? మన రాష్ట్రంలో కూరగాయల ఉత్పత్తులను పెంచుకొనుటకు తీసుకున్న చర్యలు ఏమిటో తెలియజేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

11.20 ఉ. శ్రీ ఎమ్.క్రిష్ణారావు: అధ్యక్షా, ఇప్పటి వరకు మన కూరగాయల పథకం ద్వార ఎన్ని కూరగాయలు సేకరించడం జరుగుతుంది. ఈ పథకం ద్వారా కలిగే లాభాలు ఏమిటి ? మా నియోజక వర్గంలో మూడు స్టాళ్లను ఏర్పాటు చేసినందుకు మంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. హైదరాబాద్ నగరంలో సుమారుగా 150డివిజన్లు ఉన్నాయి. డివిజన్‌కు రెండు చొప్పున వేసినట్లయితే ప్రజలు కూడా ప్రైవేటు స్టాళ్లను పోకుండా ప్రభుత్వ స్టాళ్ల దగ్గరకు వచ్చే అవకాశం ఉంటుంది. మంచి నాణ్యత ఇస్తున్నారు కాబట్ట డివిజన్‌కు రెండు స్టాళ్లను ఏర్పాటు చేసినట్లయితే మంచి ఫలితాలు వస్తాయి. రైతులు నాణ్యతమైన కూరగాయలు అందిస్తున్నారు. పప్పు బియ్యం కూడ రైతులే కొనుక్కొని వచ్చి అమ్మితే బాగుంటుందని మంత్రిగారిని కోరుతున్నాను. రాష్ట్రం మొత్తం ఈ స్టాళ్లను ఏర్పాటు చేస్తే బాగుంటుందని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ గువ్వల బాలరాజు (అచ్చంపేట): ఆఫీస్‌ప్లేస్‌ను కూరగాయల రైతు బజార్ కోసం వాడుకోవాలనుకుంటున్నాము. అధికారులు కూడ పాజిటివ్‌గా స్పందించారు. మన కూరగాయలు కార్యక్రమాన్ని నా నియోజకర్గంలో ప్రవేశపెట్టడానికి ఆ ప్రదేశాన్ని వాడుకొనే అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం): మన కూరగాయలు పథకం హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేసిన తర్వాత ఇతర కార్పోరేషన్లలో, ఇతర నగరాల్లో ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను. ఖమ్మం చుట్టుప్రక్కల అనేక గ్రామాల్లో కూరగాయలు బాగా పండిస్తున్నారు. రెండు రైతు బజారులు మాత్రమే అక్కడ ఉన్నాయి. ఖమ్మం కార్పోరేషన్‌గా విస్తరించి 50 డివిజన్లు ఉన్నది. 50 డివిజన్లు నుంచి ప్రజలు ఆ రెండు మార్కెట్లకు వెళ్లడానికి ఇబ్బందిపడుతున్నారు. మనకూరగాయల మార్కెట్ పథకాన్ని హైదరాబాద్ తర్వాత విస్తరించవలసిన కార్పోరేషన్లలో ఖమ్మం కార్పోరేషన్‌ను ముందుగా తీసుకొని 5,6 సెంటర్లను ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, గౌరవనీయులు సుధీర్ రెడ్డి గారు ఈ పథకం యొక్క ఉద్దేశం గురించి అడిగారు. రైతులు పండించినటువంటి కూరగాయలకు ఖచ్చితమైన మార్కెటింగ్ సదుపాయాన్ని మంచి ధరను రైతుకు అందించడం. వినియోగదారుడు విషయంలో హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా తాజా కూరగాయలను తక్కువ ధరకు హైదరాబాద్ జంటనగరాలకు అందిస్తాము. అన్నింటి కంటే ముఖ్యంగా కొన్ని సందర్భాల్లో ప్రైస్ స్టెబిలైజేషన్‌లో ప్రభుత్వం యొక్క ఇంట్రవెన్షన్ లేకపోవడం వల్ల మధ్య దళారులు అప్పుడప్పుడు విపరీతంగా ధరలు పెంచుతున్నారు. ప్రైస్ స్టెబిలైజేషన్ కావాలంటే ప్రభుత్వం రైతులను ప్రోత్సహించి రైతుల నుంచి కూరగాయలు కొని హైదరాబాద్‌లో నేరుగా ఇవ్వడం ద్వార, హైదరాబాద్‌లో ఉన్న సూపర్ మార్కెట్లులోకానీ, కూరగాయల వ్యాపారులు ఇబ్బడిముబ్బడిగా ధరలు పెంచకుండా ఒక ప్రైస్ స్టెబిలైజేషన్ దీని

ద్వారా జరుగుతుందని దీని యొక్క ముఖ్య ఉద్దేశం. రైతులకు ఈ పథకం ఏ విధంగా ఉపయోగపడుతుందని సుధీర్ రెడ్డిగారు అడిగారు. ఇంతకు ముందు రైతులు గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్ రైతు బజార్‌కు ఉదయం వచ్చి అన్నీ కూరగాయలు అమ్ముకొని సాయంత్రం వెళ్లేవారు. మన కూరగాయలు పథకంలో రైతులు హైదరాబాద్ వరకు రావలసిన అవసరం లేకుండా హమాలీ ఛార్జీలు, ట్రాన్స్‌ఫోర్ట్ ఛార్జీలు ఒకరోజు వారి పనిదినాలు వృథా కాకుండా ప్రభుత్వమే గుర్తించినటువంటి కొన్ని గ్రామాలల్లో నేరుగా రైతులకు టెక్నాలజీ ద్వారా వారికి డబ్బులు కూడ సమకూర్చి వారి దగ్గర ఖచ్చితంగా మార్కెటింగ్ సౌకర్యాలను తీసుకుంటామని వారికి హామీ ఇచ్చి సరైనటువంటి ఎలక్ట్రానిక్ తూకంలో రైతుల నుంచి కూరగాయలను కొనుగోలు చేస్తాము. దాన్ని తీసుకొని వచ్చి బోయిన్‌పల్లి మార్కెట్‌లో మన కూరగాయల సెంటర్ల ద్వారా అమ్మడం జరుగుతుంది. దీని ద్వారా రైతుకు మంచి ధర వస్తుంది. వారి సమయం వృథా కాకుండా వారి గ్రామం నుంచి హైదరాబాద్‌కు రావలసినటువంటి అవసరం లేకుండానే రైతులు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారు.

పూలు పండ్లసాగుకు ఇందులో అవకాశం లేదని మా దృష్టికి తెచ్చారు. రాబోయో రోజుల్లో దీన్ని కూడ పరిశీలిస్తామని తెలియజేస్తున్నాము. రాష్ట్రంలో కూరగాయల డిమాండ్ ఎంత అని గౌరవసభ్యులు అడిగారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం హైదరాబాద్‌ను దృష్టిలో పెట్టుకొని చేస్తున్నాము. యావరేజ్‌గా హైదరాబాద్‌లో ఒక మనిషి ఒక రోజుకు 300గ్రాములు కూరగాయలు వాడుకునేటువంటి అవకాశం ఉంటుంది. ఆ రకంగా ఒక కోటి జనాభాకు ప్రతిరోజు మూడు వేల టన్నులు అవసరం ఉంటుంది. రాష్ట్రంలో డిమాండ్ తగ్గినప్పుడు, పెరిగినప్పుడు ఎక్కడ నుంచి కూరగాయలను దిగుమతి చేసుకుంటున్నారని అడిగారు. గతంలో సుమారు 60,70శాతానికి పైగా ఇతర రాష్ట్రాల నుంచి హైదరాబాద్‌కు కూరగాయలు వస్తున్నాయి. మహరాష్ట్ర, కర్నాటక, గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు తదితర ప్రాంతాల నుంచి కూరగాయలు హైదరాబాద్ మార్కెట్‌కు వస్తున్నాయి. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత మన రైతులకు అవకాశాలు ఎక్కువగా కల్పించాలని ఇక్కడే కూరగాయల సాగు ప్రోత్సహించాలని దేశంలో ఎక్కడా లేని విధంగా 75శాతం సబ్సిడీతో పాలీహౌస్ కార్యక్రమాన్ని నాబార్డ్ నుంచి ఈ సంవత్సరం వెయ్యికోట్ల రూపాయలు డ్రిప్ ఇరిగేషన్‌లో రుణాన్ని తీసుకొని కూరగాయల సాగును ప్రోత్సహిస్తున్నాము. గువ్వల బాలరాజు గారు వారి నియోజక కేంద్రంలో రైతు బజార్ ఏర్పాటు చేయడానికి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ లాండ్ ఇవ్వాలని కోరారు. మీరు ప్రతిపాదనలు పంపండి. తప్పకుండా దాన్ని పరిశీలించి నిర్ణయాన్ని తీసుకుంటాము. పువ్వాడ అజయ్‌గారు ఖమ్మం మార్కెట్‌లో కూడ మన కూరగాయల స్టాల్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుదని అడిగారు. ముందు హైదరాబాద్‌లో 100సెంటర్లను మొదలుపెడదామనుకుంటున్నాము. కృష్ణారావు గారు చెప్పినట్లు ప్రతి డివిజన్‌లో ఒకటిరెండు కేంద్రాలను ముందు ప్రారంభించి హైదరాబాద్‌లో ప్రైస్ స్టెబిలైజేషన్‌ను చూసిన తర్వాత మిగతా కార్పొరేషన్లు కరీంనగర్, రామగుండం, ఖమ్మం, వరంగల్ వంటి కార్పొరేషన్లలో మొదలు పెట్టడానికి ఆలోచిస్తాము.

## హైదరాబాదు నగర పోలీసు చట్టం క్రింద నియామకాలు

ప్రశ్న నెం.48 (1991)

సర్వశ్రీ శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా

(అ) హైదరాబాదు నగర పోలీసు చట్టం క్రింద నగరంలో నియమించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్య ఎంత?

(ఆ) అట్టి నియామకాలు రాష్ట్ర కేడరు క్రిందకు వస్తాయా?

(ఇ) అయితే వారిని వారి స్వరాష్ట్రాలకు పంపడానికి చేపట్టిన చర్యలేమిటి?

హోం శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహా రెడ్డి ):- (అ) లభ్యంగా ఉన్న రికార్డుల ప్రకారం హైదరాబాదు నగర పోలీసు చట్టం క్రింద పోలీసు ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లను ఎవరినీ హైదరాబాదు నగరంలో నియమించలేదు.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్: అధ్యక్షా, ఏనియామకాలైన రాష్ట్రపతి ఉత్వర్వుల ప్రకారం ఆరు జోన్లు మాత్రమే ఉన్నాయి. హైదరాబాద్‌లో నియమించిన టువంటి పోలీసులు ఏ జోన్ ప్రకారం నియమించబడ్డారు. మాకు తెలిసినంతవరకు 14ఎఫ్ ప్రకారం సిటీలో ఫ్రీ జోన్ క్రింద పోలీసు అధికారులు నియమించబడ్డారు. ఫ్రీ జోన్ క్రిందనే అపాయింట్ అయ్యారని ట్రిబునల్ వాళ్లకు తీర్పు ఇవ్వడం జరిగింది. హైకోర్టు మాత్రం ఇది తప్పు ఆరు జోన్లు మాత్రమే ఉన్నాయి. ఆరు జోన్లలో ఒక భాగంగా నియమించాలని హైకోర్టు చెప్పడం జరిగింది. ఇది వాస్తవమా కాదా అని మీ ద్వారా మంత్రి గారు తెలియజేయాలి. 14ఎఫ్ ప్రకారం దీనిని స్టేట్‌క్యాడర్ పరిధిలోకి

తీసుకోవాలని 5141/2002 ద్వారా సుప్రీమ్ కోర్ట్ జడ్జ్‌మెంట్ ఇచ్చింది. ఒకవేళ స్టేట్ క్యాడర్ అయితే ప్రజెంట్ అలకేషన్‌లో 42:58 ప్రకారం వాళ్లను పంపడానికి ఏమైన చర్యలు చేపట్టారా వంటి విషయాన్ని తెలియజేయవలసినదిగా కోరుతున్నాను. కొత్తగా కమలనాథన్ కమిటీ 26మంది డిఎస్‌పిలను ఆంధ్ర నుంచి తెలంగాణకు పంపించడానికి ప్రయత్నం చేస్తున్న మాట వాస్తవమా, కాదా. ఒకవేళ నిజమే అయితే వాళ్లను నియంత్రించడానికి మనము ఏమైన చర్యలు చేపడుతున్నామా. ఆంధ్రకు వెళతామని కొంత మంది తెలంగాణ అధికారులు ఆప్షన్ పెట్టుకుంటే, ఆంధ్ర వాళ్లు ఆరు మంది తెలంగాణ వాళ్లను తీసుకోలేదు. వాళ్లను మాత్రం ఖాళీలు లేవన్నా కూడా ఇక్కడకు పంపిస్తున్నారు. సూపర్ న్యూమరీ పోస్టులను క్రియేట్ చేసుకొని అక్కడ నియమించడానికి వారికి అవకాశం ఉన్నా దాదాపు 70శాతం డైరెక్ట్ డిఎస్‌పిలను తెలంగాణకు పంపడానికి ప్రయత్నం చేస్తున్నారా లేదా చేస్తే వాళ్లను నియంత్రించడానికి ఏమైన ప్రయత్నం చేస్తున్నారా తెలియజేయవలసినదిగా కోరుతున్నాను.

**11.30 ఉ.** కానిస్టేబుల్ నుంచి సి.ఐ. వరకు, ఈ రోజు 42:58 ప్రకారం వారికి జరిగిన నియామకాల్లో స్టేట్ కేడర్‌లో ఇతర డిపార్ట్‌మెంట్లలో ఎలా చేస్తున్నారో దాని ప్రకారం అలకేట్ చేస్తే దాదాపు 4, 5 వేల ఖాళీలు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో వస్తాయి. సిటీలో ఉన్న సి.ఐ.లలో ఆంధ్ర రాష్ట్రానికి చెందిన వారు 69 మంది స్టేట్ కేడర్‌లో రిక్రూట్‌మెంట్ అయిన వారు ఉన్నారు. 14ఎఫ్ ప్రకారం ఫ్రీ జోన్‌లో రిక్రూట్ అయిన వారు వారందరినీ స్థానికత ఆధారంగా పంపించాల్సిన అవసరం ఉంది. రిక్రూట్‌మెంటే తప్పు ఒకవేళ అది కరెక్ట్ అనుకున్నా సుప్రీం కోర్టును గౌరవించి స్టేట్ కేడర్‌గా అనుకున్నా వారిని 42:58 ప్రకారం ఆంధ్రకు పంపించాల్సిన అవసరం ఉంది. ప్రశ్నలో హైదరాబాద్ పోలీసు శాఖ అన్నాము. హైదరాబాద్ పోలీసు శాఖ ప్రకారం నియామకాలు జరగకపోయినా జరిగిన నియామకాలు 14ఎఫ్ ప్రకారం జరిగాయా లేదా, ఫ్రీ జోన్ క్రింద జరిగాయా లేదా అలా జరగకపోతే ఏ జోన్ క్రింద ఈ రిక్రూట్‌మెంట్‌లు జరిగాయి. 6 జోన్‌లో భాగంగా నియామకాలు జరిగితే ఇంత మంది ఆంధ్రా వాళ్లు ఎక్కడి నుంచి వచ్చారు. వారిని వెనక్కు పంపడానికి ఏమన్నా ప్రయత్నాలు జరుగుతున్నాయా అని మీ ద్వారా హోం మినిస్టర్ గారిని అడుగుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి: 1955వ సంవత్సరం నుంచి 68వ సంవత్సరం వరకు మధ్య కాలంలో అన్ని తెలంగాణ ప్రాంతాల్లో ముల్కీ నిబంధనలను అనుసరించి ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ జరిగేవి. ముల్కీ నిబంధనల మేరకు తెలంగాణ ప్రాంతంలో కనీసం 15 సంవత్సరాలు నివాసం కలిగిన వారు మాత్రమే ఈ ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు. 1968వ సంవత్సరంలో హైకోర్టు ముల్కీ నిబంధన రాజ్యాంగ విరుద్ధమని కొట్టివేయగా దాని పర్యవసానంగా విద్యార్థి ఉద్యమం మొదలై అది ప్రత్యేక తెలంగాణ ఉద్యమంగా పరిణమించింది. అదేవిధంగా హైకోర్టు నిర్ణయాన్ని సుప్రీం కోర్టు కొట్టివేసినప్పుడు 1972లో ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం పుట్టింది. దరిమిలా 1973లో ఈ నిర్ణయంపై 6 పాయింట్ ఫార్ములా అనుసరించి ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఇవ్వబడింది. దీని ప్రకారం లోకల్ జోనల్ కేడర్‌లన్నీ ప్రభుత్వ శాఖలోకి వచ్చాయి. సుప్రీం కోర్టు నిర్ణయించిన తరువాత అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్‌లో తీర్మానాన్ని పెట్టి ఆ సుప్రీంకోర్టు తీర్మానాన్ని కూడా రద్దు చేసిన విషయం మీ అందరికీ తెలుసు.

పోలీసు శాఖలో కానిస్టేబుల్ నుంచి ఎస్.ఐ.ల వరకు జిల్లాల వారీగా 80 శాతం లోకల్, 20 శాతం నాన్ లోకల్‌గా నిర్ణయించబడ్డాయి. సబ్ ఇన్‌స్పెక్టర్ మరియు ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలకు గాను అప్పటి ఆంధ్రప్రదేశ్‌ను 6 జోన్‌లుగా విభజించి జోనల్ వారీగా 70 శాతం లోకల్, 30 శాతం నాన్ లోకల్‌గా నిర్ణయించారు. డి.ఎస్.పి. మరియు ఆపై ర్యాంకులను రాష్ట్ర స్థాయి పోస్టులుగా నిర్ణయించడమయినది. పై ప్రక్రియ జరిగినప్పుడు క్లాస్ 14 సబ్ క్లాజ్ (ఎఫ్) ప్రకారం హైదరాబాద్ నగరంలో అన్ని ఉద్యోగాలను సచివాలయ ఉద్యోగుల శాఖా పరిమితులు రాష్ట్ర ఉద్యోగులతో సమానంగా రాష్ట్ర ఉద్యోగులుగా పరిగణించడమయినది. ఈ కారణంగా 1976 నుంచి 2001 వరకు హైదరాబాద్‌లో జరిగిన కానిస్టేబుల్స్ మరియు ఎస్.ఐ.ల నియామకాల్లో ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లో సమాన అవకాశాలుండేవి. 2001లో ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం హైదరాబాద్ సిటీ పోలీస్ రంగారెడ్డి, నిజామాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ జిల్లాలు కలిసి 6 జోన్‌లో భాగంగా మారింది. హైదరాబాద్ ఫ్రీ జోన్ కాదన్న ట్రిబ్యునల్ నిర్ణయాన్ని హైకోర్టు సమర్థించింది.

2001 నుంచి 2008 సంవత్సరాల మధ్య కాలంలో హైదరాబాద్ సిటీలోని కానిస్టేబుల్ మరియు సబ్ ఇన్‌స్పెక్టర్ల నియామకాలు వరుసగా లోకల్ మరియు జోనల్ పద్ధతిలో జరిగాయి. 2009 లో సుప్రీంకోర్టు పైన పేర్కొన్న ట్రిబ్యునల్ మరియు హైకోర్టు నిర్ణయాలను తోసిపుచ్చి ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లోని క్లాజ్ 14ఎఫ్ ప్రకారం హైదరాబాద్ నగరాన్ని ఫ్రీ జోన్‌గా తేల్చి చెప్పింది. 2011 ఆగస్టు 13వ తేదీ వరకు ప్రెసిడెన్షియల్ ఆర్డర్ లోకల్ క్లాజ్ 14ఎఫ్ ప్రకారం పూర్తిగా తొలగించి కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ లోకల్ కేడర్ అండ్ రెగ్యులైజేషన్ ఆఫ్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ఆర్డర్

1975 ను సవరించడం జరిగింది. తద్వారా హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఉద్యోగాలను లోకల్ మరియు జోనల్ పద్ధతిలోకి తీసుకువచ్చింది. దీని ప్రకారం హైదరాబాద్ ఫ్రీ జోన్‌కాకుండా 2001 నుంచి 2008 వరకు మధ్యలో ఉన్న పరిస్థితి 2011లో తిరిగి పునఃరుద్ధరించడం జరిగింది. రాష్ట్ర స్థాయి అధికారులు ఫోర్సీ ఫార్మేషన్ ప్రకారంగా రాష్ట్రవిభజన సందర్భంగా నిర్ధారించిన స్పష్టమైన స్వచ్ఛమైన నిష్పత్తుల ప్రకారం చేయడం జరిగింది. లోకల్ మరియు నాన్ లోకల్ కేడర్‌లకు ఈ పంపకం వర్తించదని విభజన చట్టం లోని నియమాలను పాటించడమవుతుంది.

శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్: మలిదశ ఉద్యమం ప్రారంభమైందే ఈ ఫ్రీ జోన్ జడ్జిమెంట్ నుంచి అధ్యక్ష. కె.సి.ఆర్ గారి నాయకత్వంలో ఈ జడ్జిమెంట్ తర్వాతనే ఉద్యమించి రాష్ట్రం సాధించడానికి 14 ఎఫ్ కారణం. అన్ని డిపార్ట్‌మెంట్‌లు వేరు, పోలీస్ డిపార్ట్‌మెంట్ వేరు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఒకరిద్దరు ఐ.జి. స్థాయిలో ఆంధ్ర అధికారులుంటేనే చాలా ఇబ్బందులుంటున్నాయని ప్రజలు పోలీసు అధికారులు మాకు చెప్పడం జరుగుతోంది. డైరెక్ట్ డి.ఎస్.పి.లు 26 మంది ఆంధ్ర నుంచి తెలంగాణకు వచ్చిన వాళ్లు రేపు ఇంకా పెద్ద స్థాయిలకు వెళితే తెలంగాణలో శాంతి భద్రతలు ముప్పు ఏర్పడి అనేక రకాలుగా ఇబ్బందులకు గురి కావాల్సి ఉంటుంది. ఆంధ్ర నుంచి తెలంగాణకు వెళతామనే వారిని ఆంధ్రలో తీసుకోవడం లేదు. ఆంధ్ర నుంచి వచ్చే వాళ్లను మన దగ్గర ఎందుకు జాయిన్ చేసుకోవాలి. అక్కడ సూపర్‌న్యూమరీ పోస్ట్‌లను క్రియేట్ చేసుకొని వారిని నియమించుకోవాలని చెప్పి కమలనాథన్ కమిటీ ద్వారా చెప్పాల్సిన అవసరం ఉంది.

స్పెషల్ పోలీస్‌లో రిజర్వ్ పోలీస్‌లో చాలా మంది ఆంధ్ర పోలీసులు ఆంధ్రకు వెళతామని ఆప్షన్ అడుగుతున్నారు. స్వతంత్రంగా వెళ్లడానికి ఈ ఫ్రీ జోన్ ద్వారా రిక్రూట్‌మెంట్ అయిన వారు కూడా దరఖాస్తు పెట్టుకున్నారు. దయచేసి వాలంటరీగా వెళతామనే వాళ్లను కూడా తప్పకుండా పంపించాల్సిన అవసరం ఉంది. దానికి ప్రయత్నించాలని మీ ద్వారా హోం మంత్రి గారిని అడుగుతున్నాను. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఏదన్నా అన్యాయం జరిగితే ఆ పోలీస్ అధికారులు పై అధికారి దగ్గరకు వెళ్లి మాకు అన్యాయం జరిగింది మా డిపార్ట్‌మెంట్‌లో సంఘం ద్వారా న్యాయం చేయండని అడగడానికి అవకాశం లేదు. ఎక్కడా లేని విధంగా ఎవరన్నా అడిగితే వారిని ట్రాన్స్‌ఫర్ చేసి రకరకాలుగా ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉంది. స్వతంత్రంగా వారి హక్కుల గురించి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని మీ ద్వారా హోం మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి: విభజన చట్టం ప్రకారం డైరెక్ట్ డి.ఎస్.పి. ల పంపకాలు 52:48 ప్రకారం జరిగాయి. డి.ఎస్.పి.లను 50 మందిని ఆంధ్రా నుంచి ఇక్కడకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారని సమాచారం ఉందని శ్రీనివాస్ గౌడ్ గారన్నారు. అలాంటి సమాచారం తప్పు. కమలనాథన్ కమిటీ ఇంకా ఫైనల్ కాలేదు కానందున వారు ఇక్కడకు రావడం మేము ఒప్పుకోవడం ఏమీ జరగలేదు. స్పెషల్ పోలీస్ విభజన పూర్తయింది. దశల వారీగా ఇక్కడ నుంచి వెళ్లేవారిని రిలీవ్ చేయవలసి ఉంది. మీరు చెప్పినట్టుగా అక్కడ నుంచి డైరెక్ట్‌గా తీసుకోవడం లేదు. కొంత మంది మాత్రం ఇక్కడ నుంచి అక్కడకు, అక్కడ నుంచి ఇక్కడకు వారు సర్దుబాటు చేసుకుంటే దాన్ని అలో చేస్తున్నాము. అంతేకాని 50 మందినో 100 మందినో డి.ఎస్.పి.లను అక్కడ నుంచి పంపిస్తామంటే ఇక్కడ తీసుకోవడం జరుగ లేదు, కాలేదు, కాదు.

11.40 ఉ. MR. SPEAKER: The remaining questions are postponed.

## ప్రభుత్వ బిల్లు

### తెలంగాణ చట్టాల (రద్దుచేయు) బిల్లు, 2016
### (ప్రతిపాదించబడినది)

SRI A. INDRA KARAN REDDY: Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Acts (Repealing) Bill, 2016."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Acts (Repealing) Bill, 2016."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1. చేనేత – జౌళి కార్మికుల సమస్యల గురించి శ్రీ కె. జానారెడ్డి, శ్రీ సున్నం రాజయ్య ఇచ్చిన వాయిదా ప్రతిపాదనలు తిరస్కరించడమైనది.

2. షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ గురించి శ్రీ జి. కిషన్ రెడ్డి గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

3. కొమురవెల్లి మల్లన్న దేవస్థానం కోడెదూడల అమ్మకం గురించి శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

## జీరో అవర్

శ్రీ ఎస్. రామలింగా రెడ్డి (దుబ్బాక): అధ్యక్షా, ఇది గృహనిర్మాణ శాఖకు సంబంధించిన విషయం. ప్రభుత్వాలు ఏవైనా సరే, గత ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ గృహాల పేరుతో పేదలకు ఇళ్లను మంజూరు చేసి. అ ఇళ్ల నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోయాయి. బిల్లులు రాక, ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. చాలా మంది అప్పుల పాలయ్యారు. ఇప్పటివరకూ పేమెంట్స్ జరగలేదు. ఆ ఇళ్లు గృహనిర్మాణ శాఖ పరిధిలోకి వస్తాయని స్థానిక తహశీల్దార్లు సర్టిఫై చేస్తే బిల్లులు ఇవ్వాలి. ఆ విధంగా ముఖ్యమంత్రి గారు స్వయంగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశారు. ఆ విధంగా చేసినప్పటికీ పేమెంట్స్ జరగడం లేదు. ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ఆ బకాయిలను చెల్లించి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఏ. ఇంద్రకరణ్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్ : అధ్యక్షా, అందరికీ లోక రక్షకుడు అయిన ఏసు ప్రభువు జన్మదినమైన క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రజలందరూ మరీ ముఖ్యంగా పేద క్రిస్టియన్‌కుటుంబాలు పండగ చేసుకోవాలని రాష్ట్రప్రభుత్వం బట్టల పంపిణీ, విందు భోజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అందుకు దేవుని బిడ్డగా హృదయపూర్వకంగా ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. నిన్న జరిగిన క్రిస్మస్ సెలబ్రేషన్స్ సందర్భంగా, క్రిస్టియన్ సమాజానికి రెండు ఎకరాల భూమిని కేటాయించి క్రిస్టియన్ భవనం కడతామని ముఖ్యమంత్రి గారు ఇచ్చిన వాగ్దానాన్ని విన్నాము, కళ్లారా చూశాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినతరువాత క్రిస్టియన్, దళిత, గిరిజన భవనాలను ఆల్‌రెడీ శాంక్షన్ చేశారు. వాటికి శంఖుస్థాపనలు చేశారు. శిలాఫలకాల దగ్గర చెట్లు మొలిచాయి, అక్కడ పాములు, తేళ్లు తిరుగుతున్నాయి తప్ప ఇంతవరకూ ఒక్క భవనానికి కూడా మోక్షం కలుగలేదు. డిసెంబర్, 23, 2014న మారేడుపల్లిలో రెండు ఎకరాల స్థలం ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ శిలాఫలకం శిథిలావస్థలో ఉంది. ఇంతవరకూ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు, ఒక్క రూపాయయి కూడా కేటాయించలేదు. మళ్లీ ఇప్పుడు వాగ్దానం చేస్తున్నారు. పండుగవచ్చినప్పుడల్లా వచ్చి అబద్ధాలు చెప్పి మెజారిటీ వర్గాలను మోసం చేస్తున్నారు. ఇప్పుడు మళ్లీ మైనారిటీ వర్గాలైన క్రిస్టియన్లపై పడి మోసం చేసే విధానాన్ని ఖండిస్తున్నాను. వీలైనంత త్వరగా ఈ విషయమై చర్యలు తీసుకోండి.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

جناب سید احمد پاشاہ قادری(Janab Syed Ahmed Pasha Quadri): جناب اسپیکر صاحب! سیٹون کے تعلق سے میں چند باتیں آپ کے سامنے رکھنا چاہ رہا ہوں۔ پی آر سی 2105 کے implementation کے لئے اس سے پہلے بھی ہاؤز میں کہا گیا تھا، لیکن اب تک اس کو implement نہیں کیا گیا ہے، اس کو فوری کرنا بے حد ضروری ہے۔ یہ ایک اہم ادارہ ہے جس کو سالار ملت جناب سلطان صلاح الدین اویسیؒ نے حکومت سے نمائندگی کرکے قائم کروایا تھا۔ اس سے ہزاروں نوجوان استفادہ کررہے ہیں اور بلا لحاظ مذہب و ملت تمام نوجوانوں technical courses کی تکمیل کے بعد بیرونی ممالک جاکر خدمات انجام دے رہے ہیں۔ اس ادارہ کو ترقی دینے کے لئے اور وہاں کام کرنے والوں کو سرکاری ملازمین کے مماثل gratuity دینے کے لئے بھی کہا گیا تھا۔ Gratuity کے لئے وہ لوگ already ایک کروڑ روپے deposit بھی کروا چکے ہیں۔ اس کے جو اختیارات ہیں، اس کے تعلق سے بھی اسی ہاؤز میں ہمارے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب نے بھی پیش کیا تھا۔ سرکاری ملازمین کے مماثل ان کو پینشن دینے کے لئے بھی کہا گیا تھا۔ یہ چند امور ہیں جن پر حکومت کو سنجیدگی سے غور کرکے ان پر عمل کرنا ضروری ہے۔ شکریہ۔

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు పాషా ఖాద్రి గారు చెప్పిన పీఆర్‌సి, పెన్షన్ విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీమతి అజ్మీర రేఖ (ఖానాపూర్): అధ్యక్షా, నా ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం మండలంలో కడెం ప్రాజెక్టు ఉంది. అక్కడ రిసార్ట్స్ కట్టడం జరిగింది కాని డెవలప్‌మెంట్ చేయలేదు. మహారాష్ట్ర నుండి కూడా సందర్శకులు అక్కడికి వస్తుంటారు. అక్కడ బోటింగ్, పార్క్‌లకు ఏర్పాట్లు చేస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి పంపిస్తాను.

శ్రీ చింతల రాంచంద్రా రెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, నా నియోజకవర్గంలో, నా నియోజకవర్గం పేరుతో యావత్ ప్రపంచంలోనే పేరుగాంచిన వినాయకుడి విగ్రహం దగ్గర గత రెండున్నర సంవత్సరాల క్రితం మంచి ఆసుపత్రి నిర్మాణాన్ని చేశారు. సంవత్సరంనర క్రితం పూర్తయిన నాలుగంతస్తుల ఆసుపత్రిలో కావలసిన ఆప్తమాలజీ, ఈఎన్‌టి, కార్డియాలజి, రేడియాలజి, ఆంకాలజి, గైనకాలజి, ఆల్ టైప్స్ ఆఫ్ ఎక్స్‌రేస్, ఆర్థో, న్యూరాలజి, నెఫ్రాలజి, గ్యాస్ట్రోఎంట్రాలజి, స్కానింగ్, అల్ట్రాసౌండ్, ఈసిజి, డయాబెటెస్ వంటి వైద్యసదుపాయాలు ఇప్పటి వరకూ లేవు. అక్కడికి మంత్రిగారు, మిగతా వారు వచ్చి గవర్నమెంట్ ఎంప్లాయిస్, ప్రెస్ రిపోర్టర్స్‌కి వైద్య సదుపాయాల గురించి ఒక ఫ్లోర్ తీసుకొని ఇనాగరేట్ చేశారు. ఇది

ఎంతవరకూ భావ్యం? యాభై పడకల ఆసుపత్రిని నాలుగు ఫ్లోర్లతో నిర్మించారు. వెంటనే ఆ ఆసుపత్రిని ప్రజా వినియోగంలోకి తీసుకురావాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్‌చేసుకున్నాను.

శ్రీ ఎస్. రాజేందర్ రెడ్డి (నారాయణ్‌పేట్): అధ్యక్షా, మొట్టమొదటగా నేను ముఖ్యమంత్రి గారికి, హెల్త్ మినిస్టర్ గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి ఒక గవర్నమెంట్ మెడికల్ కాలేజీని, టీచింగ్ హాస్పిటల్‌ను మహబూబ్‌నగర్‌లో ఓపెన్ చేస్తున్నారు. డిస్ట్రిక్ట్ ఆసుపత్రిని కూడా అలాట్ చేశారు. దానికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మహబూబ్‌నగర్‌లో రెండు ప్రైవేట్‌మెడికల్‌కాలేజీలు, ఒక గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, టీచింగ్ హాస్పిటల్స్ ఉన్నాయి కాబట్టి డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌ను నారాయణ్‌పేట్ డివిజనలో ఏర్పాటు చేస్తే బాగుంటుంది. మహబూబ్‌నగర్‌కి నారాయణ్‌పేట్ 67 కిలోమీటర్ల దూరంలో ఉంది. దాదాపు 15 మండలాల ప్రజలకు పనికివస్తుంది. కొడంగల్, నారాయణ్‌పేట్, మక్తల్ నియోజకవర్గాల ప్రజలకు పనికివస్తుంది. మాది వెనుకబడిన ప్రాంతం. డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌ను నారాయణ్‌పేట్‌లో పెడితే బాగుంటుంది. డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌ను మహబూబ్‌నగర్‌లో మరొక చోట పెడుతున్నట్లుగా మేము విన్నాము. ఆల్‌రెడీ రెండు ఆసుపత్రులున్నప్పటికీ మళ్లీ అయిదు కిలోమీటర్ల దూరంలో అక్కడ పెడితే తప్పు అవుతుంది. కాబట్టినారాయణ్‌పేట్‌లో పెడితే బాగుంటుంది. మేము జిల్లాకు ఎటూ నోచుకోలేదు కాబట్టి జిల్లా ఆసుపత్రిని మా దగ్గర పెడితే బాగుంటుంది, మా ప్రజలకు అనుకూలంగా ఉంటుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను.

**11.50 ఉ.** శ్రీ టి. హరీష్‌రావుః అధ్యక్షా, నారాయణ్‌పేట్ శాసనసభ్యులు రాజేందర్ రెడ్డి గారు చాలా న్యాయమైన విషయాన్ని అడిగారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఆరోగ్యశాఖ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి తప్పనిసరిగా రాజేందర్ రెడ్డి గారు కోరిన విధంగా న్యాయం చేస్తాము.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి)ః అధ్యక్షా, నేను చెప్పే అంశం రెవెన్యూ శాఖామాత్యులకు సంబంధించినది. తెలంగాణ రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు తరువాత ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లికి తీవ్ర అన్యాయం జరిగింది. గత 55 రోజులుగా సత్తుపల్లిని జిల్లా చేయమని కోరుతూ పెద్దఎత్తున అక్కడి ప్రజలు ఆందోళనలో పాల్గొంటున్నారు. ఒక ముఖ్యమంత్రిని, కేంద్ర మంత్రి వంటివారిని అందించిన సత్తుపల్లి తీవ్ర అన్యాయానికి గురైంది. వరంగల్ జిల్లాను 5 జిల్లాలుగా విభజించారు. ఖమ్మం జిల్లా భౌగోళికంగా, వైశాల్యపరంగా, విస్తీర్ణపరంగా ఎంతో వైశాల్యం కలిగి మూడవ జిల్లా చేయడానికి అవకాశమున్న సత్తుపల్లికి తీవ్ర అన్యాయం జరిగింది. అందువల్ల సత్తుపల్లిని జిల్లాకేంద్రంగా ఏర్పాటుచేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. జనాభాపరంగా గానీ వైశాల్యపరంగా గానీ మా సత్తుపల్లిలో అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటుచేసుకోవడానికి వ్యవసాయ యూనివర్సిటీ, బెటాలియన్, డిగ్రీ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు, సింగరేణి గనులు వంటివన్నీ ఉన్నాయి. సత్తుపల్లి, అశ్వరావుపేట రెండు నియోజకవర్గాలను కలిపి సత్తుపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్‌చేసుకున్నాము.

శ్రీ వై. అంజయ్య (షాద్‌నగర్)ః అధ్యక్షా, నిరాదరణకు గురైన వికలాంగులకు గతంలో కేవలం రూ.500 ఇచ్చేవారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు వికలాంగుల పెన్షన్‌ను రూ.1500, వృద్ధులకు, వితంతువులకు రూ.1000 పెంచినప్పటికీ గ్రామీణ ప్రాంతంలో ఒక్కొక్క గ్రామపంచాయతీ కింద ఏడెనిమిది గ్రామాలుంటాయి. వృద్ధులు, వికలాంగుల వారి గ్రామాల నుంచి ఏడెనిమిది కిలోమీటర్ల దూరం వెళ్లి పెన్షన్‌లు తీసుకోవలసి వస్తున్నది. కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విలేజ్ సెక్రటరీలు, వీఆర్‌ఓల ద్వారా పెన్షన్‌లు చెల్లించే ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశంపైన న్యాయం చేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం)ః అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలోనే 40వేల మంది చేనేత మగ్గాల మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో అనేక రకాల చేనేత ఉత్పత్తులు తయారుచేసే ప్రావీణ్యం ఉన్న రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం. చేనేత, జౌళి శాఖలను వేరుచేసి విధివిధిగా నిధులు కేటాయించాలి. పూర్తిగా ఖర్చు చేయడానికి వేరువేరు పాలసీలను రూపొందించాలి. చేనేత ఉత్పత్తుల ధర, మార్కెట్ ధర కల్పించాల్సిన అవసరమున్నది. దీని గురించి ఒక అధ్యయన కమిటీ ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికులందరు ప్రభుత్వానికి వారి గోడును విన్నవించుకునేందుకు హైదరాబాదుకు వచ్చారు. వీరి సమస్య చాలా న్యాయమైనది కాబట్టి చేనేత కార్మికులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ రసమయి బాలకిషన్ (మానకొండూరు)ః అధ్యక్షా, మాది కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం. హైదరాబాదు నుంచి రామగుండం వరకు వెళ్లే రాజీవ్ రహదారి మా నియోజకవర్గంలో 40 శాతం పోతున్నది. రాజీవ్ రహదారి అంటేనే ఒక మృత్యువు రహదారిగా పేరున్నది. ఆ రోడ్డు వెంట వెళ్లిన వ్యక్తి ఇంటికి చేరుకునే వరకు అభద్రత కల్గిస్తున్నది. ఆ రోడ్డు సౌకర్యంగా లేదని, అందులో చాలా అవకతవకలు జరిగాయని గతంలో హౌస్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. సంవత్సరం గడచినప్పటికీ ఆ రోడ్డుమీద ఎలాంటి మార్పులు జరగలేదు గానీ ఆ రోడ్డు మీద టోల్‌ట్యాక్స్ వసూలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఏ స్టేజి మీద లైటింగ్ సిస్టం, సేఫ్టీగార్డ్స్ లేనందున మొన్న తోటపల్లి దగ్గర తెలంగాణ జాగృతికి సంబంధించిన ఒక యువజన అధ్యక్షుడు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ముఖ్యంగా రోడ్డు పూర్తిగా భద్రతకు అనుకూలంగా లేనప్పుడు టోల్‌ట్యాక్స్‌లు వసూలు చేయడం సరైంది కాదు కాబట్టి వెంటనే సదరు రోడ్డును సౌకర్యవంతంగా మార్చేందుకు చర్యలు తీసుకొని మార్చాల్సిన అవసరమున్నదని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర)ః అధ్యక్షా, హైదరాబాదు నగరంలో రోడ్లు పూర్తిగా పాడైపోయి చాలా దుర్భరంగా నరకంగా మారడం వలన విపరీతమైన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. గత కాంగ్రెస్ ప్రభుత్వం కృషి, శ్రమతో విశ్వనగరంగా మార్చిన ఈ హైదరాబాదును ఇప్పుడు ఆ రోడ్ల మీద ప్రయణం చేస్తున్న ప్రయాణీకులందరికీ సమస్యలను తెచ్చిపెడుతున్నది. ఆటోలలో ప్రయాణం చేసేవారి నడుములు విరిగే పరిస్థితి ఉన్నది. కార్లలో ప్రయాణం చేసేవారి కార్లేమో వర్క్‌షాపులకు వెడుతున్నాయి. నడిచివెళ్లే పాదచారులేమో హాస్పటళ్లకు వెళ్లాల్సిన పరిస్థితులున్నాయి. ఈ హైదరాబాదు నగరంలో రోడ్లు వేశామని చెప్పి వేయకుండానే బిల్లులు వేసుకొని చాలామంది కాంట్రాక్టర్లు, అధికారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని మోసం చేశారనే విషయాన్ని కూడా నగరంలో చాలా చూశాము. అందువల్ల హైదరాబాదు నగరాన్ని రక్షించుకోవాల్సిన అవసరమున్నది. గత పాలకులు విశ్వనగరంగా తయారుచేసిన హైదరాబాదు నగరాన్ని గత రెండు సంవత్సరాలుగా ఏ మాత్రం చర్యలు తీసుకోకపోవడం వల్ల రోడ్లు పాడైపోయి, కాలుష్యం పెరిగి ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగి హైదరాబాదు నగరానికి రావాలంటేనే భయపడే పరిస్థితి ఉత్పన్నమవుతున్నది. నిన్న ఓల్డ్‌సిటీలో చూశాను. ఈరోజు న్యూ సిటీలో కూడా శాసనసభకు వస్తూ చూశాను. రహదారులు మన్మత్తులకు నోచుకోక ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఏర్పడుతున్నాయి. అందువల్ల దీనిమీద ప్రభుత్వం తప్పనిసరిగా దృష్టిసారిస్తుందని ఆశిస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. ఇప్పటికే రోడ్లు వేసే కార్యక్రమం మొదలుపెట్టడం జరిగింది.

శ్రీ చల్లా ధర్మారెడ్డి (పరకాల)ః అధ్యక్షా, ఈ అంశం రెవెన్యూ శాఖకు సంబంధించినది. మా పరకాల నియోజకవర్గంలో మూడు మండలాలు కూడా "కుడా" లిమిట్స్‌లో ఉన్నాయి. దీని గురించి గతంలో కూడా సభలో మాట్లాడటం జరిగింది. సాదాబైనామా కాగితాల గురించి పేద రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దాంట్లో భాగంగా మా పరకాల నియోజకవర్గంలోని సంగెం, ఆత్మకూరు, గీసుకొండ మూడు మండలాలు "కుడా" పరిధిలో ఉండటం వలన సాదాబైనామాలను యాక్సెప్ట్ చేయకపోవడం వలన రోజు క్రైం రేషియో పెరుగుతున్నది. పోలీస్ స్టేషన్‌లో రోజూ గొడవలు జరుగుతున్నాయి. కాబట్టి దయచేసి సదరు అంశం గురించి రెవెన్యూ శాఖామాత్యులు గారిని మరియు ముఖ్యమంత్రి గారిని ఆలోచన చేయాల్సిందిగా కోరుతున్నాను. కొత్తగా మంజూరైన టెక్స్‌టైల్ పార్కు సంగెం, గీసుగొండ మండలంలోనే వచ్చింది. దానికి కావలసిన భూమిని సేకరించి రిజిస్ట్రేషన్ చేసుకోవడం కోసం ప్రత్యేకంగా సాదాబైనామాలను యాక్సెప్ట్ చేయమని జి.ఓ విడుదల చేయడం జరిగింది. ఆ జి.ఓను అనుసరించి అదే విధంగా మూడు మండలాలలో కనీసం మూడు నెలలైనా వ్యవధినివ్వాలని గౌరవ మంత్రివర్యులను మీద్వారా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము.

**12.00 మ.**

جناب احمد بن عبداللہ بلعلہ (Janab Ahmed Bin Abdullah Balala): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کے علم میں ایک چیز لانا چاہتا ہوں۔ فی الحال حیدرآباد میں جگہ جگہ سڑکوں کو کھود دیا جا رہا ہے۔ ریلائنس والے ہر جگہ ہر روڈ ہر گلی کھود کر چھوڑے رہے ہیں ہم نے حال ہی میں منظور کروا کر ڈالے ان تمام کو کھود کر وہ تباہ کر دے رہے ہیں۔ وہ لوگ کہہ رہے ہیں کہ انہوں روڈ کٹنگ کے پیسے ادا کئے ہیں۔ وہ باپ کی جاگیر سمجھ رہے ہیں جو مرضی لا لا کر کٹ کر دے رہے ہیں۔ عوام گھروں سے نکل رہی ہے گر رہی ہے مر رہی ہے ان کو کوئی فکر نہیں ہے۔ تو میں حکومت سے یہ کہنا چاہوں گا کہ وہ لوگ روڈ کٹنگ کر رہے ہیں اس سے پہلے ایک ایک stretch کا sanction کریں tender call کریں اور work order دیں۔ جیسے ہی وہ کھودیں فوراً اس کا restoration کریں۔ وہ لوگ صرف main road کے پیسے ادا کر کے پوری گلیاں توڑ پھوڑ دے رہے ہیں۔ میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہوں گا کہ آپ دیکھئے کہ GHMC کے کروڑوں روپئے تباہ ہو رہے ہیں اور سڑکیں تباہ ہو رہی ہیں جن کی وجہ سے لوگوں کو تکلیفوں کا سامنا کرنا پڑ رہا ہے۔ میں آپ کے ذریعہ حکومت کے علم میں یہ لانا چاہ رہا ہوں۔ شکریہ۔

جناب محمد محمود علی (Janab Md.Mahamood Ali): معزز رکن اسمبلی بلعلہ صاحب نے جو کہا اس کو نوٹ کر لیا گیا۔

శ్రీ ఆర్. రవీందర్ కుమార్ (దేవరకొండ): అధ్యక్షా, ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రాజెక్టుల్లో, చెరువుల్లోకి నీళ్లొచ్చినప్పటికి దురదృష్టకరంగా మా దేవరకొండ నియోజకవర్గంలో సాధారణ వర్షపాతానికన్నా 49 శాతం తక్కువ వర్షపాతం ఈ సంవత్సరం నమోదైంది. త్రాగునీటికి తీవ్ర ఎద్దడి ఎదుర్కొంటున్నాము. హైర్డ్ బోర్ల ద్వారా, ట్యాంకర్ల ద్వారా ప్రస్తుతం నీటిని సరఫరా చేస్తున్నాము. మహబూబ్‌నగర్ జిల్లాలోని చెరువులు, కుంటలు నీళ్లతో నిండిపోయాయి. కావున, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా డిండి ప్రాజెక్టులో నీళ్లు నింపినట్లైతే త్రాగునీటి సమస్య తీరుతుంది. ప్రజలు త్రాగునీటి కోసం ఆందోళనలు చేస్తున్నారు. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి మరియు మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చాము. అధికారులతో మంత్రి గారు మాట్లాడారు. గుడిపల్లి దగ్గర గల రెండో మోటార్‌ను ఆపివేసినట్లుగా తెలుస్తోంది. ఒకటే మోటార్‌ను నడపడంవల్ల డిండికి నీళ్లు రావడం లేదు. డిండి రిజర్వాయర్ నింపనిదే మా సమస్య పరిష్కారం కాదు. మా త్రాగు నీటి సమస్యను తప్పనిసరిగా పరిష్కారం చేయాలని ఇరిగేషన్ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. రాష్ట్రంలో నీళ్లు రాని ఏకైక ప్రాజెక్టు డిండి రిజర్వాయరే. బోర్లు బావులు ఎండిపోయి త్రాగునీటికి కూడా ఇబ్బంది పడుతున్న పరిస్థితిని వారు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఆ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఆ విషయాన్ని సానుకూలంగా పరిశీలిస్తాము.

جناب ٹی راجا سنگھ (Janab T.Raja Singh): اسپیکر صاحب! میرے حلقہ اسمبلی میں ہر سال جملہ 46 دن نمائش لگتی ہے جس کی وجہ سے وہاں پر ٹرافک کا مسئلہ بہت بڑھ رہا ہے اور وہاں میٹرو ریل کا بھی کام چل رہا ہے۔ اس کی وجہ سے بھی ٹرافک کا مسئلہ پیدا ہو رہا ہے۔ صاحب! اگر ہم دوسری ریاستوں میں دیکھیں گے تو ہر ریاست میں نمائش لگتی ہے مگر شہر سے باہر لگتی ہے۔ میرے حلقہ اسمبلی میں جو نمائش لگتی ہے اگر ہم اس کو شہر سے باہر پچاس یا سو ایکڑ میں بہت ہی اچھی اگر تعمیر کریں گے تو ہمارے پاس ٹورزم بھی بڑھے گا۔ میرے حلقہ اسمبلی میں ایس سی، ایس ٹی، بی سی طبقہ کے تقریباً دس ہزار ایسے لوگ ہیں جن کے پاس مکان نہیں ہے۔ میں حکومت تلنگانہ سے بھی گزارش کرنا چاہتا ہوں کہ جہاں نمائش لگتی ہے 19 ایکڑ زمین ہے شہر میں اتنی بڑی زمین نہیں ہے جو میرے حلقہ اسمبلی میں ہے۔ میں آپ سے گزارش کرنا چاہتا ہوں کہ جن کے پاس مکان نہیں ہے میرے حلقہ اسمبلی میں میں نے ایسے دس ہزار لوگوں کی نشاندہی کی ہے۔ جو ڈبل بیڈ روم اسکیم چل رہی ہے اگر وہاں پر ان کو مکان بنا کر دیں گے تو بہت اچھا رہے گا۔ میں آپ سے گزارش کرنا چاہتا ہوں۔

శ్రీ నాయిని నరసింహా రెడ్డి: గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. తప్పకుండా పరిష్కారం చేయబడుతుంది.

శ్రీ తాటి వెంకటేశ్వర్లు (అశ్వారావుపేట): భద్రాద్రి కొత్తగూడెం నూతన జిల్లాగా ఏర్పడిన సందర్భంలో మా అశ్వారావు పేట పూర్తిగా గిరిజన ప్రాంతం. జలగం వెంగళ రావు గారు ముఖ్యమంత్రి ఉన్న సమయంలో మా ప్రాంతంలో మూకమామిడి, పెద్దవాగు ప్రాజెక్టులను నిర్మాణం చేశారు. దానికి సంబంధించిన కాలువల షెటర్‌లు, ఇతర మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉన్నది. మూకమామిడి ప్రాజెక్టు పూర్తిగా గిరిజన ప్రాంతానికి సంబంధించినది. ఈ రెండు ప్రాజెక్టులు నేటివరకు పూర్తిస్థాయిలో పని చేయడం లేదు. ఈ ప్రాజెక్టులను పూర్తి స్థాయిలో నిర్మాణం చేయాలని అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పుడు నాబార్డుకు పంపించామని, ప్రభుత్వ దృష్టిలో ఉన్నదని చెప్పడం జరిగింది. ఇరిగేషన్ శాఖ మాత్యులు తప్పకుండా న్యాయం చేయాలని కోరుతున్నాము.

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన మూకమామిడి, పెద్దవాగు ప్రాజెక్టుల విషయాలను నోట్ చేసుకున్నాము. ఆ అంశాన్ని సానుకూలంగ పరిశీలిస్తాము.

శ్రీ ఆర్. కృష్ణయ్య (ఎల్.బి.నగర్): తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో, మునిసిపాలిటీల్లో కలిసి 150,000 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులు పనిచేస్తారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు సరిగా ఇవ్వకపోవడమే కాకుండా ఇచ్చే జీతంలో జీపిఎఫ్,ఈఎఫ్ మరియు ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలకు కమిషన్‌ను ఇచ్చి ఉద్యోగస్తులకు జీతం తక్కువగా ఇస్తున్నారు. ఔట్‌సోర్సింగ్ విధానం వల్ల ఏజెన్సీలు బాగుపడుతున్నాయి కానీ ఉద్యోగులు బాగుపడటం లేదు. గతంలో మునిసిపాలిటిలో జరిగిన నాలుగు కోట్ల రూపాయల కుంభకోణం ఉదాంతమే దీనికి ఉదాహరణ. డిపార్ట్‌మెంటుల్లోని ఉన్నతాధికారులకు ఏజెన్సీలకు సంబంధం ఉండటం వల్ల వాస్తవంగా 70-80 మందే పనిచేసినప్పటికి 100 మంది పనిచేస్తున్నారని బోగస్ లెక్కలు చూపించి ప్రభుత్వం నుంచి డబ్బులు డ్రా చేస్తున్నారు. ఈ విధానంలో ఉద్యోగులకు భద్రత లేదు. ఉద్యోగుల అభద్రతా భావాన్ని తొలిగించి కాంట్రాక్టు, రెగ్యులర్ విధానాలు ఏర్పాటు చేయాలి. ఔట్‌సోర్సింగ్ విధానం ఇక ఉండదని, ఉద్యోగ భద్రత ఉంటుందని, కాంట్రాక్టు మరియు రెగ్యులర్ విధానాలే ఉంటాయని ముఖ్యమంత్రి గారు గతంలో అనేక సార్లు తెలియజేశారు. ఔట్‌సోర్సింగ్ విధానాన్ని ఎత్తివేసి కాంట్రాక్టు విధానాన్ని తీసుకురావాలి. కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న వారిని సాధ్యమైనంత వరకు పర్మినెంట్ చేస్తామని, ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను, లెక్చరర్లను, అనేక రంగాల్లో పని చేస్తున్న వారిని పర్మినెంట్ చేస్తామని ముఖ్యమంత్రి గారు మొన్న తెలియజేయడం జరిగింది. ఔట్‌సోర్స్ ఉద్యోగులందరికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ కాంట్రాక్టు విధానంలోకి తీసుకురావాలని, కాంట్రాక్టు ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: గౌరవ సభ్యులు తెలిపిన అంశాలను నోట్ చేసుకున్నాము. మా దృష్టికి కూడా ఆ సమస్యలు వచ్చాయి. 10,000 రూపాయలకు చెల్లించినట్లుగా సంతకం పెట్టించుకొని కేవలం 6000 రూపాయలు మాత్రమే ఇవ్వడం, 60-70 మంది ఉద్యోగులు పనిచేస్తున్నప్పటికి 100 మంది ఉద్యోగుల డబ్బులు డ్రా చేయడం, ఏజెన్సీలు మారినప్పుడల్లా ఉద్యోగులను మార్చే అంశాలు మా దృష్టిలో ఉన్నాయి. మా శాఖలో ఈ అంశాలపై కూలకంషంగా చర్చించుకొని రాబోయే కాలంలో అవకతవకలు లేకుండా ఉండేందుకు తప్పకుండా ప్రయత్నిస్తాము. కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు ఆ ప్రాసెస్ కొనసాగుతోంది.

శ్రీ కె.విద్యాసాగర్ రావు (కోరుట్ల): చక్కెర పరిశ్రమ తెలంగాణలో అతి పెద్దది. తెలంగాణలో బోధన్, మెదక్, మెట్‌పల్లిలో చక్కెర పరిశ్రమలు ఉన్నాయి. రెండు సంవత్సరాల నుంచి పరిశ్రమలు పని చేయని పరిస్థితుల్లో ఉన్నాయి. రైతులు చెరుకు పంటలపై ఆధారపడినందున చెరుకు పరిశ్రమలను ప్రారంభించాలని రైతాంగం కోరుతున్నది. కావున ఫ్యాకర్టీల విషయంలో తగు చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ డి.మాధవ రెడ్డి (నర్సంపేట): వరంగల్ పాత జిల్లాలో బిల్ట్ రేయాన్ ఫ్యాక్టరిని నెలకొల్పి సుమారు 2000 మంది కార్మికులకు 1975వ సంవత్సరం నుండి మొన్నటి వరకు ఉపాధి కల్పించడం జరిగింది. గత రెండు సంవత్సరాల నుండి ముడిసరుకుల రేట్లు అధికంగా పెరిగినందున గిట్టుబాటు లేదని యాజమాన్యం ఆ పరిశ్రమను మూత వేయడం జరిగింది. ప్రభుత్వం యాజమాన్యానికి 30 కోట్ల రూపాయలను రాయితీగా ఇచ్చి పరిశ్రమన నడిపిస్తామని చెప్పినట్లు వార్తపత్రికల్లో రావడాన్ని చూసామే కానీ దానిని ఇంతవరకు తిరిగి ప్రారంభించం లేదు. మంత్రి గారు, మీరు, అక్కడ ఉన్న పెద్దలు చందులాల్‌గారు చొరవ తీసుకొని ఆ పరిశ్రమను తిరిగి ప్రారంభించేలా కృషి చేస్తే ఉపాధి పరిశ్రమలు వస్తాయని చెప్పినదానికి ఫలితం ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము.

**12.10 మ.**

جناب باجی ریڈی گووردھن (Janab Baji Reddy Goverdhan): صاحب، میری گزارش ریونیو منسٹر صاحب سے ہے۔ اب حکومت تلنگانہ آچکی ہے، اس سے پہلے جو revenue villages تھے، ان میں ایک revenue village کا نام ریونیو ولیج میں تین گرام پنچایت رہتے ہیں۔ تین گرام پنچایت میں ایک وی آر او کو تین گاؤں کو دیکھنا پڑتا ہے۔ تین گاؤں میں وہ نہیں رہتا ہے۔ کسی ایک گاؤں میں کام ہوا تو اس گاؤں والے فون کریں تو دوسرے گاؤں کا نام لے کر escape ہو رہا ہے مگر کام نہیں کر رہا ہے۔ اس لئے میری گزارش ہے حضور والا کی یہی گزارش ہے کہ کسی بھی طرح کوشش کرکے ہر گرام پنچایت کو revenue village بنانا چاہئے۔

جناب محمد محمود علی (Janab Md.Mahamood Ali): اسپیکر صاحب! معزز رکن اسمبلی نے جو بات کی وہ نوٹ کرلی گئی ہے۔

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, ఇదే శాసన సభలో ఎస్.సిల ఎ,బి,సి,డి వర్గీకరణకు సంబంధించిన తీర్మానం చేయడం జరిగింది. గతంలో చాలా సార్లు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. వర్గీకరణ అంశం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున ముఖ్యమంత్రి గారు అఖిలపక్ష బృందాన్ని తీసుకెళ్లి ప్రధాన మంత్రితోను, జాతీయ స్థాయిలో ఉన్న ఇతర జాతీయ పార్టీలతో ఏకాభిప్రాయ సాధనకు కృషిచేయాల్సిన అవసరం ఉంది. ఈ సమస్య అనేక సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లోను, తెలంగాణ ఏర్పడిన తరువాత కూడా ఉంది కాబట్టి, దీని పరిష్కారం కోసం ముఖ్యమంత్రి గారు మరింత చొరవ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, రాష్ట్రంలో అత్యున్నతమైన శాసన సభలో చర్చించి యునానిమస్‌గా తీర్మానం చేసి పంపించాము. అక్కడితో ఆగకుండా ఎస్.సి.ల ఎ,బి,సి,డి వర్గీకరణకు సంబంధించి ఇది చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అంశమని గౌరవ ముఖ్యమంత్రి గారు డిప్యూటి సిఎం కడియం శ్రీహరి గారి నాయకత్వంలో ఈ సమస్యను పరిష్కరించమని ప్రధాన మంత్రి గారిని కోరారు. అన్ని పార్టీలు కలిసి తీర్మానించిన ప్రతినే మేము పంపించాము కాబట్టి, అవసరమైతే మీరు కోరినట్టుగా అఖిల పక్షాన్ని కూడా తీసుకుపోతాం. ఈ సమస్య పరిష్కారం విషయంలో తెలంగాణ రాష్ట్ర సమితి పాజిటివ్‌గా ఉంది, సమస్య పరిష్కారం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటోంది.

శ్రీ హనుమంత్ షిండే (జుక్కల్): అధ్యక్షా, జుక్కల నియోజక వర్గంలో 176 గ్రామాలు ఉన్నాయి. తెలంగాణ వచ్చే నాటికి 60 గ్రామాలకు బిటి రోడ్డు కనెక్టివిటీ లేదు. తెలంగాణ ప్రభుత్వంలో 25 గ్రామాలకు బిటి రోడ్డు కనెక్టివిటీ మంజూరు చేశారు. ఇంకా 35 గ్రామాలకు బిటి రోడ్ల అవసరం ఉంది. రెండు సంవత్సరాల తరువాత వర్షాలు పడ్డాయి. అందరం సంతోషంగా ఉన్నాము. కానీ, బిటి కనెక్టివిటీ లేని మా నియోజక వర్గంలోని రోడ్లు గుంతలు ఏర్పడి, కంకర తేలి మోటరు సైకిలు కూడా నడువలేని పరిస్థితిలో 35 గ్రామాల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. కాబట్టి, ఈ సమస్యను పరిష్కరించాలని గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు షిండే గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. తప్పకుండా వారి ఆవేదనతో ఏకీభవిస్తుంది. వారి సమస్య పరిష్కార విషయం సంబంధిత మంత్రి గారికి చేరవేస్తాము.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (కొడంగల్)ః అధ్యక్షా, కొడంగల్ నియోజక వర్గ దివంగత శాసన సభ్యులు నందారం వెంకటయ్య గారు శాసన సభ సభ్యులుగా ఉన్నప్పుడే వారు మరణించడం జరిగింది. కొడంగల్ నియోజక వర్గంలో చాలా కాలం నుండి బస్ డిపో డిమాండ్ ఉంది. వారి చివరి కోరిక కూడా అదే. వారి చివరి కోరికను శాసన సభ తీర్చాల్సి ఉందని ఆనాడు ఆయన సంతాప సందర్భంగా కుముమూరి బాపిరాజు గారు ప్రతిపాదించిగా దాన్ని ఆమోదించడం జరిగింది. తరువాత చాలా కాలం ఆ విషయం మరుగున పడిపోతే నేను శాసన సభ ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు అక్కడి ప్రజలు గుర్తు చేశారు. తరువాత నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదిస్తే ప్రభుత్వం దగ్గర నిధులు లేవు, నిధులు, భూమి రెండూ సమీకరిస్తే కచ్చితంగా అక్కడ బస్ డిపో నిర్మాణం చేస్తామని ఆనాటి ప్రభుత్వాలు చెప్పాయి. ఆ మాట మేరకు ఆనాటి ప్రభుత్వం నాకు లేఖ రాస్తే మా కుటుంబ సభ్యులు 5ఎకరాల భూమిని కొని ఆర్టీసికి ఇవ్వడం జరిగింది. అదే విధంగా బస్ డిపో నిర్మాణానికి రూ.2కోట్లు అవసరమవుతాయని చెప్తే కోటి రూపాయల రాజ్యసభ నిధులను ఇవ్వడం జరిగింది. తరువాత ఆనాటి ఆర్టీసి ఛైర్మన్ సత్యనారాయణ రావు గారు 2014లో పనిని కూడా ప్రారంభించారు. ఈ రెండున్నర సంవత్సరాలలో పదే పదే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినప్పటికీ . . .

(మైక్ కట్ చేయబడింది.)

శ్రీ టి. హరీష్ రావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము.

శ్రీ ఇ. రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి)ః అధ్యక్షా, ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని ఎల్లారెడ్డి టౌన్‌లో రైతు బజారు లేదు. రైతు బజారు వల్ల రైతులకూ, ప్రజలకూ లాభం ఉంటుంది కాబట్టి, రైతు బజారును శాంక్షన్ చేయాలని గౌరవ మార్కెటింగ్ శాఖ మాత్యులను కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు ః అధ్యక్షా, గౌరవ ఎల్లారెడ్డి శాసన సభ్యులు రవీందర్ రెడ్డి గారు చెప్పిన విషయానికి ఇప్పటికే శాంక్షన్ ఇచ్చాము. నిన్ననే సంతకం కూడా పెట్టాను, రేపో మాపో ఆర్డర్స్ కూడా పంపిస్తాము.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): بہت شکریہ جناب اسپیکر صاحب! میں آپ کے ذریعہ ہیلتھ منسٹر صاحب کو ایک بات بتانا چاہتا ہوں کہ میرے علاقہ میں ایک ایریا ہاسپٹل ہے، نامپلی ایریا ہاسپٹل۔ یہ پہلے بالکل نہیں چلتا تھا۔ میں نے اچھ

ڈی ایس چیرمین بننے کے بعد اس دواخانہ کو کافی ترقی دی۔ آج more than 36,000 O.P. آتے، nearly 2,000 in patient رہتے اور 250 delivery cases ہوتے ہیں۔ جون کے مہینے سے وہاں پر scan کرنے کے لئے کوئی Radiologist نہیں ہے۔ میں تین چار بار لیٹر بھی لکھا اور personal request بھی کیا ہوں۔ تو میں آپ کے ذریعہ سے چاہتا ہوں کہ منسٹر صاحب فوراً وہاں پر scan کرنے کے لئے ایک Radiologist بھیجیں۔ اور وہاں پر ایک permanent RMO کی ضرورت ہے۔ تو میں یہی خواہش کرتا ہوں کہ منسٹر صاحب جلد سے جلد اس پر فیصلہ کریں گے۔ شکریہ۔

**12.20 మ.** డా. సి. లక్ష్మారెడ్డిః అధ్యక్షా, నాంపల్లి ఏరియా ఆసుపత్రిలో అవసరమున్న రేడియాలజిస్ట్‌ను సత్వరమే నియమించడం జరుగుతుంది.

శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి (ఇబ్రహీంపట్నం)ః అధ్యక్షా, హైదరాబాద్ హెచ్ఎమ్‌డిఎ పరిధిలో ఉన్న మూడు జిల్లాలకు సంబంధించిన పని తీరును ఒకసారి సమీక్ష చేసుకుంటే, హెచ్ఎమ్‌డిఎ పరిధిలో ఉన్న రంగారెడ్డి, మల్కాజ్‌గిరి, యాదాద్రికి సంబంధించిన 60కిలోమీటర్ల రేడియస్‌లో ఉన్న గ్రామ పంచాయితీలు కానీ, మున్సిపాలిటీలు కాని, హెచ్ఎమ్‌డిఎకు అనుసంధానించకుండా, అవగాహన లేకుండా వాటిని డిస్ మ్యాంటల్ చేయడం, ఎల్ఆర్ఎస్, బిఆర్ఎస్ పరిధిలో లేకుండా, హెచ్ఎమ్‌డిఎ పరిధికి సంబంధించి ఏ జిల్లాలకు నిధులు కేటాయించని పరిస్థితులున్నాయి. గతంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి రిక్వెస్ట్ చేసినప్పటికీ, ఆనాటి ముఖ్య మంత్రి చేసిన పాపాన్ని మేమము అంటకట్టుకున్నామని తెలియజేస్తున్నాను. కనుక ఈ ప్రభుత్వం హెచ్ఎమ్‌డిఎ పరిధిని ప్రక్షాళన చేసి అందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని, ఈ విషయమై ఏదైనా ప్రతిపాదన ప్రభుత్వం నుంచి ఉందా అనే విషయాన్ని తెలియజేయాలని కోరుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీః అధ్యక్షా, గౌరవసభ్యులు తెలిపిన విషయాన్ని నోట్ చేసుకున్నాము.

MR. SPEAKER: Now tea break for 15 minutes.

(The House then adjourned at 12-23 pm for 15 minutes.)

**12.50 మ.** (The House reassembled at 12.50 PM with the Hon'ble Deputy Speaker in the Chair)

## లఘు చర్చ
## "వ్యవసాయ ఆధునికీకరణ, రుణ మాఫీ మరియు పెట్టుబడి రాయితీ చెల్లింపు" గురించి

MADAM DEPUTY SPEAKER: Now Short Discussion on "Modernization of Agriculture including Loan Waver and Payment of Input Subsidy."

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి: తెలంగాణ నూతనంగా ఏర్పడిన రాష్ట్రం. వ్యవసాయము రాష్ట్రప్రభుత్వ ప్రధానమైన ఎజెండా. గ్రామీణ ప్రాంత రైతులు ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. వారిని వలసలు పోకుండా నివారించడానికి దిగుబడి, తలసరి ఆదాయం పెంచడానికి అనేక రకాల ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రభుత్వం అమలుపరుస్తున్నది. మన రాష్ట్రంలో మొత్తం రైతుల సంఖ్య 55.54 లక్షలు ఉంటే అందులో సన్నకారు రైతుల సంఖ్య 34.41లక్షలు అంటే 61.96శాతం , చిన్నకారు రైతుల సంఖ్య 13.27లక్షలు, అంటే 23.9శాతం. మిగతా రైతులు 7.86 లక్షలు అంటే 14.14శాతం. సరాసరి కమతం విస్తీర్ణము 1.12 హెక్టారు ఉంటుంది. రైతాంగానికి సాంకేతిక సలహాలను ఇచ్చి ఏయే భూములలో ఎటువంటి పంటలను పండించాలో నిర్ణయించడానికి భూసార పరీక్షలు చేపిస్తున్నాము. తెలంగాణ మరియు భారత ప్రభుత్వము సంయుక్తంగా తెలంగాణలో గల 55 లక్షల కమతాలకు భూసార పరీక్షలు రెండు సంవత్సరాలలో పూర్తి చేయడానికి ప్రణాళిక చేయడమైనది. 2015-2016 సంవత్సరాలలో 5లక్షల మట్టి నమూనాలను సేకరించి, భూసార పరీక్షలు చేయడము మరియు 21.63 లక్షల భూసార పరీక్ష ఫలితాల కార్డులను రైతులకు అందించడం జరిగినది.

2016-2017 సంవత్సరానికి 5.34 లక్షల మట్టి నమూనాలను లక్ష్యంగా ఉండగా ఇప్పటి వరకు 4.14 మట్టి నమూనాలను సేకరించి, భూసార పరీక్షలు చేయడము మరియు 1.23 లక్షల భూసార పరీక్ష ఫలితాల కార్డును రైతులకు అందించడం జరిగినది. తెలంగాణ రాష్ట్రంలో 44 భూసార పరీక్షకేంద్రాలు కలవు. వీటిలో 28 వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మరియు4 సంచార పరీక్ష కేంద్రాలు పని చేస్తున్నవి. వీటిని బలోపేతం చేయుటకు నిధులు కూడా కేటాయించడము జరుగుతున్నది.

గత ప్రభుత్వాలు వ్యవసాయ విస్తరణ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేశారు. రైతులకు సలహాలు సూచనలు ఇచ్చే వారు కరువయ్యారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వము క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బంది లేకుండా సలహాలు సూచనలు ఇచ్చే విధంగా ప్రతి 5వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారిని ఉండే విధంగా, అదనంగా 1000 వ్యవసాయ విస్తరణ అధికారి పోస్టులను గౌరవ ముఖ్యమంత్రిగారు మంజూరు చేయడం జరిగింది. రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడిన తరువాత ప్రతి జిల్లాకు ఒక జిల్లా స్థాయి, జిల్లా వ్యవసాయ అధికారిని, ప్రతి శాసనసభ నియోజక వర్గానికి ఒక సహాయ వ్యవసాయ సంచాలకుడిని ,ప్రతి మండలానికి ఒకమండల వ్యవసాయ అధికారిని, ప్రతి 5వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారిని నియమించే ఏర్పాట్లు చేయడమైనది.

ప్రస్తుత వ్యవసాయ ఖర్చులు పెరిగిన దృష్ట్యా పెట్టుబడి తగ్గించి దిగుబడి పెంచే క్రమంలో తెలంగాణ ప్రభుత్వము వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు పరుస్తున్నది. వివిధ రకాల ఆధునిక వ్యవసాయ పరికరాలను సరఫరా చేస్తున్నది. ఈ పథకం క్రింద భారీ ఎత్తున ప్రోత్సహకాలను సబ్సిడీగా ఇవ్వడము జరుగుతున్నది. సమాజంలో నిర్లక్ష్యానికి గురి కాబడిన ఎస్.సి, ఎస్.టి రైతులను అభివృద్ధి పథంలోకి తీసుకురావలెననే ఉద్దేశంతో 100శాతం సబ్సిడీ ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలు ఇవ్వడం జరిగినది. అదే విధంగా ఇతరులకు కూడా 50 శాతం సబ్సిడీ ఇస్తున్నారు. గతంలో రైతులకు తక్కువ శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను ఇచ్చేవారు.

రైతులకు పంట రుణాలు సకాలంలో ఇప్పించడానికి రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నది. SCALE OF FINANCEకు అనుగుణంగా రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందచేయడం జరుగుతుంది. వడ్డీలేని రుణాలు మరియు పావలా వడ్డీ రుణాలు రైతులు తాము తీసుకున్న అప్పును ఒక లక్షలోపు 12 మాసాలలో తిరిగి చెల్లించనట్లయితే వడ్డీలేని ఋణం క్రింద గుర్తించి ప్రభుత్వమే వడ్డీని చెల్లిస్తుంది. ఒక లక్ష నుండి మూడు లక్షల వరకు సకాలంలో తిరిగి చెల్లించనట్లయితే పావలా వడ్డీని వసూలు చేస్తుంది. మిగతా వడ్డీ ప్రభుత్వమే భరిస్తుంది.

దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వనంతగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వము, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రైతులకు పంట రుణ మాఫీని అమలుపరిచింది. గరిష్టంగా ఒక కుటుంబానికి ఒక లక్షవరకు వడ్డీతో కలిపి 35.30 లక్షల రైతులకు రుణ మాఫీ చేయడం జరిగినది. ఇప్పటి వరకు రాష్ట్రప్రభుత్వము మూడు విడతలలో రూ.12105.16 కోట్లను విడుదల చేసి రైతుల ఖాతాలలో జమచేయడం జరిగింది. నాలుగవ విడత రుణ మాఫీ రైతులకు సంబంధం లేకుండా ప్రభుత్వమే

చెల్లించడానికి హామీ ఇచ్చినది. తద్వార రైతులు నేరుగా తమ లోన్ రెన్యూవల్ చేసుకొని ఋణం పొందుటకు అవకాశం కల్పించింది. గతంలో కేంద్రం, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఓవర్ డ్యూ అకౌంట్స్‌కు మాత్రమే రుణ మాఫీని వర్తింపచేశాయి. తెలంగాణ ప్రభుత్వము క్రొత్త మరియు పాత రుణ బకాయిలకు మాఫీ వర్తింపచేసింది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు రైతాంగాన్ని ఆదుకుని తదుపరి పంట వేసుకోవడానికి పెట్టుబడి కొరకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. 2009 నుంచి రైతులకు చెల్లించాల్సిన ఇన్‌పుట్‌సబ్సిడీ పాత బకాయిలను తెలంగాణ ప్రభుత్వం వచ్చినవెంటనే, రూ.48043 లక్షలు సత్వరమే బ్యాంకుల ద్వారా చెల్లింపు చేశారు. తదుపరి వచ్చిన వైపరిత్యాలకు కూడా ప్రభుత్వం రూ.82186.45 లక్షలు ఇవ్వడం జరిగినది. ఆన్‌లైన్ పంపిణీ పురోగతిలో ఉన్నది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతులకు సకాలంలో సరిపడా విత్తనాలు సరఫరా చేయడం జరుగుతోంది. గతంలో మండలంలో ఒక విత్తన విక్రయ కేంద్రం ద్వారా రైతులకు విత్తనాలు పంపిణీ చేసేవారు. దీని వలన రైతులు క్యూలో గంటల తరబడి నిలబడి, చెప్పులు క్యూలో పెట్టి గంటల తరబడి, రోజుల తరబడి పడిగాపులు కాసేవారు ఇబ్బందులు ఎదుర్కోవడం మరియు లాఠి ఛార్జీ లాంటి సంఘటనలు కూడా చవిచూశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో సరిపడు విత్తనాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతు ముంగిటకే రాయితీపై విత్తనాలు పంపిణి చేయబడుతుంది. వివిధ పంటలలో అధిక దిగుబడి సాధించుటకు నూతన వంగడాలను అందుబాటులో తేవడం జరుగుతున్నది. రాష్ట్రాన్ని విత్తన భాండాగారంగ అభివృద్ధి చేసే దిశలో గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు విత్తన ఉత్పత్తిని ప్రోత్సహించడం మరియు రైతు పండించిన విత్తనాలకు ఎగుమతులను కూడా ప్రోత్సహించడం జరుగుతుంది.

కల్తీ విత్తనాలు సరఫరా చేసిన కంపెనీల పై తెలంగాణ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. ఖమ్మం, వరంగల్, నల్గొండ మరియు జోగులాంబ జిల్లాలో ఈ మధ్య కాలంలో, కల్తీ విత్తనాలు సరఫరా చేసిన కంపెనీలు మరియు వ్యక్తులపై కఠినంగా వ్యవహరించి క్రింది చర్యలు తీసుకోవడం జరిగింది. 135 డీలర్ లైసెన్సులు, 9సెంట్రలైజ్‌డ్ సీడ్ లైసెన్స్‌లను రద్దు చేయడం, 17 క్రిమినల్‌కేసులను నమోదు చేయడం జరిగినది. అదే కాకుండా రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా 5 కంపెనీలకు చెందిన యజమానులు, వ్యక్తుల పై పీడీ యాక్ట్‌ను నమోదు చేసి జైలుకు పంపడం జరిగినది. అంతే కాకుండా రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా నష్టపోయిన రైతులు 2556 మందికి, కంపెనీ ద్వారా రూపాయలు ఒక కోటి యాభై ఏడు లక్షల అరవై ఐదు వేలు నష్టపరిహారం ఇప్పించడం జరిగినది.

వానాకాలం, యాసంగి పంట కాలానికి రైతులకు సరిపడా అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచడం జరుగుతున్నది. ఎరువు బస్తా కొనాలంటే రోజుల తరబడి క్యూలో నిలబడాల్సిన అవసరం వచ్చేది. గతంలో ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఎరువులను సకాలంలో సరఫరా చేస్తున్నాము. మార్క్‌ఫెడ్ సంస్థను నోడల్‌ఏజెన్సీగా నియమించి తద్వారా రైతులకు, ఎరువులను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా నేరుగా పంపిణి చేయడం జరుగుతున్నది. నత్రజని వినియోగ సామర్థ్యము పెంచడానికి NEEM COATED యూరియా వినియోగాన్ని ప్రోత్సహించడం జరుగుతుంది. భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల వినియోగంపై రైతులకు సలహాలు సూచనలను ఇవ్వడం జరుగుతుంది.

గతంలో విద్యుత్తు సరఫరా సరిగా లేనందు వలన వేలాది మోటార్స్ మరియు ట్రాన్సఫార్మర్లు కాలడం జరిగేవి. విద్యుత్తు సరఫరా మరియు వోల్టేజ్ సక్రమంగా ఉండడం వలన కరెంటు మోటరులు మరియు ట్రాన్స్‌ఫార్మర్లు కాలడం ఎక్కడ జరగలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న చర్య వలన రైతులకు అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేయడం జరుగుతుంది. రైతులు పండించిన వివిధ పంటలకు కనీస మద్దతు ధర ఇప్పించడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాము. రైతులు తమకు అనుకున్న ధర రానప్పుడు ధాన్యాన్ని నిలువ చేసుకొని 75 శాతం ధరను వడ్డీలేని ఋణంగా ఆరు నెలలు గరిష్టంగా రూపాయలు రెండు లక్షల వరకు పొందడానికి రైతు బంధు పథకం అమలుపరచడం జరిగినది.

**1.00 మ.**

ఇంత వరకు రాష్ట్రంలో రైతులు ధాన్యం దాచుకోడానికి, ఎరువులు నిలువ చేసుకోవడానికి నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు మాత్రమే ఉండేవి. ధాన్యం నిలువ చేసుకోవడానికి రైతులు గోదాములలో స్థలము అడిగినపుడు గోదాముల్లో ఖాళీ లేదని సమాధానము వచ్చింది. రైతు అవసరాలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వము గిట్టు బాటు ధర వచ్చేవరకు పంట ధాన్యం నిలువ చేసుకోనేటందుకు రెండు సంవత్సరాల కాలంలోపే 17 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను, రూ.1,024 కోట్ల వ్యయంతో, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించడం జరిగింది. వీటితో రాష్ట్రంలో మొత్తము 21లక్షా 50 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి గోదాములను ఏర్పాటు చేసుకోవడం జరుగుతున్నది.

## పంట భీమా పథకం:

రాష్ట్ర ప్రభుత్వము రైతు యూనిట్‌గా, పంట భీమా పథకాన్ని అమలు చేయడానికి, శాసన సభలో మరియు శాసన మండలిలో తీర్మానించి కేంద్రానికి సిఫారసు చేసి పంపించడము జరిగినది. ఏ రాష్ట్రం కూడా ఇలాంటి తీర్మానం చేయలేదు. కేంద్రానికి సిఫారసు చేసిన మేరకు ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకంలో వడగండ్ల వర్షము వలన, పంట నీట మునగడం వలన, కోత అనంతరం పొలంలో ధాన్యానికి నష్టం జరగడం వలన, వ్యక్తి గతంగా నష్టపరిహారం ఇవ్వడము జరుగుతుంది. ఈ పథకంలో భాగంగా జిల్లాలో ఒక ప్రధాన పంటను గ్రామ యూనిట్ గా మరియు ఇతర పంటలకు మండలం లేదా మండలాల యూనిట్‌గా, పంట భీమా పథకం అమలు చేస్తున్నాము. ఈ పథకం పంట ఋణము పొందిన మరియు పొందని రైతులకు ఎవరైతే ప్రీమియం చెలిస్తారో వారికి వర్తిస్తుంది.

## మిషన్ కాకతీయ:

గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశం మేరకు, రైతాంగ అవసరాలను గుర్తించి అనేక సంవత్సరాలు మరమ్మత్తులకు నోచుకోని చెరువులను, మిషన్ కాకతీయ క్రింద పునరుద్ధరించడం జరుగుతున్నది. గతంలో ఒక చెరువు మంజూరుకు సంవత్సరం పట్టేది. ఇప్పుడు రాష్ట్రంలో సుమారు 16,000 చెరువులను రూ.4,000 కోట్లతో మరమ్మత్తు చేయడం జరిగింది. భవిష్యత్తులో అవసరాలను గుర్తించి కరువు శాశ్వత పరిష్కారం కోసం గౌరవ ముఖ్య మంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రాజెక్ట్ రీ డిజైన్ చేసి వచ్చే 5 సంవత్సరాలలో రూ.1 లక్షా 50 వేల కోట్లతో కోటి ఎకరాలకు నీరు ఇచ్చే భగీరథ ప్రయత్నం జరుగుతోంది.

## సమాచార సాంకేతిక పరిజ్ఞానము (ICT)

ఇంటర్‌నెట్ ద్వారా వ్యవసాయ సమాచారం: [AGRISNET]

ఆధునిక సాంకేతిక వ్యవసాయ సమాచారాన్ని మరియు సేవలను రైతులకు ఇంటర్ నెట్ వంటి ఆధునిక మాధ్యమాల ద్వారా త్వరితంగా, సమర్థవంతంగా అందించడం జరుగుతోంది. NeGPA ద్వారా G2B, G2G మరియు G2C/F సేవలను అందిస్తున్నాము.

ఆన్‌లైన్ లైసెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టం [OLMS] ద్వారా ఇన్‌పుట్ డీలర్లకు ఆన్‌లైన్ పద్ధతిలో లైసెన్స్‌లు మంజూరు చేయడం, తద్వారా పారదర్శక విధానము అమలు పరచడము జరుగుతున్నది. వ్యవసాయ యాంత్రీకరణ పథకం ఆన్‌లైన్ ద్వారా అమలు చేయడము మరియు కిసాన్ పోర్టల్ ద్వారా రైతుల సమగ్ర సమాచారాన్ని సేకరించి పొందు పరచడము జరుగుతున్నది.

## ఆధునిక పద్ధతుల ద్వారా ఉద్యాన రంగ అభివృద్ధి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రైతుల ప్రయోజనార్ధం ఈ క్రింది పథకాలు ఆధునీకరణ పద్ధతుల ద్వారా అమలు చేయబడుతున్నవి.

### 1. తెలంగాణ రాష్ట్ర సూక్ష్మ నీటి సేద్య పథకము:

ఈ పథకం ద్వారా రైతులకు బిందు మరియు తుంపర సేద్య పరికరాలు రాయితీ పై అందించబడుతున్నవి. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలకు అనుగుణంగా దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు ఈ పథకం క్రింద రాయితీలు కల్పించబడుచున్నవి.

ఈ పథకం ద్వారా షెడ్యూల్డ్ కులాలు, తెగల రైతులకు 100 శాతం రాయితీ, వెనుకబడిన రైతులు మరియు సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం రాయితీ, ఇతర రైతులకు 80 శాతం రాయితీ అమలు చేయబడుతున్నది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు సూక్ష్మ నీటి సేద్య పథకం క్రింద గరిష్టంగా ఒక హెక్టారుకు ఒక లక్ష రూపాయల సబ్సిడీ ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతు అవసరాలను గుర్తించి గౌరవ ముఖ్య మంత్రి గారి ఆదేశాల మేరకు ప్రతి రైతుకు గరిష్టంగా 12.5 ఎకరాలకు రూ.6 లక్షల సబ్సిడీ అందజేస్తున్నాము. దీని కొరకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ నిధులకు తోడుగా నాబార్డ్ నుండి రూ.874 కోట్లు కలిపి మొత్తం రూ.1,092 కోట్లు. ఒక సంవత్సరంలో రైతులకు కేటాయిస్తున్న 3.15 లక్షల ఎకరాలలో సూక్ష్మ నీటి సేద్య పథకం అమలు చేయుట జరుగుతున్నది.

గత 3 సంవత్సరాలలో ఈ పథకం క్రింద 2 లక్షల 37వేల ఎకరాలలో 758.32 కోట్ల వ్యయంతో బిందు మరియు తుంపర సేద్య పరికరాలు అమర్చడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వం గత నవంబర్ మాసంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం అమలు చేస్తున్న తీరుతెన్నులను ప్రశంసిస్తూ ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్రం చేస్తున్న పనిని అధ్యయనం చేయవలసిందిగా కోరడం జరిగింది.

### 2.పాలీ హౌస్‌లు / హరిత గృహాలు:

ఇది వరకు గత ప్రభుత్వాలు పాలీ హౌస్ కొరకు ఎకరాకు గరిష్టంగా 50 శాతం సబ్సిడీ ఇచ్చేవారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ఈ విస్తీర్ణ పరిమితిని గరిష్టంగా 3 ఎకరాలకు పెంచడం జరిగింది. అదే విధంగా 75 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతున్నది.

గత ప్రభుత్వ కాలంలో తెలంగాణలో కేవలం 129 ఎకరాలలో 24 కోట్ల సబ్సిడీ ఇవ్వడం జరిగింది.

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు 1005 ఎకరాల్లో, రూ.301.5 కోట్ల పాలీ హౌస్‌లకు పరిపాలనా పరమైన అనుమతులు ఇచ్చి, 600 ఎకరాలలో వివిధ పంటలు వేయడం జరిగింది. మిగిలిన నిర్మాణాలు వివిధ పురోగతి దశలలో ఉన్నవి.

**3. రాష్ట్రీయ కృషి వికాస యోజన (ఆర్‌కేవివై), ఈ పథకం క్రింద అమలు చేయబడుతున్న ముఖ్య కార్యక్రమాలుః**

కూరగాయల విత్తనాలు 50 శాతం రాయితీతో హైబ్రిడ్ కూరగాయల విత్తనాల సరఫరా మరియు ఉల్లి విత్తనాలు 75 శాతం రాయితీ. ఆలు గడ్డ సాగు ప్రోత్సాహానికి ఎకరాకు రూ.5,000 రాయితీ ఇవ్వడం జరుగుతుంది.

శాశ్వత పందిర్ల నిర్మాణానికి గాను 50 శాతం రాయితీ, ఒక ఎకరాకు లక్ష రూపాయల చొప్పున రెండున్నర ఎకరాలకు పరిమితితో రాయితీ అందించడం జరుగుతున్నది.

ఇప్పటి వరకు 5000 ఎకరాలలో శాశ్వత పందిర్ల నిర్మాణాలపై రాయితీ ఇవ్వడం జరిగింది.

**4పసుపు సాగు మరియు స్పైస్ పార్క్ః**

పసుపు సాగులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది.

చాలా మంది పసుపు రైతులు తక్కువ దిగుబడులు మరియు కార్క్యూమిన్ శాతం తక్కువగా ఉన్న వంగడాలను సాగు చేస్తున్నారు మరియు ఎకరాకు దాదాపు 10 క్వింటాళ్ల విత్తనం వాడటం జరుగుతుంది.

ఆధునీకరణ పద్ధతుల ద్వారా ఈ విత్తపు రేటుని 2 క్వింటాళ్లకు తగ్గించి మరియు మేలు రకమైన పసుపు వంగడాల సాగును చేపట్టడానికి రైతులను సమాయత్తం చేయడం జరిగింది.

ఆదిలాబాద్ జిల్లా దనోర గ్రామంలో క్రాంతి కుమార్ అనే రైతు సేలం అనే నూతన పసుపు వంగడం సాగు చేస్తుండడం వలన ఆ గ్రామంలో సుమారు 7,600 పసుపు రైతులతో రాష్ట్ర స్థాయి అవగాహనా సదస్సు నిర్వహించి 200 టన్నుల విత్తనం రాయితీ పై పసుపు రైతులకు అంధించడం జరిగింది. సుమారు 7,600 పసుపు రైతులతో ఆదిలాబాద్ జిల్లా దనోర గ్రామంలో క్రాంతి కుమార్ అనే రైతు క్షేత్రంలో నేనే స్వయంగా ఆ మీటింగ్‌లో పాల్గొనడం జరిగింది.

స్పైస్ పార్క్ మంజూరు కోసం కేంద్ర ప్రభుత్వానికి కూడా నివేదించాము, వారు మొదట నిధులు ఇస్తామన్నా తరువాత మాట మార్చి నిధులు ఇవ్వనందున తెలంగాణ ప్రభుత్వం రైతు శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, పసుపు రైతుల సర్వతోముఖాభివృద్ధి ధ్యేయంగా నిజామాబాద్ జిల్లా, వేల్పూర్ మండలం, పడ్గల్ గ్రామంలో 40 ఎకరాల భూమి సేకరించి రూ.30 కోట్ల 82 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఈ బడ్జెట్‌లో దీని కొరకు రూ.15.00 కోట్లు కేటాయించడం జరిగింది.

**5. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీల ఏర్పాటుః**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే ఉద్యాన రైతుల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని వారికి ఆధునీకరణ పద్ధతుల ద్వారా నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించి అభివృద్ధి దిశగా ప్రోత్సహించడం మరియు నాణ్యమైన మొక్కల సరఫరా కొరకు 2 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీల ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

కూరగాయలు మరియు పూల మొక్కలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ను రంగారెడ్డి జిల్లా జీడిమెట్ల ఉద్యాన క్షేత్రంలో 10 ఎకరాల విస్తీర్ణంలో రూ.9.00 కోట్లతో ఏర్పాటు చేయడమైనది.

అలాగే వివిధ రకాలైన పండ్ల సాగులోని నూతన పద్ధతులను మరియు నాణ్యమైన పండ్లు మరియు కూరగాయల మొక్కల సరఫరా కొరకు మెదక్ జిల్లా ములుగు లో రూ. 11.00 కోట్లతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

ఈ కేంద్రాల ద్వారా రాష్ట్రంలో పాలీ హౌస్ రైతులకు నూతన పరిజ్ఞానం, సమగ్ర పోషక యజమాన్యం మరియు సస్యరక్షణ చర్యలు మరియు అధిక దిగుబడులు సాధించుటకు అవలంబించవలసిన పద్ధతుల పై ప్రత్యేక శిక్షణ ఏర్పాట్లు చేయడం జరుగుతున్నది.

జీడిమెట్ల లో స్థాపించబడుతున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ని కేంద్ర బృందం గత నవంబర్ 23వ తేదీన సందర్శించి క్షేత్రం ఏర్పాటు తీరు మరియు యజమాన్య పద్ధతులను కొనియాడటం జరిగింది. వారు ఈ కేంద్రం సార్క్ దేశాలకే ఒక మంచి కేంద్రంగా ఉన్నదని దీనిని ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందించడం జరిగింది.

1.10 మ. నిజామాబాద్ జిల్లా ఆర్మూరు, బాల్కొండ ప్రాంతాలకు సంబంధించి అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నటువంటి ఎర్రజొన్న బకాయిలను ఈ ప్రభుత్వంలోనే చెల్లించాము.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి (హుజూర్‌నగర్): అధ్యక్షా, వ్యవసాయ ఆధునికీకరణ, పంట రుణ మాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లింపుపై షార్ట్ డిస్కషన్‌లో భాగంగా నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఏకకాలంలో రుణ మాఫీ చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి గారు ఈ శాసనసభలో రెండుసార్లు మాట ఇచ్చారు. కేంద్రప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం పరిధిని 3- 3.1 శాతం పెంచితే, ఏకకాలంలో రుణ మాఫీ పూర్తి చేస్తామని అక్టోబర్, 2015లో ఆనాడు రైతు ఆత్మహత్యలక సంబంధించిన చర్చలో భాగంగా, ఈ సంవత్సరం మార్చి 13,2016న గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో భాగంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ సభకు హామీ ఇచ్చారు. దీని మీద జవాబు ముఖ్యమంత్రి గారు చెప్పాలి కాబట్టి వారు సభలో ఉంటే బాగుంటుందని మా సబ్మిషన్.

మేడమ్ స్పీకర్, తెలంగాణ సమాజంలోని వివిధ వర్గాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. మెరుగైన జీవితం ఉంటుంది, మన జీవితాలలో వెలుగులు నిండుతాయి, బెటర్ క్వాలిటీ ఆఫ్ లైఫ్ ఉంటుందని తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు ఆశపడ్డారు. బాధాకరం అధ్యక్షా, ముప్పై నెలలు దాటాయి. రాష్ట్రం ఏర్పడింది, కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. ప్రత్యేకంగా తెలంగాణలో వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టబడింది. రైతాంగం పరిస్థితి దయనీయంగా మారింది. ఈరోజు వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉంది. నేను అంకెలతో సహా నిరూపిస్తాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి టోటల్ అగ్రికల్చరల్ ప్రొడక్షన్ ఎంత ఉంది, ఇప్పుడు ఎంత ఉందనేది నా దగ్గర ఉన్నాయి. ఈ చర్చపై యావత్ తెలంగాణ ప్రజానీకం రైతులు చాలా ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఈ చర్చ తరువాత ప్రభుత్వ నిర్ణయం ఏ విధంగా ఉంటుందో అని ప్రజలు చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అందుకని ముఖ్యమంత్రి గారుంటే బాగుంటుందని మేము భావిస్తున్నాము. వ్యవసాయ శాఖామాత్యులు, చాలా మంది పెద్ద మనుషులు తెలిసీ తెలియక కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ విషయంలో ఏమి చేశాయని గతంలో ప్రశ్నించారు. అధ్యక్షా, చారిత్రక నేపథ్యం చూద్దాము. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత ఆహారధాన్యాల ఉత్పత్తి సరిపోక దేశ వ్యాప్తంగా ఆకలిచావులు సర్వసాధారణమయ్యాయి. మనకు స్వాతంత్ర్యం రాకముందు, రెండు సంవత్సరాల ముందు బెంగాల్‌లో ఫ్యామైన్ వచ్చి లక్షలాది మంది తిండి లేక చనిపోయారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత బీహార్‌లో క్షామంతో తీవ్ర కరువు వచ్చింది, లక్షలాది మంది చనిపోయారు. తెలుగు మాట్లాడే ప్రాంతాలలో గంజి కేంద్రాలు ఏర్పడ్డాయి. మొట్టమొదటి ప్రధాన మంత్రి నెహ్రూ గారు వచ్చి ఆ గంజి కేంద్రాలను సందర్శించి కరువు పరిస్థితి చూసి కంటతడి పెట్టుకున్న విషయాన్ని సభకు గుర్తుచేస్తున్నాను. అదే విధంగా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కొన్ని సంవత్సరాల వరకూ షిప్ టు మౌత్ అగ్రికల్చర్ పద్ధతి ద్వారా విదేశాల నుండి నౌకల మీద ఆహార ధాన్యాలు వచ్చేవి. మన ప్రజలకు ఆ ఆహారధాన్యాలను పంచిపెట్టడం జరిగేది. మిల్క్ పౌడర్‌కి సంబంధించి, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, చాలా సంవత్సరాల వరకూ ఇతర దేశాల నుండి ఇంపోర్ట్ చేసుకునేవాళ్లం. అటువంటి పరిస్థితులుంటే, దేశ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో గత కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాల వల్ల, 36 కోట్ల మందికి ఆహారధాన్యాలు సప్లై చేయలేని పరిస్థితులలో ఈ రోజు 127 కోట్ల మందికి సప్లై చేయడం జరిగింది. ఫుడ్ ప్రొడక్షన్‌లో కేవలం సెల్ఫ్ సఫీషియెన్సీ అని కాకుండా, మన దగ్గర నుండి వందకు పైగా దేశాలకు ఈరోజు వ్యవసాయోత్పత్తులు వెళ్తున్నాయనే విషయం గురించి గర్వంగా చెబుతున్నాను. బియ్యం, గోధుమల ఉత్పత్తిలో ప్రపంచంలో భారతదేశం ఈరోజు రెండవ స్థానంలో ఉండడం గర్వకారణం. ఒకప్పుడు మనం గోధుమలు అమెరికా నుండి ఇంపోర్ట్ చేసుకునేవాళ్లం. ఈరోజు భారతదేశంలో గోధుమల ఉత్పత్తి అమెరికా కంటే రెండింతలు ఉంది. అదే విధంగా స్వాతంత్ర్యం వచ్చినప్పుడు బియ్యం ఉత్పత్తి 20 మిలియన్ టన్నులు ఉంటే, ఇప్పుడు 100 మిలియన్ టన్నులు ఉంది. అదే విధంగా అప్పుడు గోధుమల ఉత్పత్తి 7 మిలియన్ టన్నుల ఉత్పత్తి ఉంటే, ఈరోజు 97 మిలియన్ టన్నులు ఉంది. కొర్రలు, సజ్జలు, జొన్నలు, పప్పుధాన్యాలు, చెరుకు, కూరగాయల ఉత్పత్తిలో ప్రపంచంలో భారతదేశం ప్రథమ లేకరెండవ స్థానంలో ఉండడం సంతోషకరం. పాల ఉత్పత్తికి సంబంధించి నేను ఇందాక చెప్పాను. స్వాతంత్ర్యం రాకముందు మిల్క్ పౌడర్‌ను ఇంపోర్ట్ చేసుకునేవాళ్లం. పాల ఉత్పత్తికి సంబంధించి 17 మిలియన్ టన్నుల నుండి 140 మిలియన్ టన్నులకు పెరిగింది. ప్రపంచంలో భారతదేశం పాల ఉత్పత్తిలో నెంబర్ వన్‌గా ఉండడం సంతోషకరం.

అదే విధంగా పోయిన సంవత్సరం భారతదేశం నుండి రూ. 65 వేల కోట్లకు సంబంధించి రైస్ ఎక్స్‌పోర్ట్స్ చేయడం జరిగింది. వందకు పైగా దేశాలకు, లక్షా ముప్పై వేల కోట్ల రూపాయల మేరకు వ్యవసాయ ఉత్పత్తులు చేసిన విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. స్వాతంత్ర్యం తరువాత నెహ్రూ, ఇందిరా గాంధీ గార్లు భారతదేశంలో ఈ పరిస్థితిని గమనించి, వ్యవసాయాన్ని ఆధునీకరించాలి, వ్యవసాయానికి సరైన సౌకర్యాలు కల్పించాలని ఇండియన్ కౌన్సిల్

ఆఫ్ అగ్రికల్చరల్ రీసర్చ్‌ను అదే విధంగా దేశంలో ఎన్నో రీసర్చ్ ఇన్‌స్టిట్యూషన్స్‌ని స్థాపించడం జరిగింది. 40 అగ్రికల్చరల్ యూనివర్శిటీలను ప్రారంభించారు. తరువాత ల్యాబ్ టు ల్యాండ్‌కి ఉపయోగకరమైన విషయాలు తెలియాలనే ఉద్దేశ్యంతో ఆధునికీకరణ కోసం ఎన్నో చర్యలు తీసుకున్న విషయాన్ని గుర్తుచేస్తున్నాను. ఈరోజు ఉన్నన్ని నిధులు ఆనాడు లేకపోయినా సాంకేతిక నైపుణ్యం లేకపోయినా భారీ పరికరాలు లేకపోయినా నెహ్రూ, ఇందిరాగాంధీ గార్ల విజన్‌తో, ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వాల విజన్‌తో తెలుగు రాష్ట్రాలలో నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులను తీసుకొచ్చారు. 60వ దశకంలో వ్యవసాయోత్పత్తులను మరింత పెంచాలనే ఉద్దేశ్యంతో డాక్టర్ బోర్లవంటి అగ్రికల్చరల్ సైంటిస్ట్‌లను ప్రత్యేకంగా భారతదేశానికి పిలిపించారు. వీట్ అండ్ రైస్ ప్రొడక్షన్‌ని పెంచాలనే ఉద్దేశ్యంతో వారు, ప్రొఫెసర్ స్వామినాథన్ తీసుకున్న చర్యలతో భారతదేశంలో హరిత విప్లవం వచ్చిన విషయాన్ని మనం గుర్తుపెట్టుకోవాలి.

**1.20 మ.** అదే విధంగా ఆనాటి వరకు బ్యాంకుల నుంచి సామాన్య ప్రజానీకానికి, రైతులకు ఎటువంటి సౌకర్యాలు అందే పరిస్థితి లేదు. బ్యాంకుల జాతీయకరణ చేసి మారుమూల గ్రామాలలోని రైతులకు కూడా బ్యాంకింగ్ సౌకర్యం అందించేలా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయం చేసింది. గతంలో ఆకలి చావులకు గురవుతున్న దశ నుంచి ఈరోజు దేశంలో 25 కోట్ల టన్నుల ఆహారధాన్యాలు 14 కోట్ల టన్నుల పాల ఉత్పత్తి జరుగుతున్న విషయం తెలిసిందే. గత ప్రభుత్వాలు వ్యవసాయానికి ఏమీ చేయనట్లుగా చాలా మంది మాట్లాడుతున్నారు, అది కరెక్ట్ చేయాలి.

2004 నుంచి 2014 వరకు కేంద్రంలోని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు వ్యవసాయ రుణాలపై విధిస్తున్న వడ్డీని 9 శాతం నుంచి 7శాతానికి, 7శాతం నుంచి 4 శాతానికి తగ్గించి, చివరగా 4 శాతం నుంచి గత కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలేని రుణాలను మంజూరు చేసిందనే విషయం గుర్తుచేస్తున్నాను. ఏ విధంగానైనా బ్యాంకుల నుంచి రైతులకు రుణ వితరణ పెంచాలని, మనీ లెండర్స్ ఆగడాల నుంచి రైతులను కాపాడాలనే ఉద్దేశంతో 2004లో వ్యవసాయ రుణాలు దేశంలో 84వేల కోట్లు ఉంటే 2014వరకు ఆరు లక్షల కోట్లకు పెంచిన విషయం అందరికీ తెలుసు. 2004వ సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో, పొరుగున ఉన్న రాష్ట్రాలలో తీవ్ర కరవు సంభవిస్తే ఆనాటి కాంగ్రెస్ ప్రధాన మంత్రి ఒక ప్యాకేజ్ పెట్టి తెలంగాణ రాష్ట్రంలోని 8 జిల్లాలను పూర్తిగా ప్రధానమంత్రి ప్రత్యేక పథకం కింద చేర్చి పూర్తిగా వడ్డీని మినహాయించి రుణాల రీషెడ్యూలు చేసిన విషయం కూడా మీ అందరికీ తెలుసు.

ధాన్యం సేకరణ, కనీస మద్దతు ధర విషయంలో అనాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో శ్రద్ధ తీసుకొని రైతు పండించిన ధాన్యానికి సరైన సమయంలో సరైన ధర కల్పించి కొనుగోలు చేయడం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యతగా భావించి నిబద్ధతతో ముందుకు వెళ్లాయి. 1998 నుంచి 2004వరకు ఎన్డీయే ప్రభుత్వంలో వరి ధాన్యానానికి క్వింటాలుకు కనీస మద్దతు ధర కేవలం వంద రూపాయలు పెంచితే 2004 నుంచి 2014వరకు యూపీఏ ప్రభుత్వం క్వింటాలుకు రూ.800 పెంచిన విషయం గుర్తుచేస్తున్నాను. కానీ ఈరోజు ఎంఎస్‌పీ, ధాన్య సేకరణ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. ఇది చాలా బాధాకరమైన విషయమని మనవి చేస్తున్నాను. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గతంలో జరిగిన ఎన్నికలలో డా.ఎమ్.ఎస్.స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను అనగా ఎంఎస్‌పీ విషయంలో, ధాన్యం సేకరణ విషయంలో అమలుచేస్తామని అప్పటి ప్రధానమంత్రి అభ్యర్థి ప్రస్తుత ప్రధానమంత్రి పదేపదే చెప్పి, ఆ రిపోర్టు ప్రకారం వ్యవసాయ ఉత్పతులను పండించడానికి ఎంత వ్యయం అవుతుందో దానికి 50శాతం కలిపి కేంద్రం మొత్తం ఉత్పత్తిని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చినా కూడా దానిని పూర్తిగా విస్మరించడం చాలా బాధాకరం.

అదే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటిసారిగా రైతులందరికీ ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని మనవిచేస్తున్నాను. అప్పటివరకు ఉన్న మొత్తం విద్యుత్ బకాయిలు రూ.1200కోట్లు ఉంటే వాటిని పూర్తిగా మాఫీ చేసింది. రైతులకు అదనంగా కొంత ఆదాయం సృష్టించాలనే ఉద్దేశంతో పశుక్రాంతి పథకం క్రింద రాష్ట్రంలో లక్ష పశువులను రైతులకు, పేదలకు అందజేసింది. బీటీ కాటన్ సీడ్ ధరను యాభై శాతానికి తగ్గించి పత్తి ఉత్పత్తిలో తెలంగాణ ప్రత్యేక కేంద్రం కావాలనే ఉద్దేశంతో లక్ష్యంతో చేసి మొత్తం దక్షిణ భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలో 50శాతం పత్తి ఉత్పత్తి కొనడం బీటీ కాటన్ విత్తన ధరను తగ్గించడంవలనే జరిగింది.

వ్యవసాయ శాఖ మంత్రిగారికి ప్రత్యేకంగా మనవి చేసేదేమంటే, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులను ప్రైవేట్ వడ్డీ వ్యాపారులనుంచి కాపాడాలనే ఉద్దేశంతో బ్యాంకింగ్ సౌకర్యాలు పెంచే ఉద్దేశంతో చాలా శ్రద్ధతో పనిచేశాయి. గతంలో, ప్రస్తుతం ఎస్ఎల్‌బీసీ మీటింగ్‌లు ఎలా జరుగుతున్నాయో మీరు కూడా గమనించాలి. 2004లో తెలంగాణలో పది జిల్లాలలో పంట రుణాలు రూ.3500కోట్లు ఉంటే 2014వరకు పంట రుణాలు రూ.25178 కోట్లకు పెంచిన ఘనత కేంద్రంలోని, రాష్ట్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వాలకు మాత్రమే దక్కుతుంది. ఒక

దశాబ్ద కాలంలో పంట రుణాలు రూ.3500 కోట్ల నుంచి రూ.25178 కోట్లకు పెంచిన విషయం గమనించాలి. అదే విధంగా ప్రస్తుత ప్రభుత్వం రుణమాఫీ విషయానికొస్తే ఎన్నికలకు ముందు ఏమి హామీ ఇచ్చారో చూస్తే 2015లో, 2016లో ప్రభుత్వాలు చెప్పిన మాటలు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయి. 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసినపుడు దేశవ్యాప్తంగా రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేసిన విషయం ఈ సందర్భంగా ఈ సభ ద్వారా తెలంగాణ సమాజానికి మనవిచేస్తున్నాను.

మంత్రిగారూ, (వ్యవసాయశాఖ మంత్రిగారిని ఉద్దేశించి) గతంలోని ప్రభుత్వాలు ఎంత వ్యయం చేశాయో, ఇన్ఫ్లేషన్‌తో కలుపుకొని మీరెంత వ్యయం చేస్తున్నారో లెక్కవేస్తే మీకే తెలుస్తుంది. అదే విధంగా రుణ మాఫీ వర్తించని రైతులకు ఒక్కొక్కరికి రూ.5000 పారితోషికంగా ఇవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా రూ.1800కోట్లు రైతులకు ప్రయోజనం కలిగింది. అదే విధంగా ఆహార ధాన్యాల ఉత్పత్తికి సంబంధించి 1956లో తెలంగాణలోని పది జిల్లాలలో 14 లక్షల టన్నులు ఉంటే 2004వరకు 57 లక్షల టన్నులకు పెరిగింది. 2014లో ఆహారధాన్యాల ఉత్పత్తి తెలంగాణ రాష్ట్రంలో 107 లక్షల టన్నులకు పెరిగిన విషయం మీరిచ్చిన సమాచారంలోనే ఉంది. అదే విధంగా ప్రస్తుతం చెప్పే వివరాలు కూడా పూర్తిగా వినండి. ఈ వివరాలు నేను సృష్టించినవి కావు. సోషియో ఎకనమిక్ సర్వే 2016లోని అంకెలను మాత్రమే తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం రాక ముందు అనగా తెలంగాణలోని పది జిల్లాలలో 2013-14లో ఆహారధాన్యాల ఉత్పత్తి 107.49 లక్షల టన్నులు. 2014-15లో అనగా మీ పరిపాలన ఒక సంవత్సరం పూర్తయిన తరవాత 107 లక్షల టన్నుల నుంచి 72 లక్షల టన్నులకు తగ్గింది. ఈ వివరాలన్నీ మీరిచ్చిన పుస్తకంలోనుంచే చెబుతున్నాను. 2015-16లో కరవు వలనో, మీ నిర్లక్ష్యం వలనో 49 లక్షల టన్నులు. గత 30 నెలల్లో తెలంగాణలో రైతుల ఆదాయం సగానికి సగం పడిపోయిందనే విషయం ఒకసారి ఆలోచించాలి. పత్తి విషయానికొస్తే 2013-14లో 42 లక్షల బేళ్లు ఉంటే, 2014-15లో 35 లక్షల బేళ్లు, 2015-16లో ఇంకా తగ్గిపోయిన విషయం మనకిచ్చిన సోషియో ఎకనమిక్ సర్వేలో స్పష్టంగా ఉంది. మొత్తం తెలంగాణలో రైతులందరూ కలిసి 2013-14లో జిఎస్‌డిపిలో ప్రస్తుత ధరల ప్రకారం పండించే పంట విలువ రూ.44వేల కోట్లు. 2014-15లో రూ.41వేల కోట్లు 2015-16లో రూ.36వేల కోట్లు, ఇది మన తెలంగాణ ప్రభుత్వం మనకిచ్చిన సోషియో ఎకనామిక్ సర్వే ఫిగర్లు అని నేను మనవిచేస్తున్నాను.

1.30 మ. దీనికి ఎవరు కారణమనే విషయాన్ని మీరు ఆలోచన చేయగల్గుతారు. ప్రతి ఏటా అగ్రికల్చర్ ప్రొడక్షన్ కానీ జిఎస్‌డిపి- అగ్రికల్చర్ తగ్గుతున్న విషయాన్ని తెలంగాణ పౌరులుగా జాగ్రత్తగా గమనించాలని కోరుతున్నాను. గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి గారు లోన్స్ విషయంలో ఎస్ఎల్‌బిసి రిపోర్ట్స్‌ని చూడండి. గతంలో బ్యాంకుల నుంచి రైతులకు ఇచ్చే లోన్స్ పెరిగేవి. ఈ సంవత్సరం ఎస్ఎల్‌బిసి రిపోర్ట్స్ ఈ ఫిగర్స్. మార్చ్ 2015లో బ్యాంకుల నుంచి రైతులకు 37,000 కోట్ల పంట రుణాలు రాగా 2016 మార్చిలో 31,000 కోట్ల రూపాయలే వచ్చిన విషయాన్ని మనందరం ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ప్రస్తుతం అధికారంలో ఉన్న పెద్దలు ఎన్నికల్లో లక్ష రూపాయలు రుణ మాఫీ అన్నారు. కానీ, లక్ష రూపాయల రుణమాఫీని 4 విడుతల్లో చేస్తామని అనలేదు. ఎన్నికల్లో మీరు గెలిచి అధికారం వచ్చిన తరువాత 4 ఇన్‌స్టాల్‌మెంట్స్ అంటున్నారు. అక్టోబర్ 2015లో, 13 మార్చి 2016లో ఎఫ్ఆర్‌బిఎమ్ విషయంలో మా బారోయింగ్ కెపాసిటిని 3 నుండి 3.5 పెంచమనీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని, ఆ విధంగా పెంచితే మరో మూడు వేల కోట్లు రాష్ట్రానికి వస్తాయని దానిని ఉపయోగించి ఏకకాలంలో రుణ మాఫీ చేస్తామని రెండు సందర్భాల్లో గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ శాసన సభ నుంచి తెలంగాణ రైతాంగానికి మాట ఇచ్చి మాట తప్పుతున్న విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు సభలో ఉండి ఈవిషయంలో సమాధానం చెబితే బాగుండేది. 3 నుండి 3.5 ఎఫ్ఆర్‌బిఎమ్ పెంచడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ సంవత్సరం ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్‌బిఎమ్‌ను 3.5కు పెంచి సుమారు 21,900 కోట్ల రూపాయలు అప్పు తీసుకొచ్చి కూడా ఎకకాలంలో రుణ మాఫీనెందుకు చేయడం లేదని, రైతుల మీద కనికరం లేదా, మీకు మనసు ఒప్పడం లేదా అని ప్రభుత్వంలోని పెద్దలను ప్రశ్నిస్తున్నాను. అదే విధంగా నేను చాలా సందర్భాల్లో చూస్తున్నాను. వాటర్ గ్రిడ్‌కు 10,000 కోట్ల రూపాయలు పెట్టాము. ఈ ప్రాజెక్టుకు ఇంకో రూ. 10,000 కోట్లు పెట్టాము. పదుల వేల కోట్లల్లో తెలంగాణ ప్రజానీకం భవిష్యత్‌ని తాకట్టు పెట్టి లోన్స్ తీసుకువచ్చి, దయనీయ పరిస్థితుల్లో ఉన్న తెలంగాణ రైతాంగాన్ని, సంక్షోభంలో ఉన్న రైతును ఆదుకోవడానికి, రుణమాఫీని చేయడానికి ఎందుకు మనసొప్పడం లేదనే విషయాన్ని తెలంగాణ రైతంగానికి చెప్పాలని మనవి.

గౌరవ వ్యవసాయ శాఖ మంత్రిగారిపై నాకు చాలా అభిమానం ఉన్నది, వారు సీనియర్ కమిటెడ్ మెంబర్. కానీ, వారు ఈరోజు ఇచ్చిన రిపోర్ట్‌లో వాస్తవానికి దూరమైన చాలా విషయాలు ఉన్నాయి.

మీరిచ్చే ఇన్‌స్టాల్‌మెంట్స్ బ్యాంకులు ఇంటరెస్ట్ కింద అడ్జెస్ట్ చేసుకుంటున్నాయి. ఈ విషయాన్ని ఇక్కడ ఉన్న మెంబర్లందరిని అడగవచ్చు. బ్యాంకులు వడ్డీ కింద తీసుకోకూడదని చెప్పామని మీరు పదే పదే స్టేట్ మెంట్ ఇస్తుంటారు. బ్యాంకులు మిమ్మల్ని నమ్మడం లేదు. మీరిచ్చిన ఇన్‌స్టాల్‌మెంట్స్‌ని బ్యాంకులు వడ్డీ కింద అడ్జెస్ట్ చేశాయి. వడ్డీ, క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియం, బ్యాంక్ చార్జీలు పోగా మిగిలిన కొద్దో గొప్ప పైసలు ఆ రైతుకు ఇస్తున్నారు. 37 లక్షల మంది రైతుల పాస్‌బుక్‌లు బ్యాంకులో తాకట్టు పెట్టబడి మూడు సంవత్సరాలు కావడం వల్ల వారికి కొత్తగా పంట రుణాలు రావు. రైతులను మరింతగా మనీ లెండర్స్ వైపుకు నెట్టుతున్నాము. పోయిన శాసనసభలో మనీలెండింగ్ చట్టాన్ని పాస్ చేశాము. ఈ మనీ లెండింగ్ చట్టం నియంత్రణలో ప్రైవేట్ మనీ లెండర్స్ ఉండాలి. మనీ లెండర్స్ చట్టం కింద ఒకరిపైనైన చర్య తీసుకున్నారా? ఆ చట్టం ఉన్నట్లు ఎవరికీ తెలవదు. ఇంత కన్నా ప్రియారిటి ఏముంటుందని, నేను సవినయంగా కాంగ్రెస్ పార్టీ నుంచి మరో మారు అప్పీల్ చేస్తున్నాను. 37 లక్షల మంది రైతులకు మీరిచ్చిన మాటను నిలబెట్టుకొని ఏకకాలంలో రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. మంత్రి గారు ఇన్సూరెన్స్ విషయంలో పెద్ద నోట్ ఇచ్చారు. ఈరోజు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు సంవత్సరానికి సుమారు 100 కోట్ల రూపాయల ప్రీమియాన్ని కలెక్ట్ చేశారు. మీకు తెలిసి గత సంవత్సరంలో ఎక్కడైన ఇన్సూరెన్స్ కంపెనీలు పంట నష్టపోయిన రైతుకు ఇన్సూరెన్స్ క్లెయిమ్‌ను ఆనర్ చేసి పరిహారాన్ని చెల్లించిన దాఖలాలు ఉంటే మాకు కూడా చెప్పండి. మాకు తెలిసి పోయిన ఫైనాన్సియల్ ఇయర్‌లో insurance companies have not responded. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవడానికి ఇన్‌పుట్ సబ్సిడి ఇస్తారు. 2015వ సంవత్సరంలో నష్టపోయిన పంటకు మీరు అంచనా వేసి కేంద్ర ప్రభుత్వానికి రూ. 2500 కోట్ల రూపాయలు తెలంగాణ రైతులకు నష్టం వాటిల్లిందని, ఈ మొత్తాన్ని ఇన్‌పుట్‌సబ్సిడీగా ఇవ్వాలని మీరు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తే వారు విదర్భకు మూడు వేల కోట్లొచ్చి, మీకు కేవలం 790 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఏప్రిల్ నెలలో ఈ రాష్ట్ర ఖజానాకు రూ.790 కోట్లు చేరాయి. నష్టపోయిన రైతుకు ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతుకు జరిగిన పంట నష్టానికి 790 కోట్ల రూపాయలు మీకు ఇస్తే ఆ ఇన్‌పుట్ సబ్సిడీని డైవర్ట్ చేసుకొని ఇతరములకు ఉపయోగించడం సబబా అని ప్రశ్నిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి డబ్బులు వచ్చి 8 నెలలైంది. ఈ 8నెలల్లో మీరెందుకు రైతులకు ఇన్‌పుట్‌సబ్సిడిని ఇవ్వలేదనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను. రెండునెలల క్రితం అధిక వర్షాలు వచ్చిన సందర్భంలో మేము జిల్లాల పర్యటనకు వెళ్లాము. ఈ ప్రభుత్వం కావాలనే పంట నష్టాన్ని ఎన్యుమరేషన్ చేయడం లేదని జిల్లా కలెక్టర్లు స్పష్టంగా చెబుతున్నారు. ఉదాహరణగా మహబూబ్‌నగర్‌లోని నవాబ్‌పేట మండలంలో మొక్కజొన్న పంట నష్టపోయిన రైతుల పంట నష్టాలను ఎన్యుమరేట్ చేయమని ఎమ్మార్వోలకు, ఆర్డీవోలకు చెప్పాము. కేంద్ర ప్రభుత్వం నుంచి గానీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి గాని ఇన్‌పుట్ సబ్సిడి వచ్చినప్పుడు రైతులకు మేలు జరుగుతుందని చెప్పాము. మహబూబ్‌నగర్ జిల్లాలో మొక్కజొన్న పంటకు, నిజామాబాద్‌లో జిల్లాలో సోయ పంటను చూస్తే ఎంత మేరకు నష్టపోయారనే విషయం మీకు తెలుసు. కనీసం ఎన్యుమరేట్ చేసుకోవడానికి కూడా మీ ప్రభుత్వానికి ఎన్యుమరేట్ చేయడానికి మనసొప్పడం లేదంటే మీ ప్రభుత్వం రైతులకు పంట నష్టం పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వకూడదని మీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందా? ఈ నిర్ణయం సరైనది కాదని మనవి. డ్రిప్ ఇరిగేషన్ విషయం గురించి మీరు చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 9 నెలలు గడిచాయి. ఈ 9 నెలల్లో ఎంత మందికి ఎన్నిలక్షల ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చారనే విషయాన్ని తెలియజేయాలని మనవి. మాకు తెలిసి నిన్ననే వరంగల్ జిల్లా నుంచి కొంత మంది ముఖ్యులు వచ్చారు. వరంగల్ జిల్లా నుంచే 24,000 మంది రైతులు డ్రిప్ ఇరిగేషన్ కోసం ధరఖాస్తులు చేసుకొని ఎదురుచూస్తున్నారు. ఈ రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు డ్రిప్ ఇరిగేషన్ కోసం ధరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్నారు కానీ మీరు నోట్‌లో మాత్రం ఈ పథకం అద్భుతంగా సాగుతోందని వ్రాశారు.

**1.40 మ.** అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్‌కి సంబంధించి గత ప్రభుత్వాల్లో ఆదర్శ రైతుల పద్ధతి ఉండేది. ఇప్పుడు 30నెలలు అయిపోయింది, మీ ప్రభుత్వం వచ్చి సగం కాలం అయిపోయిందని మంత్రి గారు ఇప్పుడు 1000 మందిని పెట్టుకోడానికి ప్రాసెస్ మొదలు పెడుతున్నారు. రిక్రూట్‌మెంట్ చేసే వరకు మీ గవర్నమెంట్ సమయం అయిపోతుంది. అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ చాలా వీకా గా ఉన్నాయి. ఎందుకు తీసేసారో ఆ సిస్టమే పని చేయడంలేదు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ స్పీకర్ గారి నియోజక వర్గంలోను, బోదన్ లోను, మెట్‌పల్లిలోను ఉంది. మీ ముఖ్యమంత్రి గారు ఎన్నికల ప్రచారంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీకి వచ్చి 100 రోజుల్లో టేకప్ చేస్తామని అన్నారు.

(మన ముఖ్యమంత్రి అని అధికార పార్టీ నుండి మాటలు వచ్చాయి)

శ్రీ కె. జానా రెడ్డి (నాగార్జునసాగర్): ఇప్పటి నుండి ఈ విషయాన్ని మీరు కూడా గుర్తు ఉంచుకోవాలి. మన ముఖ్యమంత్రి.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి: 100 రోజులు అయిపోయాయి, 1000 రోజులు అయిపోయాయి. అక్కడ చెరకు రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి, మంత్రి గారు ఈ విషయంలో నిర్దిష్టమైన సమాధానం ఇవ్వాలని కోరుకుంటున్నాను.

రైతు ఆత్మహత్యలకు సంబంధించి అత్యంత బాధాకరమైన విషయం. రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. ఎటూ మార్గం తోచక వేలాది సంఖ్యలో ఆత్మహత్యలు చేసుకుంటుంటే మన ప్రభుత్వమేమో బంగారు తెలంగాణ అని అంటోంది. 2 జూన్, 2014 తరువాత 2580 మంది ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత విచారకరమైన విషయం. ఆత్మహత్యలు చేసుకున్న మొత్తం రైతుల లిస్టు మీకు పంపిస్తున్నాను. వీళ్లలో 10 శాతం మందికి కూడా కాంపెన్సేషన్ ఇవ్వకపోవడం ప్రభుత్వానికి మంచిదా అని అడుగుతున్నాను. నా నియోజక వర్గంలో కూడా ఆత్మహత్యలు చేసుకుని చనిపోయిన రైతులకు ప్రభుత్వం కాంపెన్సేషన్ ఇవ్వని విషయం తెలియజేస్తున్నాను. రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా మనకు కనికరం లేకుంటే ప్రభుత్వాలెందుకు అని ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉంటుంది.

రైతు ఋణ మాఫీ విషయంలో శాసన సభలో ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ ప్రకారం ఏక కాలంలో రైతులకు ఋణ మాఫీ చేసి 4వ ఇన్‌స్టాల్‌మెంట్‌ను కూడా వెంటనే విడుదల చేయాలి. ఇన్‌పుట్ సబ్సిడి విషయంలో కేంద్రం నుండి వచ్చిన రూ.770కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు విడుదల చేయాలి. ఈ మధ్య కాలంలో అధికంగా నష్టపోయిన రైతుల విషయంలో ఎన్యూమరేషన్ చేయించి వాళ్లకు కూడా ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వాలి. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా నిజాం షుగర్ ఫ్యాక్టరీని టేకోవర్ చేసి ఆదుకోవాలి.

చివరిగా నకిలీ విత్తనాల అంశం. నకిలీ విత్తనాల విషయమై మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఖమ్మం జిల్లాలో నకిలీ విత్తనాలతో వేలాది మంది రైతులు సర్వం కోల్పోయారు. దయచేసి విత్తన కంపెనీల యాజమాన్యాలను జైల్లో వేయడం తప్ప వేరొక మార్గం లేదు. నకిలీ విత్తనాల యాజమాన్యాలపై ప్రభుత్వం సీరియస్‌గా యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, నాకు ఈ సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

(మరొక కాంగ్రెస్ సభ్యునికి మాట్లాడే అవకాశం ఇవ్వమని కాంగ్రెస్ పార్టీ సభ్యులు కోరారు.)

శ్రీ కె. జానా రెడ్డి : గౌరవ సభ్యులకు నా మనవి. మైక్ ఇచ్చినా ఇవ్వకున్నా నేను చెప్పిన విషయం గౌరవ డిప్యూటి స్పీకర్ గారికి అందినట్టుగా అర్థం చేసుకున్నాను. మా పార్టీ తరుపున ఇంకొకసభ్యునికి కూడా మాట్లాడే అవకాశం ఇవ్వమని విజ్ఞప్తి చేశాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, గౌరవనీయులు పెద్దలు పోచారం శ్రీనివాస రెడ్డి గారు ఎలాగూ వివరంగా సమాధానం చెప్తారు. గౌరవ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పిన విషయాలపై ఒకట్రెండ్ కరెక్షన్లు ఉన్నాయి కనుక వారికి రిప్లై చెబుదామని నేను మైక్ తీసుకోవడం జరిగింది. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చాలా బాగా స్టడీ చేస్తారని, వివరంగా చెప్తారని ప్రతి విషయం చాలా జాగ్రత్తగా విన్నాను. కానీ, వారు ప్రొడక్షన్ తగ్గిందని, ప్రత్తి పంట తగ్గిందని, పంట విలువ తగ్గింది, బ్యాంక్ లోన్లు తగ్గాయని చెబుతున్నారు. అందులో డిఫరెన్స్ నాకేమీ కనపడలేదు. గత రెండు సంవత్సరాల్లో వర్షాభావ పరిస్థితి వలన డెఫ్‌నెట్‌గా ప్రొడక్షన్ తగ్గుతుంది. సహజంగానే బ్యాంక్ లోన్లు తక్కువగా తీసుకుంటాము, సహజంగానే ప్రతి పంట తక్కువ పండుతుంది. కొత్త విషయం ఏమైనా చెబుతారేమోనని చూశాను కాని, ఏమీ కనపడలేదు. ఈరోజు ఈ ప్రభుత్వానికి రైతే వివిఐపి అన్న విషయం గౌరవ సభ్యులు గమనించాలి. ప్రత్యేకంగా రైతు మీద దృష్టి పెట్టి ఈ ప్రభుత్వం పని చేస్తున్నది. స్వయంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఒక రైతు, వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస రెడ్డి గారూ ఒక రైతే కనుకనే మేము రైతుల మీద ప్రత్యేక దృష్టి పెట్టాము. దేశం మొత్తం మీద ఒక రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయము, వ్యవసాయ ఆధారిత శాఖల మీద అత్యధికంగా ఖర్చు పెడుతున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమే. తెలంగాణ పదం నిషేధించిన ఈ సభలో తెలంగాణ రాష్ట్రం సాధించిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ. వ్యవసాయం దండగ అన్న చోట వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఐతే కొంత టైమ్ పడుతుంది.

1.50 ని. అధ్యక్షా, భవిష్యత్తులో రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని, కృష్ణా, గోదావరి నదుల్లో మన నీళ్లను సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో ఇరిగేషన్ శాఖపై రూ.25కోట్లు ఈ ప్రభుత్వం ఖర్చుపెడుతున్నది. వ్యవసాయ శాఖపై రూ.6,600కోట్లు, మార్కెట్ యార్డ్స్‌పై రూ.375కోట్లు, రుణ మాఫీకి రూ.4,000 కోట్లు, ఉచిత కరెంటుకి రూ.4,600కోట్లు, రైతులకు తొమ్మిది గంటల కరెంటు అందిస్తున్న విషయంలో రూ. 2,450కోట్లు, గోడౌన్ల నిర్మాణాలకు రూ. 1,000కోట్లు, మైక్రో ఇరిగేషన్ కోసం రూ. 1,000కోట్లు మా ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. గతంలో ఎప్పుడైనా కరెంటు, ఎండిపోయిన గడ్డి, పత్తి చేనులు లేకుండా ఒకసారైనా సభ జరిగిందా.

(కొంతమంది టిఆర్ఎస్ సభ్యుల నుంచి హర్షధ్వానాలు )

రైతులకు నాణ్యమైన కరెంటును సరఫరా చేస్తూ, రైతుల్ని జాగ్రత్తగా చూసుకుంటున్న ప్రభుత్వం ఇది. కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు నిన్న ఇదే సభలో రైతుల కోసం వెయ్యికోట్ల రూపాయల గోడౌన్లను కట్టి చాలా మంచి పని చేసిందని, ప్రభుత్వ పని తీరును ప్రశంసించారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నిసార్లు అడిగినా బత్తాయి మార్కెట్ కోసం భూమి కావాలని కోరినా పట్టించుకోలేదని, కనుక మీరైనా ఈ విషయాన్ని గమనించాలన్నారు. కనుక బత్తాయి మార్కెట్ కోసం జీ.ఓ. ఇచ్చాను. వారం, పది రోజుల్లో బత్తాయి మార్కెట్ని ఏర్పాటు చేస్తాము. ఎస్.ఎ సంపత్ గారు ఉల్లిగడ్డల ధరలు విపరీతంగా పెరిగినప్పుడు వాటిని తగ్గించి రూ.20లకే వినియోగదారులకు అందించాము. నేడు ధర విపరీతంగా పడిపోతే, ఉల్లిగడ్డలను ఎనిమిది రూపాయలకు కొని రైతులను కాపాడాము. రైతులందర్నీ కాపాడారని ఎంఎల్ఏ సంపత్ గారు ఉల్లి గడ్డ బస్తాను బహూకరించి రైతులకు మంచిపని చేశారని అభినందించారు.

నల్గొండ జిల్లాలో నిమ్మకాయలు, బత్తాయి మార్కెట్ కోసం రైతులు అడిగితే నకిరేకల్లో మంజూరు చేశాము. దేవరకొండలో ఎస్సి రైతులు దొండకాయలను ఎక్కువగా పండిస్తున్నారంటే, ఒక దొండకాయల మార్కెట్ను మంజూరు చేశాము. గత ప్రభుత్వం కందుల కోసం నాలుగు మార్కెటింగ్ సెంటర్లుంటే, ప్రస్తుతం మా ప్రభుత్వం 42 మార్కెటింగ్ సెంటర్లను పెట్టింది. ఉమ్మడి రాష్ట్రంలో సోయాబీనును మీరు కొనలేదు. మాప్రభుత్వం 14 మార్కెటింగ్ సెంటర్లను పెట్టి కొంటున్నాము. మక్కలు కొనడానికి 70 మార్కెటింగ్ సెంటర్లుంటే, 195 మార్కెటింగ్ సెంటర్లను పెట్టాము. సివిల్ సప్లైస్ ద్వారా ధాన్యం కొనే మార్కెటింగ్ సెంటర్లు 1,667 ఉంటే, మా ప్రభుత్వం 1,900 మార్కెటింగ్ సెంటర్లను పెట్టాము. పత్తి కొనడానికి 41 మార్కెటింగ్ సెంటర్లుంటే, 92 మార్కెటింగ్ కేంద్రాలను మా ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

محمد معظم خاں (Mohd.Moazam Khan): اسپیکر میڈم حکومت تلنگانہ کی جانب سے آج اسمبلی کے اندر Modernization of Agriculture and Crop Loan Waiver, Payment of Input Subsidy کے اوپر short discussion رکھا گیا ہے۔ میں مجلس اتحاد المسلمین کی طرف سے اس short discussion کا خیر مقدم کرتا ہوں، اور یہ کہنا ضروری سمجھتا ہوں کہ کسان ایک ایسی چیز ہے جو ہندوستان کی ریڑھ کی ہڈی ہے۔ جب کسان پر کوئی پریشانی آتی ہے تو ہر کوئی فکر مند ہو جاتا ہے۔ آج کسان پریشانی میں ہے، اس کو دیکھتے ہوئے یہاں پر short discussion رکھا گیا ہے۔ یہاں اسمبلی میں میں یہ بھی کہنا ضروری سمجھتا ہوں کہ آج اسمبلی میں جتنے ایم ایل ایز یہاں بیٹھے ہوئے ہیں وہ بھی کسانوں کی اولاد میں سے ہیں۔ اور میں خاص طور سے آپ کے ذریعہ یہ کہنا چاہتا ہوں کہ۔۔۔

(అంతరాయం )

మేడమ్ డిప్యూటీ స్పీకర్: కోమటిరెడ్డి వెంకట రెడ్డిగారు మీకు 15ని.లు సమయం ఇచ్చినప్పుడు మాట్లాడండి. ఇప్పుడు మాట్లాడితే మరల మాట్లాడడానికి సమయం ఇవ్వను. మీకు మరల అవకాశం ఇస్తాను.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, మీకు ఈ సభలో ఉన్న విధానాన్ని అప్పుడప్పుడు గుర్తు చేస్తున్నాము. ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు అడిగిన విషయాలకు హరీష్‌రావు మార్కెటింగ్ శాఖామాత్యులు, తమ శాఖ తరపు నుంచి సమాధానం చెప్పినట్టా, లేక డిబేట్ పూర్తైన తరువాత మార్కెటింగ్ శాఖామాత్యులు శాఖ తరపు నుంచి సమాధానం చెబుతారా. వివరాలను సభకు అందించి ఎన్‌లైటెన్ చేస్తే బాగుంటుంది. ఏ పార్టీ ప్రభుత్వంలో ఉన్నా కొన్ని లోపాలు జరుగుతాయన్న విషయాన్ని గమనిస్తున్నారా ? అందుచే వాటి సమ్మరీని తీసుకుని మా సభ్యులు సభకు విషయాలను తెలియజేస్తే, వాటికి ప్రభుత్వం తరపున జవాబు చెప్పినట్లైతే ప్రజలకు న్యాయం చేసిన వారవుతారు. ఆ విషయాలను ప్రజలు అర్థం చేసుకుంటారు. మేము మాట్లాడే మాటలపై కౌంటర్స్‌ను మీరు ఇస్తూ వెళితే సబబా, ధర్మమా అనేది ఆలోచించుకోవాలని, మంత్రులు పదే పదే మా సభ్యులు మాట్లాడేటప్పుడు ఇంటర్‌వీన్ కాకుండా, తరువాత ఎంత సేపైనా విషయాలపై మాట్లాడమని తెలియజేస్తున్నాను. సమయం ఇచ్చినప్పుడు ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకుని అభిప్రాయాలను తెలియజేయాలని మా సభ్యులకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

محمد معظم خاں (Mohd.Moazam Khan): اسپیکر میڈم، میں آپ کی جانب سے۔۔۔ پھر شروع سے بولنا پڑے گا مجھے کیونکہ گڑبڑ میں کسی نے بھی میری بات نہیں سنی تھی۔ میں اس حکومت کا شکریہ ادا کرنا چاہتا ہوں کہ یہاں پر جو short discussion رکھا گیا ہے، آج ہندوستان میں اگر کسی کی اہمیت ہے تو وہ کسانوں کی ہے، وہ کسان چاہے ہندوستان کا ہونے دیجئے یا تلنگانہ کا ہونے دیجئے، آج سارے political parties کو ایک ہو کر ان کا ساتھ دینا چاہئے، ان کی پریشانیوں میں، ان پر جو برا وقت چل رہا ہے، آپ اور ہم سب کو ان کے ساتھ رہ کر ان کی پریشانیوں کو دور کرنا چاہئے۔ ہماری پارٹی آپ کے ذریعہ حکومت سے چند سوالات پوچھنا چاہ رہی ہے کہ کسانوں کے لئے۔۔۔

Sir, the Minister for Agriculture in his statement has said that the Government is providing power for 7-9 hours without any interruption to the farmers during day time. My simple question is that the Government of Telangana in its Agriculture Action Plan for 2016-17 has clearly stated at page number 153 and

154 that they are extending various facilities to the farmers.

When so much of facilities have been given to the farmers, I cannot understand the reasons for decreasing the irrigated area in Telangana State from 2014 onwards. I would like to know the reasons for the same from the Government.

The total irrigated area in Telangana State is 47.77 lakh acres, out of which the cultivation of rice is 20.8% during 2013-14 and it has come down to 14.15% during 2014-15 and it further decreased to 9.51% during 2015-16.

2.00
మ.

اور maize کے اندر 2013-14 میں 7.25% تھا، 2014-15 میں 6.91% تھا، اور 2015-16 میں 6.56% رہا۔ Total pulses میں 2013-14 کے اندر 5.63% تھا، 2014-15 کے اندر 4.08% تھا، 2015-16 میں 4.55% رہا۔ Total foodgrains کے اندر 34.56% پہ 2013-14 میں تھا، 2014-15 کے اندر 26.13% تھا اور آج 2015-16 کے اندر 21.46% ہے۔ یہ ٹریبل ہو گیا جبکہ رقبہ آنے والا باقی ہے اور بجٹ فیصد اس میں بڑھ سکتا ہے۔ مگر اگر آپ overall دیکھیں گے تو بھی یہ اتنا کم کیوں ہے؟ اگر آپ اس کو بڑھا جائیں تب بھی پچھلی بار سے اس کا مقابلہ نہیں ہو سکتا۔ What are the reasons for this? What is the action taken by the Government to increase the irrigation area? تو اس کے لئے بڑی بڑی جو ہو رہی ہیں اس کے بعد...

Coming to demonetization, the farmers in the State have been facing hardship after the demonetization announced on 8th November and the Reserve Bank imposing ban on Rural cooperative banks for accepting cash deposits on old currency notes of Rs.500 and Rs.1000 just after four days.

Madam, this has caused severe hardship to the farmers who could not buy seeds and fertilizers for the second crop i.e., rabi crop with the old currency notes. Subsequently, the Reserve Bank also allowed the farmers to buy seeds and fertilizers from the dealers with the old currency notes of Rs.500 and Rs.1000. Madam, damage was done as some farmers could not get seeds and fertilizers on time. Farm labourers also could not get work due to the cash crunch faced by the farmers. Farmers are still suffering as there are very few banks and ATMs in the Rural areas and the Grameena Banks are not in a position to disburse cash.

ڈپٹی اسپیکر میڈم! Crop loans کے بارے میں میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ...

Deputy Speaker Madam, through you I want to say to the Hon'ble Minister regarding crop loans that farmers are also not getting the crop loans since they are not able to clear off their previous loans due to the non release of the 3rd instalment of the loan waiver subsidy by the Government to the bank.

Minister for Agriculture, Sri Pocharam Srinivas saab recently warned the banks for non release of fresh crop loans to the farmers. He told that the Government will not hesitate to release the subsidy amount directly to the farmers if the banks deny them fresh loans.

I would like to know from the Agriculture Minister, when the Government would release the 3rd and 4th instalment of the crop loan waiver scheme to the farmers. Due to the heavy rainfall, the farmers had faced severe loss and the standing crop in some areas were also damaged. The inter-ministerial team visited the State during November and assessed the affected areas.

پچھلے مہینے میں مرکزی حکومت کی ایک ٹیم آئی تھی میڈم۔ Union Joint Secretary (Home), Sri Dilip Kumar صاحب کے ساتھ۔ وہ لوگ یہاں آ کر ریاست کا دورہ کئے۔ ہماری ریاست میں سدی پیٹ، کریم نگر، سنگاریڈی اور دیگر مقامات کا دورہ کئے۔ ہمارے سی ایم صاحب، جو unseasonal rainfall ہوئی تھی وہ 31 cms تک بارش ہوئی تھی اس سے کئی نقصانات ہوئے تھے۔ سی ایم صاحب نے اس ٹیم کو بتایا کہ Kakatiya Dynasty کے اندر ہمارے پاس 75,000 lakes تھے اور آج کی تاریخ میں ہم 46,000 lakes کو maintain کر رہے ہیں جو تباہ ہو چکے تھے۔ اس کا اور بھی کام چل رہا ہے اور ان شاء اللہ تعالی آگے چل کر اور development کریں گے۔ مشن کاکتیہ کے ذریعہ سی ایم صاحب نے اس مرکزی ٹیم کو تفصیل سے دورہ کروا کر ساری چیزیں بتائیں۔ اور اس کے بعد کیا ہوا میڈم؟ ہمارے سی ایس راجیو شرما صاحب اور دوسرے عہدیداروں نے دہلی کا دورہ کیا اور جو نقصانات ہوئے تھے ان لوگوں نے ان نقصانات کی ساری تفصیلات دہلی کو پیش کر دیں، جو نقصان 2,740 کروڑ روپے کا تھا۔ اور الگ الگ محکموں کے تحت دیکھا جائے تو...

Municipal department suffered loss of Rs.848 crore followed by Panchayat Raj department Rs. 290 crore, Agriculture department Rs. 192.77 crore, Irrigation Department Rs. 112 crore and also other departments also suffered loss amounting to Rs.2740 crore.

I want to know how much assistance the Government has asked from the Central Government for payment of compensation and

input subsidy to farmers in the flood affected areas.

اور lastly Madam, میں spurious seeds کے بارے میں کہنا چاہ رہا ہوں۔

I want to talk on the spurious seeds. Because of spurious seeds, the farmers have incurred huge losses. The Telangana Government is bringing in a new Seed Act. I request it will be introduced in the ongoing session. The Act basically aims at ensuring fair compensation to the farmers who lose crops due to spurious seeds and order severe punishment to the sellers and manufacturers of the spurious seeds in the State.

The State Government will bring in a new Seeds act in this Assembly Session. It ensures compensation to the farmers who are put to loss due to sale of spurious seeds and punish severely manufacturers, traders and sellers of spurious seeds.

Regarding land acquisition for bringing irrigation projects in the State, I want to know as to how many acres of land is required and till now how many acres of land was acquired under Land Acquisition Act, 2013 and G.O 123, the details of the compensation paid and pending thereof.

میں آخر میں یہی کہنا چاہ رہا ہوں کہ آج کسانوں کا جو مسئلہ ہے unseasonal rains کی وجہ سے اور وقت بے وقت بارش کی وجہ سے کسانوں کے اوپر آج جو پریشانی آئی ہے، اور آگے چل کر جو پریشانی آنے والی ہے، میں ہمارے پارٹی مجلس اتحاد المسلمین کی جانب سے حکومت سے یہ مطالبہ کرتا ہوں کہ جو متاثر ہوئے کسانوں کی مدد کرے۔ آپ کسانوں کے ساتھ رہے ہیں، کسانوں کا ساتھ دیجئے، اور کسانوں کا ساتھ دے کر آپ اس ریاست کو higher level تک لے کر جائیے۔ شکریہ۔

جناب پوچارم سرینواس ریڈی (Janab Pocharm Srinivas Reddy): معظم خان صاحب کو ایک ہی جواب دے کر میں بیٹھ جاتا ہوں۔ معظم خان صاحب نے یہ پوچھا تھا کہ loan waiver کی تیسری اور چوتھی قسط کب دے رہے ہیں۔ تیسری قسط 4029 کروڑ روپے ہم دے چکے ہیں، وہ پیسے کسانوں کے کھاتوں میں چلے گئے، اور چوتھی قسط ابھی دینا باقی ہے۔

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడు సంవత్సరాలు అయినప్పటికి కూడా అనేక కారణాల వలన తెలంగాణ రైతులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ ఏడాది వర్షాలు సరిగా పడినా, ప్రభుత్వం తరపున ఇవ్వాల్సిన సహకారం సరిగా రాని కారణంగా ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. మనకంటే ముందు మాట్లాడినటువంటి కాంగ్రెస్ పార్టీ సభ్యులు పెద్దలు ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు కేంద్రప్రభుత్వ విషయంలో ఇక్కడ అనేక విషయాలు మాట్లాడటం జరిగింది. ఇన్‌పుట్ సబ్సిడీని మహారాష్ట్రకు ఎక్కువగా ఇచ్చారు. తెలంగాణకు తక్కువ ఇచ్చారని చెప్పారు.

2.10 మ. ఉమ్మడి రాష్ట్రంలో వరదలు వచ్చాయి, కరువొచ్చింది, అకాల వర్షాలు వచ్చాయి, తుఫాను వచ్చింది. రాష్ట్రంలోను, కేంద్రంలోను కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉన్నప్పటికీ ఏ ఒక్క సంవత్సరమైనా ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద రూ.790 కోట్లు వారు తెచ్చారా అని అడుగుతున్నాను. మనకు పది జిల్లాలున్నప్పుడు హైదరాబాద్‌ను తీసేసి 9 జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద రూ.790 కోట్లు మనకు ఇచ్చిందని ధైర్యంగా చెబుతున్నాను. ఎన్నికల సమయంలో చాలా విషయాల గురించి నరేంద్ర మోదీ గారు హామీ ఇచ్చారు, కానీ ఇప్పుడేమీ చేయడం లేదని అన్నారు. స్వామి నాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యల గురించి నేను మనవి చేస్తున్నాను. అనేక సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో రైతు సంఘాలు గాని, రైతులు గాని, ఎన్నికైన ప్రజా ప్రతినిధులు గాని దేశంలో సమగ్రమైన పంటల భీమా పథకం కావాలని కోరినప్పటికీ కాంగ్రెస్ పార్టీ సమగ్రమైన పంటల భీమా పథకాన్ని ఒక్కటి కూడా తీసుకు రాలేక పోయింది.

కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం ద్వారా పంటల భీమా పథకాన్ని తీసుకురావడం జరిగిందని తెలియజేస్తున్నాను. రైతుల ప్రీమియం వాటాను 1.5 శాతాన్ని తగ్గించిన విషయాన్ని తెలుపుతూ, నామమాత్రంగా అయినా లేకపోతే 0 శాతం ఉంటే అకౌంట్ ఉండదు కాబట్టి నామమాత్రపు రేటుతో తెలంగాణలోని రైతులతో సహా దేశంలోని రైతులందరికీ పంటల భీమా పథకాన్ని వర్తింప చేసిన చరిత్ర నరేంద్రమోదీ గారిది. బ్యాంకు రుణాలే కాదు నాన్ బ్యాంకు రుణం తీసుకున్న రైతులకు కూడా ఈ పంటల భీమా పథకాన్ని అమలు చేస్తున్నారు. విత్తనాలు నాటలేని పరిస్థితి ఉన్నా, పంట వచ్చిన తరువాత కళ్లం దగ్గర గానీ, ట్రాన్స్‌పోర్ట్‌లో గాని పంట నష్టపోతే దానికి కూడా పంటల భీమా పథకం వర్తిస్తుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. స్థానికంగా ఎంతైతే రైతులకు గిట్టుబాటు ధర రావాలో అది రాకపోతే వారికి కూడా ఈ పంటల భీమా పథకం వర్తిస్తుంది. 11 ఇరిగేషన్ ప్రాజెక్టులకు గాను ప్రధాన మంత్రి సింఛాయి యోజన క్రింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సహాయం చేయడానికి ముందుకు వచ్చిందని ఇరిగేషన్ శాఖా మంత్రి టి.హరీష్‌రావు గారన్నారు.

రైతుల భూసార పరీక్షా కార్డులను అందించడానికి కూడా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సహాయం చేస్తోంది. పశు సంవర్ధక,

మత్స్య పరిశ్రమలో కూడా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సహాయం చేస్తోంది. ఉద్యానవన విశ్వవిద్యాలయం తెలంగాణ రాష్ట్రానికి రావడానికి కూడా కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తోంది. మంత్రి నివేదికలో ఉన్న డ్రిప్ ఇరిగేషన్ కోసం కూడా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సహాయం అందిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులు ఎరువులు కావాలంటే రోజుల తరబడి ఎరువుల దుకాణాల వద్ద క్యూలో ఉండాల్సిన పరిస్థితి. లాఠీ ఛార్జ్ జరిగింది, గుండె పోటు వచ్చి రైతులు చనిపోయారు. దేశంలో గాని, తెలంగాణ రాష్ట్రంలో గాని ఎంత ఎరువులు కావాలన్నా కేంద్ర ప్రభుత్వం పంపిస్తున్న విషయం స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశ చరిత్రలో మొదటిసారి కనిపిస్తోంది. బ్లాక్ మార్కెట్ లేదు. ఎరువుల కొరత లేదు.

వేప పూత పూసిన ఎరువులను నరేంద్ర మోదీ గారు దేశం అంతటా పంపించడంతో ఎరువులను ప్రక్క దారి మళ్లించకుండా అడ్డదారులను అరికట్టడం వల్ల ఈరోజు ఎరువులు అందరికీ అందుబాటులోకి వస్తున్నాయి. రామగుండంలో ఉన్న ఎరువుల పరిశ్రమను కాంగ్రెస్ హయాంలో మూసి వేస్తే, నరేంద్ర మోదీ గారు తిరిగి దానికి శంకుస్థాపన చేశారు. జన్‌ధన్ యోజన క్రింద కోట్లాది రైతులకు బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేయించిన ఘనత నరేంద్ర మోదీ గారిది. అన్ని గ్రామీణ ప్రాంతాలలో ప్రధాన మంత్రి సడక్ యోజన క్రింద వాజ్‌పేయి గారు పక్కా రోడ్లను నిర్మించారు. కాంగ్రెస్ పార్టీ వారు ఆ కార్యక్రమాన్ని మధ్యలోనే వదిలేశారు. వ్యవసాయోత్పత్తులను పట్టణ ప్రాంతాలకు రవాణా చేయడం కోసం గ్రామీణ ప్రాంతాలలోని రోడ్ల పునర్నిర్మాణం కోసం నరేంద్ర మోదీ గారు ప్రధాన మంత్రి సడక్ యోజనను పునరుద్ధరించారు.

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 150 రోజులుంటే దాన్ని కరువు రాష్ట్రాలుగా ఉన్న అనేక రాష్ట్రాలలో తెలంగాణాను కూడా గుర్తుంచుకొని 200 రోజులకు పెంచి తెలంగాణ గ్రామీణ కూలీలకు సహకారాన్ని అందించిన ఘనత నరేంద్ర మోదీ గారిది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అనేక మంది రైతులకు సబ్సిడీ రేట్లతో ట్రాక్టర్లను కూడా అందించింది. కేంద్ర ప్రభుత్వం అనేక విధాలుగా రైతులను ఆదుకుంటున్నందున మీరు మెచ్చుకోకున్నా విమర్శలు మాత్రం చేయకండి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత రైతులకు ఇది 5వ సీజన్. ఈ 5వ సీజన్‌లో కూడా అనేక రకాల నష్టాలు రైతులను కాటేశాయి. గత రెండు సంవత్సరాలలో కరువు కారణంగా పంటలు పండక ఉన్న పంటలు ఎండి పోయి దెబ్బతిన్న రైతులు గత సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాల వల్ల కూడా నష్టపోయారు.

వ్యవసాయ రంగంలో రైతులు నష్టాలు, కష్టాలే పెట్టుబడిగా ఉన్నందున వారిని ఆదుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. ఒక రోగి ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు వెంటిలేటర్ సహాయాన్ని ఎలా అందిస్తారో అలాగే అన్ని కోల్పోయి కష్టాల్లో ఉన్న రైతుకు ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తారు. ఇన్‌పుట్ సబ్సిడీని గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు డిస్‌బర్స్ చేయడంలో ఆలస్యం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీకి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం కొంత చేర్చి కష్టాల్లో ఉన్న రైతులకు అందించాలి. ఈరోజు వ్యవసాయ రంగం చాలా సున్నితంగా మారింది. ఆకొచ్చి ముల్లు మీద పడ్డా ముల్లొచ్చి ఆకు మీద పడ్డా పోయేది ఆకే అన్నట్టుగా వర్షాలు పడకున్నా, కరువొచ్చినా, అధిక వర్షాలొచ్చినా, ఎరువులు దొరక్కపోయినా, గిట్టుబాటు ధర రాకున్నా అన్ని విధాలుగా నష్టపోయేది రైతే. సమాజానికి అన్నం పెట్టే రైతు ఆకలితో అలమటిస్తున్నాడు, అప్పులతో బాధపడుతున్నాడు, ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి మన దగ్గర కనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రం వస్తే పరిస్థితి మారుతుందని రైతు భావించాడు. మనది చిన్న రాష్ట్రం అలాగే పరిపాలనా సౌలభ్యం కోసం ఇంకా అనేక చిన్న జిల్లాలను కూడా ఏర్పాటు చేసుకున్నాము. ఆ దిశలో రైతులకు న్యాయం జరిగే విధంగా మనమందరం కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సానుకూలంగా ఉండాలి. సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాల గురించి నేను కేంద్ర మంత్రి గారితో కూడా మాట్లాడాను. అధిక వర్షాలతో నష్టపోయిన రైతులకు సంబంధించిన నివేదిక కేంద్ర ప్రభుత్వానికి అందలేదని వారు చెప్పిన విషయాన్ని కూడా మీకు తెలియజేస్తున్నాను.

**2.20 మ.** అంతే కాదు, సమగ్రమైన విత్తన చట్టాన్ని తీసుకురావలసిన అవసరం ఉంది. గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విత్తన చట్టం తీసుకువస్తుందని మనం ఇదే శాసనసభలో చర్చించాము. చివరికి మనం ఒక చట్టం చేశాము. అది సమగ్రంగా ఉందా లేదా? ముఖ్యమంత్రి గారు మొదటి సమావేశంలో, తెలంగాణని విత్తన బాండాగారం చేస్తామని చెప్పారు. ఎంత వరకూ వచ్చిందో తెలీదు. ఆ విషయంలో ప్రభుత్వం వేగంగా అడుగులు వేయాలి. విత్తనాలకు కావలసిన సరైన వాతావరణం మనకు ఉంది. తెలంగాణని విత్తన భాండాగారంగా మార్చవలసిన అవసరం ఉంది. ఈ దేశానికి కావలసిన విత్తనాలను మన తెలంగాణ రాష్ట్రం నుండి పంపడానికి అవకాశం ఉంది. విత్తన ఉత్పత్తి కోసం సమగ్రమైన చట్టాన్ని తెచ్చి, రైతులకు అవగాహన కల్పించి, వారికి ఏ రకంగా రాయితీలు ఇస్తారో చెప్పాలి.

అధ్యక్షా, మన రాష్ట్రంలో రైతులకు రుణాలు అందడం లేదు. మనం ఈ సంవత్సరం లక్ష్యాన్ని చేరుకోలేకపోయాము. దానికికారణం ఏమిటో ప్రభుత్వం ఆలోచించాలి. రాష్ట్రంలో రైతులకు పూర్తి స్థాయిలో రుణాలు అందడం లేదు. బ్యాంకులలో బుక్ అడ్జస్ట్‌మెంట్ చేస్తున్నారు. ఆ విధంగా చెయ్యడం వల్ల రైతులకు రుణాలు అందక ఇబ్బంది పడుతున్నారు. రైతులకు రుణ మాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయని కారణంగా, కొత్త రుణాలు అందని కారణంగా వారు ఇబ్బంది పడుతున్నారు. ఈ రాష్ట్రంలో ఎంత మంది రైతులున్నారు, ఎంత మందికి రుణాలు అందాయి, మిగిలిన వారికి ఎందుకు అందలేదో ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. ప్రభుత్వం పూర్తి సర్వే చేసి రైతాంగానికి రుణాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలి. కౌలు రైతుల గురించి కూడా ప్రభుత్వం ఆలోచించాలి. మన రాష్ట్రంలో నాలుగు లక్షల ఎనభై వేల మంది కౌలు రైతులున్నారు. ప్రభుత్వం వారికి గుర్తింపు కార్డులను జారీ చేసింది. వారికి పంట రుణాలు అందిస్తామన్నారు. గుర్తింపు కార్డులు సరిగ్గా ఇవ్వలేదు. కేవలం ముప్పై వేల మందికి ఆ కార్డులు వచ్చాయి. నాలుగు లక్షల పైచిలుకు మంది కౌలు రైతులకు కార్డులు అందలేదనే విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. రైతుల పరిస్థితి దుర్భరంగా ఉంది. రెండు సంవత్సరాల నుండి కరవు ఉన్నప్పటికీ, వారికి పంట నష్టానికి పరిహారం ఇవ్వలేదు. రుణమాఫీకి ఈ సంవత్సరం బడ్జెట్‌లో పెట్టిన నిధులను విడుదల చేసి, పూర్తి స్థాయిలో రైతులకు చెల్లించి, కొత్త రుణాలు వారికి ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో సమగ్రమైన విత్తన చట్టం తీసుకురావాలి. నాణ్యమైన విత్తనాలను అందించే విధంగా సీడ్ కార్పొరేషన్‌ను బలోపేతం చెయ్యవలసిన అవసరం ఉంది. జన్యుమార్పిడి పంటలు వంటివి రాష్ట్రంలో అనుమతించకూడదు. ఇందుకోసం సుప్రీంకోర్టు, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇచ్చిన డైరెక్షన్స్‌ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. సీడ్ పరిశ్రమకు సంబంధించి వ్యవసాయదారులకు అనుకూలంగా కఠినమైన చర్యలు తీసుకోవలసిందిగా ఈ సందర్భంగా కోరుతున్నాను. వ్యవసాయంలో కీలకమైన పాత్ర పోషిస్తున్న మహిళా కౌలు రైతులను ప్రభుత్వం గుర్తించాలి. రాష్ట్రంలో యాభై లక్షల మంది రైతులున్నారు. ఆరు లక్షల మంది పంటల బీమా పథకంలో భాగస్వాములయ్యారు. పంటల బీమా పథకం మంచి పథకం. ఈ పథకంలో రైతులందరూ చేరే విధంగా చర్యలు తీసుకోవాలి. గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ల దగ్గర నుండి పార్లమెంట్ మెంబర్స్ వరకూ, అందరూ కలిసి రైతులను చైతన్యవంతులను చేసి పంటల బీమా పథకంలో రైతులను చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. మీది మెదక్ జిల్లా అధ్యక్షా. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో 290 మంది రైతులు, సిద్దిపేట పార్లమెంట్ నియోజకవర్గంలో 210 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని రిపోర్ట్ ఉంది. పత్రికలలో వచ్చిన నివేదిక ప్రకారం ముఖ్యమంత్రి గారి అసెంబ్లీ నియోజకవర్గంలో 88 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. నేను రాజకీయం చేయడం లేదు. అందరూ ఈ విషయమై ఆలోచించాలి. రైతులకు విశ్వాసం కల్పించే చర్యలు తీసుకోవాలి. రాష్ట్రప్రభుత్వం రైతులకు అండగా ఉండాలి, రైతుల ఆత్మహత్యలు జరగకుండా చూడాలి. ఆత్మహత్యలు చేసుకోవద్దనే కాన్ఫిడెన్స్‌ను వారిలో క్రియేట్ చెయ్యాలి. రైతుల రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ, గిట్టుబాటుధర, సకాలంలో, నరసమైన, నాణ్యమైన విత్తనాలను తక్కువ ధరకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే రైతులకు విశ్వాసం కలుగుతుంది. ఆ దిశగా చర్యలు తీసుకోవాలి. పంటల బీమా పథకాన్ని అమలు చేయడం కోసం జిల్లా స్థాయిల్లో, మండల స్థాయిల్లో అఖిల పక్షసమావేశాలను ఏర్పాటు చెయ్యాలి. రైతుల ఆత్మహత్యలను అరికట్టడం కోసం అన్ని రకాల చర్యలు తీసుకోవాలి. రైతులకు మేలు చేసే విధంగా ప్రభుత్వ తీరు ఉండాలి. తెలంగాణలో రైతులు బాధతో ఉన్నారు. దాన్ని అర్థం చేసుకొని ప్రభుత్వం ముందడుగు వేయాలి. వారిలో ఆందోళన పెరుగుతోంది. రైతు ఉద్యమాలు పెరిగే అవకాశం ఉంది. పోలీసులతో ఉద్యమాలను అణచలేము. రైతులకు మేలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ : అధ్యక్షా, నేను చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వంలో మెంబర్‌గా ఉన్నాను, రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వంలో మెంబర్‌గా ఉన్నాను. ఇప్పుడు కేసీఆర్ గారి ప్రభుత్వంలో కూడా మెంబర్‌గా ఉన్నాను. కేసీఆర్ గారికి వ్యవసాయం గురించి బాగా తెలుసు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వ్యవసాయానికి ఏ విధంగా ద్రోహం చేశారో అందరికీ తెలుసు.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఏ. రేవంత్ రెడ్డి చే అంతరాయం )

నేను మీ పేరు తీసుకోలేదు. గుమ్మడి కాయల దొంగ అంటే భుజం ఎందుకు తడుంకుంటున్నారు? తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మేజర్ అపోజిషన్ పార్టీగా కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు, రైతాంగానికి ఉచితంగా కరెంట్ ఇవ్వమని, బకాయిలు మాఫీ చేయమని ఎన్నోసార్లు డిమాండ్ చేసినా, ఉద్యమాలు చేసినా రైతాంగం అవసరాలు తీర్చలేదు. రైతులు,

పంటలు పండక, రుణాలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటే, తిన్నది అరక్క ఆత్మహత్యలు చేసుకున్నారని ఒక నాయకుడు మాట్లాడారు.

**2.30 మ.** ఆ రోజు రైతులను అవమానపరుస్తూ మాట్లాడిన ఆ నాయకుడిని ఈరోజు ప్రజలు వారిని అసెంబ్లీకి కూడా రానీయకుండా చేశారు. చంద్రబాబు నాయుడుగారి పరిపాలనలో ధర్నాలు, రాస్తారోకోలు చేసి రుణాలు మాఫీ చేయమని కోరుతూ రైతులు ధర్నా చేస్తే రైతులను పిట్టలెక్క కాల్చిన విషయం నేను కళ్లారా చూశాను. రైతులు వ్యవసాయ విద్యుత్ బకాయిలు పడితే ఘోరంగా మోటార్లు, డబ్బాలు పీక్కొని వెళ్లి పోలీసు స్టేషన్లలో పెట్టి రైతులను అరెస్ట్ చేసిన విషయం కూడా నేను కళ్లారా చూశాను. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాజశేఖరరెడ్డిగారి కాలంలో కొంత మేలు జరిగినా తరువాత అయిదు సంవత్సరాలు నేను శాసనసభ్యునిగా లేకపోయినా ఫీల్డ్‌లో నేనున్నాను కాబట్టి నేను స్వయంగా చూసినవి చెబుతున్నాను.

2009లో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చినా అప్పటి నాయకులు సీఎం పదవి కోసం కొట్లాడడం, నాకు ముఖ్యమంత్రి పదవి కావాలి, నాకు మంత్రి పదవి కావాలని కొట్లాడడం తప్ప ప్రజల గురించి మాట్లాడిన నాయకుడు లేడు. రైతాంగం గురించి మాట్లాడాలనే ఆలోచన అప్పటి నాయకులకు ఎవరికీ లేదు. ఇవాళ రాష్ట్రంలో వ్యవసాయరంగానికి జవసత్వాలు ఇవ్వడానికి ప్రభుత్వం అంకితభావంతో కృషిచేస్తున్న విషయం మనమందరం చూస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు శాసనసభలో గానీ, శాసనమండలిలో గానీ ఇతర వేదికల మీద ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న నిబద్ధత చాటిచెప్పిన విషయం అందరికీ తెలుసు. రైతులకు ఇంతవరకు ఎంత మేలు చేశారు, ఇక ముందు ఏమి చేయబోతున్నారనే విషయం చాలా స్పష్టంగా చెబుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గానీ, వ్యవసాయ శాఖ మంత్రిగారు గానీ, హరీశ్ రావుగారు గానీ స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలను వారు ప్రతి సందర్భంలోనూ చెబుతున్నారు. గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వారు విద్యుత్ బకాయిలను రద్దుచేసినా, కరెంటు చార్జీలను వసూలు చేయకపోయినా వారు విద్యుత్‌ను మాత్రం వ్యవసాయానికి అందించలేదు. ఇక్కడ నిజాలు మాత్రమే చెప్పాలి. అప్పుడు రెండు గంటలు, మూడు గంటల సేపు మాత్రమే కరెంటు ఇచ్చారు తప్ప రైతులు పంటలు పండక రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేసినా, సబ్‌స్టేషన్లను ముట్టడించినా ఆప్పటి కాంగ్రెస్ నాయకులు వారి ప్రభుత్వ హయాంలో చివరి అయిదు సంవత్సరాలు ఏమాత్రమూ చెలించలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు ముందుగా చెప్పినట్లుగా పగటిపూటే రోజుకు 9 గంటలపాటు కరెంటు వ్యవసాయానికి ఇస్తానని చెప్పారు. నేను కూడా గ్రామంలో వ్యవసాయం చేస్తున్నాను కనుక పగటిపూట రైతులకు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేయడంలో ఎంత కృషి ఉందో మనమందరం గమనించాలి. చాలా సబ్‌స్టేషన్లలో **3.5 ఎం.**ఎం, **5** ఎంఎం ఉన్నా వోల్టేజ్‌లో హెచ్చుతగ్గులవలన రైతులు ఇబ్బందిపడేవారు. దానివలన మోటార్లు కాలిపోయి ఎప్పుడూ మోటార్లు రిపేర్లలో ఉండేవి తప్ప విద్యుత్ సరఫరా లేక మోటార్లు సరిగా పనిచేసిన సందర్భాలు లేవు. ప్రస్తుతం గౌరవ ముఖ్యమంత్రిగారు రోజుకు 9 గంటలు విద్యుత్ ఇస్తునందున ఒక్క మోటారు కూడా కాలిపోవడంలేదు. 3.5 ఎంఏ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్న చోట వాటికి అదనపు సామర్థ్యం ఉండాలని అదనంగా 5 ఎంఏ ఇచ్చారు. 5 ఎంఏ ఉన్నచోట అదనంగా 3.5 ఎంఏ పెట్టడం జరిగింది. కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు అవుతున్నా ప్రణాళికా బద్ధంగా కార్యక్రమాలు అమలుచేయడంవల్ల రైతాంగానికి ఈ ప్రభుత్వం తొమ్మిది గంటల పాటు విద్యుత్ ఇస్తున్న విషయం చెబుతూ రైతుల తరఫున ముఖ్యమంత్రిగారు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఇంతకుముందు కాంగ్రెస్ట్ పార్టీకి చెందిన గౌరవ నాయకుడు మాట్లాడుతూ రైతుల జీవితాలలో వెలుగు నిండలేదని అన్నారు. మీ ప్రభుత్వంలో వెలుగులు నిండలేదు కానీ ఈ ప్రభుత్వంలో రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. వెలుగులు నిండుతున్నాయి కాబట్టే నేను రైతుల గురించి ధైర్యంగా మాట్లాడుతున్నాను. ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు మాట్లాడుతున్నప్పుడు ఇది పార్లమెంటు కాదు కదా, అసెంబ్లీ కదా, వారు పార్లమెంటు సభ్యులు కాదు కదా అని నేను కన్ఫ్యూజన్‌లో పడిపోయాను. పార్లమెంట్‌లో చేయాల్సిన ప్రసంగాన్ని వారు అసెంబ్లీలో చేశారు. వారి ప్రసంగం విని నేను నవ్వుకున్నాను. స్వతంత్రం రాకముందు, వచ్చిన తరువాత దేశంలో కరువు ఏర్పడి జనాలకు తిండిలేక ఆహార కొరత ఏర్పడితే విదేశాల నుంచి నాలుగైదు సంవత్సరాలు ఆహారధాన్యాలు కూడా దిగుమతి చేసుకున్నామని చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కొత్తగా తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి కేవలం 30 నెలలు మాత్రమే అయినది. ఈ 30 నెలల పరిపాలన గురించి వీరి మాటలు ఎలా ఉన్నాయంటే కోడి గుడ్డుకు ఈకలు పీకినట్లుగా వారి మాటలున్నాయి. చాలా అన్యాయంగా మాట్లాడుతున్నారు.

ఇన్‌పుట్ సబ్సిడీ విషయానికొస్తే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పంట నష్టపోయిన రైతులకు రూ.540 కోట్లు బకాయి ఉంది. కానీ మేమిచ్చినట్లు వారు భావిస్తున్నారు. ఆ విధంగా బకాయి పెట్టారు కాబట్టే ప్రజలు ఆ పార్టీని ఎన్నికలలో ఓడించారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు రూ.540కోట్లు విడుదల చేయడంతో గత ఆరు సంవత్సరాలుగా

సబ్సిడీ రాక ఇబ్బందులు పడుతున్నామని, ప్రస్తుత ప్రభుత్వం సబ్సిడీ విడుదల చేసినందున మా జీవితాలు గడచిపోతాయని రైతులు చెప్పారు. నేను గతంలో ఆర్మూరు శాసనసభ్యునిగా ఉన్నప్పుడు ఒక వ్యాపారి సుమారు రూ.11 కోట్లు ఎర్రజొన్న రైతులకు బకాయి ఉంటే చెల్లించమని రైతులు ధర్నా చేస్తుంటే రైతులపై ఫైరింగ్ చేశారు కానీ రైతులకు బకాయిలు చెల్లించలేదు. ఆర్మూరు, బాల్కొండ, నిజామాబాద్ రూరల్‌లోని రైతులకు ఆ బకాయిలను కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.11కోట్లను విడుదల చేయడంతో రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. గత ప్రభుత్వాలు మాకు న్యాయం చేయలేదు, టిఆర్ఎస్ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రమే ప్రతి ఒక్కరూ అంటున్నారు.

కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాట్లాడుతూ కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వమే రుణమాఫీ చేసిందని చెబుతున్నారు. అప్పటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయడం వలన సమైక్యాంధ్రలో కేవలం రూ.12,000వేల కోట్లు మాత్రమే ప్రయోజనం కలిగింది. రుణమాఫీ వర్తించని రైతులకు రూ.533కోట్లు చెల్లించడం జరిగింది. మొత్తంగా రూ.12,533 కోట్లు రుణ మాఫీ చేశామని కాంగ్రెస్ పార్టీవారు గొప్పలు చెబుతున్నప్పుడు టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత లక్ష రూపాయలలోపు రుణాలన్నీ మాఫీ చేస్తామని చెప్పారు. ఆ విధంగా రుణ మాఫీ చేయడంవలన రూ.12వేల కోట్ల భారం ప్రభుత్వంపై పడుతున్నా తట్టుకుని కొత్త రాష్ట్రమైనా హామీ మేరకు రుణమాఫీ చేయాలని నిర్ణయించి ఈరోజువరకు రూ.12,450 కోట్లు మూడు విడతలుగా చెల్లించగా ఇంకా ఒక విడత చెల్లించాల్సి ఉంది. దానిని కూడా ఈ సంవత్సరం చెల్లిస్తారని భావిస్తున్నాను. ఇవన్నీ చేస్తున్నప్పుడు కాంగ్రెస్ పార్టీ వారు, ఇతర పార్టీలవారు కానీ మాట్లాడుతున్నప్పుడు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు కూడా చెప్పి ఇంకా ఏమైనా కావాలని అడిగితే సంతోషించేవారం. కానీ ప్రభుత్వం చేసిన మంచి పని గురించి కూడా చెప్పకుండా కేవలం ఆరోపణలు చేయడంతోనే కాలం వెళ్లబుచ్చుతున్నారు తప్ప వారు చేస్తున్నదేమీ లేదు.

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా ప్రభుత్వం 70 స్ప్రింక్లర్లు, గ్రీన్ హౌస్ వ్యవసాయం ప్రోత్సహించడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నారో మనకు బాగా తెలుసు. పాలీహౌస్, గ్రీన్ హౌస్ సాగును ప్రోత్సహించడానికి రైతులకు సబ్సిడీ ఇస్తున్నారు. ఈ ఏడాది 600 మంది ఎస్సీ, ఎస్టీ రైతులకు పాలీహౌస్ సాగులో నూరు శాతం సబ్సిడీ ఇస్తున్నారు. తెలంగాణలో కల్తీ అవుతున్న కూరగాయలు తినడంవలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారనే ఉద్దేశంతో హార్టీకల్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి రైతులుపండించిన తమ పండ్లను, కూరగాయలను అమ్ముకునేందుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. అదే విధంగా రైతులు పండించిన పంటకు మద్దతు ధర లభించేవరకు నిల్వ చేసుకోవడానికి మార్కెటింగ్ శాఖ ద్వారా రూ.1024కోట్ల ఖర్చుతో 330 గోడౌన్లు కూడా నిర్మించడం జరిగింది. గత 60 సంవత్సరాల కాలంలో అప్పటి కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలు నిర్మించిన గోదాముల కంటె ఎక్కువ గోదాములను టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత నిర్మించింది. 170.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేసుకొనేందుకు వీలుగా గోదాములను గత పది నెలల కాలంలో నిర్మించింది.

గత కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాల కాలంలో రైతులు విత్తనాలు కావాలని ప్రజలు కోరుతున్నా సకాలంలో విత్తనాలు సరఫరా చేయలేకపోయారు. ఎరువులు లేవు, పురుగుల మందులు లేవు, వారు లైన్‌లలో నిలబడి కొట్టుకున్నారు. ఇప్పుడైతే కొత్త నోట్లకోసం ప్రజలు ఎలా క్యూలలో నిలుచుంటున్నారో గతంలో రైతులు ఎరువులు, విత్తనాల కోసం అలా క్యూలలో నిలుచోవడం జరిగింది.

2.40 మ. వాళ్లు చెప్పడానికి ఏవిధంగా ఆలోచించారనే విషయం తెలియదు. ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సీజన్‌కు ముందుగానే మండలాలకు మరియు గ్రామాలకు తరలించి రైతులకు ఇబ్బంది లేకుండా చేసిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ గారే అని నేను భావిస్తున్నాను. రైతుల ఆత్మహత్యలను త్రి మెన్ కమిటి నిర్ధారణ చేస్తుంది. ఆ కమిటిలో డిఎస్పీ, ఆర్‌డిఓ మరియు అగ్రికల్చర్ ఆఫీసర్ ఉంటారు. వీరు నిజంగా రైతు ఆత్మహత్య జరిగిందని నిర్ధారించిన తరువాత రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వడం జరుగుతోంది. గతంలో కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది, టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఆ కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. రైతు ఆత్మహత్యలు చేసుకుంటే ప్రభుత్వం వారిని ఆదుకోవడం లేదని వారంటున్నారు. వాళ్ల హయాంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే కేవలం రూ.1.5 లక్షలు మాత్రమే నష్టపరిహారంగా ఇచ్చేవారు. కానీ, మా ముఖ్యమంత్రిగారు ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు రూ.5 లక్షల నష్టపరిహారాన్ని అందించడంతోబాటుగా, ఆ రైతుకు లక్షరూపాయల రుణం ఉన్నట్లైతే దానిని వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌గా రుణాన్ని తీర్చాలని, ఆ రైతు కుటుంబంలో ఎవరైన పెళ్లయ్యే ఆడపిల్లలు ఉంటే కళ్యాణ లక్ష్మి కార్యక్రమం క్రింద రూ.51,000 లను తప్పకుండా ఇవ్వాలని నిబంధనను పెట్టడం జరిగింది. వ్యవసాయాధికారుల కొరత చాలా

ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు వ్యవసాయ శాఖలో భారీగా ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, 5000 ఎకరాలకు అగ్రికల్చర్ ఆఫీసర్‌ను, ప్రతి మండలానికి ఒక అగ్రోనమిస్టును నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

2004-12 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా 1,46,373 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు జాతీయ నేర గణాంకాల శాఖ ప్రకటించింది. గడిచిన 15 సంవత్సరాల్లో 3 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రోజుకు 45మంది చొప్పున సంవత్సరానికి 16,263 రైతుల ఆత్మహత్యలు నమోదౌతుంటే అలాంటి వాటిని ఆపకుండా నిద్రపోయి, ఇప్పుడు నీతులు చెప్పడం నాకర్థం కావడం లేదు. ఇన్ని ఆత్మహత్యలు జరిగిన ఈ కాలంలో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. మీరు రైతు పక్షపాతి అయితే, రైతులపై ప్రేమ ఉన్నట్లైతే రైతు ఆత్మహత్యలు ఎందుకు జరిగాయి, రైతు ఆత్మహత్యల రాజధాని భారత్ అనే అపకీర్తిని ఎందుకు తెచ్చిపెట్టారనే విషయాన్ని తెలియజేయాలని మనవి. స్వామినాథన్ కమిటి సిఫార్సులను యూపిఏ ప్రభుత్వం ప్రక్కన పెట్టింది. ఎన్డీఏ కూడా ఈ సిఫార్సులను ప్రక్కన బెట్టింది. స్వామినాథన్ సిఫార్సులను అమలు చేసి ఉంటే రైతులకు ఆత్మహత్యలకు పాల్పడే వారు కాదని మనవి. ఇరిగేషన్ విషయంలో మనకు కృష్ణా, గోదావరి లోని 1250 టిఎంసిల నీటిని వాడుకునే అవకాశం ఉన్నప్పటికి, ఇరిగేషన్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టకుండా, తెలంగాణని ఎండబెట్టారు. నీలం తుఫాన్‌ల వల్ల పంటలు నష్టపోయిన తెలంగాణ రైతులకు నష్ట పరిహారం ఇవ్వకుండా సీమాంధ్ర రైతులకే పాలకులు ప్రాధాన్యమిస్తుంటే, మంత్రులుగా ఉండి ఇదేమి అన్యాయమని అడగని కాంగ్రెస్ నాయకులకు రైతుల గురించి మాట్లాడే హక్కెక్కడిదని భావిస్తున్నాను. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాతనే ఇన్‌పుట్ సబ్సిడి, ఎర్రజొన్న రైతులకు పరిహారం ఇవ్వడం జరిగిందని మనవి. విభజన చట్ట ప్రకారం తెలంగాణకు రావాల్సిన 54 శాతం విద్యుత్‌ని ఇవ్వకుండా చంద్రబాబు నాయుడు అడ్డుకుంటే ఒకరోజైనా తెలంగాణ టిడిపి నాయకులు ఎందుకివ్వడం లేదని అడిగారా అని ప్రశ్నిస్తున్నాను, కేవలం ఆయనకు తాబేదారుగా ఉండి, ఆయన చేసే ప్రతి తప్పును కూడా ఇక్కడి ఉండి సమర్థిస్తు తెలంగాణ ప్రజలకు ద్రోహం చేశారే తప్ప తెలంగాణ ప్రజలకు అనుకూలంగా మాట్లాడలేదు. కేవలం 30 నెలల కాలంలో కెసిఆర్ గారు కాంగ్రెస్, టిడిపి చేసిన పాపాలను కడిగేస్తూ, తప్పులను సరిచేస్తూ భవిష్యత్‌లో తెలంగాణ రైతాంగానికి కష్టం లేకుండా చేసే ప్రయత్నం చేస్తుంటే సహకరించడానికి బదులు తప్పుడు ఆరోపణలు చేయడం ఎంతవరకు సబబు అని అడుగుతున్నాను.

టిడిపి, కాంగ్రెస్ పార్టీల 20 సంవత్సరాల కాలంలో 35,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న దుర్మార్గ పాలనను కొనసాగించలేదా? గతంలో 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు తెలుగు దేశం పార్టీ హైటెక్ అహంకారంతో వ్యవసాయమే దండుగా అన్నారు, విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరిన రైతులను బషీర్‌బాగ్ చౌరస్తాలో పిట్టలవలె కాల్పించారు. టెర్రరిస్టుల కన్నా హీనంగా అన్నదాతల చేతులకు సంకెళ్లు వేయించి జైళ్లకు పంపించి, పాత బకాయిల కింద విద్యుత్ మోటార్లను జప్తు చేసిన పాపాత్ములెవరని అడుగుతున్నాను. ఆ పాపం మీది. తెలంగాణ తెలుగు దేశం నాయకులు దయ్యాలు వేదలు వల్లించినట్లు మాట్లాడుతున్నారు. నేను ఉన్నమాటనే చెబుతున్నాను. రైతాంగానికి ఏమి చేయలేదనే మీరు మమ్మల్ని మాట్లాడటాన్ని విని ప్రజలు నవ్వుకొంటున్నారు. ఇన్ని ఘోరాలు చేసిన పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పారు. భవిష్యత్‌లో కూడా అదే పని చేయబోతున్నారని మనవి.

ఈ ప్రభుత్వం 2015-16 బడ్జెటలో వ్యవసాయ రంగానికి రూ. 8,432 కోట్లు కేటాయించడం జరిగింది. 2016-17 బడ్జెట్‌లో రూ.6,759 కోట్లు, రుణమాఫిగా రూ. 4,250కోట్లు, మొత్తంగా రూ.10,000 కోట్ల రూపాయలు కేటాయించింది. ఇప్పటికే మూడు విడతల రుణ మాఫీ క్రింద చెల్లించడం జరిగింది. 4 వ విడతను కూడా ప్రభుత్వం త్వరగా చెల్లించే ప్రయత్నం చేస్తుంది. 11 లక్షల మంది రైతులకి సాదా బైనామీల రిజిస్ట్రేషన్లు ఉచితంగా చేయడం జరిగిందని మనవి. 10-11-2015న నుంచి గ్రామాన్ని యూనిట్‌గా చేసుకొని పంటల బీమా పథకం నిజామాబాద్, కరీంనగర్, మెదక్, వరంగల్, నల్లగొండ జిల్లాలకు వర్తిస్తుందని మనవి చేస్తున్నాను. మండలాన్ని యూనిట్‌గా తీసుకొని నాలుగైదు జిల్లాలకు పంటల బీమాను అందించడం జరుగుతోంది. దీనికి సంబంధించి 2 శాతం ప్రీమియాన్ని రైతాంగం చెల్లిస్తే మిగతా 98 శాతాన్ని ప్రభుత్వమే చెల్లించి రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తోంది. మామిడిపంటకు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం వర్తిస్తుంది. మామిడి పంట రైతులు 50 ప్రీమియాన్ని చెల్లించినట్లైతే, మిగతా 50 శాతాన్ని ప్రభుత్వమే చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. రాష్ట్ర ప్రభుత్వం రూ.300 కోట్లను, నాబార్డు నుంచి రూ.1000 కోట్లను రుణంగా మైక్రో ఇరిగేషన్‌కు తీసుకోవడం జరిగింది. 2015-16లో రూ.200 కోట్లు కేటాయించి ఎస్సీ, ఎస్టీ సన్న చిన్న కారు రైతులకు 100 శాతం సబ్సిడి ఇచ్చారు. మిగతా వారికి 80 శాతం సబ్సిడిపై డ్రిప్ ఇరిగేషన్‌ను అందిస్తున్నాము. ఈసారి రూ.300కోట్లు కేటాయించడంతోబాటు "నాబార్డు" నుంచి రూ. 1,000 కోట్లు

సమకూర్చుకొని 1,20,000 ఎకరాలకు ఈ ఏడాది డ్రిప్ ఇరిగేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. గ్రీన్ హౌస్‌కు 75 శాతం సబ్సిడి, ఫార్మ్‌మెకనైజేషన్‌కు రూ.420 కోట్లు కేటాయించాము. హార్టికల్చర్ యూనివర్సిటిని ఏర్పాటు చేశాము. రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్, హార్టికల్చర్ కార్పొరేషన్, ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్‌ను, కొత్తగా మూడు వ్యవసాయ పాలిటెక్నిక్‌లను ఏర్పాటు చేశాము. గతంలో గిడ్డంగుల్లో ఉంచిన సరుకులకు "రైతు బంధు" పథకం ద్వారా రూ. 75,000 రూపాయలు మాత్రమే వడ్డీ లేని రుణాలు ఈయగా, ఇప్పుడు ఆ మొత్తాన్ని 2 లక్షల రూపాయల వరకు హెచ్చించి ఆరు నెలల వరకు వడ్డీ లేని రుణాలను ఇస్తున్నాము.

2.50 మ. మార్కెట్‌కు వచ్చే రైతాంగానికి రూ.5కే భోజనం పెట్టే కార్యక్రమం మార్కెటింగ్ శాఖ మంత్రి ప్రారంభించడం జరిగింది. హరే రామ హరే కృష్ణ వారు దాదాపు 90శాతం డబ్బు చెల్లించి 5 రూపాయలకే భోజనం పెట్టే కార్యక్రమం చేస్తున్నారు. ఇన్‌పుట్ సబ్సిడి విషయంలో 2 జూన్, 2014 నాడు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి ఇప్పటి వరకు అంటే దాదాపు 30 నెలల కాలం రూ.1302కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఇన్‌పుట్‌సబ్సిడీగా చెల్లించింది. గత పాలకులు 2004 నుండి 2014 సంవత్సరం వరకు కేవలం 10 సంవత్సరాలకు రూ.2108కోట్లు వారు చెల్లించారు. ఈ ఏడాది వర్షాలు కురిసి రైతులంతా వ్యవసాయ పనుల్లో ఉండగా కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీల నేతలు గర్జనల పేరుతో చిల్లర మల్లర రాజకీయాలు చేశారు. ఈ రోజు సమస్యల్లో ఉన్నారంటే అందుకు బాధ్యులు మీరు కాదా అని అడుగుతున్నాను. ఈనాడు ప్రభుత్వం ఇన్ని కార్యక్రమాలు చేస్తుంటే ప్రతిపక్షంలో ఉన్నాము కదా అని విమర్శ చేయడం తప్ప ఏమాత్రం నిజాలు లేవని కరాఖండిగా చెబుతూ, నాకు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : అధ్యక్షా, వ్యవసాయ ఆదునీకీకరణ, పంట ఋణ మాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లంపులపై సభలో షార్ట్ డిస్కషన్‌కి ఇనీషియేట్ చేసినందుకు, మాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, 2 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఈ శాసన సభలో జరిగే ప్రతి చర్చ ప్రభుత్వ పాలనకు గీటు రాయిగా, ఒక ప్రోగ్రెస్ రిపోర్ట్‌గా మనం చర్చించుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటి వరకు చేసిన పనులు, భవిష్యత్తులో చేయాల్సిన పనుల గురించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో అమలైన వాటిని అభినందిస్తూ, అమలు చేయని వాటి విషయంలో ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇస్తూ, సూచనలను ప్రభుత్వం సూచనలను పట్టించుకోకుంటే నిలదీయాల్సిన, పోరాటం చేయాల్సిన బాధ్యత ప్రతిపక్షాలుగా మా మీద ఉంది. తెలంగాణ రాష్ట్రంలో 90శాతం ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడిన వారు. కాబట్టి, విస్తృత స్థాయిలో వారి గురించి ఈ సభలో చర్చ జరిగి వారికి మేలు చేయడానికి, ఈ సభ వారికి అండగా ఉంటుందనే విశ్వాసం కల్గించడానికి ఈ చర్చను సుధీర్ఘంగా కొనసాగిస్తున్నందుకు తమరికి కూడా అభినందనలు తెలియజేస్తున్నాను. పొలాలన్నింటిని నాగళ్లతో దున్ని భూమి నుండి బంగారాన్ని పండించి, ప్రపంచంలోని ప్రజల ఆకలి తీర్చడానికి అవిశ్రాంతంగా శ్రమించే అన్నదాత చమట చుక్కలకు ఖరీదు కట్టగలిగే శక్తి ఈ ప్రపంచంలోనే ఎవరికీ లేదని ఒక కవి చెప్పడం జరిగింది. ఎద్దేడ్చిన వ్యవసాయం బతకదు, రైతేడ్చిన రాజ్యం నిలవదని 14 సంవత్సరాల ఉద్యమ సందర్భంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు ఒక మాట ఎప్పుడూ చెబుతూ ఉండేవారు. వారు ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే ఈ పుస్తకాన్ని సభలో చూపించి ఇదే నాకు బైబిల్, ఇదే నాకు ఖురాన్, ఇదే నాకు భగవద్గీత ఎప్పుడూ నా సొరుగులోనే ఉంటుందని ఎప్పటికప్పుడు తెలంగాణ సమజానికి నేను ఏమేమి హామీలు ఇచ్చానో, 14 సంవత్సరాల ఉద్యమ సందర్భంలో నేను పడ్డ ఆవేదన ప్రజల కష్టాలను మననం చేసుకుంటూ వాటి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని ఈ సభలో చాలా సందర్భాల్లో ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది.

వ్యవసాయ రంగం గురించి టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని సభ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేయవలసిన బాధ్యత నా మీద ఉంది. ఒక ప్రాంతం సమగ్రంగా అభివృద్ధి చెందడానికి వ్యవసాయాభివృద్దే ప్రతిపదికగా ఉంటుంది. తెలంగాణలో వ్యవసాయం దెబ్బ తినడం వల్ల దాని ప్రభావం అన్ని రంగాలపై పడింది. తెలంగాణ వ్యతిరేక విధానాల వల్ల తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయింది. ఈ సంక్షోభ తీవ్రత వల్ల వేలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితిని సృష్టించింది. ఈ పరిస్థితి నుండి వ్యవసాయ రంగాన్ని బయట పడేయాలని టిఆర్‌ఎస్ గట్టి పట్టుదలతో ఉంది. అత్యధికంగా రైతుల ఆత్మహత్యలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి ఆయా పంటల నుండి వారిని మళ్లించడానికి లేదా సమర్థవంతంగా పండించగలిగేందుకు వ్యవసాయ నిపుణుల ద్వారా సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తుంది. అదే కాకుండా జనరంజకమైన హామీని కూడా ప్రజలకు ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన వెంటనే లక్ష రూపాయల ఋణ మాఫీ చేసి రైతులకు ఋణ విముక్తి కల్గిస్తామని ఎన్నికల సందర్భంలో దాదాపు వంద నియోజక వర్గాల్లో

వంద సమావేశాలను ఏర్పాటు చేసి బలంగా ముఖ్యమంత్రిగారు ప్రజలకు చెప్పడం జరిగింది. 14 సంవత్సరాల ఉద్యమ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర సమస్యల పట్ల . . .

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, మ్యానిఫెస్టోల విషయం మీద మాట్లాడదామంటే మా వద్ద కూడా 1999 తెలుగుదేశం మ్యానిఫెస్టో ఉంది, 2009 కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఉంది, ప్రస్తుత టీఆర్ఎస్ మ్యానిఫెస్టో కూడా ఉంది. ఎవరి చరిత్ర ఏమిటో మాట్లాడడానికి ఒక రోజు చర్చ పెట్టండి అన్ని విషయాలు మాట్లాడదాము. ఇప్పుడు జరుగుతున్నది షార్ట్ డిస్కషన్, దీని మీద వారేమైనా సూచనలు చేయదలుచుకుంటే చేయమనండి లేదా ప్రభుత్వం చేసిన మంచిని గాని, తప్పును గాని చెప్పమనండి. సభా సమయాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడండి. నాలుగు గంటల నుండి దాదాపు 9 బిల్లుల మీద మాట్లాడాల్సిన అవసరం ఉంది. మంత్రి గారు కూడా రిప్లై ఇవ్వాల్సిన అవసరం ఉంది. కాబట్టి, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని సబ్జెక్ట్ మీద మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : అధ్యక్షా, శాసన సభ వ్యవహారాల మంత్రి గారు గతంలో శాసన సభ్యులుగా, మంత్రులుగా కూడా పని చేశారు. సభా వ్యవహారాలు ఏ విధంగా జరుగుతాయో వారికి తెలుసు. సభను నడపాల్సిన గురుతరమైన బాధ్యత కూడా వారిపై ఉంది. వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీల విషయాలనే నేను ప్రస్తావిస్తున్నాను. మంత్రి గారికి అది వినడం ఇష్టం లేకపోతే మ్యానిఫెస్టోను ప్రక్కన పెడుతున్నాను. ఈరోజు వ్యవసాయానికి సంబంధించిన చర్చ జరిగినప్పుడు గత ప్రభుత్వాలు, గత పాలకులు సీమాంధ్ర వాళ్లు మంత్రులుగా ఉండి లేదా ఈ ప్రాంతం వారు ఆ ప్రాంత ముఖ్యమంత్రుల చేతుల్లో కీలు బొమ్మలై తెలంగాణకు అన్యాయం చేశారని ఇప్పటి ప్రభుత్వం భావిస్తే . .

3.00 ని. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలోని వ్యవసాయ సాగు విస్తీర్ణానికి సంబంధించిన వివరాలు, గణాంకాలను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. 2005-06సంవత్సరాల్లో సాగు విస్తీర్ణం 42,10,598 హెక్టార్లు, 2013-14సంవత్సరాల్లో సాగు విస్తీర్ణం 49,23,3హెక్టార్లు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన రెండు సంవత్సరాల్లో 2016లో సాగు విస్తీర్ణం 42,74,532 హెక్టార్లు, అంటే తగ్గిపోయిన సాగు విస్తీర్ణం 7,48,471హెక్టార్లు. అంటే 18,71,177హెక్టార్లు సాగు విస్తీర్ణం తగ్గి పోయిన కారణాలను విశ్లేషించి, చర్చించవలసిన అవసరం ఉంది. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన అగ్రికల్చర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం 2015-16సంవత్సరాల్లో వరి సాగు విస్తీర్ణం 16లక్షల,5వేల ఎకరాలు తగ్గిపోయిన విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. రాష్ట్రప్రభుత్వం పదే పదే నిరంతరం విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారని చెబుతున్నారు. నిరంతరం విద్యుత్‌ను సరఫరా చేయడానికి దానిని ఏ రకంగా తీసుకువచ్చారో సభ ద్వారా ప్రజలకు తెలిపే బాధ్యత మాపై ఉంది. రాష్ట్రాల విభజన జరిగినప్పుడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విభజన జరిగినప్పుడు జనాభా దామాషా ప్రకారం 42శాతం ఆస్తులు, అప్పులు తెలంగాణ రాష్ట్రానికి వస్తే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 58శాతం ఆస్తులు, అప్పులు పోయాయి. కాని విద్యుత్ రంగానికి సంబంధించి ఆస్తులు,అప్పుల ప్రకారం విభజన జరగలేదు. ఈ విషయాలకు సంబంధించి గత కేంద్ర ప్రభుత్వాన్ని, సోనియాగాంధీ గారిని, ఉమ్మడిరాష్ట్రంలో ముఖ్యమంత్రైన కిరణ్‌కుమార్ రెడ్డి గారిని, అదే విధంగా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారిని అభినందించాలి.......

(అంతరాయం)

(మైకు కట్ చేయబడింది )

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, గతంలో ఇదే సభలో విద్యుత్‌పై చర్చ జరిగినప్పుడు తప్పుడు లెక్కలతో తప్పుడు సమాధానాన్ని సభకు అందించి, యావత్ సభను పక్కదోవ పట్టించిన వారు రేవంత్ రెడ్డిగారు. ఆ రోజు గౌరవ ముఖ్య మంత్రి గారు రికార్డులను ముందు పెట్టమంటే, నేటి వరకు రికార్డులను సభ ముందు పెట్టకుండా, తెలంగాణ శాసనసభలో కూర్చుని, పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రానికి వత్తాసు పలుకుతూ మాట్లాడే ఈ సందర్భాన్ని ఈ రాష్ట్ర ప్రజలు మర్చిపోరు. కొత్త రాష్ట్రం ఏర్పడి కొన్ని ఇబ్బందులు వస్తే, మనకు రావలసిన కరెంటును ఇవ్వకుండా పంటలను ఎండగొట్టినందుకు చంద్రబాబునాయుడిని అభినందించాలా? లోయర్ సీలేరు ప్రాజెక్టు వద్ద గల ఆరు మండలాలను రాత్రికి రాత్రే ఆంధ్రప్రదేశ్‌లో కలుపుకున్నందుకు, అక్కడ నుంచి ఒక యూనిట్ విద్యుత్‌ను ఇవ్వనందుకు అభినందించాలా, సభ్యుడు రేవంత్‌రెడ్డిగారు తెలంగాణ శాసనసభలో ఉన్నాడా, లేక ఆంధ్ర సభలో ఉండి మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదు. కనుక దయచేసి గతంలో చర్చ జరిగినప్పుడు తప్పుడు సమాచారాన్ని సభకు అందించారు. అప్పటి నుంచి మేము అడుగుతున్నాము. ఆ రికార్డుల గురించిన సమాచారాన్ని బయటపెట్టమనండి. ఆంధ్రప్రదేశ్ లెక్కలను తెలంగాణ సభలో చదివి సభను తప్పుదోవ పట్టించి ఈ రోజు ఈ విధంగా మాట్లాడ్డం కరెక్ట్ కాదు. కనుక దయచేసి అందించిన రికార్డుల నుంచి వాటిని తొలగించాలని మిమ్మల్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: రికార్డ్సును వెరిఫై చేస్తాను.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు జరిగిన వాస్తవాలపై చర్చ జరగాలి. తెలంగాణ రాష్ట్రానికి 42శాతం ఆస్తులు, అప్పులు వచ్చినప్పుడు, విద్యుత్ రంగానికి అధికంగా విద్యుత్ ఏ రకంగా వచ్చిందనే విషయాలపై మరియు విద్యుత్ రావడానికి సహకరించిన వారి గురించి సభలో చర్చ జరగాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీ తాము చేసిన పనిని కూడా చెప్పుకోలేని అచేతనావస్థలో ఉంటే నాకు అభ్యంతరం లేదు, కాని జరిగిన వాస్తవాలను తమరి ద్వారా తెలంగాణ సమాజానికి చెప్పవలసిన బాధ్యత నాపై ఉంది. ప్రస్తుత వినియోగంలో 53.89శాతం కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు వాటా ఇచ్చింది. కనుక......

(అంతరాయం)

(మైకు కట్ చేయబడింది )

శ్రీ జి.జగదీష్‌రెడ్డి: అధ్యక్షా, సభ ప్రారంభం కాగానే విద్యుత్‌పై చర్చ చేశాము. అన్ని పార్టీల సభ్యులు ఈ చర్చలో పాల్గొన్నారు. గతంలో కూడా చాలాసార్లు విద్యుత్‌పై చర్చ జరిగింది. గతంలో కూడా ఇదే విధంగా మాట్లాడి ప్రజల్లో విఫలమయ్యారు, అభాసుపాలయ్యారనే విషయం తెలిసినదే. చెప్పిన అబద్ధాన్నే పదే పదే చెప్పి ప్రజలను నమ్మించవచ్చన్న ప్రయత్నం వారు చేస్తున్నారు. ఈ సభ ఎన్నిసార్లు అయినా విద్యుత్‌పై చర్చించేందుకు సిద్ధంగా ఉంది, ఆ విషయంలో ఎటువంటి సందేహం లేదు. ఇప్పటికే వందసార్లు మీ బండారం బయటపెట్టాము, మీరు పొగిడే నాయకుడి కుట్రలు అందరికీ తెలుసు. విద్యుచ్ఛక్తిని రానివ్వకుండా చేసిన మీ నాయకుడి కుట్రలను బయట పెట్టి, ఈ సభ సాక్షిగా చర్చ చేశాము. ప్రస్తుతం వ్యవసాయ రంగంపై చర్చ జరుగుతోంది. కాని ఆ విషయాలను వదిలివేసి గౌరవ సభ్యుడు విద్యుత్‌పై మాట్లాడుతున్నాడు. విద్యుత్ రంగం గురించి మాట్లాడాలనుకుంటే, మీ వద్ద ఉన్న సమాచారం గురించి మాట్లాడండి. అభ్యంతరం లేదు.

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి (నల్గొండ): అధ్యక్షా, గౌరవ సభ్యుడు రేవంత్ రెడ్డిగారు కాంగ్రెస్ పార్టీ అచేతనావస్థలో ఉన్నదని, చేసిన పనులను చెప్పుకోలేక పోతున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 60సంవత్సరాలుగా చేసిన వాటి వివరాలను, గణాంకాలతోపాటు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పారు. కానీ తెలుగుదేశం పార్టీ నాయకుడు కేంద్రంపై వత్తిడి తెచ్చి కృష్ణా రివర్ బోర్డులో తెలంగాణ ప్రాంతానికి చేసిన అన్యాయం గురించి మీరు తెలిపితే బాగుంటుంది. శ్రీశైలం నుంచి నీళ్లు విడుదల చేసినప్పుడు 2014లో కరెంటు షార్టేజీపై పోరాటం చేశాడు. మీ నాయకుణ్ణి మెచ్చుకోవాలంటే మెచ్చుకోండి, కాని ఈ సభ తెలంగాణ సభ. కాంగ్రెస్ పార్టీ అచేతనావస్థలో లేదు. మరల కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో పుంజుకుంటుంది.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ వారు తమ అభిప్రాయాన్ని తెలిపారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ 2015లో నార్మల్ స్టేట్ ప్లాన్ స్కీమ్ ఇది. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖపై పెట్టిన బడ్జెట్ అంచనా 751కోట్ల , 41లక్షల రూపాయలు అయితే ఖర్చు చేసినది రూ. 284 కోట్లు మాత్రమే. అంటే ముప్పైశాతం కూడా ఖర్చు పెట్టలేదు 2015-16 సంవత్సరాల్లో ఈ సంవత్సరం 2016-17సంవత్సరాల్లో బడ్జెట్ అంచనా 836 కోట్ల,74లక్షల రూపాయలైతే, నేటి వరకు ఖర్చు చేసినది 72కోట్ల, 61లక్షల రూపాయలు మాత్రమే. అంటే అంచనాలు ఎంత ఘనంగా ఉన్నాయో, రైతులకు ఎంత ఖర్చు పెట్టారో, రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో, దీనికి సంబంధించిన రెండు బడ్జెట్‌లో పెట్టిన అంచనాలు, ఖర్చు పెట్టినవి రికార్డులు తెప్పించుకుని చూసి మంత్రి గారు గమనించాలని, రైతులకు తాము ఏమి చేస్తున్నారో ఒకసారి ఆలోచన చేయాలని ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను.

3.10 మ. రుణమాఫీ విషయానికి వస్తే లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రభుత్వం మొదటి బడ్జెట్‌లో లక్షకోట్ల రూపాయలతో ప్రవేశపెట్టింది. రెండవ సారి బడ్జెట్ లక్షా పదిహేనువేల కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టింది. మూడవసారి లక్షా ముప్పై కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టింది. అంటే మూడులక్షల నలభై అయిదువేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడితే అత్యంత ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ రంగానికి ఈ ప్రభుత్వం ఇచ్చిన లక్షరూపాయల రుణమాఫీ హామీని మూడులక్షల నలభైఅయిదువేల రూపాయలు ఖర్చు పెట్టిన రైతు రుణమాఫీ కోసం 17వేల కోట్ల రూపాయలను ఎందుకు చెల్లించలేకపోయిందో రాష్ట్రప్రజలకు సమాధానం చెప్పాలి. అదే విధంగా ఎఫ్ఆర్‌బిఎం సడలింపు విషయంలో కిషన్‌రెడ్డిగారు, లక్ష్మణ్ గారు ఆనాటి ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేశారు. కేంద్రప్రభుత్వం ఎఫ్ఆర్‌బిఎం సడలింపు ఇస్తే ఒకేసారి రైతు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఈనాడు ఎఫ్ఆర్‌బిఎం సడలింపు జరిగింది కాబట్టి తక్షణమే నూటికి నూరు శాతం రైతులకు రుణమాఫీ చేయాల్సిన అవసరం ఉన్నది. అదే విధంగా రైతుల ఆత్మహత్యలకు సంబంధించి 2014-2015 సంవత్సరానికి నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో నివేదికను చూసినట్లయితే రైతులు ఆత్మహత్య విషయంలో తెలంగాణ రెండవ స్థానంలో ఉన్నది. దాదాపుగా 2700 రైతులు

ఆత్మహత్య చేసుకున్నారు. ఆ రైతాంగ కుటుంబాల్ని ఆదుకోవడానికి రాష్ట్రప్రభుత్వం రూ.6లక్షలు నష్టపరిహారం ఇస్తామని జీ.వో ఇస్తే ఇప్పటి వరకు 40 కుటుంబాలకు మాత్రమే రూ.6లక్షల నష్టపరిహారాన్ని ఇచ్చారు. కాబట్టి మిగతా 2700మంది రైతుల ప్రతి కుటుంబ వివరాలు నా దగ్గర ఉన్నాయి. ఈ రైతుల వివరాలు ప్రభుత్వానికి ఇచ్చి వీళ్లందరికి నష్టపరిహారం ఇవ్వమని తెలుగుదేశంపార్టీ డిమాండ్ చేస్తోంది. రైతులకు ఏకమొత్తంలో రుణమాఫీ చేయాలి. కేంద్రప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడి రూ. 791కోట్లు ఇచ్చింది. నేషనల్ కెలామిటి క్రింద రూ.108కోట్లు ఇచ్చింది.

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్: వెంకట్‌రెడ్డిగారు మీరు మాట్లాడండి.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: సార్, నన్ను పూర్తి చేయనివ్వండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి: నాకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

(సభ్యులు శ్రీ రేవంత్ రెడ్డి, శ్రీ సండ్ర వెంకటవీరయ్య పోడియం వద్దకు వచ్చారు. తనకు మాట్లాడ్డానికి అవకాశం ఇవ్వమని శ్రీ రేవంత్ రెడ్డి కోరసాగారు.)

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి: అధ్యక్షా, మీరు మేనిఫెస్టోలో లక్షరూపాయలు రుణమాఫీ ఏకకాలంలో తప్పకుండా చేస్తామని చెప్పారు తెలంగాణలో దాదాపు 80శాతం మందిని .........

శ్రీ సండ్ర వెంకటవీరయ్య: (మైకు లేకుండా) అధ్యక్షా, రేవంత్ రెడ్డిగారికి మాట్లాడటానికి రెండు నిముషాలు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: మీ సీట్లలో మీరు కూర్చోండి. ఇప్పటికే చాలా సమయం ఇచ్చాము. మీ డిమాండ్స్ రెండు, మూడు చెప్పారు. క్లారిఫికేషన్స్ సమయంలో మళ్లీ మాట్లాడండి. దయచేసి కూర్చోండి.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: (మైక్ లేకుండా) దయచేసి న్యాయం చేయండి.

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. వెంకట్‌రెడ్డిగారు మీరు మాట్లాడండి.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: (మైక్ లేకుండా) సార్ మీ పైన అవిశ్వాసం పెడుతాము.

(కొంత మంది టిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి: మరొకసారి ఈ ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను. మీరు అధికారంలోకి రావడానికి రైతులు ఆ రోజు మీరు చెప్పిన మాటపై, రైతులు నమ్మి మీకు ఓటు వేయడం జరిగింది. ఆ రైతుల పుణ్యం వల్ల ఈ రోజు మీరు అధికారంలో ఉన్నారు. రైతులు తెలంగాణ వచ్చింది మా బ్రతుకులు బాగు పడతాయని చాలా సంతోషించారు. లక్ష రూపాయలు రుణమాఫీ ఒకేసారి జరిగిపోతుందని, కేసిఆర్‌గారు చెప్పిన మాటను నిలబెట్టుకుంటారని రైతులు చాలా సంతోషించారు. కానీ, నేటికి కూడ ఆ హామీ అమలు కాకపోవడం ఎంతో బాధాకరం. ఎందుకంటే ఇక్కడున్న వాళ్లందరు దాదాపు 99శాతం మంది రైతుకుటుంబాల నుంచి వచ్చిన వారే. తెలంగాణ వచ్చి అన్ని వర్గాల వారికి వారు కోరిన కోరికలు తీరుస్తున్నారు. కానీ, తెలంగాణ రైతులు ఏమి పాపం చేశారు. నాడు తెలంగాణ పోరాటంలో ముందు ఉన్నారు. కానీ, తెలంగాణ వచ్చిన తర్వాత ఈ ప్రభుత్వంలో బాధపడ్డ వారు రైతులు. మీరు నమ్మినా నమ్మకపోయిన వాస్తవం చెబుతున్నాము. మీ పార్టీ నుంచి ఒక్క ఎంఎల్ఏను రాజీనామా చేయించి రైతాంగం ఎక్కువగా ఉన్న ప్రాంతంలో ఎన్నికల్లో గెలిచి రండి మేము ఒప్పుకుంటాము.

(కొంత మంది టిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి: ఉన్న వాస్తవాలు చెబుతున్నాను. మిర్యాలగూడ ఎంఎల్‌గారు లేచారు. వారికి డిపాజిట్లు దక్కవని చెప్పండి. డిపాజిట్లు దక్కించుకోమని చెప్పండి నేను ఒప్పుకుంటాను ఇది రైతుప్రభుత్వమని.

(కొంత మంది టిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఆయనకు డిపాజిట్లు వస్తే నేను మీ ప్రభుత్వాన్ని విమర్శించను, డిపాజిట్లు వస్తే టిఆర్ఎస్ ఆఫీసులో అటెండర్‌గా పని చేస్తాను. సార్ నేను వాస్తవాలు చెబుతున్నాను. గణాంకాలు చెప్పడం లేదు. మా మిత్రులు అన్నీ చెప్పారు. నేను గణాంకాలు చెప్పకుండా వాస్తవ పరిస్థితులను చెబుతున్నాను. రెండు సంవత్సరాల క్రితం కరువు ఉండింది, ఈ సంవత్సరం భారీ వర్షాలకు రైతులు ఎంత నష్టపోయారో మనందరికి తెలుసు. కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందనే లెక్కలు మీదగ్గర, మా దగ్గర ఉన్నాయి. వాస్తవ పరిస్థితులు చెప్పినప్పుడు మీరు వినాలి. నల్గొండ జిల్లాలో వెయ్యి ఫీట్లు వేసినా బోర్లుపడని పరిస్థితి ఉన్నది. సాగర్‌లో నీళ్లు లేని కారణంగా ..........

మిస్టర్ స్పీకర్: ఎన్.భాస్కర్ రావు గారి పేరు మీరు ప్రస్తావించారు కదా. వారిని మాట్లాడనివ్వండి.

శ్రీ ఎన్.భాస్కర్ రావు: అధ్యక్షా, ఆయనకు దమ్ము ఉంటే, రాజీనామ చేయమనండి, నేను రాజీనామ చేస్తాను. నేను గెలుస్తానో, వారు గెలుస్తారో చూడమనండి. నేను కానీ గెలవకపోతే నేను శాశ్వతంగా రాజకీయాలు మానుకుంటాను.

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

3.20 మ. ఆయన నాతో ఛాలెంజ్ చేసే స్థాయి కాదు. ఆయన నిలబడి అభ్యంతరం చెబుతున్నందున ఆయన పేరు తీశాను. జానారెడ్డి గారి పుణ్యమా అని ఎమ్.ఎల్.ఎ. అయ్యాడు.

(అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి: కౌలు రైతులు దాదాపు 5 లక్షల మంది ఉంటే వారి పరిస్థితిని పట్టించుకునే నాధుడే లేడు. రుణ మాఫీ కోసం మీరిచ్చిన 4 విడతలు కాస్తా 6,7,8 విడతలుగా మారిపోయింది. ఇంకో విడత ఎప్పుడు వస్తుందో తెలీదు. డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి నేను మంత్రి గారితో మాట్లాడుతున్నాను. గత సంవత్సరం నుంచి ఇప్పటికి ఎన్ని లక్షల అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయో తెలియజేయాలి. నేను మొదటిసారిగా 18 సంవత్సరాలు శాసన సభ్యుడిగా ఉన్నాను. కొన్ని వేల అప్లికేషన్లు నల్గొండ ఆఫీస్‌లో పెండింగ్‌లో ఉన్నాయి, మీరు రికార్డ్ తెప్పించుకొని చూడండి. పెండింగ్ అప్లికేషన్ల గురించి అడిగినప్పుడు మంత్రి గారు ఏమన్నారంటే నాబార్డ్ ఒప్పుకోలేదు, వచ్చే నెల ఇస్తామన్నారు. గతంలో కొత్త డ్రిప్ కోసం ఎప్పుడూ బాధ పడలేదు, కానీ ఇప్పుడు కొత్త డ్రిప్ లేక రెండు సంవత్సరాలైంది. ముఖ్యమంత్రి గారు ఎమ్.ఎల్.ఎ., ఎమ్.ఎల్.సి.లకు, ఆర్టీసీ ఉద్యోగులకు, ప్రభుత్వ ఉద్యోగులకు, సింగరేణి కార్మికులకు అందరికీ వరాలు ఇస్తున్నారు. క్రైస్తవ భవనాలు కట్టిస్తున్నారు, ముస్లింలకు ఇస్తున్నారు, కొత్త సెక్రటేరియట్ అని కొత్త కొత్త భవనాలు కట్టిచాలనుకుంటున్నారు. కానీ రైతుల మీద ఎందుకో కనికరం చూపించడం లేదు.

అన్ని వర్గాలు సంతోషంగా ఉండాలి. ఈరోజు కనీస మద్దతు ధరను నెమ్మదిగా పెంచుకుంటూ వచ్చాము. ఎరువుల ధరలు 200 నుంచి 300 శాతం పెరిగాయి. ఒకవైపు కల్తీ విత్తనాలు, దానికి సంబంధించి శంషాబాద్ దగ్గర అడ్డా ఉంది, అక్కడ అన్ని రకాల కల్తీ విత్తనాలు దొరుకుతాయి. ఇన్ని బాధల మధ్య ఉన్న రైతుకు మినిమమ్ సపోర్ట్ ప్రైస్ కోడ్ ప్యాడి మీద క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలి. నల్గొండ జిల్లా బత్తాయి రైతులు హైదరాబాద్ మార్కెట్లో కొనేవాడు లేక క్వింటా బత్తాయి రూ.1,000, రూ.2,000 లకు నల్గొండలోనే అమ్ముకుంటున్నారు. మా మంత్రి గారు హరీష్ రావు గారు నిన్న జి.ఓ. ఇచ్చామన్నారు, సంతోషం.

రఘువీరా రెడ్డి గారు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నేను తెలంగాణ కోసం రాజీనామా చేసి గట్టిగా పట్టుపడితే మా దగ్గర శంకుస్థాపన చేశారు. ఎస్.ఎల్.బి.సి. దగ్గర శంకుస్థాపన చేసి హైదరాబాద్‌కు వచ్చిన తరువాత ఆగిపోయింది. నేను తెలంగాణ ఉద్యమంలో ఉన్నందుకే ఆపేసినట్టున్నారు. గోడౌన్‌లు కట్టించారు, అభినందించాము. ధాన్యాన్ని రైస్ మిల్స్ వారు తీసుకోకపోతే వర్షాలు వచ్చినప్పుడు వరి తడిసిపోయి పాడవకుండా గోడౌన్‌లో ఉంచుకోవచ్చు. వారు మంచి పని చేశారని అభినందించాను. చేయకపోతే చేయలేదంటాము.

మీ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి గారికి ముఖ్యమంత్రి గారికి చిన్న విన్నపం, మొన్న మార్చి బడ్జెట్‌లో మాట్లాడినప్పుడు వ్యవసాయ శాఖ మంత్రిగారు ఏమన్నారంటే నేనొచ్చి బత్తాయి తోటలను చూసి సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు, ఇప్పటికి 9 నెలలు గడిచింది, మధ్యలో ఒకసారి ఫోన్‌లో కూడా మాట్లాడారు, కానీ ఇప్పటికీ ఫలితం లేదు. కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం ఏమి చేసిందంటే మా మిత్రులు లెక్కల్లోనే చెప్పారు. తెలంగాణ కొట్లాడి తెచ్చుకున్నందుకు మన బ్రతుకులు బాగుపడాలి. నేను ఎక్కడకు వెళ్లినా కౌలు రైతులు వస్తుంటారు. వారి మీద ప్రత్యేక దృష్టి పెట్టాలి. రుణ మాఫీ ఏకమొత్తంగా చేయండి దానికి ఇన్‌స్టాల్‌మెంట్స్ పెట్టకుండి. ఏదోవిధంగా ఇతర ఖర్చులు ఆపండి. తెలంగాణ వచ్చింది కాబట్టి ఏ 5, 10, 20 సంవత్సరాలకో కొత్త కొత్త బిల్డింగ్‌లు, సెక్రటేరియట్‌లు కట్టుకోవచ్చు. అన్నదాతలను బిక్షగాళ్లుగా మారిస్తే ప్రజలు క్షమించరు. మిషన్ కాకతీయ వల్ల చెరువులన్నీ నిండి పంటలు బాగా పండి రైతులు సంతోషంగా దావతులు చేసుకుంటున్నారని మన మంత్రి గారు అన్నారు. చాలా రోజుల తరువాత పడక పడక వర్షాలు పడడంతో నీళ్లన్నీ భూమిలోకి ఇంకి పోయి ఈరోజు మా దగ్గర ఏ చెరువులోను నీళ్లు లేకుండా ఎండి పోయాయి.

సాగర్ ఆయకట్టు క్రింద ఉన్న చెరువుల దగ్గరకు వెళదాము, చెరువులో నీళ్లున్నాయేమో మీరే చూడండి. మీరు ఆరోజు ఒకసీజన్‌లో నీళ్లు రాకపోతే తెలంగాణ మంత్రులు చేవటలు, దద్దమ్మలు అని మీకిష్టం వచ్చినట్టు తిట్టారు, రెండు సంవత్సరాలు గడిచిపోయి మూడో సంవత్సరం నడుస్తోంది. క్రిష్ణా రివర్ బోర్డ్ తీసుకున్న నిర్ణయాన్ని చూస్తే నాకు ఏమనిపిస్తోందంటే, గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎ.ఎమ్.ఆర్.పి. క్రింద రెండు పంటలకు కంటిన్యూగా దగ్గరుండి నేనే మోటర్ నడిపించే వాణ్ణి, అప్పుడు త్రాగునీటికి కూడా ఎప్పుడూ సమస్య రాలేదు. ఉదయ సముద్రం క్రింద ఉన్న 600 గ్రామాలకు యాదగిరిగుట్ట వరకు మా దగ్గర నుంచే సాగర్ వాటర్‌ను పంపింగ్ చేసే వాళ్లము. కానీ ప్రస్తుతం దాదాపు 4,5 నెలల నుంచి త్రాగునీరు గ్రామాలకు రానటువంటి పరిస్థితులున్నాయి. వాటర్ లేక ఎ.ఎమ్.ఆర్.పి. నుంచి నీళ్లు రిజర్వ్‌డ్. సాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద

రైతులు మీరు వాటర్ ఇచ్చే పద్ధతిని చూస్తే ఈసారి కూడా వాటర్ రావని చెబుతున్నారు. మీరు కేంద్రం పై ఒత్తిడి తీసుకువచ్చి కృష్ణాలో న్యాయమైన వాటాను సాధించాలి. పాలమూరు, దిండి కడుతున్నారు, కానీ ఉన్న ప్రాజెక్టులకే నీళ్లు లేని పరిస్థితి. ఎ.ఎమ్.ఆర్.పి. నుంచి దాదాపు 15 సంవత్సరాలు 2 లక్షల ఆయకట్టుకు నీళ్లు ఇచ్చాము. నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ నుంచి రెండు పంటలకు కూడా నీళ్లు ఇచ్చాము. తెలంగాణ రాష్ట్రం వచ్చినా దురదృష్టం ఏమిటంటే కరువుతో కొన్ని రోజులు అలమటించాము. శ్రీశైలంలో, సాగర్‌లో వాటర్ ఉండి ఎ.ఎమ్.ఆర్.పి.కి మోటర్ పెట్టలేని పరిస్థితుల్లో ఇప్పుడున్నాము. రెండో పంటకు నీళ్లు ఇవ్వమని అడుగుతున్నాము. ముఖ్యమంత్రి గారు ఇరిగేషన్ శాఖ మంత్రి గారు కేంద్రం మీద ఒత్తిడి తీసుకు రావాలి. ఆరోజు మీరు మమ్మల్ని, ఆంధ్రా వాళ్లని తిట్టారు, ఈరోజు మేము ఎవరిని తిట్టాలి. తెలంగాణ వచ్చింది, ముఖ్యమంత్రి గారు, ఇరిగేషన్ శాఖ మంత్రి గారు ప్రాజెక్టుల ద్వారా కోటి ఎకరాలకు నీళ్లు ఇస్తామంటున్నారు, సంతోషం. కానీ మొత్తం సాగయ్యేదే కోటి ఎకరాలు. మా నల్గొండ బాధ చెబుతున్నాము మీకు.

శ్రీ టి.హరీష్‌రావు: సభ్యులు వెంకట్‌రెడ్డి గారు మేము ఎవరిని తిట్టాలని అంటున్నారు. నేను ఎవరినీ తిట్టమని అనను, కానీ సబ్జెక్ట్‌లోకి వెళితే ఎదురు దాడి చేస్తున్నారని అంటారు. పాపం మీది, మిమ్మల్ని అనక తప్పని పరిస్థితి. ఈ రోజు క్రిష్ణా బోర్డు ముందు ఎందుకు ఇలాంటి సమస్య వచ్చింది. మీ వల్ల కాదా? మీరంతా కూడా ఉమ్మడి రాష్ట్రంలో ఆ ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్నప్పుడు 299, 512 జి.ఓ.ల ప్రకారం తెలంగాణకు చేసిన నీటికేటాయింపులు 299 జి.ఓ. ప్రకారం అయితే సీమాంధ్ర ప్రాంతానికి 512 జి.ఓ. ప్రకారం కేటాయించారు. కే.ఆర్.ఎం.బి కి ఆరోజు రాష్ట్ర విభజన సందర్భంగా దీని ప్రకారం చేయాలని మీరు ఉత్తర్వులు ఇచ్చారు. దాని ఆధారంగా జరుగుతోంది. ఈ విషయమై మేము ఫైట్ చేస్తున్నాము. మా ముఖ్యమంత్రి గారు మేము దాన్ని సుప్రీంకోర్టులో ఫైల్ చేశాము, కె.ఆర్.ఎం.బి. దగ్గర, కేంద్ర ప్రభుత్వం దగ్గర కొట్లాడుతున్నాము. ఈ రోజు ఈ సమస్య రావడానికి కారణం ఆరోజు తెలంగాణ ప్రాంతానికి కృష్ణా నదీ పరివాహక ప్రాంతం ఎక్కువ ఉన్నప్పటికీ ఆ ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయాల పాప పరంపర ఇంకా కొంత కొనసాగడమే. అది సరి చేయడానికి మాకు కొంత సమయం పడుతుంది, మేము కొట్లాడి కచ్చితంగా న్యాయమైన వాటాను తీసుకు వస్తాము. రాష్ట్ర విభజన హక్కు చట్టంలో ఆరోజు పొందు పరిచిన దాంట్లో భాగంగా మనకు 299 ఇన్‌క్లూడింగ్ మైనర్ ఇరిగేషన్ అని ఆరోజు మీరు వ్రాయడం వల్ల ఆరోజు రాష్ట్ర విభజన వల్ల జరిగిన పొరపాటు వల్ల, ఈ ప్రాంతం ఇబ్బంది ఎదుర్కొంటోంది. ఈరోజు అధికారంలో మేమున్నాము. కేంద్రం మీద ఒత్తిడి తెచ్చే విషయంలో గాని, సెక్షన్ 3 క్రింద ఇంటర్ స్టేట్ వాటర్ డిస్ప్యూట్ యాక్ట్ క్రింద, సుప్రీం కోర్టులో గాని, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ దగ్గర గాని అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తున్నాము. ఇరిగేషన్ మీద డిస్కషన్ వచ్చినప్పుడు డిస్కస్ చేయండి, అందులో ఇంకా డిటైల్డ్‌గా సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము. రైతుల విషయంలో మీరేం చేశారని వెంకట్‌రెడ్డి గారన్నారు. I don't like to have dispute with you. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన మేము రాజీవ్ రహదారిని మొత్తం ఇక్కడ నుంచి అక్కడకు దిగ్భంధం చేశాము. 9 గంటలు కరెంట్ ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టిన మీరు కనీసం ఆరు గంటలు కూడా కరెంట్ ఇవ్వలేని పరిస్థితుల్లో పంటలు ఎండిపోయి రైతులంతా రోడ్డు మీదకు వచ్చిన సందర్భాన్ని ఒకసారి గుర్తు తెచ్చుకోవాలి. మూడు గంటలు గంట, గంట ట్రిప్ ద్వారా పొద్దున, మరో మూడు గంటలు గంట గంట ట్రిప్ ద్వారా రాత్రి సమయంలో ఇచ్చారు. మేము ఎదురు దాడికి పోదలుచుకోలేదు. ఏమన్నా ఉంటే సూచనలు ఇవ్వండి, కచ్చితంగా ఈ ప్రభుత్వం వాటిని తీసుకోవడానికి అమలు చేయడానికి సిద్ధంగా ఉంది.

3.30 మ.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి : నేను గ్రౌండ్ వాటర్ గురించి మాట్లాడుతున్నాను. మీరేమో తొమ్మిది గంటల కరెంట్ గురించి మాట్లాడుతున్నారు. రెండు స్పెల్స్‌లో ఏడు గంటలు, ఎనిమిది గంటలు కరెంట్ ఇచ్చాము, వ్యవసాయానికి నీళ్లు ఇచ్చాము అని అంటున్నారు. ప్రభుత్వం ఆర్థికంగా రైతులను ఏ విధంగా ఆదుకుంటుందనేది ముఖ్యం. అయిదు లక్షల మంది కౌలు రైతులను వదిలిపెట్టారు. రుణమాఫీ లేదు. రైతులు బాగుపడే వరకూ వృథా ఖర్చులు మానండి. అందరం రైతు బిడ్డలను. బీహార్ ముఖ్యమంత్రి రెండు గదుల ఇంట్లో ఉంటున్నారు, వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రి చెప్పులు లేకుండా తిరుగుతున్నారు. కార్లు, భవన నిర్మాణాలు ముఖ్యం కాదు అధ్యక్షా. రైతుల గురించి బాధతో చెబుతున్నాను. కోటి ఎకరాలకు నీళ్లు ఇస్తామన్నారు. మీరు మొదలుపెట్టిన ప్రాజెక్టు పూర్తి కావడానికి కనీసం పది సంవత్సరాలు పడుతుంది. కాళేశ్వరం ప్రాజెక్టును రెండు సంవత్సరాలలో, పాలమూరు ప్రాజెక్టును మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తామంటున్నారు. ఏఎంఆర్‌పి, సాగర్ లెఫ్ట్ కెనాల్‌లో నీళ్లు లేవు. కేంద్రం ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీని డైవర్ట్ చేశారు. అది ఇచ్చి ఉంటే ఒక్కొక్క రైతు అకౌంట్‌లోకి రూ. 10-15 వేలు వచ్చేవి. రాష్ట్ర ప్రభుత్వం

ఐకేపీ సెంటర్స్ ఏర్పాటు చేసి కొన్ని కార్యక్రమాలు చేస్తున్నారు. కేంద్రప్రభుత్వం ఎఫ్‌సిఐ ద్వారా జరిపే కార్యకలాపాలను బంద్ చేశారు. మిగిలిన నాలుగవ విడత బకాయిలను వెంటనే విడుదల చేయాలి. కేంద్రం ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీతోపాటు, మొన్న భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలి. ముఖ్యమంత్రి గారు వేరుగా అనుకోవక్కరలేదు. ఎర్రవెల్లికి నలభై ట్రాక్టర్లు ఇచ్చారు. మిగిలిన రైతులు ఏం పాపం చేశారు? ఇంకా పది వేల గ్రామాలున్నాయి. గ్రామానికి రెండు ట్రాక్టరైనా ఇవ్వాలి కదా. అయిదు సంవత్సరాలకు ఒక్క గ్రామంలో ఇస్తే, మిగిలిన గ్రామాలలో ఇవ్వడానికి పది సంవత్సరాలు పడుతుంది. మా నల్గొండకి లాస్ట్ ఇయర్ శాంక్షన్ చేసిన ట్రాక్టర్లకు సంబంధించి ఇప్పుడు ఫైనల్ చేస్తున్నారు. ఈ సంవత్సరం కోటా రాలేదు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మా దగ్గరున్న బత్తాయి, నిమ్మ, దానిమ్మ తోటలను చూస్తామని ముఖ్యమంత్రి గారు అన్నారు. వారు రాలేదు, అగ్రికల్చర్ మినిస్టర్ రాలేదు. మా ప్రాంతంలో హరీష్‌రావు గారు బత్తాయి మార్కెట్‌ను మంజూరు చేయించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నల్గొండ యాక్సిడెంట్ జోన్ అధ్యక్షా. అక్కడ మెడికల్ కాలేజ్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కావాలని ఎప్పటినుండో అడుగుతున్నాము. కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఉన్నప్పటి నుండి మీరు కోరుతున్నారు, వెంటనే శాంక్షన్ చేస్తానని ముఖ్యమంత్రి గారు జిల్లా కలెక్టరకి, చీఫ్ సెక్రటరీకి ఆదేశాలిచ్చారు. నల్గొండ జిల్లాతోబాటు తెలంగాణ రైతుల మీద దృష్టిపెట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి : అధ్యక్షా, ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు నాకు వ్యక్తిగతంగా మంచి మిత్రులు. వారు ఒక మాట అన్నారు. ఈ వైపు చూపిస్తూ వచ్చే ఎన్నికల్లో గెలిస్తే చాలా బాగుంటుందని అన్నారు. నలభై సంవత్సరాల నుండి నేను రాజకీయాలలో ఉన్నాను. తెలుగుదేశం పార్టీలో ముప్పై సంవత్సరాలు పని చేశాను. ఇప్పుడు టీఆర్ఎస్ పార్టీలో ఉన్నాను. అప్పుడు ఆ ముఖ్యమంత్రిని చూశాను. ఇప్పుడు ఈ ముఖ్యమంత్రిని చూస్తున్నాను. ఎన్నికల ప్రణాళికలోని వాగ్దానాలను 98 శాతం అమలుచేస్తున్న ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమని, ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ గారని మనవి చేస్తున్నాను. మీరు రుణమాఫీ విషయంలో మాట తప్పారు అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో చూడండి అన్నారు. 2014 లో రుణమాఫీ చేస్తున్న తరుణంలో కొన్ని ఎన్నికలు జరిగాయి. వరంగల్ పార్లమెంట్ ఎన్నికలు, నారాయణ్‌ఖేడ్, పాలేరు, వరంగల్ అసెంబ్లీ ఎన్నికలు హైదరాబాద్‌కు సంబంధించి జీహెచ్ఎంసీ ఎన్నికలు, ఖమ్మం మున్సిపల్ ఎలక్షన్స్ జరిగాయి. అన్ని ఎలక్షన్స్‌లో గెలిచాము. ప్రజలు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నారు కాబట్టే అన్ని ఎలక్షన్స్‌లో గెలిచాము. రేపు 2019లో జరిగే ఎన్నికల్లో కూడా ఇప్పుడున్న స్థానల కంటే ఎక్కువ స్థానాలు గెలుస్తాము, అప్పుడు ఆ పక్క స్థానాలు తక్కువ అవుతాయని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, కిషన్ రెడ్డి గారు, బాజిరెడ్డి గోవర్ధన్ గారు, మోజం ఖాన్ గారు, రేవంత్‌రెడ్డి గారు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు ఈ చర్చలో పాల్గొన్నారు. మాట్లాడిన వారందరూ ఇన్‌పుట్ సబ్సిడీ గురించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి నాయకులకు ప్రత్యేకంగా ఒక విషయం మనవిచేస్తున్నాను. 2009-14 వరకూ జరిగిన ప్రకృతి వైపరీత్యాలకు, పది లక్షల 13 వేల 761 మందికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వవలసి వుండగా, టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ ఇన్‌పుట్ సబ్సిడీని ఇవ్వడం జరిగింది. అదే విధంగా 2009-13 మధ్యలో పడిన వడగళ్ల వానకు మా ప్రభుత్వ హయాంలో 2,50,804 మందికి రూ. 77.20 కోట్లు ఇవ్వడం జరిగింది.

**3.40 ము.** అంటే మొత్తం కలుపుకొని 12 లక్షలా 64వేల 565 మందికి రూ.482 కోట్ల 42 లక్షలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇవ్వాల్సినవి టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చెల్లించడం జరిగింది.

(కాంగ్రెస్ సభ్యుడు డా. జి. చిన్నారెడ్డి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: చిన్నారెడ్డి గారూ, మీరు అడగదల్చుకున్నవి క్లారిఫికేషన్ సమయంలో అడగండి.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి: అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు వినాలి.

(కాంగ్రెస్ సభ్యుడు డా. జి. చిన్నారెడ్డి నుంచి తిరిగి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి. తరువాత మీరేదైనా మాట్లాడాలనుకుంటే క్లారిఫికేషన్స్ సమయంలో అడగండి.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి: అధ్యక్షా, వారు మాట్లాడుతున్నప్పుడు నేను అంతరాయం కలిగించలేదు. నేను మాట్లాడుతున్నప్పుడు వారు వినాలి.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారి సమాధానం తరువాత మీరేదైనా అడగదలచుకుంటే అడగండి.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి (డా. జి.చిన్నారెడ్డిగారిని ఉద్దేశించి) పెద్దలు ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు మాట్లాడుతున్నంత సేపు నేనేమీ

మాట్లాడలేదు. దయచేసి మీరు విని, తరవాత క్లారిఫికేషన్స్‌లో అడగండి.

(కాంగ్రెస్ సభ్యుడు డా. జి. చిన్నారెడ్డి నుంచి అంతరాయం)

జీవోలతో సహా ఉన్నాయి. 2013 కరవులో రాయలసీమలో తీవ్ర కరవు సంభవిస్తే.........

మిస్టర్ స్పీకర్: మంత్రిగారి సమాధానం పూర్తి కానివ్వండి. తరవాత క్లారిఫికేషన్స్‌లో అడగవచ్చు.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి: 2013లో ఉమ్మడి రాష్ట్రంలోని రాయలసీమలోని చిత్తూరు, అనంతపురం జిల్లాలలో తీవ్ర కరవు సంభవించినపుడు రూ.744.45కోట్లు ఆ జిల్లాలలో ఇచ్చారు. అదే మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలో కరవు సంభవిస్తే కేవలం రూ.13.73 కోట్లు మాత్రమే ఇచ్చారు. 2012లో చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం, ప్రకాశం జిల్లాలకు కరవు ఏర్పడితే రూ.1122కోట్లు ఇస్తే రూ.120.92కోట్లు తెలంగాణలో ఇచ్చారు. నీలం తుపాను సంభవిస్తే పది జిల్లాలకు రూ.400.88కోట్లు ఇస్తే నల్గొండ, కరీంనగర్, ఖమ్మం, వరంగల్లు జిల్లాలకు కేవలం రూ.21 కోట్లు ఇచ్చారు. జల్ తుపాను 2010లో సంభవిస్తే రూ.410 కోట్లు అక్కడ ఇస్తే రూ.22 కోట్లు తెలంగాణకు ఇచ్చారు. ఇపుడు మాట్లాడుతున్న పెద్దలందరూ గతంలో మంత్రులుగా ఉన్నారు. ఇంత అన్యాయం జరుగుతుంటే, తెలంగాణ రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడంలో అన్యాయం జరుగుతుంటే................

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, ఈ నోట్‌లోనే మంత్రిగారు కొన్ని వివరాలిచ్చారు. మీరు, ప్రజలందరూ వాటిని గమనిస్తున్నారు. కానీ చెప్పిన దానిని చెప్పకూడదని మీరు అంటూనే మీరు మాత్రం చెప్పిందే 55సార్లు చెబుతున్నారు. రూ.488 కోట్ల విషయం ఇంతకు ముందు ఒకటికి రెండు సార్లు ఈ సభలో చర్చకు వచ్చింది. వివిధ కారణాల చేత ఆనాటి ప్రభుత్వమే విడుదల చేసింది. ఆ తరవాత గవర్నర్ పరిపాలనలో నిధులు జారీ చేయకుండా నిలిపివేయడం కూడా జరిగింది. మీ ప్రభుత్వం వచ్చిన తరవాత దీనిపై చర్చ జరిగినపుడు అన్ని వైపుల నుంచి సమాధానం వచ్చింది. పదేపదే చెప్పిందే చెప్పడం కంటె ప్రభుత్వం అందించిన నోట్‌లో ప్రధాన డిమాండ్ గురించి అడుగుతుంటే మంత్రిగారు ఇప్పటికే గంటసేపు సమాధానం చెప్పారు. ముఖ్యంగా వన్ టైం రుణమాఫీ ఇస్తారా, లేదా? రెండోది రూ.791 కోట్లసబ్సిడీ విడుదల చేశారా, లేదా? మూడోది, ముఖ్యంగా అప్పుడప్పుడు మీరందరూ గత ప్రభుత్వాలు ఏమీ చేయలేదని చెబుతున్నారు. అపుడు కూడా పనులు జరిగాయి, గణాంకాలలో ఉన్నాయి. మీరు చేసిన పనులు, నిధుల వివరాలు గణాంకాలలో పొందుపరచి ప్రజల ముందుకు తీసుకెళితే సరిపోతుంది. గత పది సంవత్సరాలలో కరవును ఎదుర్కోవడానికి అప్పటి మా ప్రభుత్వం రూ.2100 కోట్లు విడుదల చేస్తే కేవలం రూ.488 కోట్లు మాత్రమే విడుదల కాకుండా ఆగిపోయింది. మీరు అధికారంలోకి వచ్చిన తరవాత వాటిని విడుదల చేశారు. దాని గురించే పదే పదే మాట్లాడుకుంటే జరిగే ప్రయోజనం ఏముంది? మీరు అధికారంలోకి వచ్చిన తరవాత ఆ నిధులు విడుదల చేశారు. సూక్ష్మ సేద్యానికి సుమారు రూ.1900కోట్లు ఇచ్చామన్నారు. అందులో ఎంత మొత్తం విడుదల చేశారో సమాధానం చెప్పండి. 21 లక్షల మె.ట. సామర్థ్యంతో గోదాములు కట్టామని చెబుతున్నారు. ఆ గోదాములలో ఇపుడు ఎన్ని లక్షల టన్నుల ధాన్యం నిల్వ చేశారో చెప్పండి. అక్కడ నిల్వ చేసుకున్నవారు లేరు, కొనుగోలు, అమ్మకాలు అసలే లేవు. గోదాములు కట్టారు, కనిపిస్తున్నాయి, వాటిని ప్రారంభిస్తున్నారు. అవి అందరికీ తెలిసినవే. మిగిలిన విషయాల గురించి నేను అడగదలచుకోలేదు. సోలార్ పంపుసెట్ల గురించి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చింది, ఆ మొత్తాన్ని ఖర్చు పెట్టారా? అవన్నీ నేను అడగడంలేదు. ప్రస్తుతం సభలో ముఖ్యమంత్రిగారు కూడా ఉన్నారు కాబట్టి మీరు చెప్పాల్సినవి చెప్పారు. మాకున్న అనుభవాలు మేం కూడా చెప్పాం. రుణ మాఫీ సంగతి, ఇన్‌పుట్ సబ్సిడీ గురించి చెప్పండి. ప్రధానంగా ఈ రెండింటి గురించి చెప్పండి. ఇంకా చాలా ఉన్నాయి కానీ వాటిని అనుభవిస్తున్న రైతులకు వాటి గురించి బాగా తెలుసు. మేమైనా రైతులవద్దకు నేరుగా వెళ్లి వారి అనుభవాన్ని స్వయంగా తెలుసుకుంటాం. మీరు చెప్పినది విని రైతులవద్దకు వెళ్లి స్వయంగా తెలుసుకుంటాం, వారికి కూడా ప్రభుత్వం చెప్పిన విషయాలు చెబుతాం.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, నేను నా ఛాంబర్‌లో ఉండి సభ ప్రొసీడింగ్స్‌ను గమనిస్తున్నాను. మంత్రిగారు ప్రారంభం మాత్రమే చేశారు కానీ మొత్తం చెప్పలేదు. మేం అడిగిందే చెప్పాలి, మరొకటి చెప్పవద్దని ప్రభుత్వాన్ని ప్రతిపక్షం ఎలా అంటుంది? ప్రతిపక్ష నాయకులు తాము మాత్రం ఇద్దరు ముగ్గురం మాట్లాడుతాం, ప్రభుత్వం మాత్రం మేం అడిగిందే చెప్పాలి, ఇంకొకటి చెప్పకూడదని ప్రభుత్వాన్ని ఎలా నిర్దేశిస్తారు? మేం చెప్పిందే వినాలి, ప్రభుత్వం చెప్పింది వినడానికి మేం సిద్ధంగా లేమని చెప్పడం ఏమైనా భావ్యమా? చిన్నారెడ్డి గారూ, తప్పొప్పుల విషయం ప్రజలు నిర్ణయిస్తారు. మా వ్యవసాయ శాఖ మంత్రిగారు ఏమి చెప్పారంటే, టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరవాత పాత బకాయిలు రూ.488కోట్లు మేం చెల్లించామని చెప్పారు. పాత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమా, మరొకటా అనేది

ప్రజలు నిర్ణయించి నిలదీస్తారు. ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలున్నాయి కాబట్టి ఆ బకాయిలు చెల్లించాం. ప్రభుత్వం తప్పకుండా వెచ్చించిన మొత్తం ఎందు నిమిత్తం వెచ్చించినదీ బాధ్యతగా చెప్పాల్సి ఉంటుంది. కాబట్టి పాత బకాయిలు రూ.488 కోట్లు చెల్లించామని మంత్రిగారు చెప్పడం తప్పా? అందులో తప్పేమి ఉంది. అవి 2009, 2010, 2011 సంవత్సరాలకు సంబంధించినవా అనే విషయం పక్కన పెట్టండి. మొత్తం మీద గత ప్రభుత్వ బకాయిలు రూ.488 కోట్లను ఈ ప్రభుత్వం చెల్లించినదని చెప్పారు. అది వాస్తవం. అందులో తప్పేమి ఉంది? దానిని చెప్పవద్దని ఎలా అంటారు? మీరడిగిన ఇతర విషయాలపై సమాధానం తప్పకుండా చెప్తాం. అందులో సమస్యేమీ లేదు. జానారెడ్డిగారు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిగారు చాలామంది ఇతరులు వన్‌టైం రుణమాఫీ గురించి అడిగారు. పాడిందే పాడరా పాచి పళ్ల దాసా అని ఇప్పటికే యాభై సార్లు ఆ పాట పాడారు. దానిని ఎత్తుకుని ఊరేగింపులు కూడా చేశారు. రామిరెడ్డి వెంకటరెడ్డిగారు ఉన్నప్పుడు ఖమ్మంలో ఎడ్లబండి కట్టి రైతు భరోసా యాత్ర అని పేరు పెట్టి పెద్ద ఊరేగింపు కూడా చేశారు. మీ యాత్ర జరిగిన తర్వాతనే ఉప ఎన్నికలు జరిగాయి, ప్రజలు తమ తీర్పు ఇచ్చారు. మేం కుండబద్దలు కొట్టినట్లు పూర్తిగా చెప్పాం. మేం పట్టుకున్నదే బ్రహ్మపదార్థమని దానినే పట్టుకుని కంటిన్యూగా అడుగుతున్నారు. ఇప్పటికే ఆర్థిక సంవత్సరం 75 శాతం అయిపోయింది. 25 శాతం పూర్తయితే మరలా ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాలు జరుగుతాయి. అది కూడా ఇచ్చేస్తాం. ఇంక రుణ మాఫీ ఏముంటుంది? అదేదో బ్రహ్మపదార్థమైనట్లు అంతకు మంచి మరో పదార్థమేదీ లేనట్లు, మేమేదో విఫలమైనట్లు చెబుతున్నారు. భారతదేశ చరిత్రలో రూ.16,500కోట్లు రైతుల రుణాలు మాఫీ చేసిన ప్రభుత్వమేదైనా ఉందా? మేం ఆ విషయంలో సాహసం చేశాం. మన పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ మొత్తం రైతు రుణాలు మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు రూ.11వేల కోట్లు చెల్లిస్తే మన తెలంగాణ ప్రభుత్వం మన రైతులకు ఇప్పటివరకు రూ.12వేల కోట్లు చెల్లించాం.

3.50 మ. మేమేదో తప్పు చేసినట్లు, మమ్మల్ని డిఫెన్సులో వేస్తామన్నట్లు మాట్లాడుతున్నారు. ఇదెక్కడి న్యాయం. రుణ మాఫీలో 75 శాతానికి పైగా ఇచ్చాము. వచ్చే బడ్జెటులో మిగతా ఇన్‌స్టాల్‌మెంట్‌ను చెల్లిస్తాము. మేము తప్పు చేసినట్లు చెబుతున్నారు. As if we are at fault అన్నట్లుగా చెబుతున్నారు. మండలాల ప్రకారం డిక్లేర్ చేసి ఇన్‌పుట్ సబ్సిడిని మేమే అడిగాము. రూ. 703 కోట్ల రూపాయలు ఇన్‌పుట్ సబ్సిడి వచ్చింది.

అన్ని రకాల అరియర్స్ కలిపి ఎప్రిల్ నెలలో మాకు దాదాపుగా 1100 కోట్ల రూపాయలు వచ్చాయి. చిన్నారెడ్డి గారూ కేవలం ఇన్‌పుట్ సబ్సిడీనే కాకుండా అన్ని రకాల కంపోనెంట్స్‌ని కలిపి కరవును ఎదుర్కొనడానికి 1100 కోట్ల రూపాయలు వచ్చాయి. ఆ టైమ్‌లో తీవ్రమైన మంచినీటి ఎద్దడి ఉన్నది. 500 కోట్ల రూపాయలను గ్రామీణ ప్రాంతాలకు, రూ.200 కోట్ల పైచిలుకు పట్టణాలకు ఇచ్చాము, హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్‌కు కొన్ని డబ్బులివ్వాల్సిన అవసరం ఏర్పడింది. ప్రజలకు మంచినీళ్లు అందించడానికి, ప్రజలను కాపాడటానికి మా డబ్బులు అటు మళ్లించాము. ఏప్రిల్ నెలలో డబ్బులిచ్చినప్పటికి రైతులకు ఉపయోగపడమని, వాళ్ల అవసరాలకు అనుగుణంగా డబ్బులు ఇద్దామని, ప్రస్తుతం ఉన్నటువంటి డబ్బులను సర్దుబాటు చేయమని, ముఖ్యమంత్రిగా స్వయంగా నేనే రెవ్యూ చేసి చీఫ్ సెక్రటరి గారికి చెప్పాను. కేంద్రాన్ని మేము మూడు వేల కోట్లివ్వాలని నివేదిక పంపగా వెయ్యి కోట్ల రూపాయలు మాత్రమే వచ్చాయి. ఆ వచ్చిన డబ్బులను మేము సర్దుబాటు చేశాము. మేమేదో తప్పు చేసినట్లు, డైవర్ట్ చేసినట్టు మాట్లాడుతున్నారు. ఆరోజు ఎప్రిల్‌లో డబ్బులు ఇవ్వలేదు. ఇప్పుడు డబ్బులు ఇచ్చేశాము. It has gone now. మేమేదో నేరం చేసినట్లు చెబుతున్నారు. జానా రెడ్డి గారు చాలా సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపారు. వారు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేశారు.

గవర్నమెంట్ ప్రాసెస్‌లో వచ్చిన డబ్బులను అడ్జెస్ట్‌మెంట్ చేస్తారు. అంతా రైట్‌ఫుల్‌గానే ఉండి ఒక తెలంగాణనే రాంగ్‌ఫుల్‌గా ఉన్నదనే భావం తీసుకురావడం సరి కాదు. అనేక కారణాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం మనకివ్వాల్సిన డబ్బులు రెండు సార్లు ఇవ్వలేదు. మేము లెక్కలు చూసుకుంటున్నామని, మాకు లెక్కలు పూర్తిగా రానందున ఇంతే ఇస్తామని ఇచ్చారు. మొన్న లాస్ట్ నెలలో లెక్కలు చూసుకొని మనకు ఇవాల్సిన మొత్తానికన్నా అధికంగా మరో 500 కోట్ల రూపాయలను ఇచ్చారు. మనకు ఇవ్వాల్సిన డబ్బులను కేంద్ర ప్రభుత్వం కట్ చేసిందని చెప్పటం లేదు. ప్రతి నెలా మనకు రిలీజ్ చేస్తారు. 997 కోట్ల రూపాయల సెంట్రల్ డెవల్యూషన్‌ను ప్రతి నెల మొదటి తారీఖున ఠంచనుగా మన ఖాతాలోకి వస్తాయి. కొన్ని సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వం లెక్కలు చూసుకోవడం, అసెస్‌మెంట్ పూర్తి కాకపోతే మూడు, నాలుగు వందల కోట్ల రూపాయలు ఇచ్చి ముగిస్తారు. అలాంటి సందర్భంలో ఆ నెలకు మనమిచ్చే డబ్బులు కూడా వెనకముందౌతాయి, ఆగిపోతాయి. పదిహేను రోజులకు గానీ, ఆ తరువాత నెలకు గానీ వాటిని రిఅడ్జస్ట్‌మెంట్ చేస్తాము. ఇది ప్రభుత్వంలో ఫ్లక్చుయేషన్, మరల పంపడాలనేవి రొటీన్‌గా జరుగుతాయి. శాసనసభ కాలమంతటని వృథా చేసుకునే గొప్ప అంశం కాదిది. ఫైనాన్షియల్ ఇయర్ చివర్లో ఈ లెక్కలన్ని సరిచూసి మళ్లీ ప్రభుత్వం సభ ముందుకు వచ్చి సప్లిమెంటరి గ్రాంట్స్‌గా

రిఅప్రొప్రియేషన్ తీసుకుంటాము. ఇది ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్, ప్రభుత్వం నడిచే వ్యవహారం. జానారెడ్డి గారు చాలా ప్రభుత్వాల్లో చాలా పోర్ట్‌ఫోలియోలు చేశారు. ఈ విషయం గురించి మిగతా వారికంటే జానారెడ్డి గారిక ఎక్కువ తెలుస్తుంది. ఈ విషయాన్ని ప్రభుత్వమేదో క్లైమ్ చేసినట్లు చెబితే ఎట్లా ఈవిధంగా ఉంటుందని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి గారు క్లారిఫై చేసే ప్రయత్నం చేస్తున్నారు. బకాయిలను వెనుక, ముందు ఇస్తుంటారు. మీ ప్రభుత్వం నుంచి మాకు రూ.480 కోట్ల రూపాయలు వచ్చాయని కూడా చెప్పారు. మినిస్టరు చెప్పిన దాంట్లో తప్పేముంది. What is the wrong with the Minsiter's Statement?. ఇంత మంది సభ్యులు మాట్లాడిన అంశాలను మంత్రి గారు సావధానంగా విని నోట్ చేసుకున్నారు. వాటికి సమాధానాలు వినండి. అంత impatience ఎందుకు. గవర్నమెంట్ స్టాండ్‌ని, విధానాన్ని చెబుతారు. దానిమీద యాంపిల్ టైమ్ తీసుకోండి. మంత్రిగారు క్లారిఫై చేస్తారు. మీరేదడిగినా క్లారిఫై చేయడానికి మంత్రి గారు సిద్ధంగా ఉన్నారు. ఆ లొల్లెందుకు, గొడవెందుకు, ఆ విధంగా అడ్డుకోవడమెందుకు, మంత్రి గారిని చెప్పనీయండి. తదనంతరం మీరనుకున్న సందేహాలు నివృత్తి కాకపోతే ఇంకేమైనా ప్రశ్నలుంటే కూడా అడగండి, మంత్రి గారు వాటిని క్లారిఫై చేస్తారు, గవర్నమెంట్ క్లారిఫై చేస్తుంది.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, మీరు తప్పు చేయలేదు, మేమడగటం తప్పుచేసినట్లా అని ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. ఉన్న పరిస్థితులకు వివిధ కారణాలు వల్ల ఎందుకు లేటయ్యిందో చెప్పిన మీ ఆవేదనను మేము అర్థం చేసుకున్నాము. ఇన్‌పుట్ సబ్సిడిని తక్షణమే వారికందించే ప్రయత్నం చేయండి. మేము కూడా మీకు సహకరించడంలో అర్థం చేసుకుంటాము. మేము ఆ ఆవేదనను మాత్రమే అడిగాము. ఆ ఆవేదనను అడగటం మాది కూడా తప్పా. తప్పు కాదు కదా. ఈసభలో మీరు చెప్పే విషయాలన్ని మేము తప్పుబుడుతున్నామని, మేమడిగే వాటిని మీరు తప్పు పడుతన్నరని గాదు ఆ ఆవేదనను, వారి ఆందోళనను మీకు గుర్తుకు చేస్తున్నాము. వాటిని ఏవిధంగా సరి చేస్తున్నారో, పరిష్కారస్తారనే విషయాన్ని చెప్పండి. ఆ విషయాన్ని పరిష్కరించే దిశగా, ఆలస్యం ఎందుకు అయిందనే విషయాన్ని మేము కొంత ఆలోచించుకొని మీకు సహకరించే విషయంలో సహకరిస్తాము. నిర్లక్ష్యం జరిగిన దాంట్లో నిర్లక్షం జరిగిందని చెబుతాము. మన రెండు విషయాలను ప్రజలు గమనిస్తారు. వారు క్లారిఫికేషన్స్ ఇచ్చి తెలియజేయడం లో అభ్యంతరం లేదు. రెండు సంవత్సరాల నుంచి పదే పదే ఈ సబ్జెక్ట్ చర్చకు వస్తోందని సభ్యుల ఆవేదన చెందుతున్నారు . అసలు సంగతి మరిచిపోయి, కేవలం రూ.480 కోట్ల గురించి పడటం ఎందుకని, మీరు చెప్పినందుకు చాలా సంతోషం. రూ.791 కోట్లు విడుదల చేశామని తెలియజేసినందుకు సంతోషం. ఆ డబ్బులు వెంటనే తొందరగా రైతులకు అందేలా చూడాలని తెలియజేస్తూ మాసంతోషాన్ని వెలిబుచ్చుతున్నాను. కానీ, గత ఏడెనిమిది నెలలుగా ఆవేదన పడుతున్న రైతులను అర్థం చేసుకొని మీరు, మేము చర్చించుకొని ఆ అంశాన్ని పూర్తి చేశామనే విషయాన్ని సభ ద్వారా ప్రజలకు చేరనివ్వండి. ఇది అందరికి సంతోషం.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, ఎమ్ఎస్‌పి గురించి పెద్దలు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ప్రస్తావించారు. ఉత్పత్తుల ధరలను రాష్ట్రాలు కేవలం రెకమెండ్ మాత్రమే చేస్తాయి, ఉత్పత్తుల ధరలను నిర్ణయించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉన్నదని సాక్షాత్తు సోనియా గాంధీగారే అన్నారు.

یہ ریاستی حکومت کے ہاتھ میں نہیں ہے، یہ مرکزی حکومت دیکھنا پڑتا۔

రాష్ట్రం నుంచి ప్రతి సంవత్సరం పంపించినట్లే మేము కూడా కేంద్రానికి రెకమెండ్ చేశాము. ప్యాడీ- ఎ వెరైటీ క్వింటాల్‌కి- 3900 పైగా రికమెండ్ చేయగా, కేంద్రం రూ.1510 ఇచ్చారు. ప్యాడీ-బి వెరైటికి రూ.3113 రెకమెండ్ చేయగా రూ.1470లు ఇచ్చారు. మొక్కజొన్న క్వింటాల్‌కు రూ.2824 గా రెకమెండ్ చేయగా రూ.1365 ఇచ్చారు. రెడ్ గ్రామ్ క్వింటాల్‌కు పది వేల రూపాయలపైగా రెకమెండ్ చేస్తే రూ.5000 ఇచ్చారు, గ్రౌండ్‌నట్ క్వింటాల్‌కు 7000 రూపాయలు నిర్ణయించగా 4200 రూపాయలు ఇచ్చారు. సోయాబీన్ క్వింటాల్‌కు 4700 రూపాయలను రెకమెండ్ చేయగా 2275 రూపాయలు ఇచ్చారు. పత్తి క్వింటాల్‌కి 8000 రెకమెండ్ చేయగా లాంగ్ స్టాప్ రకానికి 4160 రూపాయలు ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం 776 - ఐకెపిలు, పిఏసిలు-1139, డిసిఎమ్ఎస్‌లు-110 మొత్తం 2025 కొనుగోలు కేంద్రాల ద్వారా ఈసంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా ప్యాడి, కాటన్, సోయాబీన్, మేజ్, గ్రీన్ గ్రామ్, బ్లాక్ గ్రామ్స్‌ని కొనుగోలు చేసింది.

**4.00 సా.** కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఒక్క రూపాయి కూడా తక్కువ కాకుండా రైతులకు డబ్బులు ఇచ్చాము. వ్యవసాయం సంక్షోభంలో పడిపోయిందని పెద్దల ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పారు. ఇప్పటికే సంక్షోభంలో పడ్డ వ్యవసాయాన్ని సంతోషంగా చేయడానికే కేసీఆర్ గారి నాయకత్వంలో మా ప్రభుత్వం

పని చేస్తోంది. మా ప్రభుత్వం వచ్చే రెండున్నరసంవత్సరాలు అయింది. 60 ఏళ్లపరిపాలనలో 43ఏళ్లు కాంగ్రెస్ పార్టీ, 18 సంవత్సరాల పాటు తెలుగుదేశం పార్టీ పరిపాలించిన వారు చేయలేని పనిని ఈనాడు మేము కేసీఆర్ గారి నాయకత్వంలో ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాము. నేను, హరీష్‌రావు గారు, ఈటల రాజేందర్ గారు కలిసి కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు వారి వద్దకు వెళ్లి మా తెలంగాణ ప్రాంతంలో 2-3 గంటలు కూడా విద్యుత్తు సరఫరా జరగడంలేదని అడిగినప్పుడు వారు వ్యంగ్యంగా మాట్లాడుతూ, రేపు తెలంగాణ తెచ్చుకోండి అంత కూడా ఉండదని అన్నారు. ఎవరైతే తెలంగాణ అంధకారం అవుతుందని చెప్పారో వారే అంధకారమయ్యారు. ముఖ్యమంత్రి గారు చెప్పిన ఆరు మాసాల్లోనే పట్ట పగలే 9గంటల విద్యుత్తును రైతులకు సరఫరా చేస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న పెట్టుబడుల నిర్ణయాల వలన వచ్చే 2 సంవత్సరాలలోపు రైతాంగానికి 24 గంటల ఉచిత కరెంట్‌ను ఇస్తాము. ఈ పని మీరు చేసి ఉంటే వ్యవసాయం సంక్షోభంలో పడి ఉండేది కాదు. ఎక్కువ శాతం తెలంగాణ రైతుల బతుకులు 21లక్షల పంప్‌సెట్‌లపై ఆధారపడి ఉంది. ఇటు మంజీరా పారదు, గోదావరి నీళ్లు రావు, కృష్ణ నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్న సమయంలో ప్రాజెక్టులను రీ-డిజైన్ చేసి ఆత్మహత్యలు లేని తెలంగాణను సాధించడానికి, రైతాంగం బాధలు తీర్చడానికి, సంక్షోభంలో ఉన్న వ్యవసాయాన్ని గడ్డెక్కించడానికి లక్షలాది కోట్లు ఖర్చు పెట్టి గోదావరి, కృష్ణమ్మ నీళ్లను తీసుకువచ్చి తెలంగాణ రైతుల పాదాలు కడగడానికి ముఖ్యమంత్రి గారు అహర్నిశలూ కృషి చేస్తున్నారు. కాగితాలకే పరిమితం కాకుండా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నడుస్తున్నాయి. వచ్చే సంవత్సరానికి ఇరిగేషన్ శాఖకు రూ.25వేలకోట్లు బడ్జెట్ పెట్టుకుని వచ్చే 4-5 సంవత్సరాల్లో నీరు పారని ఆయకట్టు స్థానంలో వేరొక ఆయకట్టును స్టెబిలైజ్ చేయడం గాని, కొత్తగా నీటి పారుదల లేని ప్రాంతానికి నీరు అందించడం వంటి కార్యక్రమాలకు సుమారు కోటి ఎకరాలకు పైగా నీరు అందించి సంక్షోభంలో ఉన్న వ్యవసాయాన్ని సంతోష కరమైన వ్యవసాయంగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం. మీ హయాంలో విద్యుత్ సరఫరా సక్రమంగా అందించి, సాగునీటి సరఫరా అందించి ఉంటే వ్యవసాయం ఈ విధంగా ఉండేది కాదు. వ్యవసాయం దండుగ అన్న దానికి వ్యవసాయం పండుగ అని చేసే క్రమంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోంది. పెద్దలు జానా రెడ్డి గారు ఏమీ అనుకోరంటే ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి రైతుల ఖాతాల్లో జమ చేస్తూ ఉన్నాము. 2012 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఇన్‌పుట్ సబ్సిడి విషయంలో పొరపాటు ఏమి జరిగిందో తెలియదు కాని, 2012 సంవత్సరంలో అనంతపూర్, కడప, కర్నూలు, ప్రకాశం, చిత్తూరు, గుంటూరు జిల్లాలను కలుపుకుని 218 మండలాలను కరువు మండలాలుగా ప్రకటిస్తే మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల్లో కేవలం 16 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. 2013 సంవత్సరంలో కరువు వచ్చినప్పుడు తెలంగాణ జిల్లాల్లో మహబూబ్‌నగర్, నల్గొండ, మెదక్ జిల్లాల్లో కేవలం 6 మండలాలనే కరువు మండలాలుగా ప్రకటించారు. అనంతపూర్, చిత్తూరు, కడప, విజయనగరం జిల్లాల్లో 113 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. కరువు పేరుతో చిత్తూరు, అనంతపూర్‌కు రూ.744కోట్లు, మహబూబ్ నగర్‌కు రూ.1375లక్షలు ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీగా ఇచ్చారు.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, మీరు ఒకసారి గమనించండి. కరువును ఏ విధంగా ప్రకటిస్తారు, కొన్ని పెరామీటర్స్‌ని ఆధారంగా చేసుకుని కరువు మండలాలుగా ప్రకటిస్తారని వారే చెప్పారు. ఆనాడు ఉన్న పెరా మీటర్ల ప్రకారం కరువు మండలాలను ప్రకటించిన విషయాలు ఇప్పుడు ఎందుకండి? ఈరోజు ఆరోజు అని చెప్పిందే చెప్పడం, అన్నదే అనడం ఎందుకు? ఇవ్వాళ అవ్వాళ సరిగ్గా లేదనే ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారు. ఈ ప్రభుత్వం ఎంత చక్కని పరిపాలన చేస్తుందో ఆ పరిపాలన గురించి చెప్పండి అది అవునా కాదా అనే విషయాన్ని ప్రజలు గమనిస్తారు. ఔనో కాదో మాకేమైనా తెలిస్తే సూచనలు ఇస్తాము లేకుంటే లేదని చెప్తాము.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, గతంలో తెలంగాణ ప్రాంతానికి కొంత అన్యాయం జరిగింది. జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికే తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాము. దయ చేసి అందరూ సహరించాలని చెప్పడానికే ఈ విషయాన్ని ప్రస్తావించాను.

ఇన్సూరెన్స్ రాలేదు ఎవరికీ ఇవ్వలేదని గౌరవ సభ్యులు అడిగారు. 2014 ఖరీఫ్‌లో ఎన్ఏఐఎస్ స్కీము క్రింద 22,04,53,591 మంది రైతులకు ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేశాము. ఖరీఫ్ 2014 వెదర్ బేస్డ్ క్రాప్ ఇన్సూరెన్స్ స్కీము క్రింద 55,18,68,281 మందికి వచ్చాయి. ఎన్ఏఐఎస్ స్కీము క్రింద 2015 ఖరీఫ్‌లో 3,30,000 మందికి పెండింగ్‌లో ఉంది. కేంద్ర ప్రభుత్వం దగ్గర రూ.395 కోట్లు పెండింగ్ ఉంది. కాని, అదే సంవత్సరం ఖరీఫ్‌లో వెదర్ బేస్డ్ క్రాప్ ఇన్సూరెన్స్ స్కీము క్రింద రూ.64 కోట్లు 80వేల మంది రైతులకు వచ్చాయి.

4.10 సా. అధ్యక్షా, ఖరీఫ్‌లో 2014-15ల్లో 10,91వేల మంది ప్రీమియమ్ కడితే, ఒక లక్షా,91వేల మందికి రూ.141కోట్లు వచ్చాయి. 2015-16 సంవత్సరాల్లో 13,83వేల మంది ఇన్‌స్టాల్ ప్రీమియమ్ కడితే, 4లక్షల, 10వేల మందికి రూ.304కోట్లు వచ్చాయి. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయం వల్ల ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకంలో కొన్ని లోపాలు ఉన్నప్పటికీ, శాసనసభ, శాసనమండలి సిఫార్సు మేరకు తెలంగాణ ప్రాంతంలో వడగండ్లవానలు పడి పంట నష్టపోయిన వారికి, పంట నీటిలో మునిగిపోయిన వారికి చెల్లించే పంట నష్టపరిహారం, ధాన్యం కోసిన తరువాత ఆరబెట్టినప్పుడు తడిచిపోయి నష్టపోయిన వారికి, ఈ మూడు కాంపోనెంట్లను కలిపి ఫార్మమ్ యూనిట్‌గా దేశంలో మొట్టమొదటిసారిగా ఈ పథకం క్రింద తీసుకోవడం జరిగింది. గతంలో ఉన్న పథకం కన్నా, నేడున్న పథకం మెరుగైనది, కాని కొన్ని లోపాలున్నాయి. వాటిని సవరించుకుంటే రైతుకు మేలు జరుగుతుందని తెలియజేస్తున్నాను. Unified Package Insurance Scheme క్రింద రైతు ఆకస్మికంగా సహజ మరణమైతే రూ.330 ప్రీమియమ్, రూ.80,000 నుంచి రూ.2లక్షలు ఇస్తారు. ప్రీమియమ్ 12 కట్టినప్పుడు ప్రమాదవశాత్తు మరణిస్తే, రూ.2 లక్షలు ఇస్తారు. ప్రమాదవశాత్తు రెండు కాళ్లు, రెండు చేతులు పోతే రూ.2లక్షలు, ఒక కాలు, ఒక చేయిపోతే లక్ష రూపాయలు ఇస్తారు. ఆ కుటుంబంలోని తల్లిగాని, తండ్రిగాని చనిపోతే ప్రీమియమ్ రూ.75 కడితే, ఆ విద్యార్థి పేరుపై రూ.50వేలు ఫిక్సిడ్ డిపాజిట్ భీమా చేస్తారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇళ్లు నష్టపోతే రూ.50,000, ఇంటిలోని సామానులు నష్టపోతే రూ.20,000 దీని ప్రీమియమ్ కేవలం రూ.40లు. మాత్రమే వ్యవసాయ సామాగ్రి నిమిత్తమై మోటర్ కాలిపోతే వాటి రిపేరు కోసం డబ్బులు అందిస్తారు. ట్రాక్టరుకు రూ.2,730 ప్రీమియమ్ సంవత్సరానికి చెల్లిస్తే, దీనికి నష్టం పరిహారం నష్టాన్ని బట్టి అందజేస్తారు. ఈ విధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రతి రాష్ట్రానికి పైలెట్‌స్కీమ్‌లో భాగంగా ఒక జిల్లాకు మాత్రమే ఇచ్చింది. నా స్వంత జిల్లా అయిన నిజామాబాద్‌కి ఇచ్చుకున్నాను. నిజామాబాద్ జిల్లాలో 80,000మంది రైతులు ఈ స్కీమ్‌లో ఇన్‌వాల్వ్ అయ్యారు. ఈ స్కీమ్‌లో కొన్ని లొసుగులు ఉన్నా, రైతులకు తగ్గస్కీమ్ ఇది. కేంద్ర ప్రభుత్వం వద్దకు మనం వెళ్లి మాట్లాడి, ప్రీమియమ్ కట్టిన రైతులకు ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో వాటిని చేయడానికి ప్రయత్నం చేద్దాము.

పశుక్రాంతి పథకంకు సంబంధించి, ఈ స్కీమ్ వల్ల హర్యాణా, గుజరాత్ రాష్ట్రాలకు వెళ్లి గేదెలను కొనాలి. మన రాష్ట్రం నుండి కొందరు అక్కడికి వెళ్లి గేదెలను కొన్నప్పుడు, బ్రోకర్లు మోసం చేసి, రూ.50,000ల విలువ గల గేదెను రూ.80,000లకు కొనే విధంగా చేసారు. ఇక్కడకు ఆ గేదెను తీసుకువచ్చిన తరువాత 5లీటర్లు పాలు ఇచ్చే గేదె ఇక్కడ ఒక లీటరు కూడా ఇవ్వలేదు. పశు క్రాంతి పథకంలో గల లోపాలను సవరించకుండా ఆ స్కీమ్ సక్సెస్ కాదు. స్కీమ్‌లో లోపాలు ఉన్నాయి, కనుక మా ప్రభుత్వం కొన్ని నిబంధనలను సడలించి, స్త్రీ నిధి పథకం ద్వారా రూ.50,000ల చెక్కును ఆడ బిడ్డల చేతుల్లో పెట్టి మీ ఇష్టమొచ్చిన చోట గేదెను భర్త, అన్న, అక్కను తీసుకువెళ్లి ఎవరూ బ్రోకర్లు, అధికారులు లేకుండా కొనాలని వారికి స్వేచ్ఛను ఇచ్చాము.

ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు బ్యాంకుల గురించి ప్రస్తావించారు. ఎస్ఎల్‌బిసి మీటింగ్‌లో కాని, డిస్ట్రిక్ లెవల్ బ్యాంకర్స్ మీటింగ్‌లో కాని, మా పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు కాని, మీ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు కాని, లీడ్ బ్యాంక్ అధికారులు అధ్యక్షత వహిస్తారు. నేను, ఆర్థిక శాఖ మంత్రి గారు చాలాసార్లు సమావేశాలకు వెళ్లాను. జీ.ఓ. 69ను ఇచ్చాము. I will read only two sentences. "A certificate of loan waiver in Annexure (f) shall also be issued by the bank branch to each farmer whose outstanding loan has been waived. The amount of the loan waiver shall be consolidated bank wise for the entire state."దానికోసం ఎనెక్సర్-ఎఫ్‌ను తయారు చేశాము. దీనిలో బ్యాంకు మేనేజర్ సంతకంతోపాటు, పోచారం శ్రీనివాస రెడ్డిగారు 1/4 కట్టినప్పటికీ, మీకున్న ఔట్‌స్టాండింగ్‌ను మొత్తం మాఫీ చేసామనే సర్టిఫికెట్‌ను ఇచ్చారు. అధ్యక్షా.

(కొంతమంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మేము క్యాబినెట్ సబ్ కమిటీలో ఈ విషయమై నిర్ణయం తీసుకుని గౌరవ ముఖ్యమంత్రి గారి అనుమతితో బ్యాంకర్స్‌తో చేసుకున్న అగ్రిమెంట్ ఏమంటే, ఒక కిస్తు లేదా రెండు కిస్తులు రైతు కట్టినా, మిగిలిన లోన్‌లో రైతులు సంబంధం లేదని , మిగిలిన బాకీ ప్రభుత్వమే కడుతుందని, రైతులను లోన్ ఫ్రీ చేయాలని, ప్రభుత్వం జీ.ఓలను ఇచ్చింది.

(కొంతమంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఈ ఒక్క విషయాన్ని అమలు చేయించడం కానీ, లేక అమలు జరుపుతున్న విషయాన్ని సభకు నివేదించాలని, మిగిలిన అంశాలపై సంతృప్తి కరంగా ఉన్నామని భావిస్తాము. ఈ విషయం క్లారిఫై కాకుండా సభ ముందుకు సాగడానికి వీలు లేదని తెలియజేస్తున్నాను.

(కొంతమంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః అధ్యక్షా, ఎస్ఎల్‌బిసి మీటింగ్‌లో బ్యాంకర్లకు దీనిని అమలు చేయమని చెప్పాము. రైతుల వద్ద బాకీ ఉన్నా రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతే తప్ప, రైతుల బాధ్యత కాదని తెలియజేస్తున్నాను.

4.20 సా. పెద్దలు జానారెడ్డిగారు చెప్పినట్లు కొన్ని బ్యాంకులు కొన్ని జిల్లాలలో రైతులను ఇబ్బంది పెట్టి వడ్డీతో సహ వసూలు చేశాయి. మేము కొన్ని బ్యాంకుల ద్వార వసూలు చేసిన వడ్డీని వాపస్ ఇప్పించాము. ఇప్పటికి కొన్ని బ్యాంకులు రైతుల దగ్గర నుంచి వడ్డీ వసూలు చేసినట్లయితే వారికి వడ్డీని వాపస్ ఇప్పిస్తామని బ్యాంకర్ల మీటింగ్‌లో నిర్ణయించాము. జానారెడ్డిగారు చెప్పినట్లు కొన్ని జిల్లాలలో కొంత ఇబ్బంది జరిగిన మాట వాస్తవం. అందుకు మేము ఒప్పుకుంటున్నాము. ఇప్పుడున్నటువంటి నాలుగువేల కోట్ల రూపాయలు రైతుల బాకీకాదు. అది ప్రభుత్వ బాకీ.

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఛాంబర్‌లో ఉంటే వారు వచ్చి ఈ విషయం గురించి స్పష్టత ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. మీరు ఇచ్చిన నివేదికలో కూడా ఇదే విషయాన్ని రాశారు. మేము బ్యాంకులకు రాశాము. మిగిలిపోయిన నాలుగువేల కోట్ల రూపాయలు మొత్తం ప్రభుత్వమే ఇస్తుంది. మీరు రైతులను ఏమి అడగవద్దు. మాఫీ చేయండని రాశామని అన్నారు. రాసినంతమాత్రాన అమలవుతుందా, దీనిని అమలు చేస్తారా? దయచేసి ప్రభుత్వం ఈ విషయంలో సమాధానమిస్తే రైతులు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తారు. మేమందరం సంతోషంగా ఉంటాము. ఇంతవాదోపవాదాలు అవసరం లేదని చెబుతున్నాను. ఈ విషయంలో వెంటనే ముఖ్యమంత్రిగార్ని సభకి వచ్చి క్లారిఫై చేయమనండి.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డిః అధ్యక్షా, పెద్దలు జానారెడ్డి గారు చెప్పినట్లు, నాలుగవ ఇన్‌స్టాల్‌మెంట్ ఏదైతే ఉందో దానికి ప్రభుత్వమే బాధ్యత తీసుకొని రైతాంగానికి ఇబ్బందిలేకుండా వారి లోన్స్ రెన్యూవల్ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

శ్రీ ఈటల రాజేందర్ః అధ్యక్షా, మొదట నుంచి బ్యాంకర్ల మీటింగ్‌కు నేను అటెండ్ అయ్యాను. గౌరవ వ్యవసాయ శాఖామంత్రిగారు 50సార్లు వారితో గొడవపడ్డారు. రైతుల రుణాల మీద బ్యాంకర్లతో, ఆర్థికశాఖతో కూడా గొడవపడిన మాట వాస్తవం. కొన్ని సందర్భాల్లో బ్యాంకర్లు మీరు (మంత్రులు) బ్యాంకులను అభినందించకుండా ప్రతిపక్షాల్లాగ విమర్శిస్తున్నారని అన్నారు. బ్యాంకర్లు మాకు డబ్బు వచ్చిన తర్వాతనే మీకు రుణం ఇస్తామని పేచీ పెట్టారు. మేము ఆనాడు అన్న మాట ఏమంటే అయ్యా ఒక రాష్ట్రప్రభుత్వం ముందుకు వచ్చి రూ.17వేల కోట్ల రూపాయలు చెల్లిస్తామన్న తర్వాత, ఒక ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలా మీరు ప్రశ్నించడం తగదని, బ్యాంకులు మీ జాగీరు మాత్రమేకాదు బ్యాంకులు ప్రజల సొమ్ము అనే విషయాన్ని మరచిపోకండి. ఎవరెవరికో లక్షల కోట్ల రూపాయలు ఇస్తున్నప్పుడు వేల కోట్ల రుపాయలను రైతాంగానికి ఇవ్వడానికి మీకు ఎందుకు చేతులు రావడం లేదని నిలదీశాము. ఆ రోజు జరిగిన అగ్రిమెంట్ ఏమంటే 25శాతం చెల్లించిన తర్వాత 50శాతం లోన్స్ ఇస్తామని చెప్పారు. ఉదాహరణకు రూ.25వేలు చెల్లిస్తే, రూ.50వేలు వాళ్లు ఇవ్వాలి. రూ.50వేలు చెల్లిస్తే లక్ష రూపాయలు ఇవ్వాలి. రెండు ఇన్‌స్టాల్‌మెంట్స్ పే చేసిన తర్వాత రైతాంగానికి మళ్లీ పాత పద్ధతిలో రుణాలు ఇవ్వాలనేది మా అగ్రిమెంట్. మీరు అన్నట్లు కొన్ని బ్యాంకులల్లో ద్వేషం ఉన్న వాళ్లు కావచ్చు, బ్యాంకులల్లో సహకారం అందించని వాళ్లవలన కొంత ఇబ్బంది జరిగిన మాట వాస్తవం. తెలంగాణ ప్రభుత్వం అనుకున్నట్లుగా మూడు ఇన్‌స్టాల్‌మెంట్లు ఇప్పటికే పే చేసింది. నాలుగవ ఇన్‌స్టాల్‌మెంట్ కూడ తప్పకుండా పే చేసి రైతాంగానికి ఏ హామీ అయితే ఇచ్చామో, ఏ సహాయసహకారాలు అందించాలని తెలంగాణ ప్రభుత్వం కోరుకుందో తూ.చా తప్పకుండా అమలు చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, నేను ప్రభుత్వానికి ఒక మంచి సూచన చేస్తున్నాను. బ్యాంకర్ల సమావేశంలో మీరు మాట్లాడి వారిని ఒప్పించినందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను. అయితే ఈ విషయంలో మీరు పూర్తిగ అధ్యయనం చేయలేదు. ఆర్‌బిఐకి రూల్స్ ఉన్నాయి. బ్యాంక్ మేనేజర్ ఒప్పుకుంటే జరిగేది కాదు. బ్యాంకు మేనేజరు అనుమతి ఇచ్చాడని, అంటే రూ.50వేల లోన్ ఉన్న వాడు ఎవరన్నా ఉంటే మొదట రూ.25వేలు కడితే బ్యాంకు వాళ్లు మరో రూ.25వేలు ఇస్తే ఇచ్చి ఉండవచ్చు. ఇది సాధ్యమా అసాధ్యమా అని నేను చాలా మందితో మాట్లాడాను మీరు కూడా ఎకనామిస్ట్‌తో మాట్లాడండి. సెక్రటరీతో మాట్లాడండి. ఆర్‌బిఐ ప్రతినిధిని పిలిపించి మాట్లాడండి. సాధ్యమైతే మీరు అమలు చేయండి మాకు చెప్పనవసరం లేదు. ఆర్‌బిఐ ప్రతినిధి ద్వారా పర్మిషన్ వస్తే తప్ప మీరు ఎన్నిసార్లు మాట్లాడిన వాదించుకోవడమే కానీ ఏమి జరగదు. మీరు 15రోజులు సమయం తీసుకోండి మొత్తం బ్యాంకు అధికారులను ప్రతినిధులను పిలిచి ఈ నిర్ణయాన్ని అమలు చేయించి, 15 రోజుల్లో ఇది పూర్తవుతుందని సభకు హామీ ఇవ్వండి.

శ్రీ ఈటల రాజేందర్: రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాతో మాట్లాడలేదనేది తప్పు. రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాతో రెండు సార్లు ఆర్థిక శాఖ సెక్రటరీ డైరెక్టుగా బొంబాయికి వెళ్లి మాట్లాడి వచ్చారు. మీరు మాట్లాడలేదు. ప్రయత్నం జరగలేదు అనేది తప్పు. గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా కేంద్ర ఆర్థిక మంత్రి గారితో మాట్లాడారు. ఇవన్నీ జరిగిన తర్వాత కూడ అక్కడక్కడ ఈ సమస్యలు వచ్చాయి. అయినా మరో రెండు నెలలు తర్వాత ఆర్థిక సంవత్సరం రాబోతోంది. ఫైనల్ ఇన్‌స్టాల్‌మెంట్‌లో ఉన్నాము కాబట్టి ఏప్రిల్‌లో పూర్తవడానికి ఆస్కారం ఉన్నప్పుడు, దీని మీద మళ్లీ ఒకసారి ప్రయత్నం చేసే ఆస్కారం ఉండదు.

4.30 సా.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి: పెద్దలు జానారెడ్డి గారు ఈ రుణ మాఫీలో టి.ఆర్.ఎస్. ప్రభుత్వాన్ని అభినందిస్తూ కొన్ని సూచలను ఇచ్చారు. తప్పకుండా వారి సలహాలు సూచనలు తీసుకుంటాము. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన విషయం వచ్చే బడ్జెట్ వరకు ఆ మొత్తం కడతాము. దాంతో పూర్తిగా వంద శాతం రుణ విముక్తి అవుతుంది. పెద్దలు జానారెడ్డి గారు మైక్రో ఇరిగేషన్ గురించి కూడా చెప్పారు. ఈ మైక్రో ఇరిగేషన్ 2003వ సంవత్సరంలో మొదలైంది. అంతకు ముందు ఒక రైతుకు ఒక హెక్టార్ అంటే రెండున్నర ఎకరాలకు మాత్రమే ఇచ్చేవారు. సుమారుగా ఒక ఎకరానికి లక్ష రూపాయల సబ్సిడీ. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారు స్వయాన రైతు కాబట్టి రెండున్నర ఎకరాల నుంచి పన్నెండున్నర ఎకరాలకు పెంచడం జరిగింది. గతంలో రైతుకు లక్ష రూపాయల సబ్సిడీ వచ్చేది. ప్రస్తుతం ఎస్.సి., ఎస్.టి. అయితే వంద శాతం సబ్సిడీ కాబట్టి రూ.6 లక్షల 12 వేల సబ్సిడీ వస్తుంది. గతంలో బి.సి.లకు రిజర్వేషన్ లేకపోతే టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాత బి.సి.లకు కూడా 90 శాతం సబ్సిడీ ఇవ్వడం మొదలు పెట్టాము. చిన్న సన్నకారు రైతులకు కూడా 90 శాతం సబ్సిడీ ఇస్తున్నాము. మిగిలిన రైతులకు 80 శాతం. 1 హెక్టార్ ఉండేది 5 హెక్టార్లకు పెళితే సబ్సిడీ కూడా విస్తరించాము. దరఖాస్తుల సేకరణకు టార్గెట్ ఫిక్స్ చేసుకున్నాము, వాటి సేకరణ కూడా పెరిగింది. దీని మూలాన మొదటి సంవత్సరంలో 25,990 హెక్టార్లకు డ్రిప్‌లిచ్చాము. 4,594 హెక్టార్లకు స్ప్రింక్లర్స్ ఇచ్చాము.

2015-16 లో 31,191 హెక్టార్లకు డ్రిప్‌లిచ్చాము. 8,660 ఎకరాలకు స్ప్రింక్లర్స్ ఇచ్చాము. ఈ సంవత్సరం పెండింగ్ దరఖాస్తులు 1 లక్షా 30 వేల పై చిలుకున్నాయి. ఆ ఉన్న దరఖాస్తుల నుంచి ఇప్పటి వరకు 26 వేల హెక్టార్లకు డ్రిప్‌లు, 9,445 ఎకరాలకు స్ప్రింక్లర్లు ఇస్తున్నాం. పెండింగ్ దరఖాస్తులకు రాష్ట్రం కేంద్రం ఇస్తున్న బడ్జెట్ సరిపోదని ముఖ్యమంత్రి గారి సూచన మేరకు నాబార్డ్ నుంచి రూ.874 కోట్లు అప్పు తీసుకున్నాము. రూ.92 కోట్లు బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్, నాబార్డ్ నుంచి రూ.874 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.126 కోట్లు మొత్తం కలుపుకొని పెండింగ్ అప్లికేషన్లు క్లియర్ చేస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను. నాబార్డ్ నుంచి రుణము 4 రోజుల క్రితమే వచ్చింది.

శ్రీ కె.జానారెడ్డి: 3 లక్షల ఎకరాల కిచ్చారో, 2 లక్షల ఎకరాల కిచ్చారో అప్పుడు 2 ఎకరాలకు మాత్రమే ఇస్తే ఇప్పుడు 12 ఎకరాలకు ఇచ్చారో, అప్పుడు సబ్సిడీ ఒక లక్ష రూపాయలు ఇస్తే ఇప్పుడు రూ.3 లక్షలు ఇస్తున్నారో అన్నీ కాగితాల మీద ఉన్నాయి, సంతోషం. మీరు చెప్పినట్లు రూ.874 కోట్లు, రూ.1,092, మొత్తం రూ.2 వేల కోట్లు సూక్ష్మ సేద్యంలో పెట్టామన్న విషయంలో ఎన్ని వందల కోట్లు విడుదల చేశారు. వందల కోట్ల ప్రకారం వాళ్లకు ప్రయారిటీగా వస్తుంది. రూ.2 వేల కోట్లలో ఎంత డబ్బు విడుదల చేశారు.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి: వారు రూ.2వేల కోట్లని అంటున్నారు, అంత కాదు. మొత్తం రూ.1,092 కోట్లు అందులో నాబార్డ్ నుంచి వచ్చేవి రూ. 874 కోట్లు, రూ.92 కోట్లు బెనిఫిషరీ కంట్రిబ్యూషన్, రూ.126 కోట్లు రాష్ట్రప్రభుత్వం ఇచ్చేవి. 2014-15 నుంచి 2015-16 వరకు రూ.673 కోట్లు విడుదల అయ్యాయి. రూ.108 కోట్లకు బి.ఆర్.ఒ. కూడా ఇచ్చారు. ఇది నిరంతర ప్రాసెస్. అప్పటి కాంగ్రెస్ హయాంలో కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు సుమారుగా రూ.75 కోట్లు పెండింగ్‌లో ఉంటే ఆ మొత్తాన్ని కూడా 2014-15లో టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాత చెల్లించింది. వారున్నా మేమున్నా వారి ప్రభుత్వం దిగి పోయిన తరువాత ఇది ప్రభుత్వం బాకీ కాబట్టి కట్టాము. మైక్రో ఇరిగేషన్ అనేది నిరంతర ప్రక్రియ. మిగిలిన దరఖాస్తులు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో వాటన్నింటిని కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పించినటువంటి నాబార్డ్ లోన్ ద్వారా వంద శాతం అన్ని దరఖాస్తులను పరిశీలించి శాంక్షన్ చేసి రైతులకు అందిస్తాము.

పాలీ యోజన కూడా మంచి స్కీమ్. 2005లో స్కీమ్ ప్రారంభం అయింది. ఇదివరకు పాలీ యోజన స్కీమ్‌ను రాష్ట్రప్రభుత్వం ఫామ్ చేయలేదు. దాంట్లో కేంద్రం నుంచి 50 శాతం సబ్సిడీ ఉంటుంది. 2005 నుంచి 2013, 2014 వరకు రాష్ట్రంలో కేవలం 129 ఎకరాలకు మాత్రమే పాలీ యోజన ఉండేది. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులకు వచ్చే ఆదాయం పెరిగి గిట్టుబాటు కలగడానికి గతంలో రాష్ట్రంలో రైతుకు ఇచ్చే ఒక ఎకరాన్ని తీసేసి ఒక రైతుకు మూడు

ఎకరాలకు ఇస్తున్నాము. సబ్సిడీ 50 శాతం నుంచి 75 శాతానికి పెంచాము. దేశంలో పాలీ యోజన క్రింద సబ్సిడీని 75 శాతం ఇచ్చేది ఒక మన తెలంగాణ రాష్ట్రమే. పాలీ యోజన రైతులకు ఇన్సూరెన్స్ కంపెనీ వాళ్లు ప్రీమియం కట్టించుకునే వారు కాదు. నేను ఓరియంటల్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ వారిని, యునైటడ్ ఇన్సూరెన్స్ కంపెనీ వారిని పిలిపించి, 1,000 ఎకరాలకు మేము పాలీ యోజన శాంక్షన్ చేస్తే 250 ఎకరాలకు ప్రీమియం కట్టారు. ఓరియంటల్ సబ్సిడీ ఒక ఎకరానికి ఒక సంవత్సరానికి రూ.7,015. యునైటడ్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ.9,600 ఒక ఎకరానికి, ఒక సంవత్సరానికి. ఇంతవరకు రాష్ట్రంలో పాలీ యోజనకు ఈ స్కీమ్ లేదు. రైతు నష్టపోకుండా ఈ ఇన్సూరెన్స్ ప్రీమియాన్ని కట్టించి ఒకవేళ గాలికి గాని అకాల వర్షాలకు గాని ఆ పాలీ తీగలు తెగిపోయినా, డామేజ్ అయినా ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా నష్టపరిహారాన్ని చెల్లిస్తున్నాము.

కిషన్ రెడ్డి గారు విత్తన చట్టం గురించి చెప్పారు. ఈ విత్తన చట్టం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుంది. 1966వ సంవత్సరంలో మొట్టమొదటగా విత్తన చట్టాన్ని చేశారు. దాని అమెండ్‌మెంట్ 1968లో చేశారు. సీడ్ కంట్రోల్ ఆర్డర్‌ను 1983లో చేశారు. ఈ చట్టంలో లోపాలున్నాయని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చట్టాన్ని సవరించాలని 2004లో పంపించింది. ఇప్పటికీ ఆ చట్టం మంజూరు ఆమోదం దాని అమెండ్‌మెంట్ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉంది. ఒక జి.ఓ. ఇచ్చి నష్టపరిహారాన్ని చెల్లించే విధంగా చట్టపరంగా ప్రయత్నించారు. కానీ సీడ్ యజమానులు కోర్టుకు వెళ్లి ఇన్‌జంక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నారు.

4.40 సా.

అధ్యక్షా, దాని తరువాత కాటన్‌కి సంబంధించి ఒక చట్టం ఉంది. అదే రీతిలో తెలంగాణలో వ్యవసాయదారుల విన్నపాల పరిష్కారం చట్టం 2016 అని ఒక చట్టాన్ని రూపొందించాము. దాన్ని లా డిపార్ట్‌మెంట్‌కి పంపించాము. లా డిపార్ట్‌మెంట్ నుండి రాగానే దాన్ని చట్టరూపంలో శాసనసభలో పెడతాము. విత్తన చట్టం గురించి కిషన్ రెడ్డి గారు ప్రశ్న అడిగారు, నేను సమాధానం చెప్పాలి. రేవంత్ రెడ్డి గారు వెళ్తూ, వెళ్తూ రుణమాఫీ గురించి ఒక కామెంట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా రుణమాఫీ చేశారు. రూ. 24,500 కోట్లు మాఫీ చేస్తే, అందులో నేటి వరకూ చెల్లించింది రూ.11 వేల కోట్లు మాత్రమే. మేము రూ. 35,52,000 కోట్లు మాఫీ చేశాము. వారు రుణమాఫీ గురించి మాట్లాడుతున్నారు. ఆత్మహత్యలు జరగడం చాలా బాధాకరం. దాన్ని ఎవరూ సహించరు. రైతు ధైర్యం కోల్పోయి ఆత్మహత్య చేసుకుంటాడు, అది చాలా బాధాకరం. ఈ ఆత్మహత్యల విషయంలో రాజకీయం చేయవద్దు. దానివల్ల మనం రైతులకు అన్యాయం చేసినవారమవుతాము. ఇంతకు ముందు ఆయన కామెంట్ చేసి వెళ్లిపోయారు. ఆత్మహత్యలు ఎప్పుడూ జరగలేదు, టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగాయన్నారు. 1997-2003 వరకూ టీడీపీ హయంలో 11,604 ఆత్మహత్యలు జరిగాయి. కేవలం 1066 మందికి కాంపెన్సేషన్ ఇచ్చారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సూసైడ్స్ రిపోర్టెడ్ ఈజ్ 1194. దానికి సంబంధించి ఎంక్వైరీ చేయడం జరిగింది. జీ.ఓ. నెం. 421 ప్రకారం ఆర్‌డీఓ, డీఎస్‌పి, అగ్రికల్చర్ ఆఫీసర్ ముగ్గురితో కమిటీ ఉంది. ఆ కమిటీ ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి కుటుంబానికి వెళ్లి, ఏ కారణంతో ఆత్మహత్య జరిగిందో తెలుసుకుంటారు. ఆ విధంగా 416 మంది కుటుంబాలకు సంబంధించి ఎక్స్‌గ్రేషియాకి ఎలిజిబిలిటీ వచ్చింది. కేవలం నలభై మందికే ఎక్స్‌గ్రేషియా ఇచ్చామని అన్నారు. 5-10 మందికి మినహాయిస్తే అందరికీ, ఆరు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇచ్చాము. రికార్డ్ కూడా ఇస్తాము. అంతే కాకుండా హాస్టల్ అడ్మిషన్, శాంక్షన్ ఆఫ్ హౌసెస్, ఎకనామిక్ సపోర్ట్, కళ్యాణ లక్ష్మి, పెన్షన్ వంటి ఫెసిలిటీస్‌ను 176 మందికి ఇప్పటికే అందించడం జరిగింది. రైతాంగానికి సంబంధించి ఏ ఇష్యూ వచ్చినా మొట్టమొదటి సారిగా స్పందించిన ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం అని మనవిచేస్తున్నాను. ఒకటి, రెండు సందర్భాలు తప్ప ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకున్నటువంటి ఏకైక ప్రభుత్వం మాది అని, ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ గారని తెలియజేస్తున్నాను. రైతాంగం సంక్షేమం కోసం, ఆత్మహత్యలు నివారించడం కోసం, రైతుల అప్పులను తగ్గించడం కోసం కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి : జీవన్ రెడ్డి గారు ఒక విషయం చెప్పారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే వంద రోజులలో టేకోవర్ చేస్తామని అన్నారు. దానికి క్లారిఫికేషన్ ఇవ్వాలి. ఆ మూడు షుగర్ ఫ్యాక్టరీల విషయంలో క్లారిఫై చెయ్యాలని కోరుతున్నాను. కేంద్రప్రభుత్వ సంస్థ అదే విధంగా ఎన్‌జీఓలు కలిసి రైతు ఆత్మహత్యల గురించి లిస్ట్ తయారుచేశారు. నేను స్పీకర్ ద్వారా గవర్నమెంట్‌కి ఈరోజు ఆ లిస్ట్‌ను ఇవ్వడం జరిగింది. ఆత్మహత్య చేసుకున్న రైతులకు సంబంధించి శాసనసభలో పోయినసారి చర్చించిన తరువాత పాస్ అయిన జీ.ఒ. నెం. 421 అమలు కావడం లేదు. దానికి ప్రభుత్వం జవాబు చెప్పవలసిందిగా కోరుతున్నాను. రైతు ఆత్మహత్యలకు కాంపెన్సేషన్ రాలేదు. నేను రెండు ఉదాహరణలు చెబుతున్నాను. క్రైమ్ నెం.313/2015, తేది. 26/10/16, మృతుడు

బంటు కృష్ణయ్య, తండ్రి వెంకయ్య, వయస్సు 45, గ్రామం పెల్లెటూరు, వృత్తి వ్యవసాయ కూలి, కులం, గౌడ. నా నియోజకవర్గంలో 7 కేసులకు గాను 2 కేసులకు మాత్రమే ఎక్స్‌గ్రేషియా వచ్చింది, 5 కేసులకు రాలేదు. ఈ లిస్ట్‌ను కూడా నేను మీకు పంపిస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే శాసనసభలో ఒప్పుకొన్న తరువాత పాస్ చేసిన జీ.ఓ.ని అమలుచేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో రూ. 790 కోట్లు విడుదల అయినట్లా కానట్లా ? మీరు ఏం చెప్పారు, ఏప్రిల్‌లో డబ్బు వచ్చింది, మేము వేరే దానికి వాడుకున్నాము, ఇప్పుడు విడుదల చేశామన్నారు. మొన్న శాసనసభలో మేము రూ. 300 కోట్లు విడుదల చేయబోతున్నామని మీరు ప్రకటించారు. ఆ డబ్బు విడుదలైనట్లు క్రింది లెవల్‌లో ఎవరికీ తెలియదు. నిధులు విడుదలయ్యాయా, కాబోతున్నాయా? రుణ మాఫీకి సంబంధించి, ముఖ్యమంత్రి గారు శాసనసభలో ప్రకటించిన తరువాత దానికి ఒక సార్థకత ఉండాలి. It is irrefutable, irreversible. అది అయిపోయినట్లే. రెండు విషయాల్లో ముఖ్యమంత్రి గారు శాసనసభలో మాట ఇచ్చినప్పటికీ అది అమలు కావడం లేదని మనవిచేస్తున్నాను.

**4.50 సా.** గత సంవత్సరం ఇదే శాసనసభలో అక్టోబర్ మాసంలో గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిందేమిటంటే FRBM 3 నుంచి 3.5 శాతం పెరిగితే ఏకకాలంలో రైతురుణ మాఫీ చేస్తామని హామీనిచ్చారు. ఈ సంవత్సరం మార్చి,13 గవర్నర్ ప్రసంగం అప్పుడు ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ FRBM పెరిగితే ఏకకాలంలో రైతురుణ మాఫీ చేస్తామని చెప్పారు. సాధారణంగా బడ్జెట్ మార్చి,30న పాస్ అయితే ఏప్రిల్ మాసంలోనో లేదంటే మే మాసంలోనో 3వ ఇన్‌స్టాల్‌మెంట్ రిలీజ్ కావాలి. కానీ ఈరోజు వరకు కూడా చాలా మంది రైతులకు 3వ ఇన్‌స్టాల్‌మెంటే రాలేదు. 25 శాతంలో సగం వచ్చింది. మిగిలిన సగం ఇప్పటివరకు రాలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారిచ్చిన మాట మేరకు వెంటనే రైతు రుణమాఫీ ఏకకాలంలో పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నది.

అదే విధంగా గౌరవ మంత్రివర్యులు SLBC విషయం గురించి చెప్పారు. మీరు పదేపదే ప్రతి సమావేశంలో చెబుతున్నదేమిటంటే మేం బ్యాంకువాళ్లకు చెప్పాం కాబట్టి వారు రైతులను ఇబ్బంది పెట్టరని చెబుతున్నారు. మేం నిన్న 200 మంది రైతులతో సదస్సు పెట్టినప్పుడు మాకు తెలిసిన విషయమేమిటంటే ఏ ఒక్క బ్యాంకరు కూడా వడ్డీ చార్జ్ చేయకుండా లేదు. అంతే కాకుండా వడ్డీ ఆలస్యంగా చెల్లించారనే నెపంతో 7 శాతానికి ఇంకొక 7 శాతం అదనంగా చార్జ్ చేశారు. ఉదాహరణకు APGVP కాజీపేట్ రైతులందరికీ 14 శాతం వడ్డీని చార్జ్ చేశారు. ప్రభుత్వం నుంచి 25 శాతం విడుదల చేయగా బ్యాంకర్లేమో 14 శాతం వడ్డీ మరియు క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియం చార్జ్‌తోబాటు బ్యాంకు చార్జీలు కూడా వసూలు చేశారు. రూ.1 లక్ష రుణమాఫీకి రూ.25వేలు ఇచ్చినప్పుడల్లా రూ.16వేలు అడ్జస్ట్ చేసుకొని ఆ రైతుకు రూ.11వేలు రుణం కింద లెక్క రాసుకున్నారు. ఉదాహరణకు ఇద్దరు రైతుల పేర్లు చెబుతాను. APGVP, కాజీపేట్ గొట్టం శ్రీనివాస్, మున్నూరు కాపు కులం, ధర్మపురం విలేజ్, ధర్మసాగర్ మండలం, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం. రెండవ పేరు సురేందర్ రెడ్డి, ధర్మపురి విలేజ్, ధర్మసాగర్ మండలం, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం. ఈ ఇద్దరు రైతులకు రుణమాఫీలో బ్యాంకు 14 శాతం వడ్డీని చార్జ్ చేయడంతోబాటు బ్యాంకు చార్జీలు, క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియం వసూలు చేయగా ఆ రైతుకు వచ్చింది కేవలం రూ.13వేలు. ముఖ్యమంత్రిగారేమో పదేపదే బ్యాంకు అధికారులకు చెబుతున్నామని అంటున్నారు. కానీ బ్యాంకులు మీ మాట పట్టించుకోవడం లేదు. అందువల్ల మీరు ఈ బ్యాంకులకు చెబితే ఎలాంటి ఇంపాక్ట్ లేదు. కాబట్టి ఇంకా రైతులను ఇబ్బంది పెట్టకండి. ముఖ్యమంత్రిగారేమో బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి మాసంలో ఉంటాయని చెబుతున్నారు. గత సంవత్సరం కూడా ఏప్రిల్ మాసంలో మంజూరైనప్పటికీ డిసెంబర్ మాసం వరకు కూడా ఆ నిధులు విడుదల కాలేదు. మీరు గతంలో మాట ఇచ్చిన విధంగా రైతుల రుణమాఫీ ఏకకాలంలో పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు కొన్ని మంచి సూచనలు చేశారు, వారికి నా ధన్యవాదాలు. We also share the anxiety equally and much

more than Mr.Uttam Kumar Reddy Garu. మేం రైతులకు ఇచ్చిన మాట గురించి వెనక్కిపోయే పరిస్థితే లేదు. రుణమాఫీ అనేది 35లక్షల మంది పైచిలుకు రైతులకు అందుతున్న సదుపాయం. ఇందాక ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ఇద్దరు రైతుల పేర్లు చెప్పారు. రాష్ట్రంలోని 35 లక్షల మంది రైతులకు ఇదే జరిగిందని మేం భావించడం లేదు. ఈ స్కీం రూ.17వేల కోట్లకు సంబంధించిన రుణమాఫీ. కాబట్టి ఎక్కడైనా తప్పు జరిగితే జరగవచ్చు. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పినట్లుగా మేం రైతులకు ఇచ్చిన హామీని మేం నిలబెట్టుకోవాలి. ఎక్కడైనా రైతులకు రుణమాఫీ విషయంలో ఎలాంటి ఇబ్బంది జరిగినట్లుగా గౌరవ సభ్యుల నోటీసుకొస్తే వెంటనే ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే రైతుమీద అదనంగా పడిన అదనపు వడ్డీని ప్రభుత్వమే భరిస్తుందని నేను హామీనిస్తున్నాను. ఆ విధంగా ఆదేశాలు కూడా జారీ చేయడం జరుగుతుంది.

రెండవది ఇన్‌పుట్ సబ్సిడీ గురించి కూడా చెప్పారు. ఇన్‌పుట్ సబ్సిడీ మరియు కరువు సహాయ చర్యలకు సంబంధించి అంటే కరువు ద్వారా ఏర్పడిన త్రాగునీటి ఎద్దడి కావచ్చు, పశుగ్రాసం కావచ్చు, రైతులకిచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ కావచ్చు మొత్తం కలిపి మన రాష్ట్ర ప్రభుత్వం అడిగింది రూ.3వేల కోట్ల పైచిలుకు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది మాత్రం కేవలం ఒక విడత కింద రూ.900 కోట్ల పైచిలుకు. ఆ అమౌంట్ రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల అయినప్పుడు రాష్ట్రంలో తీవ్రమైన త్రాగునీటి సమస్య ఉన్నది. కరువు గురించి గౌరవ ప్రధానమంత్రిగారు రెవ్యూకి పిలిచినప్పుడు కూడా చెప్పిందేమిటంటే మేం సుమారు రూ.1000 కోట్లు అడిగితే మీరు కేవలం రూ.100 కోట్ల చిల్లర ఇచ్చారు. దానిమీదనే మేం రూ.750 కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చిందని చెప్పాను. ఆరోజు ఉన్న ప్రాధాన్యత త్రాగునీటికి ఇవ్వాల్సిన పరిస్థితి కాబట్టి ఏప్రిల్ మాసంలో రైతులకు ఇచ్చినా లాభం ఉండదు గనుక తరువాత ఇవ్వమని చెప్పాం. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ రూ.703 కోట్లు ఇచ్చినట్లా లేదంటే ఇస్తారా అని అడిగారు. వీటికి సంబంధించి ఇప్పటికే ఆర్డర్స్ కూడా ఇచ్చాం, నాకు తెలిసి రూ.350 కోట్లు విడుదల కూడా అయింది. మిగిలిన అమౌంట్ కూడా త్వరలోనే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద చేరుతుంది. ఇందులో ఎవరికీ ఎలాంటి అనుమానం అవసరం లేదు.

ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు రైతుల ఆత్మహత్యల గురించి కూడా చెప్పారు. మీరు చెప్పిన దాని ప్రకారమే మీ నియోజకవర్గంలో ఆత్మహత్య చేసుకున్నది రైతు కాదు వ్యవసాయ కూలీ అని చెప్పారు. రైతు ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వమిచ్చే పరిహారం వేరుగా ఉంటుంది. రైతు కూలీ ఆత్మహత్య చేసుకుంటే ఇచ్చే పరిహారం వేరుగా ఉంటుంది. ఇటువంటి సంఘటనలకు సంబంధించి ఎక్కడైనా ఎక్స్‌గ్రేషియా చెల్లించాల్సినవి ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే తప్పకుండా ప్రభుత్వం కన్సిడర్ చేస్తుంది. మేం ఇచ్చిన ఆదేశాల ప్రకారం ముందుకు పోతాం.

రైతుల రుణమాఫీ ఏకకాలంలో చేయాలని అడిగారు. మా ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చెయ్యదని ఇదే శాసనసభలో పదేపదే చెప్పడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ డిమాండ్ ఉంటే ఉండొచ్చు కానీ మా పాలసీ మాత్రం అది కాదు. రైతు రుణమాఫీ ఏకకాలంలో కాకుండా నాలుగు విడతలుగా చేస్తామని చెప్పాం. మేం మూడు అంశాలను పెట్టుకున్నాం, ఆ మూడు గనుక సకాలంలో వస్తే తప్పనిసరిగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న డిమాండ్‌ను పరిశీలిస్తామని చెప్పాను. అందులో (1) పాయింట్ 5 FRBM ఎక్కువ కావాలని అడుగుతున్నాం, అది గనుక వస్తే (2) రూ.4,500వేల కోట్లు మనకు కమర్షియల్ ట్యాక్స్ బకాయిలు రావలసి ఉన్నాయి. అవి కూడా వచ్చినట్లైతే (3) భూమి అమ్మకాలు బడ్జెట్‌లో పొందుపర్చిన మేరకు జరిగితే అప్పుడు ప్రభుత్వానికి కొంత వెసులుబాటు వస్తుంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ డిమాండ్‌ను పరిశీలిస్తామని చెప్పాము. పాయింట్ 5 FRBM దాదాపు సగం ఆర్థిక సంవత్సరం గడచిన తరువాత వచ్చింది. ఆ వచ్చిన డబ్బును కూడా రైతు రుణమాఫీ కోసం వాడటం జరిగింది.

రెండవ విడత అదనంగా రూ.3వేల కోట్లు వస్తే నేను వెంటనే ఫైనాన్స్ సెక్రటరీని పిలిపించి ఆ రూ.2వేల కోట్లు ఇవ్వమని చెబితే ఇచ్చేయడం జరిగింది. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు అందలేదని చెప్పారు, అది కరెక్ట్ కాదు. ఈ విడతకు ఇవ్వాల్సిన మొత్తం రూ.4వేల కోట్లు కూడా ప్రభుత్వం విడుదల చేసింది. నా లెక్క ప్రకారం రైతులకు కూడా చేరిపోయింది. బ్యాంకర్లు మాకిచ్చిన రిపోర్టు ప్రకారం అడ్జస్ట్ చేశారు. ఇంకేమైనా చిన్నా, చితకా ఉంటే అది బ్యాంకులు చేసేపని. ఇంకేమైనా ఉంటే ఆర్థిక శాఖా మంత్రిగారు, వ్యవసాయ శాఖామంత్రిగారు చర్యలు తీసుకుంటారు.

**5.00 సా.** వచ్చే ఒకటిన్నర రెండు మాసాల్లో బడ్జెట్‌కు వెళ్తాము. ఆ సమయంలో చివరి విడత కూడా పూర్తవుతుంది. మీరు చెప్పినట్లుగా ఒక వేళ బ్యాంకులు ఇంప్లిమెంట్ చేయకపోవడం వల్ల రైతులపైన భారం పడినట్లైతే, పర్టిక్యులర్ బ్రాంచ్, పర్టిక్యులర్ బ్యాంకు, పర్టిక్యులర్ గ్రామానికి సంబంధించిన విషయాలను ఎవరైన శాసనసభ్యులు ప్రభుత్వం దృష్టికి, వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకురాండి. పదే పదే సభ్యులు ఈ అంశాన్ని ప్రస్తావిస్తున్నందున చివరి విడుత విడుదల చేసిన తరువాత పూర్తిగా ఒకసారి ఎస్ఎల్‌బిసి ల ద్వారా కానీ, లీడ్ బ్యాంకుల విధానంలో రెవ్యూ చేసి ఈ విధానంలో ఎన్ని ఇబ్బందులు వచ్చాయని తెలుసుకోమని వ్యవసాయ శాఖ మంత్రి గారికి ఆర్థిక శాఖ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఇంత పెద్ద మొత్తంలో మాఫీ చేసిన సందర్భంలో కూడా ఇంకా రెండు, మూడు వందల కోట్ల రూపాయలు రైతుల మీద భారం పడినట్లైతే వాటిని కూడా చెల్లించి రైతులను ఆదుకుందామని తెలియజేస్తున్నారు.

నిజామ్ షుగర్ ఫ్యాక్టరి విషయాన్ని ఏమి చేశారని గౌరవ సభ్యులు ఉత్తమకుమార్ గారడిగిన ప్రశ్నకు సమాధానం తెలియజేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉన్నది. ఆనాటి చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో వ్యవసాయ శాఖ మంత్రిగా ఉండి నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం చేయకూడదని గొడవ చేసిన వ్యక్తి ఈనాటి మన వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస రెడ్డి గారు. కానీ దురదృష్టవశాత్తు ఆనాడు ఆ ప్రభుత్వం ఎవరి మాటను వినకుండా దానిని ప్రైవేటైజేషన్ చేశారు. తదనంతరం తెలంగాణ ఉద్యమం నడుస్తున్న సమయంలో నేను కూడా బోధన్ వరకు వెళ్లి సభలో మాట్లాడినప్పటికీ వారు వినలేదు. 2004వ సంవత్సరంలో జరిగిన ఎలక్షన్స్‌లో ఆ పార్టి ఓడిపోయింది. ఆ సమయంలో మేము, కాంగ్రెస్ పార్టీ అలయెన్స్‌తో పోటి చేశాము. ఈ సంస్థను తెరిపించమని ఆనాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారిని అనేక సార్లు కోరాము, సోనియా గాంధీ గారికి కూడా తెలియజేశాము. ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గారికి రాసిన డి.ఒ లేఖలు కూడా ఉన్నాయి. ముఖ్యమంత్రి గారు కమిటీని ఏర్పాటు చేసి కమిటి నివేదిక ప్రకారం చేద్దామని తెలియజేశారు. ఆ కమిటి స్పష్టంగా రివైవ్ చేయాలని తీర్పు ఇచ్చింది. కానీ ఆ ప్రభుత్వం దానిని చేయలేదు. 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టి అధికారంలో ఉన్నది. చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం తరువాత ఇమ్మిడియేట్‌గా దానిని టేకోవర్ చేసుంటే అది నిలబడ గల్గేది. 10 సంవత్సరాల పాటు దానిని పట్టించుకోలేదు. ఆసియా ఖండంలోనే చాలా ప్రతిష్టాత్మకమైనదని, ఆసియా ఖండంలో ఒకప్పుడు పెద్దదని, తెలంగాణకు గర్వ కారణమని, బోధన్‌రైతుల పొల్లాల్లోరైలు పట్టాలు ఉన్నాయని చెప్పాను. 10 సంవత్సరాల పాటు సువర్ణావకాశం మీ చేతిలో ఉన్నప్పటికి మీరు ఆ దిశగా ప్రయత్నం చేయలేదు. ఈ క్రమంలో మెదక్, భోదన్, జహీరాబాద్ ప్రాంతాల్లోని 95 శాతానికి పైగాచెరుకు రైతులందరూ పత్తి, ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గు చూపారు.

డిప్యూటి స్పీకర్ నియోజకవర్గం, మెట్‌పల్లి ఎమ్మెల్యే విద్యాసాగర్ గారు ధర వ్యత్యాసం ఉందని పోరు పెట్టగా 58 కోట్ల రూపాయలు ఎక్కువ అయినా ఫరవాలేదని ఎమ్ఎస్‌పి ప్రకారం రైతులకు ధర ఇచ్చాము. ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు కావాలంటే వాటిని కూడా ఇప్పించడం జరిగింది. నిజామ్ షుగర్ ఫ్యాక్టరి యూనిట్ ఎఫెక్టీవ్‌గా పనిచేయాలంటే, పూర్వ వైభవంతో నడవాలంటే కనీసం 10 లక్షల మెట్రిక్ టన్నుల చెరుకు కావాలి. మూడు యూనిట్ల కింద కలిపి కూడా దాదాపు లక్ష మెట్రిక్ టన్నుల చెరుకు లేదు. ఇది ప్రాక్టికల్ ఫ్యాక్ట్. ఈ విషయాన్ని మేము ఎలక్షన్ మ్యానిఫెస్టోలో పెట్టలేదు. కడియం శ్రీహరి గారు మ్యానిఫెస్టో కమిటి ఛైర్మన్‌గా ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఏర్పడితే నిజామ్ షుగర్ ఫ్యాక్టరిని తెరిపించాలనే అభిప్రాయం మాకు ఉన్నదని చెప్పాము. కానీ, మేము కమిట్‌మెంట్ ఇవ్వలేదు. It is there. తదనంతరం నేను పుట్టిన మెదక్ జిల్లాలోనే ఆ ఫ్యాక్టరి ఉన్నందున వ్యవసాయ శాఖ మంత్రి గారిని, డిప్యూటి స్పీకర్ గారిని, విద్యాసాగర్ గారిని, తదితర ఎమ్మెల్యేలను, ఎమ్‌పిలను, రైతులందరిని పిలిపించుకొని ఆలోచన చేశాము. నేను చాలా సంవత్సరాలుగా సభలో ఉన్నాను. జానారెడ్డి గారు కూడా మంత్రిగా వ్యవసాయ శాఖ నిర్వహించారు. వారికి కూడా ఆ బాధలు తెలుసు. ప్రతి సంవత్సరం షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం గిట్టుబాటు ధర ఇచ్చేది కాదు, రైతులందరూ రోడ్లపైకి వచ్చి ధర్నాలు

చేసేవారు. ఆ ఫోటోలు పేపర్లల్లో వచ్చేవి. చెరుకు కొట్టే వారు లేకపోవడం వల్ల మెదక్ దగ్గర ఒక రైతు పంటను కాల్చేసుకోవడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో చెరుకు రైతుల గురించి మేమే గొడవ చేశాము.

మహారాష్ట్ర లోని చెరుకు ఫ్యాక్టరీలు కోఆపరేటివ్ సొసైటీల రూపంలో పని చేస్తున్నాయి. ఆ సొసైటీల వారు కొత్త వంగడాలను అభివృద్ధి చేసి 100-130 టన్నులు ఉత్పత్తి చేస్తున్నారు. మన ఎన్ఎస్ఎఫ్ కింద ఉన్న రైతులు చాలా గొప్పగా పంట పండించినా కూడా 40 టన్నులకు మించదు. 30-35 టన్నులు మామూలుగా వస్తుంది. మామూలు రైతుకు 20-25 టన్నులు మాత్రమే వస్తుంది. మహారాష్ట్ర విధానాలను తెలుసుకుందామని మన రైతులు ఆ ప్రాంతానికి వెళ్తే అక్కడి కూలీలు మీరు రైతులా, మీరు పంటలు పండిస్తారా, పంటలు పండించే బదులు కూలీ పని చేసుకొని బ్రతకొచ్చు కదా అని మన రైతులను ఎగతాళి చేశారు. రైతులందరితో స్వయంగా నేను రెండు, మూడు గంటలు మాట్లాడి, మా ఇంట్లోనే అందరికి భోజనం పెట్టాను. తెలంగాణ రాష్ట్రం వచ్చినందున, ఈ ఫ్యాక్టరీ నిజాం హిస్టారికల్ పేరు మీద ఉన్నందున దానిని కాపాడుకోవాలని ప్రయత్నం చేశాను. ఒక వేళ రైతులే ఫ్యాక్టరీని నిర్వహించుకోవడానికి సిద్ధంగా ఉంటే 200-250 కోట్లు ఖర్చు చేసైనా ఫ్యాక్టరీ అందిస్తామని తెలియజేశాము. రైతులకు ఉత్సాహం రావాలనే ఉద్దేశంతో వ్యవసాయ శాఖ మంత్రి గారు స్వయంగా 400 రైతులను మహారాష్ట్రకు తీసుకువెళ్లి, ఆ ప్రాంతంలోని సొసైటీలతో మాట్లాడించారు. అక్కడి నుండి వచ్చిన తరువాత ప్రభుత్వమే ఆ ఫ్యాక్టరీని నడపాలని, మేము మాత్రం నడపమని రైతులు చెప్పారు. ప్రభుత్వం నడపడం సాధ్యం కాదు. మహారాష్ట్రలోని కోఆపరేటివ్ యూనిట్లు, ఫార్మర్ యూనిట్లు నడుపుకున్న విధానంలో నడుపుకున్నట్లైతే మీరు సొసైటీల ద్వారా నడుపుకున్నట్లైతే అక్కడి లాగానే సక్సెస్ అవుతాయని చెప్పాము. ఈ అంశం ఏమైనా సాధ్యపడుతుందేమోనని వాటిని నేనే స్వయంగా డీల్ చేశాను. అన్ని ప్రాంతాల్లోని రైతులు ఆ ఫ్యాక్టరీలను నిర్వహించుకోవడానికి విముఖత చూపారని స్పష్టంగా తెలియజేస్తున్నాను. ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసి దానిని రైతులకు అప్పగిస్తామని, ఇప్పుడు ఉన్న దానిని వారి దగ్గర నుంచి తీసుకొని వారికివ్వాల్సిన డబ్బులు వాళ్లకిచ్చి దానిని టిప్‌టాప్, ఓవర్ హాలింగ్ చేసి ఇస్తామని, వచ్చే పంటను నడుపుకోవడానికి కావాల్సిన 10-20 కోట్ల రూపాయలను కూడా ఖర్చు చేసి మంచిగా అప్పచెబుతామని తెలియజేశాము. రైతులు ముందుకుస్తారేమో అని ఆశించి ఆ విధంగా చెప్పినప్పటికి ఏ ఒక్కరూ కూడా ముందుకు రాలేదు, మేము చేయం, మా వల్ల కాదని చెప్పారు.

ఆ తరువాత డిప్యూటి స్పీకర్, విద్యాసాగర్ గారు, వ్యవసాయ శాఖ మంత్రి గారు పలు దఫాలు నాతో మాట్లాడినప్పుడు రైతులకు ఆసక్తి లేని ఈసందర్భంలో యూనిట్ పూర్తిగా నడవడానికి కావాల్సిన చెరుకును మరల తీసుకురావడం సాధ్యం కాదని, నష్టాలపాలవడం జరుగుతుందని చెప్పి ఆ చాప్టర్‌ను క్లోజ్ చేయమని చెప్పాను. గవర్నమెంట్ పాలసీగా, రాష్ట్రముఖ్యమంత్రిగా నిజాం షుగర్ ఫ్యాక్టరీని రివైవ్ చేయడానికి సిన్సియర్ ఎఫర్ట్స్ చేశాము. ఈ రోజు రైతులు సిద్ధంగా లేనందున ఆ చాప్టర్‌ను క్లోజ్ చేస్తున్నాము. నిజామ్ షుగర్ ఫ్యాక్టరీని రివైవ్ చేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. రైతుల సిద్ధంగా లేనందున మేము మేము దానిని చేపట్టడానికి సిద్ధంగా లేమని తెలియజేస్తున్నాను.

( అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ముఖ్యమంత్రి గారు ఈ సబ్జెక్టు గురించి పూర్తిగా వివరించినందున ఈ సబ్జెక్టును ఇంతటితో ముగించి బిల్స్‌ను చేపడుదాము.

( అంతరాయం)

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారికి ఏమైనా ఆలోచన కలుగుతుందేమోనని సూచన, విజ్ఞప్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఆలోచన చేశాం కాని కమిట్‌మెంట్ చేయలేదని మీరు చెబుతన్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు. మీరు ఆలోచన చేస్తున్నారనే ఉద్దేశంతో, మీరు ప్రయత్నం చేసి, పర్స్యూ చేసి మీ ఆలోచన పూర్తై మీరు అభినందివ పడాలి. మేము మీరు చేస్తున్న ఆలోచనను మేము పర్స్యూ చేయలేదనే అపోహ మా మీద నుంచి పోవాలని నిజాం షుగర్ ఫ్యాక్టరీ గురించి వివరించడం జరిగింది.

**5.10 సా.** నిజాం షుగర్ ఫ్యాక్టరీ గురించి ఇంత వరకు మేము వివరించడం జరిగింది. రైతులు కోఆపరేటివ్‌గా నడుపుకోడానికి కొంత మంది సిద్ధంగా ఉన్నారని ఆ ప్రాంతంలో ఉన్న సభ్యులు చెబుతున్నారు. ఆ రైతాంగానికి ప్రత్యేక అవకాశాన్ని ఇచ్చి వారిని సమావేశ పరిచి చర్చించి ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది కాబట్టి, మీ మాట ప్రకారం ఆ విధంగా చేస్తారా లేదా అనే విషయాన్ని చెప్పి మీ ఆలోచనను పూర్తి చేయండని చెబుతున్నాను. ఋణ మాఫీ విషయంలో కొన్ని క్లారిఫికేషన్స్ ఇవ్వగలిగారు, కొన్నింటికి అటు, ఇటు సమాధానం చెప్పారు. ఆ విషయం అందరం అర్థం చేసుకోవాలి. ప్రధానంగా రెండు విషయాలను చెప్తాను. నాల్గవ విడత ఋణ మాఫీ రైతులకు సంబందం లేకుండా ప్రభుత్వం చెల్లించడానికి హామీ ఇచ్చింది. తద్వారా రైతులు నేరుగా తమ లోన్లను రెన్యువల్

చేసుకుని ఋణం పొందుటకు అవకాశం కల్పించింది, అయిపోయిందన్నట్టుగా చెప్పారు. ఇది ఆర్‌బిఐ గైడ్‌లైన్స్‌కి సంబంధించిన విషయం కాబట్టి, ఆర్‌బిఐ ప్రతినిధిని పిలిపించి వారితో మాట్లాడి నాలుగవ విడతకు సంబంధించిన ఋణ మాఫీ వెంటనే మొదలు పెట్టండి. నాలుగు విడతలకు సంబందించిన వడ్డీని కడతామని మీరు ఇప్పుడే రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు వేసిన వడ్డీ వివరాలను ప్రభుత్వానికి సబ్‌మిట్ చేయమని బ్యాంకర్స్‌కు ఆదేశించి సంబంధిత వివరాలను తెప్పించుకుంటే రైతులు సంతోషిస్తారు.

రైతులు గందరగోళంలో పడకుండా ఉండడానికి, ప్రభుత్వానికి మంచి పేరు రావడానికి ముఖ్యమంత్రి గారి నిధి ద్వారా రైతులకు ఒక్క విడతలో ఋణ మాఫీని పూర్తి చేసినట్లైతే మీ వాగ్దానం పూర్తి చేసినట్లు అవుతుంది, రైతులకు న్యాయం చేసినట్లు అవుతుంది. మార్చి నెలలోపు అంటే బడ్జెట్ సమావేశాల లోపు ఋణ మాఫీ చేసినట్లైతే ముఖ్యమంత్రి ఒక్క విడతలో ఋణ మాఫీ చేశారని రైతుల నుండి అభినందనలు వస్తాయి. ఈ మూడు విషయాలపై ముఖ్యమంత్రి గారు క్లారిఫై చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, జానా రెడ్డి గారు మూడు విషయాలని అన్నారు. నాకైతే రెండు విషయాలే అర్ధమయ్యాయి. ఒకటి నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబందించిన విషయం, రెండవది ఋణ మాఫీ. మేము కుండ బద్దలు గొట్టినట్లు అనేక సభలలో చెప్పాము. టిఆర్ఎస్ ప్రభుత్వ పాలసీ ప్రకారం ఒక్క విడతలో మేము ఋణ మాఫీ చేయదలచుకోలేదు. ప్రభుత్వానికి ఉండే ఆర్థిక వెసులుబాటును దృష్టిలో పెట్టుకుని చేస్తాము. ఎవరో డిమాండ్ చేశారని చేయము. మీరు డిమాండ్ చేస్తే మేము రైతు ఋణ మాఫీ చేయలేదు. మేము స్వయంగా అనుకున్నాము కాబట్టే చేశాము. మా పద్ధతి ప్రకారం ఋణ మాఫీ చేశాము. మీ డిమాండ్లు లక్షా తొంబై ఆరు ఉంటాయి. ప్రతీది మేము పాటించాల్సిన అవసరం లేదు. రైతులకు చేసిన వాగ్దానం ప్రకారం వారికి పరిపూర్ణంగా ఋణ మాఫీ చేస్తాము. ఇప్పటికి 75శాతం ఋణ మాఫీ జరిగిపోయింది. మిగిలింది 25శాతం మాత్రమే. దేశంలో పెద్ద నోట్లు రద్దు అయ్యాయి కాబట్టి తప్పకుండా కొంత ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది. ఇక ముందు ఏ మార్పులు వస్తాయో జనవరి మాసంలో ప్రస్ఫుటమవుతాయి. కాబట్టి, కొంత ఆదాయం తగ్గుతుందని అంచనాలు వస్తున్నాయి. ఈ సమయంలో ఇంకా సాధ్యం కాదని ప్రజలు కూడా అర్థం చేసుకోవాలి. మేము చెప్పిన ప్రకారం నాలుగు విడతల ఋణ మాఫీ చేస్తాము. జానా రెడ్డి గారు చెప్పిన రెండవ సూచన వంద శాతం కరెక్ట్ దానిని మేము పాటిస్తాము. తప్పకుండా వారి అభ్యర్థనను గౌరవిస్తాము. రైతు వారీగా 35లక్షల మందికి ఫైనల్‌గా నాలుగవ ఋణ మాఫీ అయిన తరువాత నేనే స్వయంగా ఉత్తరం వ్రాస్తాను. వ్రాసే క్రమంలో మా గౌరవానికి సంబంధించింది కాబట్టి, ఇన్ బిట్వీన్ బ్యాంకుల పొరపాటు వలన ఎక్కడైనా రైతుల మీద వడ్డీ భారం పడి ఉంటే వంద శాతం ప్రభుత్వమే భరిస్తుంది. తప్పు మాది కాకుండా బ్యాంక్ చేసినప్పటికీ మేమే చెల్లిస్తాము. ఆర్థిక శాఖ మంత్రి గారు, వ్యవసాయ శాఖ మంత్రి గారు అందరి బ్యాంకర్లతో మొత్తం రివ్యూ చేస్తారు. ఒకవేళ ప్రభుత్వ దృష్టికి రాకపోతే ఏ నియోజక వర్గంలో, ఎక్కడ మీ దృష్టికి వచ్చినా ఆ జాబితాను మీరు కూడా అందజేయండి కచ్చితంగా రైతులకు న్యాయం చేస్తాము.

నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబందించి నాకు ఉన్న వ్యక్తిగత సెంటిమెంట్‌తో, చిత్తశుద్ధితో, ఉద్యమం కోసం పని చేసిన నాయకునిగా హృదయపూర్వకంగా ప్రయత్నం చేశాను. రైతులు సిద్ధంగా ఉన్నారని జీవన్ రెడ్డి గారు చెప్తున్నారు. నేను సభా సాక్షిగా జీవన్ రెడ్డి గారిని ఛైర్మన్ పదవి స్వీకరించమని రిక్వెస్ట్ చేస్తున్నాను. వారు సిద్ధపడితే టేకోవర్ చేయడానికి ఎంత డబ్బు అయినా సరే భరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వివిధ కార్యక్రమాలకు బ్యాంక్‌లను లోన్లు అడుగుతాము. డి-మానిటైజేషన్ వలన ఇబ్బంది వస్తుందనే ఉద్దేశంతో ఈ మధ్యకాలంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి ఇరిగేషన్ కోసం ఆంధ్ర బ్యాంక్ వారిని పిలిచి లోన్ అడిగితే ఇప్పటికే రూ.131కోట్ల ఋణం ఉంది. ఇది ప్రైవేటు సంస్థ అయినప్పటికీ 49శాతం ప్రభుత్వానికి కూడా సంబంధం ఉంది కాబట్టి, రూ.131కోట్ల విషయం తేలిన తరువాత డబ్బు ఇస్తానని అన్నారు.

**5.20 సా.** అధ్యక్షా, This way or that way లో వెళ్లైనా సమస్యను తేల్చవలసిన అవసరం ఉంది. జీవన్ రెడ్డి గారితో నా ప్రార్థన. మీరు, విద్యాసాగర్ రావుగారు, విప్ కొప్పుల ఈశ్వర్ గారు మీరందరూ కలసి, మాపై సంపూర్ణమైన విశ్వాసం ఉంటే, మీరే రైతులకు నాయకత్వం వహించండి. ఆ అధ్యక్ష పదవి ఇస్తాను. రైతాంగాన్ని తమకు తామే సొసైటీగా ఏర్పడి ఫ్యాక్టరీని నడుపుకోవడానికి సిద్ధంగా ఉండి, ప్రభుత్వానికి ఆ విషయాలు గుదిబండగా కాకుండా ఉంటే, తప్పకుండా ప్రభుత్వం ఈ విషయాన్ని టేకోవర్ చేస్తుంది. ఆల్ పార్టీ కమిటీని వేసి, ప్రైవేట్ వారికి ఎంత డబ్బులు ఇవ్వాలో నిర్ణయించి, ఆ డబ్బును ఇచ్చేద్దాము. ఫ్యాక్టరీని హ్యాండోవర్ చేసుకుందాము. కంపెనీని రివైవ్ చేసి, ఓవరాలింగ్ చేసి, రైతులు ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా, దానిని తయారు చేసి రైతులకు ఆ ఫ్యాక్టరీని అందచేద్దాము. ఫ్యాక్టరీని టేకోవర్ చేస్తే ప్రభుత్వంపై రెండువందల

కోట్ల రూపాయలు భారం పడ్డా పర్వాలేదు. ఫ్యాక్టరీని రివైవ్ చేస్తే మాత్రమే సరిపోదు. ఫ్యాక్టరీ కెపాసిటీ క్రష్షింగ్ కోసం కేన్‌ను కూడా రైతులు వేయాలి. రైతులకు లోన్స్, సీడ్స్‌ను ఇప్పించాలి. రైతులు ఒప్పుకుంటే మహారాష్ట్ర రాష్ట్రం నుంచి కొత్త వంగడాలను తీసుకువద్దాము. ఈ విషయంపై మా ప్రభుత్వం నెగెటివ్‌గా లేము. ఈ గడిచిన రెండు సంవత్సరాల్లో డిప్యూటీ స్పీకర్‌గారు ఈ విషయాన్ని ముప్పైసార్లు అడిగుంటారు. ప్రభుత్వంపై రూ.58కోట్లు భారం పడ్డా కూడా దీనిని ఇప్పించాము. We are not negative to re-open the NSF. రైతులు అక్కడ సిద్ధంగా ఉంటే, Yes. We are ready. ఫ్యాక్టరీ యొక్క సాధకబాధకాలను సభ దృష్టికి తెచ్చాను. రైతులు అక్కడ సిద్ధంగా ఉండి ప్రభుత్వంపై భారం పడకుండా ఉంటే, ఇబ్బందులు రాకుండా ఉంటే, ఎంత డబ్బైనా ఇప్పుడు దాని కోసం పెడదాము. ఆల్ పార్టీ కమిటీని ఏర్పాటు చేసి ప్రైవేట్ వారితో మాట్లాడండి. వారే దీనిని నడుపుతారా, లేక ప్రభుత్వానికే నడుపుకునే బాధ్యతలను ఇస్తారా, ఒకవేళ ప్రభుత్వానికి ఇస్తే ఏ ధరకు ప్రభుత్వానికి ఇస్తారో, అప్పుడు ఈ విషయాన్ని కమిటీ నిర్ణయించిన మేరకు అవలంబించి, దానిని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేద్దాము.

(కొంతమంది టిఆర్ఎస్ సభ్యుల నుంచి హర్షధ్వానాలు )

MR.SPEAKER: Now, let us take up the four Police Commissionerate Bills together.

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, ప్రభుత్వం ఒకటి, రెండు విషయాలను అంగీకరించి వాటిని పూర్తి చేస్తామని చెప్పినందుకు సంతోషంగా ఉందని తెలియజేస్తూ, వాటిని అమలు చేసే విధంగా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక విడత రుణ మాఫీ ఒకేసారి అందించే విధానాన్ని పూర్తి చేస్తే బాగుంటుందనే అంశాన్ని ప్రభుత్వానికి ఎంత విజ్ఞప్తి చేసినా కూడా ఆ విషయాన్ని స్వీకరించనందుకు చాలా బాధ కలుగుతున్నది. కనుక ఈ విషయమై నిరసన తెలుపుతూ ప్రొటెస్ట్ తెలుపుతూ వాకౌట్ చేస్తున్నాము.

(At this juncture the Hon'ble Members belonging to Congress-I Party walked out.)

శ్రీ కె. చంద్రశేఖర రావుః అధ్యక్షా, గత ప్రభుత్వం కంటే, టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకోసం తీసుకున్న చర్యల గురించి వ్యవసాయ శాఖ మంత్రి గారు వివరించారు. మైక్రో ఇరిగేషన్ విషయంలో దళితులకు వందశాతం సబ్సిడీ ఇస్తున్నాము. ఒక హెక్టారు ఉన్న దానిని తీసివేసి అన్‌లిమిటెడ్ చేశాము. గిరిజన రైతులకు వందశాతం సబ్సిడీ, బిసి వర్గాలకు 90శాతం సబ్సిడీ, ఓసి 80శాతం సబ్సిడీ ఇస్తున్నాము. కాంగ్రెస్ వాళ్లు రైతులకు అందించిన వాటికన్నా మా ప్రభుత్వం అనేక రెట్లు ఎక్కువగా ఇస్తున్న విషయం ప్రజలకు తెలిసిన విషయం. రైతాంగం ఎన్ని దరఖాస్తులు ప్రభుత్వానికి పెట్టారో, వాటిని రూ.1100కోట్లతో ఈ ఆర్థిక సంవత్సరంలోనే క్లియర్ చేస్తున్నాము. పాలీ హౌస్ కల్టివేషన్ కోసం కాంగ్రెస్ హయాంలో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. కేంద్రంలో 50శాతం ఇస్తుంటే, దానిని ఇక్కడ రైతులకు ఇచ్చారు. వాళ్ల పాలనలో వారు స్యాంక్షన్ చేసింది కేవలం వంద ఎకరాలు మాత్రమే. వ్యవసాయం శాఖ మంత్రి గారు రెండు సంవత్సరాల్లో స్యాంక్షన్ చేసింది వెయ్యి ఎకరాలు. హైదరాబాద్ చుట్టూ రైతులు లక్షల రూపాయల రైతాంగాన్ని సాధిస్తున్నారు. రూ.15వేల కోట్లు రుణాలు మాఫీ చేసాము. భారతదేశ చరిత్రలో ఏ దేశం ఇంత పెద్ద మొత్తంలో రైతాంగ రుణ మాఫీ చేయలేదు. విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని 75శాతం ఇంప్లిమెంట్ చేశాము. కేవలం 25 శాతం మాత్రమే రుణ మాఫీని బడ్జెట్‌లో కేటాయించి, మాఫీ చేస్తామని తెలిపాము. బ్యాంకుల తప్పు వల్ల రైతులకు వడ్డీ కట్టాల్సిన పరిస్థితులు ఏర్పడితే వాటిని కూడా ప్రభుత్వం కడుతుందని చెప్పాము. వ్యవసాయ రంగం, రైతులు సంక్షోభంలో పడ్డారని వారన్నారు, సంక్షోభంలో పడ్డది కాంగ్రెస్ పార్టీ వారి మానసిక స్థితి పరిస్థితి వల్ల తెలుస్తోందని తెలియజేస్తున్నాను.

(కొంతమంది టిఆర్ఎస్ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

మిషన్ కాకతీయ పుణ్యమా అని చెరువులు నీళ్లతో నిండి కళకళలడుతున్నాయి. మత్స్యకారులను కాపాడుకోడానికి రూ.100కోట్లు ఖర్చు పెట్టి 40కోట్ల చేప పిల్లలను చెరువుల్లో వేసినాము. మత్స్యకార్మికులు ఆనందంతో ఉన్నారు. ఈ విధంగా వ్యవసాయం, వ్యవసాయేతర శాఖల్లో బ్రహ్మాండంగా కార్యక్రమాలు జరుగుతూ ఉంటే, లేని పోని విధంగా కృత్రిమ సంక్షోభాన్ని వారి మనసులో సృష్టించుకుని మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధినేతగా ఇంత పాజిటివ్‌గా చెబుతున్నా కూడా కేవలం రాజకీయ దురుద్దేశంతో చేసిన వాకౌటే తప్ప వేరే ఏమి కాదనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరుతున్నాను.

## ప్రభుత్వ బిల్లులు

### 1. కరీంనగర్ (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016

### (ఎల్.ఎ.బిల్లు నెం.15/2016)

### 2. నిజామాబాద్ (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016

### (ఎల్.ఎ. బిల్లు నెం.16/2016)

## 3.రామగుండం (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016

## (ఎల్.ఎ. బిల్లు నెం.17/2016)

## 4. సిద్ధిపేట (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016

## (ఎల్.ఎ. బిల్లు నెం.18/2016)

(ఆమోదించబడినవి)

MR. SPEAKER: Now, let us take up the four Police Commissionerate Bills together. I request the Hon'ble Home Minister to move motion and explain the salient features of the four Bills.

SRI NAINI NARASIMHA REDDY: Sir, I beg to move:

"That the Karimnagar (Metropolitan Area) Police Bill, 2016 be taken into consideration."

MR. SPEAKER: Motion moved.

SRI NAINI NARASIMHA REDDY: Sir, I beg to move:

"That the Nizamabad (Metropolitan Area) Police Bill, 2016 be taken into consideration."

MR. SPEAKER: Motion moved.

SRI NAINI NARASIMHA REDDY: Sir, I beg to move:

"That the Ramagundam (Metropolitan Area) Police Bill, 2016 be taken into consideration."

MR. SPEAKER: Motion moved.

SRI NAINI NARASIMHA REDDY: Sir, I beg to move:

"That the Siddipet (Metropolitan Area) Police Bill, 2016 be taken into consideration."

MR. SPEAKER: Motion moved. Now, discussion on consideration of the four Bills.

(Interruptions)

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, పోలీసు కమీషనరేట్ల పద్ధతిని అనుసరించడం వల్ల అర్బన్ పోలీసింగ్ సత్వర నిర్ణయాలను తీసుకోవడం, ఏకీకృత సాధన బలగాల సేవలు శీఘ్రంగా చట్టాలను అమలు పరచడం, బహుళ నియంత్రణ యంత్రాంగం లభ్యంగా ఉంటుంది. కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అతని సహచర అధికారులకు మినిస్టీరియల్ అధికారులు ఉంటాయి. సీనియర్ పోలీసు అధికారి కమీషనర్‌గా నియమించబడతాడు. దీని వల్ల శాంతిభద్రతలు కాపాడడం, నేర నిరోధనా, పరిశోధనా, నగరీకరణ వల్ల వచ్చిన ట్రాఫిక్ సమస్యలు నివారణకు కమీషనరేట్ ఎంతగానో ఉపయోగపడుతుంది. శాంతి భద్రతల నిర్వహణలో సాయుధ చట్టాలు, పేలుడు పదార్థాలు తదితర అంశాలను నిర్వహించడంలో ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. పోలీసు కమీషనర్లకు వారి సహచర అధికారులకు లైసెన్స్‌లు ఇచ్చే అధికారాలు లభ్యమవుతాయి. కమీషనరేట్ల వల్ల అత్యధిక ఉపయోగ సాధనాలు మరియు ప్రత్యేకతలు లభిస్తాయి. సీనియర్ పోలీస్ అధికారులు మరింత దగ్గరగా విధులను పర్యవేక్షించడానికి అవకాశం లభిస్తుంది. పోలీసు వివరాలపై మరింత దృష్టిని కేంద్రీకరించడమే కాక ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసుకుని సుశిక్షితులైన ట్రాఫిక్ సిబ్బందిని నియమించుకోవడం జరుగుతుంది.

**5.30 సా.** కమీషనరేట్‌లో త్వరితగా స్పందించే అధునాతన పోలీస్ కంట్రోల్ రూమ్ ఉంటుంది. మరియు తగిన వాహనాలు మోటార్ సైకిళ్లు లభ్యంగా ఉంటాయి. నైపుణ్యం కలిగిన క్రైమ్ బ్రాంచ్ ఉంటుంది. నేర పరిశోధన చేయడానికి ప్రత్యేక పోలీసు బృందాలు లభ్యంగా ఉంటాయి. క్రైమ్ బ్రాంచ్‌లో హత్యలు బందిపోటు దొంగతనాలు కన్నపుదొంగతనాలను పరిశోధించే ప్రత్యేక బృందాలు ఉంటాయి. నేరాలను నియంత్రించడానికి నగర పౌరులతో ప్రత్యేక సంబంధాలు పెట్టుకోవడానికి ప్రమాణికరమైన చక్కని వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ టి.జీవన్‌రెడ్డి: గౌరవ హోంశాఖా మాత్యులు నూతన జిల్లాలు ఏర్పాటైన సందర్భంలో పోలీసుశాఖ వారి బాధ్యత నిర్వర్తించే విధంగా వారి అధికారాలను పెంచే విధంగా కమీషరేట్లు ఏర్పాటు చేయడం జరిగిందనే భావన వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం అధికార వికేంద్రీకరణలో భాగంగా పరిపాలన సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజానికానికి పాలనా యంత్రాంగం సన్నిహితంగా ఉండడంలో భాగంగా నూతన జిల్లాలను ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసు వ్యవస్థకు వచ్చే సరికి డీసెంట్రలైజేషన్ నుంచి సెంట్రలైజేషన్ వైపు పయనిస్తున్నట్లు కనబడుతున్నది. ఉదాహరణకు రామగుండం పోలీసు కమీషనరేట్‌ను తీసుకుంటే ఇటు పెద్దపల్లి జిల్లా, అటు మంచిర్యాల జిల్లా రెండు జిల్లాలను కలుపుతూ ఈ కమీషనరేట్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. రామగుండం కాకుండా వరంగల్ కమీషనరేట్‌కి సంబంధించిన బిల్లును ఇందులో పాస్ చేశారో లేదో తెలియదు కానీ, ఇందులో కొంత మేరకు జనగాం జిల్లాను కలిపినట్లుగా నాకు సమాచారం వచ్చింది. ప్రభుత్వం ప్రజలకు రక్షణ

కల్పించడమే కాకుండా పౌర హక్కులను అణచి వేసే విధంగా కమీషనరేట్‌కు హక్కులు కల్పిస్తూ సాధారణ ప్రజానికంపై ఆంక్షలు విధిస్తున్నారు.

(మేడమ్ డిప్యూటి స్పీకర్ అధ్యక్షత స్థానంలో ఉన్నారు)

సాధారణంగా జిల్లా సూపరింటెండ్‌కు మెజిస్ట్రీరియల్ పవర్స్ ఉండవు. కలెక్టర్‌కు మెజిస్ట్రీరియల్ పవర్స్ ఉంటాయి. ఎప్పుడైన అవసరం అనుకున్న సమయంలో ఎస్.పిగారు కలెక్టర్ గారికి నివేదించి ఉత్తర్వులు తీసుకోవడం జరుగుతుంది. ఇప్పుడు ఏమవుతుందంటే కలెక్టర్‌గారికి ఉన్నపవర్స్‌ను కమీషనర్‌గారికి డెలిగేట్ చేయడం ద్వార, కమీషనర్‌గారు బిసైడ్ కమీషనర్ ఆఫ్ పోలిస్ మరియు అడిషనల్ మెజిస్ట్రేట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇటువంటివన్నీ స్వతంత్రంగానే నిర్ణయం తీసుకునే అవకాశం ఏర్పటుతుంది. పోలీసు వారు తమ బాధ్యతను నిర్వర్తించడం లో ఎక్కడైతే ఎక్సీడ్ కావడం జరుగుతుందో వాటిని పర్యవేక్షించే అవకాశం జిల్లా రెవెన్యూ యంత్రాంగం కలెక్టర్‌ను కోరుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ అని పేర్కొన్నారు. ఈ విషయం ఇంకా ఎక్కువ ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ట్రాఫిక్ ఆంక్షల వలన ప్రజలు ఇప్పటికే చాలా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలల్లో పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో మీకు తెలియంది కాదు మీరు మీ ప్రాంతంలో గమనిస్తూ ఉంటారు. సాయంత్రం ఐదు, ఆరు గంటలు వెంటనే అయిపోతుంది. వాహనాల చెకింగ్ అని రోడ్డు మీద ఎక్కడ చూసినా పోలీస్ అధికార యంత్రాంగం కనిపిస్తుంది. ప్రతి నెల రెండు లక్షల రుపాయల పెనాలిటీలు విధిస్తున్నారు. సాయంత్రం వేళల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆటో ఓనర్లకు ట్యాక్స్ మినహాయింపు ఇవ్వడం జరిగింది. సంవత్సరానికి రూ.1000, రూ.1500 లు మాఫీ ఇచ్చింది. ఆటోలో ఎక్కువ మంది ఎక్కినప్పుడు ఓవర్ లోడ్ అని రూ.500 పెనాలిటీలు రాస్తున్నారు. వాహనాలు చెకింగ్ అవుతుంటే ఇటు కిలోమీటరు, ఆటు కిలోమీటరు వాహనాల ఆగి ఉంటున్నాయి. కమీషనర్ పరిధిలో ఒక గ్రామాన్ని సెలక్ట్‌చేసుకొని ఆ విలేజ్‌ను మొత్తం రౌండ్‌ఆప్ చేసి మొత్తం గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిని సర్వే చేస్తున్నారు. మీరు అనుకున్నట్లు ఎవరైన నేరస్తులు ఉంటే మీరు వెలికితీయండి అందులో తప్పులేదు. ఉదాహరణకు ఒక పాత మోటార్ సైకిల్ ఉంటుంది. దానికి ఇన్సూరెన్స్ ఉండదు, అటువంటి వాటికి కూడ పెనాల్టిగ రాసి వెళుతున్నారు. ఒక వేళ ఆ పేపర్లు లేకపోతే ఒక నెలరోజులు సమయం ఇచ్చి మీరు పేపర్లు రెన్యూవల్ చేసుకోమని చెప్పండి బాగుంటుంది. ఈ విధంగా నాకాబందీ రౌండప్ ద్వారా సామాన్య ప్రజానికం ఆందోళనకు గురవుతున్నారు. సాధారణ పరిస్థితి ఏ విధంగా ఉందనే విషయాన్ని నేను చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. ప్రజాసమస్యల పట్ల స్పందించడం ఒక ప్రజాప్రతినిధి మాత్రమే కాదు. ప్రజాసంఘాలకు కూడ బాధ్యత ఉంటుందని చెబుతున్నాను. ఆ విధంగా ప్రశ్నిస్తున్న ప్రజాసంఘాలను అణచివేయడానికి ఇవాళ కమీషనరేట్‌ను ఏర్పాటు చేసినట్లు కనబడుతుంది. పోలీసు యంత్రాంగానికి ఉన్న అధికారాలు చాలు. మరిన్ని అధికారాలు కట్టబెడితే వారు మన చేతులు కూడా దాటిపోతారు. ఉదాహరణకు డ్రంక్ అండ్ డ్రైవింగ్‌ను కంట్రోల్ చేయాలి. ప్రభుత్వమే త్రాగమని చెబుతుంది.

**5.40 సా.** ప్రభుత్వమే తాగమని చెబుతోంది. నువ్వు తాగకపోతే ప్రభుత్వం నడవదని ప్రభుత్వమే ప్రోత్సహించుకుంటూ... వాస్తవాలు జరిగిన విషయాలు చెబుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావుః జీవన్ రెడ్డి గారు మీరు ఏమి చెప్పదలుచుకున్నారు. బాగా త్రాగి బండి నడపండి, అలా నడిపినా పోలీసులు మాత్రం ఏమనకూడదు, ప్రజల ప్రాణాలు పోయినా పరవాలేదు, ఆక్సిడెంట్లు అయినా పరవాలేదని మీరు చెప్పదలుచుకున్నారా? మొన్న పంజాగుట్టలో జరిగిన సంఘటనను మీరు మర్చిపోయారా? మంచి డిస్కషన్ జరుగుతుంటే దాన్ని డైవర్ట్ చేయొద్దు, ప్రతి దాన్ని నెగెటివ్ కోణంలో చూడొద్దు. ప్రజలు సంతోష పడుతున్నారు. బాగా పని చేసే పోలీసుల ఆత్మస్థైర్యాన్ని వారి పని విధానాన్ని కించ పరిచే విధంగా మాట్లాడ్డం మంచి పద్ధతి కాదు. పోలీస్ కమీషనరేట్‌లు రావడం వల్ల మెరుగైన లా అండ్ ఆర్డర్ వస్తుందని, కాబట్టి పోలీస్ కమీషనరేట్‌లను ఏర్పాటు చేయాలని చాలా చోట్ల నుంచి డిమాండ్ వస్తోంది. అది మంచి పని కాకపోతే డిమాండ్ ఎందుకు వస్తుంది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని మన తెలంగాణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దీన్ని తీసుకు వస్తోంది. దీన్ని పూర్తిగా పక్క దోవ పట్టించే విధంగా పోలీసుల మీద బురద జల్లే విధంగా డిపార్ట్‌మెంట్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసే విధంగా మాట్లాడుతున్నారు. త్రాగి బండి నడిపినా పోలీసులు పట్టించుకోవద్దు, ట్రిబుల్ రైడ్ వెళ్లినా, బండి కాగితాలు లేకున్నా పోలీసులు పట్టించుకోవద్దు. అలాగే పత్తాలాడినా, కాంగ్రెస్ ప్రభుత్వం పత్తాల క్లబ్బులను మూడు పువ్వులు ఆరు కాయలుగా చేసింది. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాత పత్తాలు ఆడడం బంద్ అయిపోయింది. పత్తాలు ఆడినా, గుడుంబా ఫుల్‌గా త్రాగినా పోలీసులు పట్టుకోవద్దు. ఇదేనా మీరు మాట్లాడేది. ఒక మంచి బిల్ తెస్తుంటే అప్రిషియేట్ చేయాల్సింది పోయి ఏమి తప్పులు చేసినా పోలీసు వాళ్లు కళ్లు మూసుకోవాలనే విధంగా జీవన్ రెడ్డి గారు మాట్లాడ్డం, ఏకపక్షంగా

పోలీస్ వారి మీద దాడి చేస్తూ వారి ఆత్మస్థైర్యాన్ని కించ పరిచే విధంగా పోలీస్ డిపార్ట్‌మెంట్ వారి అభివాదాన్ని దెబ్బ తీసే విధంగా వారు మాట్లాడారు, కాబట్టి బేషరతుగా వారి మాటలు ఉపసంహరించుకుంటే సీనియర్ సభ్యుడిగా వారికే మంచిది.

SRI T. JEEVAN REDDY: Madam Deputy Speaker, let us verify the records. డ్రంక్ అండ్ డ్రైవ్‌ని అరికట్టడాన్ని నేను వ్యతిరేకించ లేదు. నా మాటలను ఒకసారి గమనించండి. చుట్టాలొచ్చారని మామిడి తోటల్లో దావత్ చేసుకుంటుంటే వారిని తీసుకువెళ్లి స్టేషన్‌లో పెట్టడం ఎంత వరకు సమంజసం. మీ ప్రజలు మిమ్మల్ని ప్రశ్నిస్తున్నారో లేదో కానీ మా ప్రజలు మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. ఒక ఆటో సాయంత్రం 5, 6 గంటలకు వ్యవసాయ కూలీలను పది మందిని ఎక్కించుకొని ఇంటికి తిరిగి వస్తుంటే వెహికల్ చెకింగ్ పేరిట ఇటు కిలో మీటర్ అటు కిలో మీటర్ ఆటోలను ఆపడం సమంజసమేనా, మీరు సమర్థిస్తున్నారా?

శ్రీ టి.హరీష్ రావు: ఆటోలలో 10, 15 మంది ఓవర్ లోడై ముందు సీట్లో డ్రైవర్ కూర్చొనే దగ్గర అటు ప్రక్కన ఇద్దరు, ఇటు ప్రక్కన ఇద్దరు కూర్చుంటే డ్రైవర్ ఆటో నడపలేక టర్నింగ్ కాక 10, 15 మంది చనిపోయినప్పుడు ఏమన్నాము, ప్రభుత్వం ఏం చేస్తోంది, పోలీసులు ఏమి చేస్తున్నారు, రవాణ శాఖ ఏమి చేస్తోంది ఇలాంటి చర్యలను మీరు అరికట్టరా, కంట్రోల్ చేయరా అని మాట్లాడింది ఎవరు. ఆక్సిడెంట్స్ అయి ప్రజల విలువైన ప్రాణాలు కోల్పోతే ఈ రకంగా మాట్లాడినందుకు మీరు బాధ్యులు కారా, ఇలాంటి వక్రీకరణలు వద్దు దయచేసి.

శ్రీ టి.జీవన్ రెడ్డి: రాష్ట్రంలో లక్షలాది నిరుద్యోగ యువత ఆటో నడుపుకొని జీవనోపాధి సాగిస్తున్నారు. పెరిగిన డీజిల్ ధరల కనుగుణంగా ఒక పాసింజర్ ఎక్కువ అవుతాడు. ఏదో ఒక ప్రాంతంలో ఇలా జరగడం లేదు, మొత్తం యావత్తు రాష్ట్రంలో ఈవిధంగా జరుగుతోంది. మీరు కూడా మంత్రి గా ఉన్నారు ఒక రివ్యూ చేయండి, నేను మాట్లాడినందుకు రాజకీయంగా నన్ను తప్పు పట్టడం మంచిది కాదని భావిస్తున్నాను. జిల్లా కలెక్టర్లకున్న మినిస్టీరియల్ పవర్స్‌ను కమీషనర్‌కు డెలిగేట్ చేయడంతోనే కమీషనర్ పవర్స్ అధికమై సామాన్య ప్రజానీకం పై మరింత భారం పెరిగి ఇబ్బంది పడే అవకాశం ఉంది. ప్రజా సమస్యలపై స్పందించే ప్రజా సంఘాలే కాని, ప్రజా జీవితంలో కొనసాగే వారే కాని, దయచేసి దీని మీద ఆలోచించి దీన్ని సెలక్ట్ కమిటీకి పంపించాలని కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్‌రావు: ఆటో డ్రైవర్ల మీద జీవన్ రెడ్డి గారికే ప్రేమ ఎక్కువగా ఉన్నట్టు మాట్లాడుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గారు పేదల మీద ఉన్న ప్రేమతో ట్రాలీ ఆటోలు, పాసింజర్ ఆటోలు ఈ రాష్ట్రంలో వారు ప్రతి క్వార్టర్‌కు కట్టాల్సిన పాత బకాయిలను రవాణా పన్నును రద్దు చేసి ఆటో డ్రైవర్లకు అండగా నిలబడిన ప్రభుత్వం టి.ఆర్.ఎస్. ప్రభుత్వం. మేము ఎన్నికల మానిఫెస్టోలో చెప్పిన విధంగా వ్యవసాయానికి వినియోగించే ట్రాక్టర్లకు, ఆటో ట్రాలీలకు, పాసింజర్ ఆటోలకు పాత బకాయిలను పన్నులను రద్దు చేసి వారికి అండగా ఈ ప్రభుత్వం నిలబడింది. డ్రైవర్ల కోసం రూ.5 లక్షల వరకు ఉచిత భీమా ఇన్సూరెన్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. ఆటోల్లో ప్రయాణం చేయొద్దని మేము అనడం లేదు, కాకపోతే ప్రజల ప్రాణాలు చాలా ముఖ్యం. మన మంత్రి గారు మినీ బస్సులను కూడా తీసుకు వచ్చారు. పోలీసులు ఎప్పుడూ ప్రజల ప్రాణాలకు బాధ్యత వహిస్తూ, వారి బాధ్యతను వారు నిర్వహిస్తున్నారు. రూ.72 కోట్ల పాత బకాయిలను రద్దు చేసి ఈ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు సహాయం చేసింది.

శ్రీ టి.జీవన్ రెడ్డి: మేడమ్ స్పీకర్ నాకు కొంచెం మాట్లాడ్డానికి అవకాశం ఇవ్వండి. మైక్ కట్ చేయబడింది.

(శ్రీ టి.జీవన్ రెడ్డి నుంచి అంతరాయం)

MADAM DEPUTY SPEAKER: No, sir. I don't allow you. రామచంద్రా రెడ్డి గారు మీరు అవకాశం తీసుకొని మాట్లాడండి. మీరు కౌంటర్ వేయడం అక్కడ నుంచి కౌంటర్లు రావడం, గౌరవ సభ్యులు మీ అందరికీ కూడా తెలుసు. I gave you ample time.

శ్రీ జి. కిషన్ రెడ్డి: మన అభిప్రాయాలను తెలియచేస్తూ మాట్లాడే హక్కు చట్టం మనకున్నాయి.

మేడమ్ డిప్యూటి స్పీకర్: కౌంటర్లకే టైమ్ అయిపోతోంది కాబట్టి, మంచి డిస్కషన్ జరగాలని మా ఆలోచన. క్లారిఫికేషన్స్‌లో మీరు చెప్పాల్సింది మాట్లాడండి.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి: ఎమ్.ఎల్.ఎ.గా జీవన్ రెడ్డి గారు చెప్పింది ఆటోలకు ట్యాక్స్ రద్దు చేయాలని, హరీష్‌రావు గారు చెప్పింది కూడా అదే ఇంక దాంట్లో క్లారిఫికేషన్స్ ఏమిటి. ఇద్దరూ ఒకే విషయం చెప్పినప్పుడు అందులో క్లారిఫికేషన్ ఏముంటుంది. మీరు తప్పు ఏమీ మాట్లాడలేదు, బాగానే మాట్లాడారు. మీ పాత్ర మీరు వహించారు, ఆయన పాత్ర ఆయన వహించారు.

(శ్రీ టి.జీవన్ రెడ్డి నుంచి అంతరాయం)

మేడమ్ డిప్యూటి స్పీకర్: దయచేసి క్లారిఫికేషన్స్‌లో అడగండి. మీరు బిల్స్ మీద మాట్లాడ్డం లేదు. కౌంటర్లు వేస్తున్నట్టుగా ఉంది.

5.50 సా. అధ్యక్షా, ఆటోలకు ట్యాక్స్ ఎగ్జెంప్షన్ ఇవ్వడం, పెనాల్టీని రద్దు చేశామని అన్నారు. నేను ముందు చెప్పాను. మీరు రికార్డ్స్ వెరిఫై చెయ్యండి. ట్యాక్స్, పెనాల్టీ రద్దు చేస్తున్నామనే నెపంతో ఆటో కార్మికులను ఇబ్బంది పడుతున్నారు. దయచేసి గమనించండి. లక్షలాది మంది నిరుద్యోగ యువత ఆటోలపై జీవనం కొనసాగిస్తున్నారు. పోలీస్ ......

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, ఇది జనరల్ డిస్కషన్ కాదు. పోలీస్ శాఖకు సంబంధించిన డిమాండ్స్ వచ్చినప్పుడు మాట్లాడితే బాగుంటుంది. ఇప్పుడు బిల్‌కి సంబంధించి మాట్లాడాలి. ఆటోలో 15 మంది, టాప్‌పైన 10 మంది కూర్చుంటే, కేసు పెట్టొద్దు, పట్టుకోవద్దు అన్నట్లు మాట్లాడుతున్నారు. ప్రజల ప్రాణాలు పోయినా, తాగి, బండ్లు, ఆటోలు నడిపి ఎవరైనా చనిపోతే ఏమి చేయవద్దనే ధోరణిలో మాట్లాడడం మంచిది కాదని నేను చెబుతున్నాను. మీరు పది సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. ఏనాడైనా ఆటో కార్మికులకు సంబంధించి పన్ను రద్దు చేయాలని ఆలోచించారా? టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగు లక్షల ఆటో కార్మికులకు, క్వార్టర్లీ పన్ను రద్దు చేసి వారికి అండగా నిలిచాము. ప్రతి పోలీస్ స్టేషన్‌కి రెండు లక్షల రూపాయలు టార్గెట్ పెట్టుకున్నారని మీరు చెప్పడం తప్పు కాదా. ప్రతి నెలా పోలీస్ స్టేషన్‌లకు సంబంధించి హైదరాబాదులో రూ. 75,000, పట్టణ ప్రాంతాలలో రూ. 50,000 రూరల్ పోలీస్ స్టేషన్‌లకు రూ. 20,000 ఇస్తున్నాము. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ట్రాఫిక్ పోలీసుల కోసం రిస్క్ అలవెన్స్‌ను టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చింది. మామూళ్ల మీద ఆధారపడి పోలీసు స్టేషన్లను నడుపుకోమని మీరు అప్పుడు చెప్పారు. పోలీస్ స్టేషన్‌లకు నెలనెలా డబ్బులిచ్చి ఆత్మగౌరవంతో ఉండండి సజావుగా నడపండి, ప్రజలని ఇబ్బంది పెట్టొద్దు అని టీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పింది. రెండు లక్షల రూపాయల టార్గెట్ పెట్టారని మీరు అంటున్నారు. మీరు రుజువు ఉంటే చెప్పండి. లేకపోతే రాజీనామా చెయ్యండి.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : అధ్యక్షా, ఆరోపణలు, ప్రత్యారోపణలు కాదు. దయచేసి బిల్లుపైన మాట్లాడమనండి.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీ టి. జీవన్ రెడ్డి తమకు మైక్ ఇవ్వాలని పట్టుబట్టారు)

శ్రీ చింతల రాంచంద్రా రెడ్డి: అధ్యక్షా, సభను ఆర్డర్‌లో పెట్టండి.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : జీవన్‌రెడ్డి గారు మీరు సీనియర్ శాసనసభ్యులు. మంత్రి వర్గంలో కూడా పనిచేశారు. నువ్వు ఛాలెంజ్ ఎందుకు చేస్తున్నావు? ఛాలెంజ్ చేసి అక్కడ కూర్చున్నావు. ఇంక లాభం లేదు. మళ్లీ ఎక్కడో కూర్చుంటావు. నీ ఛాలెంజ్‌తో ఇంటికి కూడా వెళ్లవు. అనవసరంగా ఎందుకు?

మేడమ్ డెప్యూటి స్పీకర్ : జీవన్ రెడ్డి గారు ప్లీజ్ కూర్చోండి. రాంచంద్రారెడ్డి గారు మీరు మాట్లాడండి.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీ టి. జీవన్ రెడ్డి తమకు మైక్ ఇవ్వాలని తిరిగి పట్టుబట్టారు)

శ్రీ చింతల రాంచంద్రా రెడ్డి: అధ్యక్షా, సభను ఆర్డర్‌లో పెట్టండి.

శ్రీ కడియం శ్రీహరి : జీవన్‌రెడ్డి గారు కూర్చోండి. మనం బిల్స్‌కి సంబంధించి చర్చ పెట్టాము. మొట్టమొదటి సారి ఎన్నికైవచ్చిన ఎంఎల్ఏ గారు బిల్ గురించి తెలియక, కంటెంట్ అర్థం కాక, ఏదో ఒకటి మాట్లాడాలని డీవియేట్ అయితే నేను అర్థం చేసుకోగలను. జీవన్‌రెడ్డి గారు సీనియర్ శాసనసభ్యులు. ఆయన అడ్వొకేట్ కూడా. బిల్లు గురించి, దాని కంటెంట్, రివర్కషన్స్ గురించి వారికి తెలుసు. దాన్ని ఇంప్లిమెంట్ చేస్తే ప్రజలకు కలిగే లాభం గురించి కూడా తెలుసు. మీరే ఆ విధంగా చేస్తే మిగతా వారికి ఏ విధంగా మీరు మార్గదర్శకంగా ఉంటారు? నేను మొదటిరోజు నుండీ చూస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ప్రతి రోజూ ఏదొక అంశాన్ని చర్చకు తీసుకొచ్చి, దానిపైన మేము ఏదో అప్పర్ హ్యాండ్ సాధించామని సెల్ఫ్‌గోల్ కొట్టుకుంటున్నారు. ఎందుకయ్యా? అర్థవంతమైన చర్చ చేయండి, బిల్లులో ఏమైనా లోపాలుంటే చెప్పండి, ప్రజలకు ఉపయోగపడే అమెండ్‌మెంట్స్ ఉంటే సజెస్ట్ చేయండి. బిజినెస్‌ను రెగ్యులేట్ చేయండి. ఇష్యూని డైవర్ట్ చేసి మాట్లాడితే సభా సమయం వృథా అవుతుంది. దయచేసి రెగ్యులేట్ చెయ్యండి.

మేడమ్ డెప్యూటి స్పీకర్ : జీవన్ రెడ్డి గారు ప్లీజ్ కూర్చోండి. రాంచంద్రారెడ్డి గారు మీరు మాట్లాడండి. అలిగేషన్స్ చెయ్యడం వల్ల మళ్లీ అక్కడ నుండి కౌంటర్ తరువాత మళ్లీ ఇక్కడ నుండి కౌంటర్ ఈ విధంగా అవుతుంది.

శ్రీ చింతల రాంచంద్రా రెడ్డి: అధ్యక్షా, సభను ఆర్డర్‌లో పెట్టండి. గౌరవ హోం శాఖా మంత్రి గారు....

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఉదయం నుండి ప్రభుత్వానికి కోపరేట్ చేసాము. సభ్యులకున్న అపోహను నివృత్తి చెయ్యాలి. వారిచ్చిన సూచన సరైనదైతే దాన్ని స్వీకరించాలి. గౌరవ సీనియర్ సభ్యుడు ఇంత సేపు మొరపెట్టుకున్నారు. ఒకటి, రెండు నిమిషాలు టైం ఇవ్వండి.

6.00 సా. నిన్ననే నాకు చాలా ఆవేశమున్నదని చెప్పారు. మా గౌరవ సభ్యుడికి చివరగా రెండు నిమిషాలు అవకాశమిస్తే పూర్తి చేస్తాడు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: జీవన్‌రెడ్డి గారికి టైం ఇచ్చినప్పటికీవారు వినియోగించుకోవడం లేదు. బిల్లు మీద మాట్లాడమంటే సబ్జెక్ట్ డీవియేట్ అవుతున్నాడు. కాబట్టి బిల్లు మీద పారదర్శకంగా మాట్లాడమనండి. ఏమైనా సలహాలు, సూచనలు ఉంటే ఇవ్వండి. ఒక్క నిమిషంలో పూర్తి చేయండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి: అధ్యక్షా, నేను సబ్జెక్ట్ డీవియేట్ కావడం లేదు. కమీషనరేట్లు ఏర్పాటు కావడంతో సాధారణ పోలీసు పరిపాలన కలెక్టర్లకు ఉన్న మెజిస్ట్రీరియల్ పవర్స్ కమీషనరేట్‌కు డెలిగేట్ అవుతాయి. కమీషరేట్లలో ప్రస్తుతం పనిచేస్తున్న పోలీసు పరిపాలన యంత్రాంగం మరింత బలోపేతమవుతాయి. అధికారాలు కూడా మరింత దుర్వినియోగమయ్యే అవకాశమున్నది. గౌరవ మంత్రివర్యులు ఏ విధంగా ఆటో కార్మికులకు ప్రభుత్వం కల్పించిన సంక్షేమ కార్యక్రమమని చెప్పారో దాని నెపంతో వారు ఎంత ఇబ్బంది పడుతున్నారనేది చెప్పాను. అంతే తప్ప నేను ఎక్కడా డీవియేట్ కాలేదు. దయచేసి ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించండి.

గౌరవ ముఖ్యమంత్రిగారు అధికార వికేంద్రీకరణలో భాగంగా పరిపాలనా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చేశారని చెప్పారు. నూతనంగా జిల్లాలు ఏర్పాటు కావడం జరిగింది. పెద్దపల్లి, మంచిర్యాల కమీషనరేట్లకు సంబంధించి రెండు జిల్లాలకు కలిపి ఒక కమీషనరేట్ అవుతున్నది. వరంగల్ అర్బన్ గానీ వరంగల్ రూరల్ గానీ జనగాం గానీ కలిపి ఒక కమీషనరేట్ అవుతున్నది. దీనివలన పరిపాలన ప్రజలకు సన్నిహితమవుతున్నదా లేదంటే దూరమవుతున్నదా?

పోలీసు స్టేషన్‌లకి సంబంధించి ఈ సభలో చట్టాలు బాగానే రూపొందిస్తున్నారు గానీ అమలుకు వచ్చేసరికి కొంత చేయి జారిపోతున్నది. చేయి జారకుండా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉంటుంది. ఇవ్వాళ కొత్తగా మీ ప్రభుత్వం పోలీసులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ ఆ సౌకర్యాల నెపంతో పన్నుల రూపేణా పన్నులను వసూలు చేయడానికి టార్గెట్ ఫిక్స్ చేశామని చెప్పారు. ఇది వాస్తవం కాకపోతే గౌరవ మంత్రిగారిని పరిశీలించమని చెప్పండి. ఏ స్టేషన్‌కెంత, రూరల్ కెంత, అర్బన్‌కెంత .........

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

మేడమ్ డెప్యూటీ స్పీకర్: జీవన్‌రెడ్డి గారూ, సబ్జెక్ట్ డీవియేట్ అవుతున్నది.

శ్రీ చింతల రాంచంద్రారెడ్డి: అధ్యక్షా, గౌరవ హోంశాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లు కమీషనరేట్‌ను ఏర్పాటు చేయడానికి ఏ ప్రాతిపదిక మీద తీసుకున్నారనేది ఒక క్వశ్చన్‌మార్క్‌గా మారింది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం జిల్లాలు 31గా ఏర్పడి ప్రజలకు పరిపాలన అందరికీ అందాలి. పరిపాలనా సౌలభ్యం గురించి ఏర్పాటు చేసిన ఈ 31 జిల్లాలలో 4 కమీషనరేట్లు ఏర్పాటుచేసి దానికి లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ వంటివన్నీ కలెక్టర్లకు ఉన్న పవర్స్‌నన్నింటినీ పోలీస్ కమీషనరేట్‌కు బదలాయించేటట్లు పెట్టడాన్ని ఏ ప్రాతిపదిక మీద తీసుకున్నారని ఒక క్వశ్చన్‌మార్క్‌గా మిగిలింది.

ముఖ్యంగా జనాభా లెక్కన తీసుకున్నా, విస్తీర్ణంలో తీసుకున్నా కూడా ఈ 4 కమీషనరేట్ల కంటే కూడా మహబూబ్‌నగర్, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, నల్గొండ జిల్లాలలో జనాభా ఎక్కువగా ఉన్నది. కమీషనరేట్లు ఏర్పాటు చేయడాన్ని మేం వ్యతిరేకించడం లేదు. కానీ ఏ ప్రాతిపదికన తీసుకున్నారనేది మంత్రిగారు సమాధానం చెప్పాలి. ఈ ప్రభుత్వం సైబరాబాదు గానీ రాచకొండ గానీ వరంగల్ గానీ రామగుండం గానీ రెండు మూడు జిల్లాలకు కమీషనరేట్లు విస్తరించి ఉన్నాయి. అదే రకంగా వీటిల్లో ఒక్కొక్క జిల్లాకు కావలసిన ఎక్సైజ్‌గానీ ఆర్ అండ్ బీ గానీ మిగతా డిపార్ట్‌మెంట్లు గానీ ఏ జిల్లాకు ఆ జిల్లా స్వయంప్రతిపత్తి కలిగి అవి పనిచేస్తుంటాయి. వీటికి కమీషనరేట్లు ఏర్పడిన తరువాత సదరు శాఖలకు పరిపాలనా సౌలభ్యం ఏ రకంగా ఉంటుందనేది మనం ఆలోచించాలి. హైదరాబాదును తీసుకుంటే హైదరాబాదు కలెక్టరు ఒకే దాంట్లో ఉండి ఈ కమీషనరేట్ పూర్తిగా పరిపూర్ణంగా ఉన్న విషయం ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అదే విధంగా రంగారెడ్డి జిల్లాలో ఉన్న రెండు కమీషనరేట్లకు సంబధించి రంగారెడ్డి — మేడ్చల్ జిల్లాను ఉత్తర దక్షిణ జిల్లాలుగా విభజించి కమీషనరేట్లను ఏర్పాటు చేయడం జరిగింది. కానీ తూర్పు, పడమరగా ఉన్న దానిని విభజించారు. దీని గురించి కూడా ఏ రకంగా చేయాలనేది ఆలోచించాలి. ఎందుకంటే 40, 50 కిలోమీటర్ల దూరం ఉన్న చౌటుప్పల్, భువనగిరిని రాచకొండ పరిధిలోకి తీసుకొచ్చారు. మరి అదే 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాంచంద్రాపురం, పటాన్‌చెరు, బొల్లారం వంటివి సైబరాబాదు పరిధిలోకి రావలసిన వాటిని సిద్ధిపేట కమీషనరేట్ పరిధిలోకి తీసుకొచ్చారు. ఎందుకు ఇలా చేశారన్నది మంత్రిగారు వివరణనివ్వాలని కోరుతున్నాను.

శాంతిభద్రలకు సంబంధించి గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డి గారు లేవనెత్తిన విషయాలలో అన్ని కోణాలలో ఆలోచించి ఉన్నటువంటి 31 జిల్లాలలో సమాంతరంగా ఎక్కడెక్కడ కమీషనరేట్లు పెట్టాలి, ఏయే జిల్లాలలో పెట్టాలి, ఎక్కడెక్కడ శాంతిభద్రతలను కాపాడాలి అనే దానిపై ఆలోచించి అవసరమైతే ఇంకా రెండు, మూడు కమీషనరేట్లు పెంచడానికి వెనుకంజ వేయకుండా అన్ని జిల్లాలకు సమాంతరంగా చేయాలి. గ్రామ పంచాయతీలను కమీషరేట్‌లో కలిపితే ఏ రకంగా ఉంటుంది? ఆ జిల్లా కలెక్టర్‌కు ఉన్న మెజిస్టీరియల్ పవర్స్ మొత్తం కమీషనరేట్‌కు రావడానికి అవకాశముంటుంది. కాబట్టి మంత్రిగారు దీని గురించి విడమర్చి చెప్పాలి. అందువల్ల సరైన పద్ధతిలో కమీషరేట్లను మార్చాలని, ఒక్కొక్క జిల్లాకు కావలసిన పద్ధతిలో మారిస్తే బాగుంటుంది. మూడు జిల్లాలకు కలిపి ఇటు నుంచి అటు, అటు నుంచి ఇటు మార్చకుండా భౌగోళికంగా ఏ విస్తీర్ణంలో వస్తే దానికి దగ్గరగా ఉండే దాంట్లో కలపాలి. ఎందుకంటే సైబరాబాదులో ఒక కమీషనరేట్ ఉంది. సిద్ధిపేటలో ఒక కమీషరేట్ ఉన్నది. కాబట్టి కమీషనరేట్‌కు దగ్గరగా ఏమున్నాయో వాటిని అదే కమీషనరేట్లో కలపాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్: అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నూతన నాలుగు కమీషనరేట్లకు సంబంధించిన బిల్లులో ప్రధానంగా కరీంనగర్ కార్పోరేషన్, అట్లాగే నిజామాబాద్ కార్పోరేషన్. రామగుండం కూడా కార్పోరేషన్. ఒక్క సిద్ధిపేట మాత్రమే కార్పోరేషన్ కానిది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని మునిసిపల్ కార్పోరేషన్‌లలో ఒక్క ఖమ్మం కార్పోరేషన్ తప్పితే మిగతా కార్పోరేషన్‌లన్నీ కమీషరేట్లుగా రూపాంతరం చెందాయనేది నాకు అర్థమవుతున్నది. అది కాకుండా సిద్ధిపేట అదనంగా కమీషనరేట్‌గా ఏర్పడింది.

6.10 సా.

అధ్యక్షా, 4 నూతన కమిషనరేట్‌ల ఏర్పాటుకు తీసుకువచ్చిన బిల్లులో కరీంనగర్, నిజామాబాద్, రామగుండంలో కూడా కార్పోరేషన్‌లు, సిద్దిపేట కమిషనరేట్ మాత్రమే కార్పోరేషన్ కాదు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని మునిసిపల్ కార్పోరేషన్స్‌లో ఖమ్మం కార్పోరేషన్ తప్ప మిగతావన్ని కమిషనరేట్‌లుగా రూపాంతరం చెందినవని తెలుస్తోంది. దీనికితోడుగా సిద్ధిపేట కమిషనరేట్‌గా ఏర్పడింది. సభ్యులు చింతల రామ చంద్రారెడ్డి గారు చెప్పినట్లు కమిషనరేట్‌లను ఏ ప్రాతిపదికన తీసుకుంటున్నారనే విషయం తెలియడం లేదు.

ఖచ్చితంగా ఏ ప్రాతిపదికన తీసుకున్నప్పటికి కమిషనరేట్‌గా ఏర్పాటు చేయడానికి ఖమ్మం అన్ని అర్హతలు కలిగిన నగరం, కార్పోరేషన్. కమిషనరేట్ల ప్రతిపాదన మీ దృష్టికి వచ్చినప్పుడు ఖమ్మాన్ని కూడా కమిషనరేట్‌గా ఏర్పాటు చేయాలని గతంలో కోరగా వారు సానుకూలంగా స్పందించారు. కానీ, ఈ రోజు వచ్చిన బిల్లులో ఖమ్మం కమిషనరేట్ కూడా ఇంక్లూడ్ జరిగి బిల్లుగా వస్తే ఖమ్మం ప్రజలు సంతోషించేవారు. ఖమ్మం నగరం కార్పోరేషన్ పరిధిలో 3 లక్షల నుంచి 4 లక్షల జనాభ ఉంది. ఖమ్మం రెవెన్యూ డివిజన్‌లోని 15 మండలాలు నిత్యం ఖమ్మంతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఖమ్మం నగరానికి దూరం ప్రకారం చూసినట్లైతే మండలాలన్ని 30-40 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. 10 లక్షల జనాభ ఉండి 50 కిలోమీటర్ల పరిధిలోని ప్రజలు వచ్చే విధంగా కమిషనరేట్‌ను రూపొందించవచ్చని చెప్పినప్పుడు ఖమ్మాన్ని కమిషనరేట్‌గా ఎందుకు చేయకూడదని హోం మంత్రి గారిని అభ్యర్థిస్తున్నాను.

మెరుగైన పరిపాలన, శాంతి భద్రతల కోసం కొత్త కమిషనరేట్‌లను తీసుకువస్తున్న విషయాన్ని స్వాగతిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కొత్త కమిషనరేట్‌లు పెరగడంతోబాటు, సిబ్బంది పెరగడం, సిబ్బంది పని తీరు, వాహనాలు, ఇతర అధునాతన ఎక్విప్‌మెంట్ ప్రతి నగరానికి వస్తున్నప్పుడు, రాబోయే రోజుల్లో ఖమ్మం నగరానికి కమిషనరేట్ లేదనే అభిప్రాయం ఎప్పుడికి ఉండిపోతుంది. రాబోయే రోజుల్లో స్మార్ట్ సిటిల విషయంలో లేదా మరేదైనా స్కీముల విషయంలో బెంచ్ మార్క్ కోసం ఈ కమిషనరేట్ అనేది ప్రి రిక్విజిట్ అయినట్లైతే ఖమ్మం జిల్లా ప్రజలు నష్టపోతారు. కావున, ఈ బిల్లులతోబాటుగా పెడుతారా, కనీసం పాలసీ డెసిషన్‌గా అయిన ఖమ్మం నగరాన్ని కమిషనరేట్‌గా అనౌన్స్

చేయవమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 4 కమిషనరేట్‌లకు సంబంధించిన బిల్లును సమర్థిస్తున్నాను.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య: అధ్యక్షా, ఈసభలో చట్టాలు చేసి ప్రజలకు ఉపయోగపడేలా చేయడమే మా బాధ్యత. కావున, హడావుడిగా జరిపే పద్ధతి మంచిది కాదు. మెట్రో పాలిటన్ నగరాలనే ప్రధానంగా పోలీస్ కమిషనరేట్‌లగా చేస్తున్న సందర్భంలో దానికి భిన్నంగా ప్రభుత్వం మూడు కార్పొరేషన్‌లను, ఒక మునిసిపాలిటీని పోలీస్ కమిషనరేట్‌లుగా మారుస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. కమిషనరేట్‌ల ఏర్పాటులో 40 కిలోమీటర్ల దూరాన్ని ప్రాతిపదికగా తీసుకున్నట్లైతే, జిల్లానేమో ఒకచోట , పోలీస్ కమిషనరేట్ మరొక చోట, మిగిలిన గ్రామాలు పక్క జిల్లాలోకి పోయే పరిస్థితి ఉంటుంది. ఉదాహరణకు మా ఖమ్మంను కమిషనరేట్‌గా తీసుకోబోతున్నారు.

సుమారు 50 కిలోమీటర్ల దూరాన్ని ప్రాతిపదికగా తీసుకున్నట్లైతే ఖమ్మం జిల్లాలోని మిగతా భాగాన్ని తీసుకొని పోయి కొత్తగూడెం -భద్రాద్రి జిల్లాలో పెట్టాల్సి వస్తుంది. కలెక్టర్ ఖమ్మం జిల్లాలో ఉంటారు, డిఎస్పి, ఎస్పి ప్రక్క జిల్లాలో ఉంటారు. జనాభ ప్రాతిపదనకన లేదా డిస్టెన్స్ ప్రతిపాదికన లేదా ఏ ప్రాతిపదికన కమిషనరేట్‌లను చేయబోతున్నారనే విషయాన్ని, వీటి వల్ల ప్రజలకు కలిగే లాభాల గురించి స్పష్టత ఇవ్వాలను కుంటున్నాను. కాంప్యాక్ట్‌గా ఆలోచించి హైదరాబాద్, సైబారాబాద్ ఏరియాలను తీసుకుంటే కమిషనరేట్‌కు ప్రెస్టేజీగా ఉంటుంది. కానీ, మునిసిపాలిటీలను కమిషనరేట్‌లుగా తీసుకున్నప్పుడు ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది.

మా ఖమ్మాన్ని కూడా కమిషనరేట్ తీసుకొని ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లిని ఖమ్మం కమిషనరేట్‌లో కలపాల్సిన అవసరం, బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉన్నదని మనవి. 40-50 కిలోమీటర్ల దూరాన్ని ప్రాతిపదికగా తీసుకుంటే సత్తుపల్లి నియోజకవర్గంలోని నాలుగైదు మండలాలు కొత్తగూడెం -భద్రాద్రి జిల్లాలోకి పోయే ప్రమాదం ఉన్నది. అప్పుడు కలెక్టర్ ఖమ్మంలో ఉంటారు, ఎస్పి ప్రక్క జిల్లాలో ఉంటారు. ఇలాంటి సమయాల్లో ఏవిధంగా పరిపాలన సౌలభ్యం ఉంటుందనే విషయాన్ని ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గైడ్‌లైన్స్‌లో ఖమ్మం కమిషనరేట్‌గా వస్తున్నట్లుగా వార్తా పత్రికల్లో చూశాను. ఈ వ్యత్యాసాన్ని మర్చాల్సి ఉంది. ఉదాహరణకు మహబూబ్‌నగర్ జిల్లాను రాచకొండ కమిషనరేట్‌లో వేశారు. అక్కడి నుండి ప్రజలు రావాలన్నా చాలా కష్టమే. గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేసే సమయంలో జనాభా ప్రాతిపదికగా కానీ, లేదా ప్రజల సౌలభ్యాన్ని కానీ, జిల్లా యూనిట్‌గా దేనిని తీసుకుంటారనే విషయాన్ని స్పష్టం చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్: అధ్యక్షా, రామగుండం పోలీస్ కమిషనరేట్, కరీంనగర్ పోలీస్ కమిషనరేట్, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్, సిద్ధిపేట కమిషనరేట్, నాలుగు ప్రధానమైన కమిషనరేట్‌లకు సంబంధించిన బిల్లును హోం మంత్రి గారు సభలో ప్రవేశ పెట్టారు. ఇప్పటికే రాష్ట్రంలో 31 జిల్లాలు ఏర్పడినాయి. వచ్చే కమిషనర్ కొత్తగా చేసే పని ఏమి, ఇప్పుడున్న ఎస్‌పిలు కొత్తగా చేయలేని పనులేమిటనే విషయాన్ని చాలా క్షుణ్ణంగా పరిశీలించాలి. మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒక జిల్లా లేదా 30-40 లక్షల జనాభాకు చిన్న చిన్న జిల్లాలుగా ఏర్పడ్డాయి. ఈ విధంగా ఏర్పడిన తరువాత, ఎస్పీలకు, పోలీస్ స్టేషన్లకు ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఆధునిక పరికరాలను సమకూర్చిన తరువాత, కొత్తగా కమిషనరేట్ ఏర్పాటు చేయడమనేది అదనంగా వ్యయాన్ని పెంచుకోవడమే. ఉదాహరణకు నిజామాబాద్ రికరింగ్ రూ.5.42 కోట్లు, నాన్‌రికంగ్ వ్యయాలు రూ.11.32 కోట్లు, రామగుండం రూ.15.94 కోట్లు రికరింగ్, నాన్ రికంగ్ రూ. 46.92 కోట్లు. ఈ రోజు మనం కొత్తగా ఖర్చుని పెంచుకుంటున్నాము.

మేడమ్ డిప్యూటి స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్: అధ్యక్షా, చాలా చిన్న ఏరియాలు ఉన్నప్పుడు కొత్తగా వచ్చే కమిషనర్‌లకు మెజిస్టీరియల్ పవర్స్ అవసరమా అనే విషయాన్ని పరిశీలించాలని కోరుతున్నాను. ఇదే ప్రామాణికం అయినట్లైతే హైదరాబాద్ మహానగరాన్ని ఎన్ని చిన్న కమిషనరేట్‌లుగా విభజిస్తారనే విషయాన్ని తెలియజేయాల్సి ఉంది. ఉప్పల్ నియోజకవర్గం మూడు ఏసిపిల, రెండు డిసిపిల మధ్య ఉన్న నియోజకవర్గం. సైబరాబాద్‌లో ఉన్న రాచకొండ కమిషనరేట్‌లోనే పోలీస్ స్టేషన్లను పెంచుకోవాల్సిన అవసరం ఉంది. చిన్న రెవెన్యూ జిల్లాలయిన తరువాత, చిన్న ఎస్పి కార్యాలయాలు ఉన్న తరువాత, ఆధునికమైన అన్ని యంత్రాగాలు సమకూర్చిన తరువాత కేవలం కమిషనర్‌లను తీసుకురావడం ద్వారా ఇప్పటివరకు పని చేస్తున్న డిఐజీలు, ఎస్పీలు, యంత్రాగం ఏమౌతుంది...

(ఈ దశలో మైక్ కట్ చేయడం జరిగింది)

శ్రీ నాయిని నరసింహా రెడ్డి: అధ్యక్షా, కమిషనరేట్ బిల్లుల విషయమై గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి గారు, రామ చంద్రారెడ్డి గారు, అజయ్ కుమార్ గారు, ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ గారు, వెంకట వీరయ్య గారు మాట్లాడటం జరిగింది. జీవన్‌రెడ్డి గారు కమిషనరేట్‌ల విషయాన్ని కాకుండా రాజకీయాల గురించి మాట్లాడారు. కలెక్టరేట్‌కు ఉండే అధికారాలు కేవలం నేర నిరోధానికి ఉపయోగించేవి కావు,

కలెక్టరేట్‌కు ఉండే అధికారాలు వేరు, కమిషనరేట్‌కు ఉండే అధికారాలు వేరు. నేర నిరోధక యాక్టు కొరకు, ఎక్కడైన సంఘటన జరిగితే కంట్రోల్ చేయడం, లా అండ్ ఆర్డర్ మెయింటేన్ చేయడం పోలీసుల విధులు. పోలీసులు కంట్రోల్ చేయనప్పుడు కలెక్టర్ ఇంటర్ఫియర్ అవుతారు. కలెక్టర్ పరిధి వేరు, కమిషనర్ పరిధి వేరు. ఈ కమిషనరేట్‌లను ఏర్పాటు చేయడం వల్ల లా అండ్ ఆర్డర్ బ్రహ్మాండంగా కంట్రోల్ అయింది.

6.20 సా. ఉత్తర హిందుస్థాన్ లా అండ్ ఆర్డర్ కంటే దక్షిణ హిందుస్థాన్ లా అండ్ ఆర్డర్ చాలా చక్కగా ఉంది. ఇంకా చెప్పాలంటే తెలంగాణలోని లా అండ్ ఆర్డర్ బ్రహ్మాండంగా ఉంది. నేరాలు ఎక్కడికక్కడ డిటెక్ట్ అవుతున్నాయి. చిన్న దొంగతనం చేసిన వారు కూడా పట్టుబడుతున్నారు. ఈ మధ్య కాలంలో ఒక పిల్లవాడిని ఎవరో కిడ్నాప్ చేస్తే, సిసి కెమెరాలో పట్టుబడిపోయాడు రెండు గంటల్లో పిల్లవాడిని ట్రేస్అవుట్ చేసి పట్టుకున్నారు. చాలా నేరాలను అరికట్టడానికి పోలీసు వ్యవస్థ చాలా సమర్థవంతంగా పని చేస్తోంది. అందుకు గాను సెంట్రల్ హోమ్ మినిస్టర్ గారు హైదరాబాదుకు వచ్చి పోలీసు వ్యవస్థకు బెస్ట్ పోలీసు బిరుదునిచ్చారు. రాజకీయ పార్టీల వారందరం ఆలోచించేది శాంతి భద్రతల గురించే, శాంతి భద్రతలు ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి జరుగుతుంది. శాంతి భద్రతలు లేని చోట మనం కండక్ట్ చేసిన ప్రోగ్రాములు పూర్తి కావు. ముఖ్యమంత్రి గారు అధికారులందరితో మాట్లాడి రోజుల తరబడి చర్చించి, అన్ని విషయాలను ఆలోచించే కమీషనరేట్ల నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీని వల్ల మంచి ఫలితాలు వచ్చాయి. సైబరాబాదు కమీషనరేట్ పరిధి బాగా పెరిగిపోయిందని రెండు కమీషనరేట్లుగా విభజించారు. ఈ విధంగా విభజన చేయడం వలన అందరు పోలీసు అధికారులు అప్రమత్తంగా 24గంటలూ రోజుకు ఒక ఏరియా విస్తృతంగా తిరిగి పని చేయడానికి మంచి సౌకర్యం ఉంటుంది. నేరాలు జిల్లాల పరిధి ఆధారంగా జరగవు. నేరం చేసే వాడు ఏ జిల్లాలోనైనా చేస్తాడు కాబట్టి, ఈ నేరాలను అరికట్టడానికి, పట్టణీకరణ సమస్యలను దృష్టిలో పెట్టుకునే కమీషనరేట్ల పరిధిని పెంచడం జరిగింది. రామచంద్రాపురం తీసుకుపోయి సిద్ధి పేటలో కలిపారని రామచంద్రారెడ్డి గారు చెప్పారు. అది ఇప్పటికీ సైబరాబాద్ కమీషనరేట్‌లోనే ఉందని క్లారిఫికేషన్ ఇస్తున్నాను. దక్షిణ భారత దేశంలో పోలీసు కమీషనరేట్లు ఎక్కువ ఉండడం వలన ఉత్తర భారత దేశం కంటే దక్షిణ భారత దేశంలో శాంతి భద్రతలు బాగున్నాయి. నేరాల విషయంలో శాంతి భద్రతలకు అణుగుణంగానే కమీషనరేట్లు ఏర్పాటు జరుగుతుంది. ఒక కమీషనరేట్లో రెండు జిల్లాలు గాని, మండలాలు గాని ఉండడంలో లోపం లేదు. ఉదాహరణకు రాచకొండ కమీషనరేట్‌లో మేడ్చల్, యాదాద్రి రెండు జిల్లాలు ఉన్నాయి. ప్రక్కనే ఉన్న స్వారూప్యం కలిగిన పెద్దపల్లి మరియు మంచిర్యాల జిల్లాలు కూడా ఒకే కమీషనరేట్ క్రిందకు వస్తాయి. ప్రతి జిల్లాకు ఒక డిసిపి ఉంటాడు. ఖమ్మం జిల్లాకు కమీషనరేట్ కావాలని సభ్యులు అజయ్ గారు అడిగారు. ఖమ్మం పోలీసు కమీషనరేట్ ఏర్పాటుకు ప్రభుత్వం కూడా సుముఖంగా ఉంది. తప్పకుండా ఈ సెషన్ లోపలే కమీషనరేట్ బిల్లును ప్రతిపాదిస్తాము. సత్తుపల్లి కూడా ఖమ్మం కమీషనరేట్‌లో ఉండాలని సభ్యులు వెంకట వీరయ్య అడిగారు. సత్తుపల్లి కూడా ఖమ్మం కమీషనరేట్‌లోకే వస్తుంది. కమీషనరేట్ల వలన మంచి ఫలితాలు వస్తున్నాయి. ఇప్పటికే లా అండ్ ఆర్డర్ సక్సెస్‌ఫుల్‌గా నడుస్తోంది, ఈ కమీషనరేట్ల వలన ఇంకా సక్సెస్‌ఫుల్ అవుతుంది, టిఆర్ఎస్ ప్రభుత్వం ఇంకా బలవంతమవుతుంది, కేసీఆర్‌కి ఇంకా మంచి పేరు వస్తుంది, మేము వెనుక పడిపోతామని కొంత మంది ప్రతిపక్ష సోదరులకు బెంగ పట్టుకున్నది. మంచి చెడ్డలు అన్నీ చూసి, అన్ని విధాలా అధికారులతో ఆలోచించి కమీషనరేట్ల ఏర్పాటుపై సరైన నిర్ణయం తీసుకున్నారు. వీటి ద్వారా శాంతి భద్రతలు కాపాడబడతాయి, ప్రజల ఆస్తి, మాన, ప్రాణాలు రక్షించబడతాయి, అన్ని విధాలుగా పరిపాలన సక్రమంగా జరుగుతుందని, పోలీసులు 24గంటలూ పని చేసి మీ సేవలో ఉంటారని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, కమీషనరేట్ల ఆవశ్యకత ఏమిటో గౌరవ మంత్రి గారు తెలియజేశారు. అది పోలీసు కమీషనరేట్‌గాని, ఎస్‌పి పరిధి గాని, ఏదైనప్పటికీ పని చేసే అధికారి, పర్యవేక్షణ ప్రధానం. పరిపాలనా వికేంద్రీకరణ జరిగినట్లైతే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సన్నిహితంగా ఉంటుంది, పాలన సౌలభ్యంగా ఉంటుందనే భావనతోనే కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకున్నాము. పెద్దపల్లి మరియు మంచిర్యాల రెండింటినీ ఒకే కమీషనరేట్‌లో పెట్టడం వలన కొంత ఇబ్బంది ఉంది. కమీషనరేట్ అని పిలవండి, ఎస్‌పి అని పిలవండి ఒక జిల్లాను యూనిట్‌గా పెడితే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. రెండు జిల్లాలు ఒకటిగా కలిపితే కొంత ఇబ్బంది ఉంటుందని సెలెక్ట్ కమిటీ అడిగాము. కొత్త మండలాలను ఏర్పరచుకుని కొత్త పోలీసు కమీషనరేట్లను కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కొత్తగా నెలకొల్పబడ్డ పోలీసు స్టేషన్లకు ఇంత వరకు అధికారికంగా ఉత్తర్వులు రాలేదు. అక్కడ సబ్ ఇన్స్‌పెక్టరు విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఎఫ్ఐఆర్ పూర్వ పోలీసు స్టేషన్లో జారీ చేయడం జరుగుతుంది.

(మైక్ కట్ చేయబడింది.)

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి : అధ్యక్షా, జీవన్ రెడ్డి గారి ఆవేదన అర్థం చేసుకున్నాము. జిల్లాల వారీగా చేయాలా, రెండు జిల్లాలుగా

చేయాలా అనే విషయాలను ఆలోచించిన తరువాతనే కమీషనరేట్లకు రెండు జిల్లాలు ఉన్నా అభ్యంతరమేమీ లేదని ఆలోచించిన తరువాతే కమీషనరేట్లను ఏర్పాటు చేశాము. హైదరాబాదులో నేరాలు చేసి విలేజ్‌లలో షల్టర్ తీసుకుంటున్నారు. అటువంటి వారిని పట్టుకోవడం మాకు ఇబ్బంది అవుతోంది. అటువంటి వారిని పట్టుకోడానికి కమీషనరేట్ల ఏర్పాటు వలన కొంత సులభమవుతుంది. ఇప్పటికే కమీషనరేట్లు పని చేయడానికి మొదలవుతున్నాయి. బ్రహ్మాండంగా లా అండ్ ఆర్డర్ మెయింటెయిన్ చేస్తున్నారు. కొత్తగా బిల్లును ఎక్కడికీ పంపించే అవసరం లేదు. కాబట్టి, ఈ బిల్లును పాస్ చేయమని సభ్యులను కోరుతున్నాను.

6.30 సా.

***THE KARIMNAGAR (METRO-POLITAN AREA) POLICE BILL, 2016 (L.A. BILL No. 15 OF 2016)***

MADAM DEPUTY. SPEAKER: Now, the question is:

"That the Karimnagar (Metropolitan Area) Police Bill, 2016 (L.A. Bill No.15 of 2016) be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MADAM DEPUTY. SPEAKER: I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Short Title and they are before the House.

The question is:

"That Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Short Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Short Title were added to the Bill.

SRI NAINI NARSIMHA REDDY: Madam, I beg to move:

"That the Karimnagar (Metropolitan Area) Police Bill, 2016 (L.A. Bill No.15 of 2016) be passed."

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Karimnagar (Metropolitan Area) Police Bill, 2016 (L.A. Bill No.15 of 2016) be passed"

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

***THE NIZAMABAD (METROPOLITAN AREA) POLICE BILL, 2016 (L.A. BILL No. 16 OF 2016)***

MADAM DEPUTY. SPEAKER: Now, the question is:

"That the Nizamabad (Metropolitan Area) Police Bill, 2016 (L.A. Bill No.16 of 2016) be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MADAM DEPUTY. SPEAKER: I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Short Title and they are before the House.

The question is:

"That Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Short Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Short Title were added to the Bill.

SRI NAINI NARSIMHA REDDY: Madam, I beg to move:

"That the Nizamabad (Metropolitan Area) Police Bill, 2016 (L.A. Bill No.16 of 2016) be passed"

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Nizamabad (Metropolitan Area) Police Bill, 2016 (L.A. Bill No.16 of 2016) be passed"

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

***THE RAMAGUNDAM (METRO-POLITAN AREA) POLICE BILL, 2016 (L.A. BILL No. 17 OF 2016)***

MADAM DEPUTY. SPEAKER: Now, the question is:

"That the Ramagundam (Metropolitan Area) Police Bill, 2016 (L.A. Bill No.17 of 2016) be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MADAM DEPUTY. SPEAKER: I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Short Title and they are before the House.

The question is:

"That Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Short Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Short Title were added to the Bill.

SRI NAINI NARSIMHA REDDY: Madam, I beg to move:

"That the Ramagundam (Metropolitan Area) Police Bill, 2016 (L.A. Bill No.17 of 2016) be passed."

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Ramagundam (Metropolitan Area) Police Bill, 2016 (L.A. Bill No.17 of 2016) be passed"

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

### *THE SIDDIPET (METROPOLITAN AREA) POLICE BILL, 2016 (L.A. BILL No. 18 OF 2016)*

MADAM DEPUTY. SPEAKER: Now, the question is:

"That the Siddipet (Metropolitan Area) Police Bill, 2016 (L.A. Bill No.18 of 2016) be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MADAM DEPUTY. SPEAKER: I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Short Title and they are before the House.

The question is:

"That Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Short Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Short Title were added to the Bill.

SRI NAINI NARSIMHA REDDY: Madam, I beg to move:

"That the Siddipet (Metropolitan Area) Police Bill, 2016 (L.A. Bill No.18 of 2016) be passed."

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Siddipet (Metropolitan Area) Police Bill, 2016 (L.A. Bill No.18 of 2016) be passed"

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

### తెలంగాణ పురపాలక శాసనాలు మరియు పట్టణాభివృద్ధి సంస్థల శాసనాల (సవరణ) బిల్లు, 2016

### (ఎల్.ఎ.బిల్లు నెం.20/2016)

### (ఆమోదించబడినది)

SRI K. TARAKA RAMA RAO: Madam, I beg to move:

"That the Telangana Municipal Laws and Urban Development Authorities Laws (Amendment) Bill, 2016 (L.A.Bill No. 20 of 2016) be taken into consideration."

MADAM DEPUTY. SPEAKER: Motion moved.

Please explain the salient features of the Bill.

శ్రీ కె.తారక రామారావు: అధ్యక్షా, మునిసిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ తన నియంత్రణ క్రింద వివిధ శాఖాధిపతుల కార్యాలయాలను, ఆ శాఖ నిర్వహణ నిమిత్తం వివిధ చట్టాలను కలిగి ఉంది. ఈ చట్టాల కింద నియుక్తులైన అధికారులు, ఉద్యోగులు వారు

నియుక్తులైన సంస్థలోనే విధులను నిర్వర్తించడానికి ప్రస్తుతం పరిమితమవుతున్నారు. మునిసిపాలిటీలకు సంబంధించిన చట్టాల్లో మున్సిపాలిటీలు, నగర పంచాయితీల్లో రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులను నియమించడానికి ఒక నిబంధన ఉంది. ఇటువంటి అధికారులు అంతర బదిలీలకు అర్హులై ఉంటారు. మున్సిపాలిటీల్లో పనిచేస్తున్నప్పుడు, మున్సిపాలటీల యొక్క పూర్తి కాలిక అధికారిగా ఉండి కమీషనర్ పరిపాలన అధికారిగా ఉండి, ముఖ్యంగా యుఎల్‌బిల్లో పనిచేస్తుంటారు. ఈ విభాగం ప్రస్తుతం ప్రభుత్వ ఆధీనంలో ఉంది. అదే విధమైన నిబంధన జిహెచ్ఎమ్‌సితో సహా అన్ని మున్సిపల్ కార్పొరేషన్లలో కూడా ఉనికిలో ఉంది. ఇటువంటి నిబంధన పట్టణాభివృద్ధి సంస్థల్లో హెచ్ఎమ్‌డిఏతోపాటు అదే రకంగా మున్సిపాలిటీల్లో ఉమ్మడి సర్వీస్‌లో అంటే 80వ విభాగం క్రింద ప్రస్తుతం ఉంది. రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న అధికారులు లేదా ఉద్యోగుల యొక్క వివిధ క్యాటగిరీలతో కూడుకున్న రాష్ట్ర మున్సిపల్ సర్వీసును ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చు. ఈ అధికారులు, ఉద్యోగులు పదోన్నతులకు ఒకే సీనియారిటీ కలిగి ఉండి, వివిధ మున్సిపాలిటీల మధ్య బదిలీ కాబడతారు. ఇప్పటి వరకు అటువంటి ఐదు సర్వీసులను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం పట్టణాభివృద్ధి సంస్థల్లో ఎటువంటి బదిలీలు లేవు. మున్సిపాలిటీలు, పట్టణాభివృద్ధి సంస్థల్లో నిర్వహణ బాధ్యతలు దాదాపు ఒకటిగా ఉన్నప్పటికీ కూడా వ్యక్తి గత నిర్వహణ అన్నిటిలో కూడా ఒకే విధంగా లేదు. అందువల్ల ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారాలు మున్సిపల్ సంస్థల్లో, పట్టణాభివృద్ధి సంస్థల్లో పనిచేయడానికి వీలు కల్పించడం కోసం ఒకరి నుంచి ఒకరు పనిని నేర్చుకోవడం కోసం ఉదాహరణకు, లోకల్‌బాడీలకు బెస్ట్ ప్రాక్టీసెస్ ఉన్నట్లైతే వాటిని ఇతరులు నేర్చుకునే విధంగా, వివిధ రకాల ప్రస్తుత చట్టాలను బదిలీలకు, పదోన్నతులకు అవకాశం కల్పించే విధంగా, తద్వారా ఉద్యోగులకు, ప్రభుత్వానికి, ప్రజలకు, లాభం జరిగే విధంగా అన్ని రకాల సర్వీసులను ఏకీకృతం చేయడానికి, ఒకే విధమైన మున్సిపల్ సర్వీసులను ఏర్పాటు చేయడం ద్వారా ఆ చట్టాలకు సంబంధించిన వివిధ నిబంధనలను సవరించడానికి ఈ బిల్లును తీసుకురావడం జరిగింది.

ఈ బిల్లు మంచి ఉద్దేశంతో ప్రజలకు మేలు జరిగే విధంగా ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడానికి, మంచి ప్రాక్టీసెస్‌లను ఒకరి నుంచి ఒకరు నేర్చుకోడానికి, వివిధ అర్బన్ లోకల్‌బాడీస్ మరియు అర్బన్ లోకల్ అథారిటీస్‌లో ఉన్న వారందరి సేవలను సక్రమంగా వినియోగించుకోవడానికి తీసుకు వచ్చిన ఈ బిల్లును సభముందు ప్రవేశ పెడుతున్నాను అధ్యక్షా.

*డా. జి.చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, గౌరవ మున్సిపల్ శాఖామాత్యులు ప్రతిపాదించిన ఈ బిల్లు వనల వారు మున్సిపల్ సర్వీసెస్‌లను ఏకీకృతం చేయాలన్న ఉద్దేశంతో పెట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా కొన్ని సూచనలు తమ ద్వారా మంత్రి గారికి చేయదలచుకున్నాను. మున్సిపాలిటీలు అన్నీ కూడా దాదాపు అర్బన్ ఏరియాలు. అర్బన్ ప్రాంతాల్లో చదువుకున్న వారు, ఉద్యోగస్థులు, విద్యార్థులు, వ్యాపారస్థులు వంటి వారు ఎక్కువగా ఉన్న ప్రాంతాలు ఈ మున్సిపాలిటీలు. కాని మున్సిపల్ సర్వీసులు మాత్రం ఎంత అధ్వాన్నంగా ఉన్నాయంటే, సానిటరీ ఇన్స్‌పెక్టర్, బోర్‌మెకానిక్ లాంటి వారు ప్రమోషన్‌పై మున్సిపల్ కమీషనర్‌గా నియమింపబడుతున్నారు. దీనివలన పరిపాలనలో వారికి ఏ విధమైన పట్టు ఉండదు. వీరు ఏ విషయాలనైనా చెబితే క్రింది సిబ్బంది వినే పరిస్థితులు లేవు. ఎమ్ఆర్ఓ, ఎమ్‌పిడిఓ, ఆర్‌డిఓలకు స్పెసిఫైడ్ అధికారాలున్నాయి. కాని అర్బన్ ప్రజలు ఎక్కువగా ఉన్న ఈ మున్సిపాలిటీల్లో ఇంత అధ్వాన్నమైన పరిపాలనా బాధ్యతలు ఎందుకు ఇస్తున్నారు. గతంలో మేము ఈ విధంగా చేసి ఉండవచ్చు, అదే విధానాన్ని ఈ ప్రభుత్వం కొనసాగిస్తుండవచ్చు. కనుక చిన్న మున్సిపాల్టిటీ అయితే గ్రూప్-II అధికారిని, పెద్ద మున్సిపాలిటీ అయితే గ్రూప్-I అధికారిని నియమించండి. కార్పొరేషన్ అయితే ఐఏఎస్ అధికారిని నియమించడం వల్ల మున్సిపాలిటీల క్రెడిబిలిటి పెరుగుతుందనేది నా ఉద్దేశం. చాలా మున్సిపాలిటీల్లో సిబ్బంది కొరత ఉంది. రెగ్యులర్ కమీషనర్స్ ఎక్కడా కూడా లేరు. అందువల్ల మున్సిపాలిటీలు చాలా అవినీతిమయం అయ్యాయి. మున్సిపాలటీల గురించి మాట్లాడాలంటే మాకు బాధవుతుంది.

**6.40 సా.** ఈ మున్సిపాలిటీలు చాలా అవినీతి మయం అయ్యాయి. మున్సిపాలిటీల గురించి మాట్లాడుకోవాలంటేనే మాకు చాలా బాధగా ఉంది. మున్సిపాలిటీల్లో అర్బన్ ఏరియాల్లో ఉన్న చాలా మంది బీదవారు, పెన్షన్ కోసం ముసలివారు, ఇళ్ల పర్మిషన్స్ కోసం పెద్దవాళ్లు వెళుతుంటారు. వారికి కనీసం కూర్చోవడానికి కూడ కూర్చీలు లేవు. సీటీజన్ చార్ట్ కూడా మున్సిపాలిటీలో లేదు. అంటే ఈ పని ఈ సమయంలోపు మీరు దరఖాస్తు పెట్టుకుంటే పలాన సమయం లోపు మేము డిస్‌పోజ్ చేస్తాము,మీరేవరూ డబ్బులు ఇచ్చి పనిచేయించుకోవలసిన అవసరం లేదు. మేము నిజాయితీగా న్యాయంగా పనిచేస్తామనేటువంటి మాట మున్సిపాలిటీలో లేకుండా పోయింది. కెటిఆర్‌గారు ఐటి రంగంలో చాలా గొప్ప సంస్కరణలు తీసుకొని వస్తున్నారు. మీరు మంత్రిగా ఒక మంచి పరిపాలనను

* An asterisk before the name indicates confirmation by the Member.

మున్సిపాలిటీలో ఇవ్వాలి. అర్బన్ ప్రజల వలనే ప్రభుత్వానికి ఎక్కువ పేరు వస్తుంది. మున్సిపల్ కమీషనర్ల విషయంలో, ఇంజనీర్ల విషయంలో టౌన్‌ప్లానింగ్ విషయంలో టాక్స్‌ల కలెక్షన్ విషయంలో ఉండేటువంటి అవినీతిని అరికట్టండి. గ్రూప్.1, గ్రూప్2 ఆఫీసర్లను మీరు అపాయింట్ చేస్తే మున్సిపాలిటీలు బాగుపడుతాయి.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్: పురపాలక సంఘంలో ఉన్నటువంటి సర్వీసులను ఏకీకృతం చేయాలన్న ఉద్దేశంతో గౌరవ మంత్రిగారు ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు భారతీయ జనతా పార్టీ పక్షాన స్వాగతిస్తున్నాను. ఈ రోజు జిహెచ్ఎంసి, హుడా, హెచ్ఎండిఎ, ఇంకా అనేక మున్సిపాలిటీలు రాష్ట్రం మొత్తం ఉన్నాయి. అలాగే పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఉన్నది. అనేక శాఖలకు సంబంధించినటువంటి విషయాలను ఇందులో పొందుపరిచారు. జిహెచ్ఎంసిలో జాయిన్ అయిన ఒక ఉద్యోగి అందులోనే రిటైరవుతున్నారు. మున్సిపాలిటీలకు సంబంధించి ఒక గ్రేడ్‌లో పని చేసే అధికారులకు మాత్రమే మారటానికి అవకాశాలు కనబడుతున్నాయి. ఈ చట్టం వచ్చిన తర్వాత ఈ ఉద్యోగులు రకరకాలుగా శాఖలకు మారడానికి వారివారి ఇంట్రస్ట్‌ను బట్టి వారికి ఉన్నటువంటి కెపాసిటిని, పనిని బట్టి మార్చుకోవడమనేది ఎంతో హర్షించదగిన విషయం. ఈ మార్పు తీసుకురావడం వలన అవినీతి తగ్గుతుందని భావిస్తున్నాను. ఎంతో చిత్త శుద్ధితో అంకితభావంతో పని చేసే అధికారి ఒక దగ్గర పూర్తి స్థాయిలో సఫలీకృతులైన తర్వాత ఆయన యొక్క సేవలను మరో స్థానంలో ఉపయోగించుకోవడానికి ఇది ఎంతగానో దోహదం చేస్తుందని పేర్కొంటున్నాను. ఒకవైపున భారతదేశం స్మార్ట్‌సిటీ అని అమృత్ సిటీలని చెబుతున్నారు. దానితోపాటు మనం కూడా డిజిటలైజేషన్‌ను, ఈ గవర్నెన్స్‌ను తీసుకురావాలని అనుకున్న నేపథ్యంలో వీటి మీద ప్రత్యేకమైన దృష్టిని పెట్టి ప్రత్యేకమైన కార్యక్రమాలు తీసుకురావడం ద్వార సదుపాయాలను మరింత మెరుగుపరడం కొరకు దీన్ని ఉపకరించే విధంగా సహకరించే విధంగా అందరికి అనుకూలించే విధంగా ఉంటుందని భావిస్తూ ఆ విధంగా ముందుకుపోవాలని ఆలోచిస్తూ మద్దతిస్తున్నామని నేను తెలియజేసుకుంటున్నాను.

جناب سید احمد پاشاہ قادری (Janab Syed Ahmed Pasha Quadri): محترم اسپیکر صاحب! بلدی نظم و نسق سے متعلق جو بل پیش کیا گیا ہے یہ بلدیہ انتظامیہ کی بہتری کے لئے بہت اچھا ہے۔ ایم آئی ایم پارٹی کی طرف سے ہم اس کی تائید کرتے ہیں۔ لیکن اس سے پہلے ہمارا مطالبہ ہے کہ بلدیہ میں جتنے بھی لوگوں کے promotions رکے ہوئے ہیں ان کو promotions دینے کے بعد اس بل کا implementation ہو تو بہتر رہے گا اور اس نوعیت کا بل دیگر محکموں میں خاص Medical and Health Department میں بھی لایا جائے کیونکہ appointment سے retirement تک ایک ہی محکموں میں کام کرتے ہیں ان لوگوں کی وجہ سے تنخواہوں میں اضافہ ہو رہا ہے پایا کرنے سے corruption بھی پایا جاتا ہے تو ہمارا مطالبہ ہے کہ اس کے implementation سے پہلے جن لوگوں کے promotions رکے ہوئے ہیں پہلے ان کو promotions دے کر اس کا آغاز کریں تو بہتر رہے گا اور دیگر محکموں میں بھی اس نوعیت کی بل لانے سے administration اور انتظامیہ میں بہتری پیدا ہوگی۔ میں ایم آئی ایم کی طرف سے اس کی support کرتا ہوں۔

శ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్): ఈ రోజు రాష్ట్రమంతటా మున్సిపాలిటీలు ఉన్నా ఇలాంటి బిల్లును చట్టసవరణ చేయడమనేది ఎక్కడా జరగలేదు. ఇటువంటి బిల్లును ప్రవేశపెట్టినందుకు గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్‌గారికి, కెటిఆర్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ బిల్లును ప్రవేశపెట్టాలంటే ఎంతో ధైర్యం కావాలి. 2000 సంవత్సరం మరియు 2005 సంవత్సరంలో నేను మున్సిపల్‌కార్పొరేటర్‌గా ఉన్నాను. ప్రతిపక్షాలు కూడా ఈ బిల్లును స్వాగతించారంటే ఈ బిల్లు యొక్క ప్రాముఖ్యత ఏమిటో మనందరికి తెలుసు. మనం ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవ చేయాలి. నా అనుభవాలను నేను కొన్ని మీకు చెప్పదలచుకున్నాను. సమైక్య రాష్ట్రంలో 2005లో నేను మున్సిపల్‌కార్పొరేటర్‌గా ఉన్నప్పుడు అప్పటి మంత్రి దగ్గరకు నేను వెళ్లి, నేను ఎన్నికల్లో గెలిచాను చాలా సేవలు చేయాలనుకున్నాను, సంస్కరణలు తీసుకురండని అడిగినప్పుడు ఆ మంత్రి ఒక మాట అన్నాడు, ఇది బల్దియా, కాయా పీయా చెల్‌గయా దీన్ని మేము మాత్రం ముట్టుకోము అని అన్నారు. అంటే ఆ సంస్కరణలు తీసుకు రావాలన్నా, చట్టాల తేవాలన్నా భయపడేపరిస్థితి అప్పుడు ఉండేది. ఈ రోజు ధైర్యంగా కెటిఆర్‌గారు ప్రవేశపెట్టారు. ఒక రోజు నేను ఒక అధికారి దగ్గరికి వెళ్లి ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు, డబ్బులు లేనిది నువ్వు ఎందుకు పనిచేయడం లేదు అని అడిగితే అప్పుడు ఆ అధికారి ఏం చేయమంటారు సార్, మాటిమాటికి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు అని సమాధానం చెప్పారు. ఏ మున్సిపాలిటీలో రిక్రూట్ అవుతారో అక్కడే వారు రిటైర్ కావాలి తప్ప ఎక్కడికి ట్రాన్స్‌ఫర్ చేసే పరిస్థితి లేదు. జిహెచ్ఎంసిలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. చాలా అవినీతి జరుగుతుందని చెబుతున్నాను. ప్రభుత్వం ఒకవేళ సస్పెండ్ చేస్తే ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి మారుస్తున్నారు. దీన్ని బట్టి అధికారికి భయం లేదు, భాధ్యత లేదు. 5 సంవత్సరాల కొకసారి ప్రభుత్వాలు వస్తాయి. మనకు కావలసినది ఒక్కటే కొత్త సంస్కరణలు తీసుకొని రావాలి. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. సిటీజన్ చార్ట్‌లను అమలుపరచాలి.

6.50 సా. గౌరవ ముఖ్యమంత్రి గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ ఒక చిన్న సూచన. మున్సిపాలిటీ పౌరులకు కావాల్సింది

సానిటేషన్ మరియు వాటర్ సప్లై. వాటర్ సప్లైను శానిటేషన్ను ఈ చట్ట పరిధిలోకి తీసుకురావాలని వనవి చేస్తున్నాను. జి.హెచ్.ఎం.సి.లో ఉన్న సంస్కరణలు మా కరీంనగర్ కార్పొరేషన్‌లో లేవు. మారుమూల పురపాలక ఆసిఫ్ నగర్‌లో కూడా ఈ జి.హెచ్.ఎమ్.సి.లో ఉన్న టెక్నాలజీని ప్రవేశపెడితే అవినీతిని అరికట్టడమే కాకుండా అభివృద్ధి దిశగా ఈ మున్సిపాలిటీలు నడుస్తాయి. కాబట్టి ఈ బిల్లును మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను. పురపాలకలో గతంలో ఉన్న ఇబ్బందులన్నీ తొలగిపోయి తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రతినిధులు అలాగే అధికారులు కూడా భయపడడమే ఈ బిల్లు యొక్క ముఖ్యోద్దేశము కాబట్టి ముఖ్యమంత్రి గారికి కె.టి.ఆర్. గారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య: మున్సిపాలిటీలను, నగర పాలక సంస్థలను, పట్టణాభివృద్ధి శాఖలను ఒకే గొడుగు క్రిందకు తీసుకు రావడం మంచిదే. ఏదన్నా పొరపాటు జరిగిందన్న కారణంతో మెట్రోపాలిటన్ నగరాల్లోని ఉద్యోగస్తులను, రిటైర్‌మెంట్‌కు దగ్గర ఉన్నవారినో, మానసికంగా అంగవైకల్యం ఉన్నవారినో ఏదో ఒక కారణం చెప్పి ఉపయోగించుకోకుండా వారి మీద కూడా మంత్రి గారు కొంచెం కనికరం చూపిస్తూ ఏదన్నా జరిగినప్పుడు ఆ కోణంలో కూడా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. సమన్వయం లేకపోవడం వల్ల కూడా ఉదాహరణకు మా సత్తుపల్లి నగర పంచాయితీ మున్సిపాలిటీలకు సంబంధం లేకుండా ఒక డిపార్ట్‌మెంట్ వారు వాటర్ సోర్స్ చూసుకోకుండానే రూ.30 కోట్లు ఖర్చు పెట్టారు. అన్ని పనులు పూర్తైన తరువాత నీళ్లు ఎక్కడ నుంచి తేవాలనే పరిస్థితి కూడా కనబడుతోంది. పరిపాలన బాగా జరగాలంటే అన్నింటినీ ఒకే గొడుగు క్రిందకు తీసుకు రావడం మంచి చర్య. అదే సందర్భంలో ఈ కోణాన్ని కూడా చూడాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్: దాదాపు 40 శాతం జనాభా నివసించే పట్టణ ప్రాంతాల్లో మెరుగైన పరిపాలనను అందించాలని, ప్రస్తుతం ఉన్న అడ్మినిస్ట్రేషన్‌ను మార్చాలని పురపాలక శాఖా మంత్రి గారు యునిఫైడ్ సర్వీసెస్‌ను, టౌన్ ప్లానింగ్ క్లీనర్స్ అని, స్ట్రీట్ వెండార్స్ అని గొప్ప గొప్ప అవకాశాలు తీసుకురావడానికి, పట్టణాలు మెరుగు పడడానికి ఇదొక గొప్ప అవకాశం. ఒక రకంగా ఇది నదుల అనుసంధానంలాగా, నదుల అనుసంధానం ఏరకంగా అభివృద్ధి ఉంటుందో, అలాగే ఈ పురపాలక సంఘంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, కులీకుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ లాంటి అనేక రకాల అథారిటీలను ఏకీకృతం చేయడం వల్ల ఉద్యోగుల సామర్థ్యం పెరుగుతుంది. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో సమర్థవంతమైన అధికారి లేనందున లేదా ఒక అధికారి రిటైర్ అయినా సస్పెండ్ అయినా వేరే ఉద్యోగికి ప్రమోషన్ ఇవ్వాలంటే క్వాలిఫికేషన్ లేకపోతున్నందున అక్కడ అభివృద్ధి కుంటు పడే అవకాశం ఉంటుంది.

హైదరాబాద్ లాంటి మున్సిపాలిటీలో సమర్థవంతమైన అధికారి ఉంటే ఆయన అక్కడికే పరిమితం అవుతాడు. కానీ దీని వల్ల ఒక సమర్థవంతమైన అధికారికి మెరుగైన అవకాశాలు వస్తాయి. కాకపోతే ఉద్యోగులకు చిన్న అనుమానాలున్నాయి. చిన్న చిన్న ఉద్యోగులు, బిల్ క్లర్క్‌లు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, ఆదిలాబాద్ నుంచి మమ్మల్ని మహబూబ్ నగర్ ట్రాన్స్‌ఫర్ చేస్తారేమో, ఇంకా దూర ప్రాంతాలకు చేస్తారేమో అన్న అపోహలున్నాయి. చిన్న కేడర్‌లో ఒక రెస్ట్రిక్ పెట్టి, హై కేడర్‌లో జిల్లా కేడర్, జోన్ కేడర్ స్టేట్ కేడర్‌లుగా మూడు కేడర్‌లుగా పెడితే దాంట్లో దీని ద్వారా అర్హులైన వారికి వెంటనే ప్రమోషన్లు వస్తాయి. ఈరోజు హెచ్.ఎమ్.డి.ఎ.లో ఎల్.డి.సి., యు.డి.సి.గా పని చేసిన ఉద్యోగి మహా అంటే సూపరింటెండ్‌ంట్‌గా రిటైర్ అవుతాడు. దీని వల్ల ఆయన గ్రేడ్ సి నుంచి సెలక్షన్ గ్రేడ్ వరకు స్థాయి వరకు వెళ్లి పని చేసే అవకాశం ఉంది. మున్సిపల్ కార్పొరేషన్‌లో బిల్ కలెక్టర్ నుంచి అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ వరకు వెళ్లి రిటైర్ అవుతాడు. ఎ.ఎమ్.సి. నుంచి జోనల్ కమీషనర్, అడిషనల్ కమీషనర్ వరకు కూడా వెళ్లే అవకాశం ఉంది. ఉద్యోగులకు ప్రమోషన్లు వస్తే డిపార్ట్‌మెంట్లలో ప్రజల సౌకర్యార్థం అనేక రకాలుగా ఉపయోగపడే అవకాశం ఉంటుంది. కొన్ని సమస్యలకు కేవలం ఉద్యోగులనే బాధ్యులను చేసి కొందరు సభ్యులు మాట్లాడుతున్నారు అది చాలా తప్పు.

ప్రతి మున్సిపాలిటీలో కన్‌స్ట్రక్షన్స్ అనగానే రాజకీయ పార్టీలు ఇన్‌వాల్వ్ అవుతాయి. ప్రతి పార్టీకి సంబంధించి రాజకీయ నాయకులు మున్సిపాలిటీ ఆఫీసుల్లోనే ఉంటారు. ప్రతి విషయంలో వారి జోక్యం ఉంటుంది. రాజకీయ నాయకుల జోక్యం లేకుండా ఉద్యోగులు స్వచ్ఛంధంగా పని చేసే అవకాశం కల్పించాలి. ప్రజా ప్రతినిధులు కానటువంటి వారి ప్రమేయం కూడా సిబ్బంది పని తీరు మీద పడుతుంది. దీని ద్వారా అన్ని డిపార్ట్‌మెంట్లలో కేడర్ స్ట్రెంత్ రిక్రూట్‌మెంట్ జరిగి అన్ని రకాలుగా ఉద్యోగుల భద్రతకు ఇబ్బంది లేకుండా మంచి మెరుగైన అవకాశాలు ఏర్పడతాయి. దీని వల్ల కొంతమందిలో అపోహలున్నాయి. ఆ అపోహలను తొలగించి ఉద్యోగుల ప్రయోజనం కాపాడాలి. బిల్ కలెక్టర్లు, ఎల్.డి.సి., యు.డి.సి.లు జిల్లా స్థాయిలోనే ఉంటారు, ఆ పై స్థాయిలో ఉండే వారికి వచ్చే ప్రమోషన్లతో మిగతా డిపార్ట్‌మెంట్లలో మెరుగైన పని

చేయడానికి అవకాశం ఉంటుంది. అందుకే మనస్ఫూర్తిగా ఈ బిల్లును ఆమోదిస్తున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్‌: మున్సిపల్ శాఖా మాత్యులు ప్రవేశ పెట్టిన పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖలో పని చేస్తున్న సిబ్బంది సేవలను ఉచితంగా ఉపయోగించుకోవడానికి యునిఫైడ్ సర్వీసెస్ చట్టం ఏదైతే ఉందో దానికి సంబంధించిన బిల్లును మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను. యువ నాయకులు కె.టి.ఆర్ గారు పది శాఖలను నిర్వహిస్తున్నారు. భారీ పరిశ్రమలు, టి.ఎస్.ఐ.పాస్ ద్వారా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా అనేక సంస్కరణలు తీసుకు వచ్చి అక్కడ మంచి పేరు తెచ్చుకున్నారు. మైనింగ్, మినరల్స్ డిపార్ట్‌మెంట్లో మంచి సంస్కరణలు తీసుకువచ్చి ప్రభుత్వానికి మంచి ఆదాయాన్ని తీసుకు వచ్చారు. ఐ.టి. రంగంలో అనేక పెద్ద కంపెనీలను హైదరాబాద్‌కు తీసుకు వచ్చి వారి సత్తాను చాటుకున్నారు. మున్సిపల్ పరిపాలన కత్తి మీద సాము లాంటిది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో చాలా అవాంతరాలు ఎదుర్కొంటున్నాము.

మా ఖమ్మం కార్పొరేషన్‌లో అనేక సమస్యలుంటే మంత్రి వర్యుల దృష్టికి తీసుకు వెళ్లాము. ఎక్కడికక్కడ పాతుకు పోయి సంవత్సరాలుగా, దశాబ్దాలుగా ఎవరూ మమ్మల్ని ఏమీ చేయలేరు మా మీద ఎలాంటి చర్యలు తీసుకోలేరనే భరోసా మున్సిపాలిటీల్లో కనిపిస్తున్న పరిస్థితుల్లో, అలాంటి పరిస్థితులను ప్రక్షాళన చేయాలంటే యునిఫైడ్ సర్వీస్ రూల్స్ తీసుకు వస్తేనే బాగుంటుందని మంత్రి గారు ఈ సంస్కరణలు తీసుకు వచ్చారని నేను ప్రగాఢంగా నమ్ముతున్నాను. దీని వల్ల ప్రభుత్వం మీద ఆర్థిక భారం ఏమీ పడదు. ఒక్క రూపాయి కూడా అదనంగా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకుండానే చాలా లాభాలు దీని ద్వారా మనం పొందుతున్నాము. మున్సిపల్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలన్నింటినీ కలిపి మొత్తం ఉద్యోగులందరినీ కూడా ఒక గొడుగు క్రిందకు తీసుకువచ్చి వారిలో ఎఫిషియంట్ ఆఫీసర్ల సేవలను అద్భుతంగా వాడుకోవడానికి అవకాశం ఉంటుంది. జి.హెచ్.ఎమ్.సి.లో కాని, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో గాని ఎఫిషియంట్ ఆఫీసర్లు ఉన్నారు.

**7.00 రా.** అధికారులు జిల్లాలకు రావడానికి సిద్ధంగా లేరు. కార్పొరేషన్‌లకు ఆ పరిస్థితి ఉంటే, చిన్న మున్సిపాలిటీలకు సంబంధించి పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఆలోచించండి. చిన్నా రెడ్డి గారు చెప్పినట్లు ఎక్స్‌పీరియెన్స్డ్ శ్యానిటరీ ఇన్‌స్పెక్టర్స్ లేక ఇబ్బందిగా ఉంది. అర్బన్ లోకల్ బాడీస్‌కి గౌరవ ముఖ్యమంత్రి గారు వందల కోట్ల రూపాయల నిధులు ఇస్తున్నారు. వరంగల్ కార్పొరేషన్‌కి రూ. 300 కోట్లు, ఖమ్మం కార్పొరేషన్‌కి రూ. 100 కోట్లు, నిజామాబాద్ కార్పొరేషన్‌కి రూ. 100 కోట్లు, కరీంనగర్ కార్పొరేషన్‌కి రూ. 100 కోట్లు, రామగుండం కార్పొరేషన్‌కి రూ. 100 కోట్లు ఇచ్చారు. గతంలో మున్సిపాలిటీలకు ఇన్ని నిధులు ఎప్పుడైనా ఇచ్చారా? తెలంగాణ రావడం వల్ల ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దార్శనికత వల్ల వందల కోట్ల రూపాయల నిధులు పారుతున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవాలంటే మనకు సమర్థవంతమైన సిబ్బంది అవసరం. సిబ్బందిని రొటేషన్ ప్రాతిపదికన తీసుకోడానికి ఈ యూనిఫైడ్ రూల్స్ ఉపయోగపడతాయి. ఈ యూనిఫైడ్ రూల్స్ బిల్‌ను పాస్ చేసుకోవడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో అన్ని అర్బన్ లోకల్ బాడీస్‌లో ఉన సిబ్బంది కొరత తీరబోతుంది. కొన్ని చోట్ల సిబ్బంది ఎక్కువగా ఉన్నారు. ఖమ్మం కార్పొరేషన్‌కి సంబంధించి, మున్సిపాలిటి నుండి కార్పొరేషన్ అయిన తరువాత 144 మంది అదనపు సిబ్బంది కావాలని 2014 లో రాస్తే ఇంతవరకూ ఇవ్వలేదు. అక్కడ కనీసం శ్యానిటరీ ఇన్‌స్పెక్టర్ కూడా లే రు. అదనంగా ఎక్కడైతే అధికారులుంటారో అక్కడ నుండి చోట్లకు వారిని తీసుకునే అవకాశం ఉంది. మంచి అధికారులకు మంచి పేరు వచ్చే అవకాశం ఉంది. బిల్లులో భాగంగా కాకుండా మంత్రి గారికి ఒక సూచన చేయదలచుకున్నాను. పరిపాలనకు సంబంధించి ఖమ్మం కార్పొరేషన్‌కి కూడా మిగతా కార్పొరేషన్‌లకు ఇచ్చిన విధంగా ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ను ఇవ్వమని మీ ద్వారా మంత్రి గారికి ఒక సూచన చేస్తూ ఈ బిల్లును బలపరుస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, బిల్లుకు సంబంధించి చిన్నా రెడ్డి గారు, ప్రభాకర్ గారు, పాషాఖాద్రి గారు, గంగుల కమలాకర్ గారు, సండ్ర వెంకట వీరయ్య గారు, శ్రీనివాస్ గౌడ్ గారు, అజయ్‌కుమార్ గారు మాట్లాడారు. అందరూ కూడా ఈ బిల్లును ముక్త కంఠంతో స్వాగతించినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారందరూ పేర్కొన్నట్లుగా ఇది చాలా పెద్ద సంస్కరణ. శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ దీన్ని నదుల అనుసంధానంతో అభివర్ణించారు, వారు దానితో పోల్చారు. వారికి ధన్యవాదాలు అధ్యక్షా. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కి సంబంధించి CDMA, Director of Town and Country Planning, Public Health and Municipal Engineering Department, GHMC, Municipal Corporationsకి సంబంధించి తెలంగాణలో గ్రేటర్ వరంగల్, కరీంనగర్, రామగుండం, నిజామాబాద్, ఖమ్మం కార్పొరేషన్లు ఉన్నాయి. తరువాత Kakatiya Urban Development Authority, GADA, YTDA, VTDA ఉన్నాయి. వీటితోబాటు TUFIDC, MEPMA, TMDP, Quli

Quthubsha Urban Development Authorities కూడా ఉన్నాయి. కొత్త అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను కూడా ఏర్పాటు చేస్తున్నామని మొన్న ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్న వచ్చినప్పుడు చెప్పాను. 24 కొత్త అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు రాబోతున్నాయి. అధికారుల్లో జవాబుదారీతనాన్ని పెంచడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, బ్రహ్మాండమైన అధికారి ఒకే అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి పరిమితం కాకుండా, అవసరమైతే వారి సేవలను కూడా వినియోగించుకొని, వారికి పదోన్నతులు కల్పించే విధంగా ఈ బిల్లును తీసుకొచ్చాము. దీనికి అందరూ అభినందనలు తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చిన్నారెడ్డి గారు కొన్ని సూచనలు చేశారు. రిక్రూట్‌మెంట్ చేయమని సూచించారు. పదోన్నతుల ద్వారా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటిలో క్రింది స్థాయి నుండి పై స్థాయికి అధికారి వస్తే, క్రింది వారు, వారి మాట వినే పరిస్థితి లేదని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత డీటీసీపికి సంబంధించి 120 మందిని, పబ్లిక్ హెల్త్ శాఖకు సంబంధించి 520 మందిని రిక్రూట్ చేయడం జరిగింది. సీడీయంఏ పరిధిలో ఇప్పటికే 133 మంది నియామకాల కోసం నోటిఫికేషన్ ఇచ్చాము. కొత్తగా సీడీఎంఏలో 33 మందికి, డీటీసీపికి సంబంధించి 89 మందికి సంబంధించిన రిక్రూట్‌మెంట్‌కి సంబంధించిన ప్రపోజల్ యాక్టివ్ కన్సిడరేషన్‌లో ఉంది. రిక్రూట్‌మెంట్ కంప్లీట్ చేస్తాము. సమర్థవంతమైన అధికారుల ద్వారా నాణ్యమైన సేవలు అందే విధంగా, వారిని వినియోగించుకోవడం కోసం ప్రభుత్వం ఇంకో రెండు, మూడు సంస్కరణలను తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. గ్రూప్ 2 ఆఫీసర్లుంటే, గ్రేడ్ 2 మున్సిపాలిటీలకు, గ్రూప్ 1 ఆఫీసర్లుంటే గ్రేడ్ 1 మున్సిపాలిటీలకు ఇవ్వమని అడిగారు. ఐఏఎస్ అధికారులను కార్పొరేషన్‌లకు ఇవ్వమని సోదరులు అజయ్‌కుమార్ గారు అడిగారు. కార్పొరేషన్‌లకు ఐఏఎస్ అధికారులను నియమించే సంస్కృతి తెలంగాణలో ప్రారంభించాము. వరంగల్, కరీంనగర్‌లో ఐఏఎస్ అధికారుల నేతృత్వంలో పాలన నడుస్తోంది. దురదృష్టం ఏమిటంటే, మనకు సరిపడా ఐఏఎస్ అధికారులు లేరు. దానివల్ల మనం మిగతా కార్పొరేషన్లకు ఇవ్వలేకపోయాము. ప్రభుత్వానికి ఆ వెసులుబాటు ఉంటే, ప్రతి కార్పొరేషన్‌కి ఐఏఎస్ అధికారిని నియమించే కార్యక్రమం చేస్తాము. ప్రమోషన్స్ ద్వారా వచ్చిన వారికి క్రింది స్థాయి సిబ్బంది గౌరవం ఇవ్వడం లేదన్నారు. అందుకే ఒక ఆలోచన చేస్తున్నాము. మున్సిపల్ కమీషనర్‌లకు మెజిస్టీరియల్ అధికారాలు పరిమితంగా ఇవ్వాలని ఆలోచిస్తున్నాము. అవసరమైతే ఆ చట్టాన్ని త్వరలో తీసుకొస్తాము. దానితోబాటు కొత్తగా ఒక కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నాము. సిటిజన్స్ సర్వీస్ సెంటర్ అన్నమాట. ఒక వ్యక్తి బాధలో ఉన్నప్పుడు, మున్సిపాలిటీకి సంబంధించి సేవలు కావలి అని ఒక పిటీషన్ తీసుకొచ్చినప్పుడు, వారికి న్యాయం చెయ్యాలి, వారిని బాగా రిసీవ్ చేసుకోవాలనే ఉద్దేశ్యంతో పోలీస్ స్టేషన్స్‌లో ఏ రకంగా రిసెప్షన్స్ ఏర్పాటు చేశారో ఆ విధంగా ప్రతి మున్సిపాలిటీలో సిటిజన్స్ సర్వీస్ సెంటర్‌లను ప్రారంభించబోతున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గంగుల కమలాకర్ గారు మాట్లాడుతూ శ్యానిటేషన్ వాటర్ సప్లైకి సంబంధించి హెచ్ఎండబ్లుఎస్ఎస్‌బిని బిల్లు పరిధిలోకి తీసుకురావాలని అన్నారు. దాని గురించి భవిష్యత్తులో ఆలోచిస్తాము. ప్రస్తుతం హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి దీని పరిధిలో లేదు. వారి సూచనను పరిశీలిస్తామని తెలుపుతున్నాను. సర్వీస్ రూల్స్ గురించి శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడారు. నేను వారికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే, బిల్లు ఆమోదం పొందిన తరువాత సర్వీస్ రూల్స్‌ని ఏర్పాటు చేస్తాము. డిస్ట్రిక్ట్, జోనల్ రూల్స్, ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వయోలేషన్స్ ఏమి లేకుండా జాగ్రత్తగా చేస్తాము. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంప్లాయి ఫ్రెండ్లీ అని అందరికీ తెలుసు. ఈ బిల్లును సభ్యులందరూ ఆమోదించమని విజ్ఞప్తి చేస్తున్నాను.

MADAM DEPUTY SPEAKER: The question is:

"That the Telangana Municipal Laws and Urban Development Authorities'Laws (Amendment) Bill, 2016 be taken into Consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES**

MADAM DEPUTY SPEAKER: The question is:

"That Clauses 2 to 6, Clause 1, Enacting Formula and Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 6, Clause 1, Enacting Formula and Title were added to the Bill.

SRI K. TARAKA RAMA RAO: Madam, I beg to move:

"That the Telangana Municipal Laws and Urban Development Authorities Laws (Amendment) Bill, 2016 be passed."

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Telangana Municipal Laws and Urban Development Authorities Laws (Amendment) Bill, 2016 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

7.10 రా.

## తెలంగాణ జీతాలు, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (రెండవ సవరణ) బిల్లు, 2016

### (ఎల్.ఎ.బిల్లు నెం.13/2016)

### (ఆమోదించబడినది)

SRI THUMMALA NAGESWARA RAO(MINISTER FOR ROADSAND BUILDINGS): Madam, I beg to move:

"That the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2016 be taken into consideration."

MADAM DEPUTY SPEAKER: Motion moved. Please explain the salient features of the Bill.

శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు: అధ్యక్షా, ఈ చట్టానికి ఇప్పటికే 109 సంస్థలున్నాయి. తెలంగాణ త్రాగునీటి కార్పోరేషన్‌కి సంబంధించిన సంస్థను కూడా ఈ సంస్థలో చేర్చడానికి ప్రస్తుత సవరణను ప్రతిపాదించాం. అందరికీ త్రాగునీటిని అందజేయాలనే ఉద్ధేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న "మిషన్ భగీరథ" అనే బృహత్తరమైన కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది. దీనికి ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లను కూడా నియమించడం జరిగింది. గత సవరణలో ఛైర్మన్ కార్యాలయాన్ని మాత్రమే చేర్చడం జరిగింది. ఇప్పుడు వాటర్ గ్రిడ్ నిరంతర పర్యవేక్షణ కొరకు వైస్ ఛైర్మన్‌ను ప్రభుత్వం నియమించింది కాబట్టి వారిని కూడా ఈ చట్టంలో చేర్చాలనే ఉద్ధేశంతో ఈ సవరణను ప్రతిపాదించడం జరిగింది.

MADAM DEPUTY SPEAKER: The question is:

"That the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2016 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES**

MADAM DEPUTY SPEAKER: The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Title were added to the Bill.

SRI THUMMALA NAGESWARA RAO: Madam, I beg to move:

"That the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2016 be passed."

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2016 (L.A.BILL NO.13/2016)be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు, 2016

### (ఎల్.ఎ.టిల్లు నెం.21/2016)

### (ఆమోదించబడినది)

SRI TALASANI SRINIVAS YADAV: Madam, I beg to move:

"That Sri Venkateswara Veterinary University (Amendment) Bill, 2016 be taken into consideration."

MADAM DEPUTY SPEAKER: Motion moved. Please explain the salient features of the Bill.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని సెక్షన్ 101 ప్రకారం శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం చట్టం 2005 తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయబడుతున్న మాజీ ప్రధాని శ్రీ పి.వి.నర్సింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయానికి అనుసంధానం చేస్తూ పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి మరియు మత్స్యశాఖ తెలంగాణ ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నెం.5 తేది. 29.09.2014లో జారీ చేయడం జరిగింది. తదనుగుణంగా ఇదే చట్టంలో కొన్ని సవరణలను వర్తింపజేస్తూ తెలంగాణ ప్రభుత్వం తేది. 22.11.2014 నుండి అమలులోకి వచ్చే విధంగా జి.ఓ.ఎం.ఎస్.నెం.8 మరియు తేది. 24.05.2016 నుండి అమలులోకి వచ్చే విధంగా జి.ఓ.ఎం.ఎస్.నెం.10ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి మరియు మత్స్యశాఖ జారీ చేయడం జరిగింది.

ఈ ఆదేశాల ప్రకారం శ్రీ పి.వి.నర్సింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయం, రాజేంద్రనగర్, హైదరాబాదు నందు ఏర్పాటు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని పశు వైద్య కళాశాలలో పాలిటెక్నిక్ మరియు ఇతర అనుబంధ సంస్థలను నూతనంగా ఏర్పాటు చేసుకున్న శ్రీ పి.వి.నర్సింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయానికి అనుసంధానిస్తూ శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయం పరిధి నుండి తొలగించే విధంగా ఆదేశాలివ్వడం జరిగింది. ఈ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పశువైద్య కళాశాల మొదలైన వాటిల్లో ఈ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల అడ్మిషన్లు, పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటన మరియు విశ్వవిద్యాలయం నిర్వహణకు సంబంధించి ప్రతి ఒక్క అంశం నూతనంగా ఏర్పాటు చేసుకున్న శ్రీ పి.వి.నర్సింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం యొక్క పరిధి మరియు బాధ్యతలు నిర్వహించి ఆ విశ్వ విద్యాలయం మాజీ ప్రధాని శ్రీ పి.వి.నర్సింహారావు గారి పేరును జతపరుస్తూ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. గౌరవ సభ్యులను నేను కోరేదేమిటంటే పైన పేర్కొన్న ఉత్తర్వులను చట్ట ప్రకారం శాసనసభ ఆమోదించాల్సి ఉన్నందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టాన్ని అనుసరించి తీసుకున్న నిర్ణయాన్ని శాసనసభ ఆమోదం కోసం ఈ బిల్లు ప్రవేశపెట్టబడింది.

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు ప్రవేశపెట్టిన బిల్లును పూర్తిగా సమర్థిస్తూ పెద్దలు చెప్పినట్లుగా ఇది 2005 సంవత్సరంలో ఇదే శాసన సభలో చట్టాన్ని తీసుకొచ్చి ఆనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో భాగంగా ఉండేటటువంటి వెటర్నరీ డిపార్ట్‌మెంటును ఆరోజు వెటర్నరీ యూనివర్సిటీగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆ వెటర్నరీ హెడ్ క్వార్టర్స్ తిరుపతిలో ఉండేది. దానికి అనుబంధంగా కళాశాలలు రాజేందర్‌నగర్‌లో ఉండేవి. కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించిన తరువాత తెలంగాణలో పశు వైద్య విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసుకొని దానికి శ్రీ పి.వి.నరసింహారావు గారి పేరును పెట్టుకోవడం జరిగింది. అదే విధంగా చాలా వెటర్నరీ డిస్పెన్సరీలు, వెటర్నరీ వైద్య కళాశాలలను చూస్తే చాలా ఖాళీలున్నాయి. కాబట్టి దయచేసి మీరు చూపించిన కళాశాలల్లో సీట్లైనా పెంచండి లేదంటే కొత్త కళాశాలలను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే వ్యవసాయానికి ఎంత ప్రాముఖ్యతనిస్తున్నామో పశు వైద్యానికి కూడా అంతే ప్రాముఖ్యతనివ్వాల్సిన అవసరమున్నది. పాడి, పంట రెండూ ఉంటేనే గ్రామాలు సుభిక్షంగా ఉంటాయి.

మహబూబ్‌నగర్ జిల్లాలో 19 వెటర్నరీ డిస్పెన్సరీలుంటే కేవలం 8 మంది మాత్రమే పనిచేస్తున్నారు. 11 ఖాళీలున్నాయి. కాబట్టి సదరు ఖాళీలను వీలైనంత త్వరగా భర్తీచేయాలి. ఎందుకంటే ఎవరూ సంబంధిత కోర్సును చదివిన గ్రాడ్యుయేట్స్ లేరు. అందువల్ల మీరు సీట్లైనా పెంచండి లేదంటే కళాశాలలైనా పెంచితే దాని ద్వారా ఉద్యోగావకాశాలు మెరుగవుతాయి. తెలంగాణ ప్రభుత్వం చాలా చిన్న వెటర్నరీ యూనివర్సిటీకి చాలా పెద్ద మనిషి పేరు పెట్టారు. పి.వి. నర్సింహారావు గారు ఈ దేశానికే ప్రధానమంత్రిగా పనిచేశారు. కాబట్టి ఇంతకన్నా పెద్ద యూనివర్సిటీకి, ఇన్‌స్టిట్యూషన్‌కి వారి పేరు పెడితే బాగుంటుందని నా ఉద్దేశం.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు వెటర్నరీ విశ్వవిద్యాలయం పేరు మార్పిడికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టారు. కానీ ఇక్కడ వెంకటేశ్వరస్వామి నామధేయం ఉన్నది. కొత్తగా శ్రీ పి.వి. నర్సింహారావు గారి పేరు పెట్టాలని అనుకుంటున్నాము. వెంకటేశ్వరస్వామి విశ్వవిద్యాలయం తిరుపతిలో ఉన్నది కాబట్టి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అనే పేరు పెట్టారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది కాబట్టి కొత్తగా వెటర్నరీ విశ్వవిద్యాలయం పెట్టుకోవాలనుకోడంలో తప్పు లేదు. కానీ దీనిని గురించి ఆలోచిస్తే పశువులకు సంబంధించిన వెటర్నరీ యూనివర్సిటీ అంటే ఐరావతం తీసుకున్నా, వరాహం తీసుకున్నా, కూర్మం తీసుకున్నా, మత్స్యం తీసుకున్నా అశ్వం తీసుకున్నా ఇవన్నీ కూడా వెంకటేశ్వరస్వామి వారి స్వరూపాలు. అటువంటి వెంకటేశ్వరస్వామి

పేరు ఉన్న విశ్వవిద్యాలయానికి పేరు మార్చి పి.వి.నర్సింహారావు గారి పేరు పెడుతున్నారు. అంటే వెంకటేశ్వరస్వామి వారి పేరును పూర్తిగా తొలగిస్తున్నారని భావించాల్సి వస్తున్నది.

నా సలహా ఏమిటంటే మేడ్చల్ — మల్కాజిగిరి జిల్లా, యాదాద్రి - భువనగిరి, భద్రాద్రి - కొత్తగూడెం, సిరిసిల్ల — రాజన్న అని పెట్టుకున్నట్లుగా ఈ విశ్వవిద్యాలయానికి కూడా వెంకటేశ్వర - పి.వి. నర్సింహారావు విశ్వవిద్యాలయంగా పేరు పెట్టుకుంటే బాగుంటుంది. అందులో వెటర్నరీ విశ్వవిద్యాలయం కాబట్టి ప్రతి జంతువులో కూడా దైవాన్ని చూసే సమాజం. కాబట్టి దానిని ఆ రకంగా కలిపి ఉంచితే ఉత్తమమైన అంశంగా మేం భావిస్తూ దీంట్లో భేషజాలకు పోకుండా వెంకటేశ్వర - పి.వి. నర్సింహారావు పేరు కలిపి పెడితే పరలోకంలో ఉన్న వారి ఆత్మకు కూడా శాంతి చేకూరుతుంది. ఫైనల్‌గా రెండూ కలిసి ఉన్నాయనే అభిప్రాయం పి.వి.నర్సింహారావు గారి ఆత్మకు శాంతి కలుగుతుందని నేను భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**7.20 రా.** శ్రీ ఎస్. వెంకట వీరయ్య: అధ్యక్షా, ప్రధానంగా పి.వి. నరసింహారావు గారి పట్ల, వారి పేరు పెట్టడానికి వ్యతిరేకత లేదు. ప్రభుత్వం ఆలోచన చేసి వేరే యూనివర్సిటీకి పెట్టినా మంచిదే. కానీ, వెంకటేశ్వర స్వామి పేరు మీద ఉన్న యూనివర్సిటీ పేరును మార్చడం మంచిది కాదని నా విజ్ఞప్తి. మంత్రి గారూ శ్రీనివాసుడే. తెలంగాణ యూనివర్సిటీని పి.వి.నరసింహారావు యూనివర్సిటీగా చేస్తే మంచిదని విజ్ఞప్తి. వెటర్నరీ, పౌల్ట్రీ రంగాలు రాష్ట్రానికి పెద్దఎత్తున ఆదాయాన్ని తెస్తున్నందున ఈ డాక్టర్ల, సైంటిస్ట్‌ల ఖాళీ పోస్టులను నింపాలని, గ్రామీణ ప్రాంతాల్లోని నియోజకవర్గాల్లో ఇద్దరు, ముగ్గురు వెటర్నరీ డాక్టర్లు లేని పరిస్థితి ఉన్నది. పశువులు జబ్బుల భారిన పడినప్పుడు డాక్టర్ల కొరత వల్ల రైతాంగం ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. రాజేంద్ర నగర్ వెటర్నరీ కాలేజీ, కోరుట్లలోని వెటర్నరీ కాలేజీ, కామారెడ్డి డెయిరీ టెక్నాలజీ కళాశాలలు ఉన్నాయి. ఈ యూనివర్సిటీల్లో ప్రత్యేకంగా సైంటిస్ట్‌ల, డాక్టర్లలను తయారుచేసి ఈ ఖాళీలను నింపి పశు సంపదను, కోళ్ల పరిశ్రమను కాపాడటానికి, రైతాంగం పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా ప్రభుత్వం వెంటనే దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్ (వాణిజ్య పన్నుల శాఖ మంత్రి): అధ్యక్షా, రాష్ట్రం విడిపోయిన తరువాత శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ పేరు మార్పు గురించి మాత్రమే. చిన్నారెడ్డి గారు మరియు ఇతర సభ్యులు రిక్రూట్‌మెంట్ గురించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు రైతాంగం, పేద, బడుగు బలహీన వర్గాల్లో వెనకబడిన తరగతులపై, పాడి పరిశ్రమ పైన చాలా పెద్ద ఎత్తున ఎక్సర్‌సైజ్ చేసి ఇంతకు మునుపే ఇచ్చిన డైరెక్షన్స్ ప్రకారం వెటర్నరీ, డాక్టర్లను అసిస్టెంట్ సర్జన్లను రిక్రూట్ చేసుకోవడం జరిగింది. వెటర్నరీ అసిస్టెంట్‌లోని ఖాళీలను సర్వీస్ కమిషన్‌కు పంపించాము. గత 20 సంవత్సరాలుగా రిక్రూట్‌మెంట్ జరగలేదనే విషయం అందరికి తెలుసు. రైతాంగానికి అనుసంధానంగా ఉండే పాడిపరిశ్రమను పెద్ద ఎత్తున చేపట్టాలనే సంకల్పం ప్రభుత్వానికి ఉంది. ఇక్కడ ఉన్నటువంటి యూనివర్సిటీ, హాస్పటళ్లతోపాటు మరో 100 సంచార పశు వైద్య శాలలు కూడా మూడునాలుగు మాసాల్లో రైతులకు అందుబాటులోకి రానున్నాయి. పాడిపరిశ్రమ మీద ఆధారపడిన వాళ్లకు వెసలుబాటు కల్పించాలని, డాక్టర్లే డైరక్టుగా పశువుల వద్దకు వెళ్లేవిధంగా ఎక్విప్‌మెంట్స్‌తో సహా సంచార వైద్య శాలలను అందుబాటులో ఉంచడం జరుగుతుంది. ఆన్‌లైన్ ఫెసిలిటిని ఈ రోజు మధ్యాహ్నం మూడు గంటలకు నేను, మా స్పెషల్ సెక్రటరి గారు లాంచ్ చేశాము. మెడిసిన్ సరిగా అందుతుందా లేదా అనే విషయాలను తెలుసుకోవచ్చు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి దేవుడు పేరున తీసి వేరే పేరు పెట్టాలనేది మా ఉద్దేశం కాదు. మిత్రులు ప్రభాకర్ గారు దేవుడి పేరు తీసేయకూడదని తన బాధ్యతగా మాట్లాడారు. గౌరవ సభ్యులు వీరయ్య గారు టిటిడిబోర్డు మెంబర్ కావున తన బాధ్యతగా దేవుడి పేరునే ఉంచాలని మాట్లాడారు. పి.వి.నరసింహారావు గారు మాజీ ప్రధాన మంత్రి గారు. తెలంగాణ ప్రభుత్వం పి.వి. నరసింహారావుగారి పేరు పెడితే బాగుంటుందనే ఉద్దేశంతో ఈ ఆలోచన చేయడం జరిగింది. తప్పకుండా ముఖ్యమంత్రి గారితో మాట్లాడి మీరు చెప్పిన సూచనలను స్వీకరించడం జరుగుతుంది. రాబోవు కాలంలో పెద్దఎత్తున పాడిపరిశ్రమను అభివృద్ధి చేయడానికి ప్రాసెస్ ప్రారంభం కావడం జరిగింది. పాడి పరిశ్రమ, మత్స్య సంపద గురించి 40-50 సంవత్సరాల నుంచి గత ప్రభుత్వాలు ఆలోచించలేదనే విషయం మీఅందరికి తెలుసు. గతంలో వీటికి సంబంధించిన డిపార్ట్‌మెంట్ కూడా లేదనుకుంటాను. నేను కూడా 20 సంవత్సరాల నుంచి శాసన సభలో ఉన్నాను. 1947 లో స్వాతంత్ర్యం వచ్చిందనుకుంటున్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాతనే బ్యాక్‌వర్డ్ కమ్యునిటీస్‌కు స్వాతంత్ర్యం వచ్చిందని ప్రజలందరూ ఫీలౌతున్నారు. నేను మిమ్మల్ని ఇంకో ఫామ్‌లో రమ్మని చెప్పొచ్చు. మన ముఖ్యమంత్రి గారు వెనుకబడిన తరగతుల గురించి శ్రద్ధ వహించాలనే ఆలోచనతో ఈ ఖాళీలన్నింటిని భర్తీ చేస్తున్నాను.

వరంగల్‌లో మరొక కాలేజీను ప్రారంభించబోతున్నాము. రైతులకు అనుసంధానంగా ఉండటమే కాకుండా రైతులకు పెద్దఎత్తున ఉపయోగపడాలనే ఆలోచనతో అనేక స్కీములు ప్రారంభించబోతున్నాము. కాబట్టి అందరూ ఈ బిల్లుని ఆమోదించమని కోరుతున్నాను.

MADAM DEPUTY SPEAKER: The question is:

"That Sri Venkateswara Veterinary University (Amendment) Bill, 2016 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES**

MADAM DEPUTY SPEAKER: The question is:

"That Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Short Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Short Title were added to the Bill.

SRI TALASANI SRINIVAS YADAV: Madam, I beg to move:

"That Sri Venkateswara Veterinary University (Amendment) Bill, 2016 be passed."

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That Sri Venkateswara Veterinary University (Amendment) Bill, 2016 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## తెలంగాణ జిల్లాల (ఏర్పాటు) (సవరణ) బిల్లు, 2016

## (ఎల్.ఎ. బిల్లు నెం.14/2016)

### (ఆమోదించబడినది)

SRI MOHAMMED MAHAMOOD ALI: Madam, I beg to move:

"That the Telangana Districts (Formation) (Amendment) Bill, 2016 be taken into consideration."

MADAM DEPUTY SPEAKER: Motion moved. Please explain the salient features of the Bill.

SRI MOHAMMED MAHAMOOD ALI: Madam, the policy of the Government is to create small districts for functional and administrative convenience and bringing administration closer to the people. A Committee of Senior Secretaries as well as Cabinet Sub Committees have been constituted to collect and analyze better and various parameters indicated in G.O Ms. No. 194. Executive Council and Consultative Committees headed by officers at the level of people representatives have been formed. A draft notification is issued giving thirty days' time for the people of Telangana State to give suggestions/feed-back. Totally six lakh objections/suggestions were filed in the Website portal. Finally 21 new districts, 25 revenue divisions and 125 new mandals have been notified.

శ్రీ టి. రామ్ మోహన్‌రెడ్డి (పరిగి): అధ్యక్షా, నూతన జిల్లాలు ఏర్పాటు పరిపాలనా పరంగా ప్రజలకు మేలు చేసే అంశం. పరిపాలన సౌలభ్యం గురించి వరంగల్ జిల్లాను 5 జిల్లాలుగా చేయడం జరిగింది. వరంగల్ జిల్లా కన్నా పెద్దదైన మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణ పేటను కూడా జిల్లాగా చేయాలని చాలా మంది ఆందోళనలు చేస్తున్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు నారాయణపేటను జిల్లాగా చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. మా పరిగి నియోజకవర్గంలోని గండ్రేడ్ మండలాన్ని మహబూబ్‌నగర్ జిల్లాలో కలపడం జరిగింది. అక్కడి శాసనసభ్యునిగా నేను, మా ఎమ్‌పిటిసి, జెడ్పిటిసిలెవ్వరము గండ్రేడ్ మండలాన్ని మహబూబ్‌నగర్ జిల్లాలో కలపడానికి ఇష్టపడట్లేదు. గండ్రేడ్ మండలం వికారాబాద్ జిల్లాలోనే ఉండాలని కోరుకుంటున్నాము. దౌల్తాబాద్ మండలాన్ని తీసుకువచ్చి మా వికరాబాద్‌లో కలపడం జరిగింది. దౌల్తాబాద్ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులందరూ దౌల్తాబాద్ మండలం మహబూబ్‌నగర్‌లోనే ఉండాలని కోరుకుంటున్నారు. కావున, తప్పకుండా ఈ సవరణలు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

7.30 రా. డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్): అధ్యక్షా, జిల్లాల విభజనకు సంబంధించి ఆర్డినెన్స్ రూపంలో చట్టాన్ని చేయడంలో బిల్లు

ప్రవేశ పెట్టిన విషయాన్ని గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు తెలిపారు. అధికార వికేంద్రీకరణ కోసం, పరిపాలనా సౌలభ్యం కోసం ప్రజల ముంగిట్లోకి పాలన తీసుకురావాలనే ఆలోచన ఒకటైతే, టిఆర్ఎస్ ఎన్నికల ప్రణాళిలో చిన్న జిల్లాల అంశాన్ని ప్రస్తావించారు. ఏ రకంగా ఆరోజు తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసము చిన్న రాష్ట్రం ఏర్పడితే అభివృద్ధి జరుగుతుందని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామో అదే పంథాలో దాదాపు 24 జిల్లాలను ఏర్పాటు చేస్తామని ఎన్నికల ప్రణాళికలో ప్రస్తావించినప్పటికీ ఆర్డినెన్స్ వచ్చిన తరువాత, జిల్లాల ప్రక్రియ మొదలైన తరువాత ఒక శాస్త్రీయ పద్ధతిని అవలంబించకుండా, జనాభాను, విస్తీర్ణాన్ని పరిధిలోకి తీసుకోకుండా 31 జిల్లాలుగా ఏర్పాటు చేశారు. దానికి తోడు రాజకీయ ఒత్తిడులు పెరిగాయి, స్థానికంగా ఉన్న రాజకీయ అవసరాల దృష్ట్యా మండలాలు గాని, రెవెన్యూ డివిజన్లు గాని జరగలేదు. తెలంగాణకు ఉన్న చారిత్రాత్మక నేపధ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ డిమాండ్ చేశాము. చాలా జిల్లాలు వారి జిల్లాల చారిత్రాత్మక నేపధ్యాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లాలు కోరుకున్నారు. మరీ ముఖ్యంగా తమ సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవాలని ఆదివాసీలు, గిరిజనులు ప్రత్యేక జిల్లాలను కోరుకున్నారు. లక్షల కొద్దీ ఫిర్యాదులు వచ్చాయి. అఖిల పక్షసమావేశంలో స్వయంగా ముఖ్యమంత్రి గారు సలహాలు తీసుకున్నారు. ఆ సమావేశంలోప్రజల ఆకాంక్షల మేరకు అవసరాల దృష్ట్యా జిల్లాల విభజన జరగాల్సిన అవసరం ఉందని, ఒక శాస్త్రీయ పద్ధతిని అవలంబించాలని, ఎక్కడా రాజకీయ పరమైన కోణంలో ఆలోచన చేయకుండా జిల్లాలను ఏర్పాటు చేయాలని అందరూ చెప్పినప్పటికీ, ముఖ్యమంత్రి గారు మళ్లీ మీరందరూ పూర్తి వివరాలతో వస్తే మరల అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి, విషయాలను పరిధిలోకి తీసుకున్న తర్వాతే జిల్లాలను ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. 31జిల్లాలు ఏర్పడిన తరువాత ఆ జిల్లాల విస్తీర్ణం చూసినట్లైతే, అతి తక్కువ 5లక్షల జనాబా గల ఆసిఫాబాద్ కొమురంభీం జిల్లాగా ఏర్పాటు అయింది. హైదరాబాదు బ్రాండ్ ఇమేజ్ కాపాడాలని యదావిధిగా కొనసాగాలని కోరుకున్నప్పటికీ 45లక్షల మంది జనాభా ఉంది. విస్తీర్ణం దృష్ట్యా చూసినా ఎక్కడా సారూప్యత లేదు. అతి తక్కువ విస్తీర్ణం 1300 చదరపు కిలోమీటర్లలతో మేడ్చల్ జిల్లా ఏర్పడితే అత్యధికంగా భూపాలపల్లి 6,300 చదరపు కిలోమీటర్లతో జిల్లా ఏర్పడింది. అంటే చాలా వ్యత్యాసంతో జిల్లాలు ఏర్పడ్డాయి. జిల్లాల అంశం అసెంబ్లీలో చర్చకు వచ్చినప్పుడు, ఇప్పుడు తొందరేముంది? ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరగడానికి ఆస్కారముంది, అసెంబ్లీ సీట్ల పెరుగుదల తరువాత జిల్లాల విభజన చేసుకుందామని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. కానీ, అసెంబ్లీ సీట్ల పెరుగుదల అంశం కేంద్ర పరిధిలో ఉన్నప్పటికీ, అక్కడ కూడా అవకాశం లేదని ఈ మధ్య కాలంలో చెప్పడం జరిగింది. కానీ, ఈ మధ్య కాలంలోనే మరల ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ జిల్లాల విభజన నామకరణ విషయంలో చాలా డిమాండ్‌లు వచ్చాయి. ఏ విధంగా ఆసిఫాబాద్ జిల్లాను కొమురంభీం జిల్లాగా చేశారో అదే విధంగా మంచిర్యాలను కొండా లక్ష్మణ్ బాపూజీ జిల్లాగా చేయాలని, మానుకోటను సమ్మక్క సారక్క జిల్లాగా చేయాలని డిమాండ్లు వచ్చినప్పటికీ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదనే అసంతృప్తి అక్కడక్కడా కొనసాగుతోంది. నారాయణపేటకు సంబంధించి జిల్లా చేయడానికి అన్ని అవకాశాలు, చరిత్ర ఉన్నప్పటికీ, అన్ని పక్షాలూ డిమాండ్ చేస్తున్నప్పటికీ నారాయణపేట జిల్లాగా ఏర్పడలేదనే అసంత్రుప్తి ఉంది. ఈ విషయమై హైదరాబాదుకు వచ్చి ధర్నా కూడా చేయడం జరిగింది. ఆదివాసులు, గిరిజనులు ఉన్న ములుగు ప్రాంతం జిల్లాగా ఏర్పడాలని ఆకాంక్ష , డిమాండ్ ఉంది. ముఖ్యమంత్రి గారికి సంఖ్యా శాస్త్రం పట్ల అపారమైన నమ్మకం ఉంది కాబట్టి, 27 ఉన్న సంఖ్యను 31గా చేసారు కాబట్టి, నారాయణ పేట, ములుగు జిల్లాలు ఏర్పడినట్లైతే 33జిల్లాలు అవుతాయి. ముఖ్యమంత్రి గారికి అతి ప్రియమైన సంఖ్య 6 అని అంటున్నారు. జిల్లాలు ఏర్పడతాయనే ఆశాభావం ప్రజల్లో ఉంది కాబట్టి, తెలంగాణను సాధించుకున్నప్పటికీ జిల్లాను సాధించుకోలేకపోయామనే అసంతృప్తి ప్రజల్లో ఉంది కాబట్టి, ఆ రెండు జిల్లాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. హైదరాబాదులో 2 రెవెన్యూ డివిజన్లు మాత్రమే ఉన్నాయి. కాబట్టి కనీసం 4 రెవెన్యూ డివిజన్లుగా చేయాలి, 16 రెవెన్యూ మండలాలు మాత్రమే ఉన్నాయి, చిన్న చిన్న జిల్లాల్లో రెవెన్యూ మండలాల సంఖ్య ఎక్కువ ఉంది. హైదరాబాదుకు సంబంధించి ప్రభుత్వం తరఫు నుండి వాదన ఏమంటే హైదరాబాదులో రెవెన్యూకి సంబంధించిన పెద్ద పని లేదు కాబట్టి, రెవెన్యూ అవసరం లేదని చెప్పారు. హైదరాబాదులో రెవెన్యూ రికార్డులు సక్రమంగా లేకపోవడం వలన జీ.ఓ.59 ఆధారంగా తీసుకుని ప్రభుత్వం నుండి, రెవెన్యూ శాఖ నుండి అనేక బస్తీల ప్రజలకు నోటీసులు జారీ చేస్తున్నారు. ముషీరాబాదులోని దాదాపు మూడు వేల మందికి లక్షలు కడతారా, రెగ్యులరైజ్ చేసుకుంటరా లేదా మేము వాటిని స్వాధీనం చేసుకుంటాము, ఇళ్లు కూలగొడతామని నోటీసులు జారీ చేశారు. 60 నుండి 70 సంవత్సరాల నుండి ఉన్న కుమ్మర బస్తీ, గంగపుత్ర సంఘము వంటి చిన్న చిన్న బస్తీలకు నోటీసులు

జారీ చేస్తున్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో లక్షల కోట్ల రూపాయలు కట్టమని మా మీద జరిమానా ఎందుకు వేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్వయంగా హోం మంత్రిగారిని కూడా కలిసారు. వారు కూడా మాట్లాడతామని సానుకూలంగా చెప్పారు. 16 మండలాల వలన, రెవెన్యూ రికార్డులను సరి చేయకపోవడం వలన పేద ప్రజల బాధలను ఉప ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాను. హైదరాబాదులో రెవెన్యూ ప్రమేయం లేదు, రెవెన్యూ శాఖకు సంబంధం లేదు అనే విషయం వాస్తవం కాదు. హైదరాబాదు 45లక్షల జనాబాకు ఒక్క జిల్లాగా మాత్రమే కొనసాగుతుంది. అభ్యంతరం లేదు. కనీసం రెవెన్యూ మండలాల సంఖ్య పెంచండి. రెవెన్యూ రికార్డులను కూడా సెట్రైట్ చేయండి. పేద ప్రజల మీద ఆర్థిక భారం మోపి ఇబ్బంది పెట్టకండి. వారెక్కడా జీ.ఓ.59 క్రింద అప్లై చేయలేదు అయినా ఈ పరిస్థితి వచ్చింది కాబట్టి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. జిల్లాల విభజన పూర్తిగా సమగ్రంగా జరగాలంటే ఇప్పటికైనా ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయండి. ఇంకా ఒకట్రెండు జిల్లాల ఏర్పాటుకు ఆస్కారముందని ప్రజలకు ఇంకా ఆశలు ఉన్నాయి. జిల్లాల ఏర్పాటు 33కు ఆగిపోతుందా లేక ఏమవుతుందో తెలియదు. డిమాండులు ఏ రకంగా ఉన్నాయంటే ఈ గ్రామాలను ఆ మండలాల నుండి తీసేయమని, ఈ మండలాన్ని ఆ రెవెన్యూ డివిజన్ నుండి తీసేయమని, రెవెన్యూ మండలాన్ని అదనంగా చేయమని కోరుతున్నారు. ఇటువంటి డిమాండ్లతో 31 జిల్లాలు ఏర్పాటు అయ్యాయనే తృప్తి లేకుండా అసంతృప్తితో ఉన్నారు.

7.40 రా. అధ్యక్షా, ఒక రిటైర్డ్ హైకోర్టు జడ్జిగారిని, ఒక రిటైర్డ్ సుప్రీమ్ కోర్టు జడ్జి గార్లతో ఒక కమీషన్‌ను ఏర్పాటు చేసినట్లైతే బాగుంటుంది. అదే విధంగా వీరి నేతృత్వంలో శాస్త్రీయ పద్ధతిలో, రాజకీయ ప్రమేయం లేకుండా కొత్త జిల్లాల విభజన జరిగినట్టు భావించవచ్చని తెలియజేస్తున్నాను. ఈ విషయమై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను. నారాయణపేట, ములుగులను జిల్లాలుగా విభజిస్తే ప్రజలు సంతోషం హర్షం వ్యక్తం చేసే ఆస్కారం ఉంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు బషీరాబాద్ వద్ద ప్రజలకు ఇళ్ల విషయమై నోటీసులు ఇచ్చారన్నారు. ఆ నోటీసుల వల్ల ఎటువంటి ప్రభావం పడదు. ఎవరి ఇళ్లు కూలకొట్టరు. పట్టాలను రెగ్యులైజ్ చేసుకుంటామని కొంతమంది అప్లికేషన్లు పెట్టిన వారు, సమయాన్ని పొడిగించమని కోరినందున, సమయాన్ని పొడిగించడానికి వీలు లేదని నోటీసులిచ్చారు. కుమ్మర బస్తీ, గంగపుత్ర, జమిస్థాన్‌పూర్ ప్రాంతాలకు ఎటువంటి ప్రమాదం లేదు. ఈ విషయమై కలెక్టరుతో మాట్లాడాను.

డా.కె.లక్ష్మణ్: అధ్యక్షా, అక్కడ నివసించే వారికి నోటీసులు ఇచ్చి, ఏమి జరగదని, బాధ్యతల్ని అధికారులపై వదిలిపెట్టడం ఏ మాత్రం సబబు కాదు, మంచిది కాదని తెలియజేస్తున్నాను. అక్కడ నివసించే ప్రజలు కష్టపడి వారు ఇళ్లు కట్టుకున్నారు. ఏ పార్టీ ప్రభుత్వం వచ్చినా వారికి ఇబ్బందులు లేకుండా రెవెన్యూ శాఖ తరపు నుంచి ఆ రికార్డులను సెట్‌రైట్ చేయాలని, ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కారం జరిగే విధంగా చూడాలని, ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ గొంగడి సునీత (ఆలేరు): అధ్యక్షా, ప్రభుత్వానికి జిల్లాల విషయమై ప్రజల వద్ద నుండి లక్ష నివేదికలు రావడం వల్ల గౌరవ ముఖ్య మంత్రి గారు కొత్త జిల్లాల ఏర్పాటు, కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాల ఏర్పాటును స్వీకరించి, గౌరవించి అమలు పరిచినందుకు సంతోషిస్తున్నాను. డిసెంట్రలైజేషన్ ద్వారా గుడ్ గవర్నెన్స్‌ని అందించే ఉద్ధేశంతో ప్రతిపాదనలను తీసుకరావడం మంచి విషయం. కొత్త 31జిల్లాలను ఏర్పాటు చేయడం, 44 కొత్త మండలాలను ఏర్పాటు చేయడం సంతోషకర విషయం. గతంలో నా నియోజక వర్గం నుంచి జిల్ల హెడ్ క్వార్టర్‌కు వెళ్లాలంటే దాదాపు 100 నుంచి 200కిలోమీటర్లు ప్రయాణం చేయవలసిన పరిస్థితి ఉండేది. రాజపేట మండలం నుంచి నల్గొండ జిల్లా హెడ్‌క్వార్టరుకు వెళ్లాలంటే 120కి.మీలు ప్రయాణించవలసి వచ్చేది. యాదగిరి గుట్ట నుంచి నల్గొండ మరియు ఆలేరు నుంచి ప్రయాణించాలంటే 100కి.మీ.లు ప్రయాణించవలసి వచ్చేది. కలెక్టరేట్ పరిధిలో, పోలీసు శాఖకు సంబంధించిన విషయంలో కాని, రెవెన్యూ శాఖకు సంబంధించిన విషయంలో చిన్న సమస్య వచ్చినా కాని వంద కిలోమీటర్లు ప్రయాణం చేయవలసిన పరిస్థితి ఉండేది. ముఖ్యమంత్రి గారి మంచి ఉద్దేశంతో పరిపాలన సౌలభ్యం కోసం 60కి.మీ.ల దూరంలో ఒక జిల్లా కేంద్రం ఉండాలన్న ఆలోచనతో కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారు.

నా నియోజకవర్గంలో ఉన్న గుండాల మండలాన్ని జనగామ జిల్లాలో కలిపారు. జనగామ జిల్లాలో 5,90,000 జనాభా ఉన్నారు. కనుక గుండాల మండలంలో కేవలం 30వేల జనాభా మాత్రమే ఉంది. ఇక్కడ నివసిస్తున్న వారికి ఆరోగ్య సమస్యలు వస్తే కొడకండ్లకు వెళ్లడానికి రోడ్డు కూడా లేదు. జనగామ కొన్ని కార్యాలయాలు, నగరాలపల్లిలో కొన్ని కార్యాలయాలు, స్టేషన్ ఘన్‌పూర్‌లో కొన్ని కార్యాలయాలు ఉండడం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. కనుక అన్ని

పార్టీలు ఏకకంఠంతో గుండాల మండలాన్ని యాదాద్రి జిల్లాలోనే కొనసాగించాలని కోరుతున్నారు. కనుక ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. గతంలో నల్గొండ జిల్లాలో 59మండలాల్లో, కొత్త వాటిగా 58 మండలాలను మార్చారు. కాని ఈ ఒక్క జిల్లాను వదిలివేశారన్న ఆవేదన అక్కడి ప్రజల్లో ఉంది. కనుక ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్.రాజేందర్ రెడ్డిః అధ్యక్షా, పాలన మరియు ప్రభుత్వ స్కీముల్ని పారదర్శకంగా ప్రజలకు అందించాలనే ఉద్ధేశంతో చిన్న జిల్లాలుగా ఉంటే, వీటిని బాగా నిర్వహించుకోవచ్చన్న ఉద్ధేశంతో కొత్త జిల్లాల ఏర్పాటు కార్యక్రమాన్ని చేపట్టిన గౌరవ ముఖ్య మంత్రి గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. పదిజిల్లాలుగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 31జిల్లాలుగా చేయడం జరిగింది. గతంలోమహబూబ్‌నగర్ ఎమ్‌పిగా ఎంపికైన కెసిఆర్ గారు, కేంద్రంలో గల పార్టీతో పోరాడి వారి మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. కానీ మేము "వడ్డించే వాడు, మావాడైతే ఎక్కడ కూర్చుంటే ఏమవుతుంది " అని అనుకునే వాళ్లము. గద్వాల్, నాగర్‌కర్నూల్, వనపర్తిలను జిల్లాలుగా చేశారు. మాకు అభ్యంతరం లేదు. మహబూబ్ నగర్‌లోని నారాయణపేటను జిల్లా చేయాలని ప్రజలందరి ఆకాంక్ష తప్పకుండా ఇది జిల్లా అవుతుందని భావించాము. నారాయణపేట పాత మహబూబ్ నగర్ జిల్లాలోనే రెండో అతి పెద్ద రెవెన్యూ డివిజన్ మరియు జనాభా పరంగా కాని, రెవెన్యూ కలెక్షన్ పరంగా మరియు అన్నిటి కన్నా ఓల్డెస్ట్ మున్సిపాలిటీ అని తెలియజేస్తున్నాను. కొడంగల్, మక్తల్, నారాయణపేట ఈ మూడు నియోజక వర్గాలను కలుపుకుంటే దాదాపుగా 14మండలాలున్నాయి, దాదాపు 9లక్షల జనాభా ఇక్కడ ఉంది. మక్తల్, కొడంగల్‌లను కలిపి నారాయణపేటను జిల్లాగా చేస్తే బాగుంటుంది. ఈ జిల్లాకు "జిల్లా ఆసుపత్రి" కావాలని కోరిన వెంటనే ముఖ్యమంత్రి గారు ఈ రోజు తదాస్తు అన్నారు. పాలమూరు, రంగారెడ్డి నుంచి నారాయణపేటకు తాగునీరు ఫస్ట్ ఫేజ్‌లో నీళ్లు అందించమని అడిగినందున వారు ఫస్ట్ ఫేజ్‌లోనే నీరు అందించారు. రోడ్లు కావాలని అడిగినందున, రోడ్లను వేయించారు. మా జిల్లాలో మూడు రెసిడెన్షియల్ పాఠశాలలను ఇచ్చారు. మా ముఖ్యమంత్రి గారు మనసున్న మారాజు. ప్రతి పక్షాలు కేవలం వారి కోసమే స్టైక్‌లు చేస్తూ, ఇటువంటి విషయాలపై మాపై బురద జల్లుతారు కానీ, ఏ రోజు ప్రజల కోసం ఏమి అడగడం లేదు. పాలక పక్షంలో మేము ఉండి జిల్లాల కోసం రాజీనామాలు కూడా చేశాము. నారాయణపేటను జిల్లా చేయాలని కోరుకుంటున్నాను. కనుక ముఖ్యమంత్రి గారు మా మీద దయ ఉంచి దీనిని జిల్లాగా చేస్తే మా ప్రజలు రుణపడి ఉంటారని తెలియజేస్తూ ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

7.50 రా.

శ్రీ దాసరి మనోహర్ రెడ్డి (పెద్దపల్లి): అధ్యక్షా, జిల్లాల పునర్వ్యభజన చర్చలో పాల్గొనటానికి అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఉద్యమ నాయకుడుగా తెలంగాణ ప్రాంతం అనువణువు తెలిసిన వ్యక్తిగా ఏ ప్రాంతం ఎక్కడ ఉండాలి, ఆ ప్రాంతంలోని వనరులు ఎటువంటివి వాటి ద్వార అభివృద్ధి ఎలా జరుగుతుందో ఆలోచించుకొని ఈ జిల్లాల పునర్విభజన చేయడం జరిగింది. గతంలో ఉన్న జిల్లాలకు అనుగుణంగా 21 జిల్లాలను, 25 రెవెన్యూ డివిజన్లలను,125 కొత్త మండలాలను ఏర్పాటు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. జిల్లాల ఏర్పాటు విషయంలో మనం ఇప్పటికే కొంత ఆలస్యం చేశాము. ఎందుకంటే ఇతర రాష్ట్రాలలో చాలా చిన్న జిల్లాలను ఏర్పాటు చేసుకొని అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందడానికి వారు ప్రాతిపదికను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని పరిపాలనను ప్రజల ముందుకు తీసుకొని రావాలి. ప్రజలకు సౌలభ్యం ఏర్పడాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు గొప్ప ఆలోచనతో ఈ జిల్లాలను ఏర్పాటు చేశారు. కరీంనగర్ జిల్లాలో ఒకవైపు నుంచి మరోవైపుకు వెళ్లాలంటే దాదాపు 200కిమీలు వెళ్లవలసి ఉంటుంది. కరీంనగర్ జిల్లా నుంచి ముత్తునూరు, నీలంపల్లి వెళ్లాలంటే దాదాపు 160కిమీలు వెళ్లవలసి ఉంటుంది. దాదాపు అక్కడున్న 30శాతం ప్రజలు ఇంకా కరీంనగర్ పట్టణాన్ని చూడలేదు. జిల్లా కేంద్రాన్ని వారి ముందుకు తీసుకుపోవడం వలన వారు అత్యంత సంతోషంగా ఉన్నారు. ఇప్పుడు వారు నేరుగా జిల్లాకలెక్టర్‌గారిని, డిసిపిగారిని, ఇతర జిల్లా అధికారులను కలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రజలందరూ వారివారి సమస్యల పట్ల అవగాహన కలిగి ఏ సమస్య వచ్చినా, వెంటనే కలెక్టర్ ఆఫీసుకు వెళ్లి అధికారులను కలుసుకొని తమ సమస్యలను చెప్పుకుంటున్నారు. పరిపాలన సక్రమంగా సాగి ప్రజలకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ఈ జిల్లాలను ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా పెద్దపల్లి జిల్లాను ఏర్పాటు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా ప్రాంతం పారిశ్రామికంగా, వ్యవసాయకంగా రెండు రకాలుగా అభివృద్ధి చెందాలనే ఆలోచనతో వారే స్వయంగా ఈ జిల్లాను ఏర్పాటు చేశారు. ఈ జిల్లా ఏర్పాటును మనస్ఫూర్తిగా నేను సమర్థిస్తూ, నాకు మాట్లాడటానికి అవకాశం

ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: తెలంగాణ జిల్లాల ఏర్పాటు చట్టం 1974 సవరించుటకై ప్రవేశపెట్టిన బిల్లు మీద మాట్లాడటానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రధానంగా మొదటినుంచి 10 జిల్లాలు ఉన్న తెలంగాణలో అదనపు జిల్లాలు చేస్తామని ముఖ్యమంత్రిగారు ఎన్నికల సమయంలో చెప్పడం జరిగింది. ఈ జిల్లాల ఏర్పాటు క్రమంలో మొట్టమొదట అధికారులు కమిటీని ఏర్పాటు చేశారు. మంత్రి వర్గ ఉపసంఘాన్ని కూడా ఏర్పాటు చేశారు. మంత్రి వర్గ ఉపసంఘం సమావేశం ఏర్పాటు చేసి ప్రజాప్రతినిధుల సలహాలను అడిగినప్పుడు మేము ఒక్కటే సమాధానం చెప్పాను. పరిపాలన అవసరాల కోసం ప్రజల సౌకర్యం కోసం నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఏ విధివిధానాల ప్రకారం తీసుకుంటున్నారో ఆ గైడ్‌లైన్స్‌ను మాకు ఇస్తే ఆ ప్రకారం మేము సలహాలు సూచనలు ఇస్తామని చెప్పాము. అప్పుడు వాటిని మాకు అందుబాటులోకి తీసుకొని రాలేదు. మాకున్న సమాచారం మేరకు మండలాలను, రెవెన్యూ డివిజన్లను జిల్లాలను పునర్‌వ్యవస్థీకరించారు. ముఖ్యమంత్రిగారు రెండుమూడు సందర్భాలల్లో గ్రామీణ ప్రాంతాలలో 35వేల జనాభా ప్రాతిపదికన కొత్త మండలాలను ఏర్పాటు చేస్తామని, పట్టణ ప్రాంతాల్లో 50వేల జనాభా ప్రాతిపదికన కొత్త మండలాలను ఏర్పాటు చేస్తామని చెప్పడం మేము పత్రికలల్లో ప్రసార సాధనాల్లో చూశాము. వారు తీసుకున్న నిర్ణయాల్లో నియమనిబంధనలు పాటించడం ఎక్కడా కనిపించలేదు. ఉదాహరణకు కొల్లాపూర్ నియోకవర్గంలో పెద్దవెల్లి అనే మండలం 20781 జనాభాతో, జడ్చర్లలో ఊర్‌కొండ అనే మండలాన్ని 24 వేల జనాభాతో చేశారు. అంటే జనాభాను 35వేల ప్రాతిపదికన మండలాలు ఏర్పాటు చేయలేదు. నా కొడంగల్ నియోజకవర్గంలోనే ముద్దూరులో 67వేల జనాభా ఉన్నది. దౌతబాద్‌లో దాదాపు51వేల జనాభా ఉన్నది. ఈ రకంగా ప్రతిమండలంలో దాదాపుగా 60వేల జనాభా ఉంటే అదనపు మండలాలను ఏర్పాటు చేయమని మేము అడిగినా కూడా వాటిని పరిగణలోకి తీసుకోలేదు. నారాయణ్ పేట్ మండలంలో లక్షకు పైగా జనాభా ఉన్నది. ఈ రోజు మండలాల విభజన జనాభా ప్రాతిపదికన జరగలేదు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కూడా మండలాలను, జనాభాను ప్రాతిపదికగా తీసుకొని చేయలేదు. జిల్లాలను తీసుకుంటే ఈ రోజు జిల్లాలు కూడా మనకు జనగామ సిరిసిల్ల, ఆసిఫాబాదు, 5,40,000 జనాభాతో జిల్లాలు ఉంటే మేడ్చల్, మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలో 25లక్షలుపైగా జనాభా ఉన్నది. హైదరాబాద్ జిల్లాలో దాదాపు 40లక్షల జనాభా ఉన్నది. ఎందుకు ఈ వివరాలు చెబుతున్నానంటే జనాభా ప్రాతిపదికన మండలాలు ఏర్పాటు జరగలేదు, రెవిన్యూ డివిజన్ల ఏర్పాటు జరగలేదు, జిల్లాల ఏర్పాటు జరగలేదు. ఈ విషయంలో పూర్తి స్థాయిలో మాకు అభ్యంతరం ఉంది. ఎన్నికల మ్యానిఫెస్టోలో 24 జిల్లాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రిలిమినరి నోటిఫికేషన్‌లో 27 జిల్లాలకు నోటిఫికేషన్ ఇచ్చారు. చివరగా 31 జిల్లాలు వచ్చాయి. నా నియోజక వర్గానికి సంబంధించి దౌతాబాద్ బొమరాస్‌పేట్, కొడంగల్ మూడు మండలాలను ప్రిలిమినరీ నోటిఫికేషన్‌లో మహబూబ్‌నగర్ జిల్లాలో పాత జిల్లాలను అలాగే ఉంచుతున్నామని ఇచ్చారు. చివరకు వచ్చేసరికి మూడు మండలాలను తీసి వికారాబాద్‌ను జిల్లాగా చేశారు. ఈ రోజుకు అక్కడ ఉద్యమాలు జరుగుతున్నాయి. సడన్‌గా వికారాబాద్‌ను జిల్లాగా చేయడం వల్ల స్థానికంగా చాలా విపరీతమైన పరిస్థితులు వచ్చాయి. అందులో రెండు ఉదాహరణలు చెబుతాను. బొమరాస్‌పేట్ మండలంలో పోలేపల్లి, హకీంపేట్ అనే గ్రామాలున్నాయి. వాటిని కోస్గి మండలానికి మార్చారు. అక్కడున్న ప్రజలు ఇబ్బందిపెట్టారు. మమ్మల్నీ అడగకుండా అక్కడ ఎందుకు వేశారు. బొమరాస్‌పేట్‌లో ఉంచండి అని అడిగారు. వారిని ఎక్కడా ఉంచకుండా నారాయణ్ పేట్ మండలంలో వేశారు. ఇవాళ వారికి రేషన్ కూడా ఇవ్వడం లేదు. గ్రామాలను తొలగించి ప్రక్కన ఉన్న మండలంలో వేస్తే మనం అర్థం చేసుకోవచ్చును కానీ, సుదూరాన ఉన్న నారాయణ్ పేట్‌మండలంలో వేయడం వలన అక్కడున్న పరిస్థితులు ఏ రకంగా ఉన్నాయో ఒక్కసారి అర్థం చేసుకోండి.

8.00 రా.

నేను కష్టాలు చెబుతున్నాను. జనాభా ప్రాతిపదికను తీసుకోనందున కొత్త జిల్లాల చర్చలు, డిమాండ్లు వస్తున్నాయి. నారాయణ్ పేట్ జిల్లా ఓల్డ్‌రెవెన్యూ డివిజన్. మొదట నుంచి అక్కడ చాలా డిమాండ్ ఉంది. కొడంగల్ జిల్లా నియోజక వర్గాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసి అదనపు మండలాలను ఏర్పాటు చేసి నారాయణ్ పేటను కొత్త జిల్లాగా ఏర్పాటు చేయమని అడిగాము. మేమంతా మద్దతిచ్చాము, కానీ వాటిని పరిగణనలోకి తీసుకోలేదు. గిరిజన జిల్లా కోసం ములుగు జిల్లాలో చాలా రోజులుగా ఉద్యమాలు జరుగుతున్నాయి. అయినా ముందుకు రాలేదు. ఖమ్మం జిల్లాలో ఉన్న సత్తుపల్లి మీద కూడా చర్చ ఉన్నందున దాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఈనాడు ఈ జిల్లాల నిర్ణయం తీసుకోవడంతో రెండు ప్రధానమైన అంశాలలో గందరగోళమైన పరిస్థితి ఉన్నందున ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

ఈ నిర్ణయం వల్ల 5వ షెడ్యూల్లో ఏవైతే గిరిజన ప్రాంతాలున్నాయో వాటిని మైదాన ప్రాంతాలలోకి తీసుకు వచ్చి కలపడం వల్ల ఈ 5వ షెడ్యూల్లో ఉన్న గిరిజన హక్కులకు భంగం కలిగే పరిస్థితి ఉంది. ఈ షెడ్యూల్ ఏరియాలో ఉండే ఉద్యోగాలను వంద శాతం అక్కడ ఉండే గిరిజనులకే ఇవ్వాలి. మండలాలను విడగొట్టి మైదాన ప్రాంతాల్లో కలపడం వల్ల వారికి 6 శాతం ఎస్.టి. రిజర్వేషన్ మాత్రమే వస్తుంది తప్ప ఆ ప్రాంతంలో రిక్రూట్ అయ్యే వంద శాతం రిజర్వేషన్‌కు వారు అర్హత కోల్పోతున్నారు. ఆ గిరిజన కొండ ప్రాంతాలలో ఉండే వారు మైదాన ప్రాంతాలలో ఉండే వారితో ఉద్యోగాలలో పోటీ పడలేరు కాబట్టి ఆ 5వ షెడ్యూల్లో ఉన్న ప్రాంతాలన్నింటిని కలిపి ప్రత్యేకంగా ములుగు జిల్లాను ఏర్పాటు చేయమని కోరుతున్నాము. ఈ 5వ షెడ్యూల్ నియమనిబంధనలను ఉల్లంఘించినందున ఎమ్.ఎల్.ఎ.లతో ట్రైబల్ అడ్వైజరీ కమిటీని వేయాలి. ఆ కమిటీ ఇచ్చే సూచన మేరకు గవర్నర్ గారి అనుమతితో 5వ షెడ్యూల్లో వచ్చే మండలాల పరిధులను మార్చి ఇతర జిల్లాల్లో కలపాలని రాష్ట్ర ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

జోనల్ వ్యవస్థకు సంబంధించి ఈనాడు 371డి ఆర్టికల్ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కొన్ని ప్రత్యేకమైన రక్షణలు కల్పించబడ్డాయి. వరంగల్ జిల్లా 5వ జోన్ లోను, నల్గొండ జిల్లా 6వ జోన్‌లోను ఉండడం వల్ల వరంగల్ నల్గొండ జిల్లాల మండలాలను కలగాపులగం చేయడం వల్ల జోనల్ వ్యవస్థకు భంగం కలిగే పరిస్థితి వచ్చింది. అదేవిధంగా తమరుండేది మెదక్ జిల్లా 6వ జోన్‌లోను ఆ ప్రక్కనున్న కరీంనగర్ జిల్లా 5వ జోన్‌లోను ఉన్నాయి, వీటిని మిక్సప్ చేయడం వల్ల జిల్లా స్థాయి ఉద్యోగాల రిక్రూట్‌మెంట్‌లో ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను ఉల్లంఘించిన వారవుతారు. రాజ్యాంగం ప్రకారం 5, 6 జోన్‌లకు రక్షణ కల్పించిన రాష్ట్రపతి పరిధిలో ఉండే అంశాలకు జిల్లాల ఏర్పాటులో భంగం కలిగినందున దయచేసి కోర్టుకు వెళ్లినా న్యాయస్థానాల పరిధిలో వీటన్నింటిని సమీక్షిస్తారు. శాసన సభలో వీటన్నింటి పట్ల జోనల్ వ్యవస్థ విషయంలో, షెడ్యూల్‌కు సంబంధించిన మండలాల విషయంలో, జనాభా ప్రాతిపదికన తీసుకోవాల్సిన కొత్త మండలాల విషయంలో సహేతుకంగా ఆలోచన చేసి కొత్తగా వచ్చిన డిమాండ్లు ఏవైతే ఉన్నాయో నారాయణ్‌పేట, సత్తుపల్లి, ములుగు జిల్లాల్లో వాటిని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ప్రజల అవసరాల కోసం పరిపాలనా సౌలభ్యం కోసం నిర్ణయం తీసుకోవాలంటే రిటైర్డ్ జడ్జ్ చేత కమీషన్ ఏర్పాటు చేయండి. ఎవరికీ అనుమానాలుండవు. ఈ రోజు జరుగుతున్న పరిణామాలను చూస్తే మంత్రి వర్గ ఉప సంఘమో, అధికారుల సంఘమో తీసుకున్న నిర్ణయాల మీద మాకు అనుమానాలు కలిగే అవకాశం ఉంది. రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోకుండా ప్రజల ప్రయోజనాలను పరిపాలనను దృష్టిలో పెట్టుకొని కమీషన్ ఏర్పాటు చేసి మేము లేవనెత్తిన సమస్యలన్నింటినీ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని నిర్ణయం తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ గంప గోవర్ధన్ రెడ్డి (కామారెడ్డి): తెలంగాణ జిల్లాల ఏర్పాటు చట్ట సవరణ బిల్లును బల పరుస్తూ, నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వం చేరువ కావాలి, సామాన్యుడి దగ్గరకే ప్రభుత్వం రావాలనే మంచి ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు గారు ఈ జిల్లాల మరియు మండలాల రెవెన్యూ డివిజన్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా కామారెడ్డి జిల్లా ప్రాంత ప్రజల్లో ఉన్న చిరకాల వాంఛను గౌరవ ముఖ్య మంత్రి గారు నెరవేర్చినందుకు ఆ ప్రజల తరఫున కృతజ్ఞతలు చెబుతున్నాను.

భారతదేశంలోని రాష్ట్రాల పరిస్థితి చూస్తే భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలోని చాలా రాష్ట్రాలు జిల్లాలను ఏర్పాటు చేసుకున్నాయి. వెస్ట్ బెంగాల్, ఆంధ్ర ప్రదేశ్ ఈ రెండు రాష్ట్రాలే జిల్లాలను పెంచకుండా ఆ విధంగానే ఉన్నాయి. సిద్దిపేట విషయంలో గాని, మంచిర్యాల విషయంలో గాని నేను చిన్నగా ఉన్నప్పటి నుంచి వీటిని జిల్లాలుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ ఉంది. తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడ్డ తరువాత పరిపాలనా సౌలభ్యం కోసం, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాలని, అధికార యంత్రాంగం గాని, ప్రజాప్రతినిధులు గాని అతి దగ్గర నుంచి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను మానిటరింగ్ చేయడానికి వీలు పడుతుందనే ఉద్దేశంతో కొత్త జిల్లాలను, రెవెన్యూ మండలాలను ఏర్పాటు చేయడం జరిగింది. 2, 3 లక్షల కుటుంబాల్లో సుమారు 10 లక్షల జనాభా ఉంటుంది. ప్రజాప్రతినిధులుగా చాలా సంవత్సరాల నుంచి ఇక్కడున్న వాళ్లున్నారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల నుంచి లబ్ది పొందిన వారే రెండు, మూడు సార్లు తిరిగి లబ్ది పొందుతున్నారు తప్ప మిగతా వారు లబ్ది పొందడం లేదు.

చిన్న జిల్లాల వల్ల జిల్లాలో రెండు నుంచి మూడు లక్షల కుటుంబాలు మాత్రమే ఉండే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం గాని, కలెక్టర్లు గాని ఈ సంవత్సరంలో ఇంత మందికి సంక్షేమ కార్యక్రమాలు అందాయని వచ్చే సంవత్సరం మిగతా వారికివ్వాలని దగ్గరగా మానిటరింగ్ చేసే అవకాశం ఉంటుంది.

ఉదాహరణకు కామారెడ్డి జిల్లా ఏర్పడిన తరువాత జిల్లా కలెక్టర్ గారు పోచారం శ్రీనివాస్ రెడ్డి గారి నియోజక వర్గంలో భైరవపూర్ గ్రామానికి ఈ రెండు నెలల పది రోజుల్లోనే 5 సార్లు వెళ్లడం జరిగింది. చిన్న జిల్లా వల్ల తక్కువ ఏరియా ఉంటుంది కాబట్టి అక్కడ జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయో మానిటరింగ్ చేయడానికి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లడానికి అవకాశం ఉంటుంది. రిజల్ట్స్ కూడా కనిపిస్తున్నాయి.

రాష్ట్ర వ్యాప్తంగా లక్ష పైన విజ్ఞప్తులు వచ్చినా అందరూ తృప్తి పడే విధంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. 99 శాతం ప్రజలు ఆమోదించే విధంగా ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నందుకు గాను వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అక్కడక్కడ టెక్నికల్ సమస్యలు కూడా రావడం జరిగింది. ఉదాహరణకు దోమకొండ పాత మండలంగా ఉంటే దాన్ని బీబీపేటగా కొత్త మండలాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ తుజాల్‌పూర్ మరియు జనగామ అని రెండు గ్రామ పంచాయితీలున్నాయి. తుజాల్‌పూర్ గ్రామ పంచాయితీలో ఆమ్లెట్ విలేజ్ షేర్ బీబీపేట ఉంది. ఆ షేర్ బీబీ పేటలో కూడా రెవెన్యూ విలేజ్ ఉంది. జనగామ గ్రామ పంచాయితీలో కూడా సీతారామపల్లె అనే ఒక రెవెన్యూ విలేజ్ ఉంది. షేర్‌బీబీపేట విలేజ్‌ను, జనగామ గ్రామ పంచాయితీలోని సీతారామపల్లె రెవెన్యూ విలేజ్‌ను దోమకొండ పాత మండలంలో ఉంచడం జరిగింది. గ్రామ పంచాయితీలు ఇక్కడ, రెవెన్యూ విలేజ్‌లను అక్కడ ఉంచడం లాంటి చిన్న చిన్న సమస్యలున్నందున వాటిని సవరించాలని కోరుతూ, కొత్త జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్‌లను ఏర్పాటు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి కామారెడ్డి ప్రజలందరి తరుపున కృతజ్ఞతలు తెలుపుతూ ఈ బిల్లును మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను.

8.10 రా. శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి (జనగాం): అధ్యక్షా, జనగాంను జిల్లాను చెయ్యాలని చాలా కాలం నుండి ఉన్న వాంఛ, కోరిక. నిజాం కాలం నుండీ జిల్లా చెయ్యాలని ప్రణాళికలు రూపొందించబడి మళ్లీ వెనక్కి వెళ్లడం జరిగింది. తరువాత కూడా మళ్లీ జిల్లా చెయ్యాలని అనుకున్నారు, దానికి సంబంధించిన ఆధారాలను కలెక్టర్‌కు సమర్పించడం జరిగింది. నాటి కలను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి గారికి మా జనగాం జిల్లా ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా జనగాం జిల్లాలో వరంగల్ జిల్లా కలిసింది. కొంతమందికి అసంతృప్తి ఉండడం సహజం. పరిపాలన అందుబాటులోకి వచ్చినందుకు జిల్లాకు సంబంధించిన ప్రతి గ్రామం, మండలం నుండి ప్రజలు సంతోషాన్ని వెలిబుచ్చుతున్నారు. మండలాలు విభజించబడ్డాయి. నా నియోజకవర్గంలో రెండు కొత్త మండలాలు విభజించబడ్డాయి. నర్మద, చేర్యాల మండలాలు విభజించబడ్డాయి. కొమరవెల్లి మండలం కూడా ఏర్పడింది. జిల్లాల విభజనలో కూడికలు, తీసివేతలు జరిగాయి. మంత్రివర్గ ఉపసంఘాన్ని వేయడం జరిగింది. ఎవరెవరికి ఏం కావాలి, ఆ ప్రాంతాల ప్రాముఖ్యత ఏమిటి వంటి విషయాలు ఉపసంఘం చర్చించింది. ఆ పర్యవసానమే జనగాం జిల్లా రూపకల్పన జరిగింది. ఉపసంఘం క్లియర్‌గా ప్రభుత్వానికి నివేదికనిచ్చింది. జనగాం నుండి రోజుకు అయిదారు వేల మంది ప్రజలు హైదరాబాదుకు వస్తుంటారు. జనగాంలో ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగే విధంగా డిమాండ్ పెట్టినప్పటికీ కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగడం లేదు. ఇప్పుడు జిల్లా అయిన కారణంగా ఎక్స్‌ప్రెస్‌లు ఆగడానికి రైల్వే అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఎంప్లాయిస్‌కి మంచి సౌకర్యాలు ఏర్పడ్డాయి. ఫార్మాస్యూటికల్ కాలేజి, యూనివర్శిటీలకు సంబంధించి జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతారు. ప్రజల డిమాండ్‌లకు సంబంధించి జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తారు. ఇంకా అనేక విషయాలున్నాయి. సమయం లేదు. ఇంత బాగా జరుగుతుంటే రిటైర్డ్ జడ్జిలతో విచారణ జరిపించాలా అని నేను అడుగుతున్నాను. ఇన్ని జిల్లాలు చేసిన తరువాత, ఇన్ని సౌకర్యాలు వస్తున్న తరువాత దేని కోసం రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలా? జిల్లాను శాస్త్రీయంగా చేశారు, టెక్నికల్‌గా జరిగింది. అన్ని విషయాలు ఆలోచించే చేశారు.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య : అధ్యక్షా, జలగం వెంగళరావు, తుమ్మల నాగేశ్వర రావు, జలగం ప్రసాదరావు గారు వంటి హేమాహేమీలను అందించిన ప్రాముఖ్యత కలిగిన ప్రాంతం సత్తుపల్లి. సత్తుపల్లిని జిల్లా చేస్తారనే భావనతో ఉన్నాము. మా ప్రాంత ప్రజలు బయటకి వచ్చి ధర్నాలు చేయలేరు. 31 జిల్లాలు ఏర్పాటైన తరువాత సత్తుపల్లికి అన్యాయం జరిగిందనే భావన ప్రజలలో ఉంది. అందుకని అఖిలపక్షం తరుపున డెప్యూటీసీయం గారిని, కేటీఆర్ గారికి, సీఎస్ గారికి కలవడం జరిగింది. సత్తుపల్లి, అశ్వరావు పేట రెండు నియోజకవర్గాలు వైశాల్యం రీత్యా పెద్దవి. అక్కడ అన్ని సౌకర్యాలు ఉన్నాయి. కొత్త జిల్లాలలో కూడా లేని విధంగా మాకు సింగరేణి గనులున్నాయి, రైల్వే లైన్ రాబోతుంది, ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి, వ్యవసాయ యూనివర్శిటీ ఉంది. అన్ని విధాలా సత్తుపల్లికి అవకాశం ఉంది. ఇప్పుడు కూడా ఎన్ని జిల్లాలు చేస్తారో బిల్లులో లేదు. ఇంకా అవకాశం ఉంది. ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని ముఖ్యమంత్రి గారు ఇచ్చిన తరువాత, ఇంకా రెండు, మూడు జిల్లాల ప్రతిపాద ఉంది. కొంత మంది ట్రైబల్స్ ఆందోళన చెందుతున్నారు. మైదాన ప్రాంత

గిరిజనులకు, ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు మధ్య సంఘర్షణ జరుగుతోంది. ఐటీడీఏలను ఏ రకంగా విభజిస్తారు? షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్న కొన్ని ఆదివాసి గ్రామాలు మైదాన ప్రాంతంలోని జిల్లాకు వచ్చాయి. వాటిని ఏ రకంగా చేస్తారో డిప్యూటి సీయం గారు సమాధానం చెప్పాలని, జోనల్ వ్యవస్థపై కూడా ఏ రకంగా చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ చల్లా ధర్మారెడ్డి (పరకాల): అధ్యక్షా, 10 జిల్లాలను 31 జిల్లాలుగా చేసిన ముఖ్యమంత్రి గారి సాహసోపేతమైన నిర్ణయానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. వరంగల్ జిల్లా రూరల్‌లో ఉన్నటువంటి మేము, చివరి వరకూ కూడా అర్బన్, రూరల్ కలిసే ఉంటాయనే భావనతోనే ఉన్నాము. వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్ జిల్లాలను చేశారు. మా రూరల్ జిల్లాకు జిల్లా హెడ్‌క్వార్టర్ లేదు. వరంగల్ జిల్లాలో ఆరు తాలుకాలున్నాయి. వరంగల్‌లోని సెంబర్ వన్ తాలుకా పరకాల. పరకాల తాలుకా రెవెన్యూ డివిజన్ కాలేదు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని జిల్లాహెడ్ క్వార్టర్‌గా మార్చారు. మా పరకాలలో లక్షా పదివేల మంది జనాభా ఉన్నప్పటికీ రెవెన్యూ డివిజన్ కాలేదు. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లినప్పుడు వారు మాట ఇచ్చారు. పరకాల రెవెన్యూ డివిజన్ అవుతుందనే ఆశతో ఉన్నాము. దాన్ని మండలంగా చెయ్యాలి. పరకాల అర్బన్, రూరల్, ఆత్మకూర్, దామర, శాయంపేట ఆ విధంగా నాలుగు మండలాలను కలిపి రెవెన్యూ డివిజన్‌గా చెయ్యాలి. ఆ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తున్నారు. నేను పరకాలకు వెళ్లని పరిస్థితిలో ఉన్నాను.

8.20 రా. దానిని ఎన్నోసార్లు అడగడం జరిగింది. ఇప్పుడు మా ప్రాంత ప్రజలు పెద్దఎత్తున రెవెల్యూషన్ తీసుకొచ్చి ఉద్యమాలు చేస్తున్నారు. నేను పరకాలకు వెళ్లలేని పరిస్థితులున్నాయి. నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని రెక్వెస్ట్ చేసేదేమిటంటే తప్పనిసరిగా కొత్త జిల్లాలను ప్రకటించిన జి.ఓలలోనే తప్పనిసరిగా పరకాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు దసరా పండగరోజు జనగామ ప్రజలను, గద్వాల ప్రజలను పండగ చేసుకోమని చెప్పారు. నేను దసరా నుంచి ఈరోజు వరకు పండగ కూడా చేసుకోలేదు. రెవెన్యూ డివిజన్ చేయకపోవడం వలన చాలా ఇబ్బందులున్నాయి. వాస్తవానికి పరకాలను జిల్లా హెడ్‌క్వార్టర్ చేయాల్సి ఉన్నది. భూపలపల్లిని జిల్లాగా ప్రకటించారు. అది బొగ్గుబావిలో ఉన్నది. అక్కడ ఇండ్లు కూడా కట్టుకోలేని పరిస్థితి ఉన్నది. పరకాల మండలాన్ని భూపాలపల్లి జిల్లాలో కలిపినా పరకాలను జిల్లా హెడ్‌క్వార్టర్ చేస్తే బాగుంటుందని ఈ సభాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకవేళ ఆ విధంగా చేయలేని పరిస్థితి ఉండే తప్పనిసరిగా పరకాలను ఆర్డీఓగా ప్రకటించాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. విఠల్‌రెడ్డి (ముథోల్): అధ్యక్షా, ఈ బిల్లు చాలా హిస్టారిక్ బిల్లు. Historic decision taken by Hon'ble Chief Minister Sri K.Chandrasekhar Rao Garu. ఎందుకంటే మన తెలంగాణలో ప్రస్తుతం ఉన్న జిల్లాలను 31 జిల్లాలకు పెంచడం వలన లాభపడింది మా ముథోల్ నియోజకవర్గ ప్రజలని చెప్పక తప్పదు. ఎందుకంటే గతంలో జిల్లా విభజన కాకముందు మా ముథోల్ తాలూకా ప్రజలు ఆదిలాబాద్ జిల్లాకు వెళ్లాలంటే సుమారు 170 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వచ్చేది. కనీసం మూడు బస్సులు మారాల్సి ఉండేది. ఉదయం 5.00 గంటలకు బయలుదేరితే జిల్లాకు చేరుకోవడానికి మధ్యాహ్నం 3.00 గంటలు అయ్యేది. అప్పుడు ఏ ఆఫీసుకు వెళ్లినా సంబంధిత అధికారులు కూడా అందుబాటులో ఉండేవారు కాదు. కాబట్టి పేదప్రజలు ఏ పనిమీద ఆదిలాబాద్ వెళ్లినా సుమారు రెండు రోజులు అక్కడే ఉండాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు కొత్తగా నిర్మల్‌ను జిల్లాగా ప్రకటించినందున మాకు చాలా మేలు జరిగింది. కేవలం జిల్లానే కాకుండా రెవెన్యూ డివిజన్‌ను కూడా ఏర్పాటు చేశారు. బాసరను మండలంగా ఏర్పాటు చేశారు. ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న చిరకాల వాంఛ నెరవేరింది. గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా మంచి నిర్ణయం తీసుకున్నారు. దీనివలన ప్రజలకు అందరు అధికారులు అందుబాటులో ఉంటున్నారు. మారుమూల గ్రామాలలో ఎటువంటి సంఘటనలు జరిగినా అరగంటలోనే వెళుతున్నారు. అందువల్ల ఈ బిల్లును ఏకగ్రీవంగా సభ ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ ఆలీ:- అధ్యక్షా, చిన్న బిల్లుపై చాలా మంది సభ్యులు మాట్లాడారు.

بہت سے لوگوں نے بات کی ہے۔ رام موہن ریڈی صاحب، ڈاکٹر لکشمن صاحب، سنیتا میڈم، مدھوسدن ریڈی صاحب، منوہر ریڈی صاحب، ریونت ریڈی صاحب، گیتا گووردھن صاحب، ایم پادری ریڈی صاحب، وینکٹ ویریا صاحب، دھرما ریڈی صاحب اور ولی ریڈی صاحب نے بات کی۔ ہمارے سی ایم صاحب نے بہت کوشش کر کے بہت اچھے پلان کے حساب سے اضلاع بنایا۔ آپ جانتے ہیں کہ 57 سال میں ایک ہی ضلع یعنی رنگا ریڈی بنا تھا۔ سی ایم صاحب نے تلنگانہ بننے کے بعد خاص طور سے administration کو سدھارنے کے لئے، کیونکہ جب تلنگانہ میں 10 اضلاع تھے اس وقت روز ہمارے پاس اضلاع سے کئی سو لوگ آیا کرتے تھے اور کہتے تھے کہ ہمارے ساتھ ناانصافی ہو رہی ہے۔ پچھلے ایسے بہت سے لوگ آتے تھے مگر 31 اضلاع بننے کے بعد آج ایسے لوگوں کا آنا بہت کم ہو گیا۔ اگر چھوٹا ضلع ہے تو زیادہ سے زیادہ لوگ کلکٹر سے مل سکتے ہیں کلکٹر کے پاس وقت بھی ہوتا ہے۔ اسی طرح بہت سے اضلاع میں بہت سے اچھے کام ہو رہے ہیں۔ لوگوں میں جو ناانصافی کا احساس تھا وہ اب انصاف میں بدل چکا ہے۔ اضلاع بنانا کوئی آسان کام نہیں تھا۔ سی ایم صاحب نے تمام اپوزیشن لیڈروں سے اور دیگر تمام لیڈروں سے بھی discuss کیا اور اس کے علاوہ میں سمجھتا ہوں کہ وہ کم از کم

500-1000 گھنٹے تک exercise کرتے رہے کہ کوئی بھی ضلع ایسا نہ ہو کہ بڑا ہو جائے کوئی چھوٹا ہو جائے مگر جتنے اضلاع بنائے گئے یہ صرف آبادی کے حساب سے نہیں، بعض جگہ population یا گیا، بعض جگہ area کے حساب سے بنایا گیا۔ ڈاکٹر لکشمن صاحب نے کہا کہ ہمارے پاس حیدرآباد میں ریونیو ڈویژن ہونا چاہئے لیکن جو towns ہوتے ہیں وہاں پر کلکٹرس سے کام بہت کم ہوتا ہے District administration رہتا ہے اور بلدیہ والوں سے زیادہ سے زیادہ کام ہوتا ہے، ہمارے پاس دو ڈویژن ہیں۔ بہت سے لوگوں نے بہت سے اچھے اچھے مشورے دئے ہیں وہ تمام کے تمام نوٹ کئے گئے ہیں۔ ضرور آگے اس پر غور کیا جائے گا۔ ایک لاکھ سے زیادہ لوگوں نے ہمیں اپنے مشورے دئے۔ ان سب کو مدنظر رکھتے ہوئے ایک کمیٹی کے تحت اضلاع بنائے گئے ہیں۔ جب نئے اضلاع کی بات شروع ہوئی تو بہت سے لوگوں نے اپنی اپنی رائے دی۔ سب سے پہلے 21 اضلاع کی بات آئی، پھر 24 اضلاع کی بات آئی، پھر 28 اضلاع کی بات آئی اور بعد میں 31 اضلاع پر جا کر final ہوا۔ چھوٹے اضلاع بننے سے administration بہت اچھا ہو سکتا ہے۔ اس سے پہلے بہت زیادہ problems تھے۔ بہت سے لوگوں نے revenue districts کے بارے میں کہا۔ بہت سے لوگوں نے کمیشن کے بارے میں کہا، تمام کی رائے نوٹ کی گئی ہے۔ ہم اضلاع میں administration سدھارنے کے لئے اور جو ہماری عوام ہے خاص طور سے جو کسان ہیں ان کا mutation ہو، ان کو لون دینے کے بارے میں ہر چیز کے بارے میں کلکٹرس اچھی سے اچھی خدمت کر سکتے ہیں اور ہمارے کاشت کار آسانی سے کلکٹرس سے ملاقات کر سکتے ہیں۔ پہلا جتنا RDO divison تھا اس سے بھی چھوٹا ضلع کلکٹر ڈویژن بنا ہے۔ کسی جگہ 16 لاکھ ہے کسی جگہ 17 لاکھ ہے، حیدرآباد رنگاریڈی بلکہ اور محبوب نگر میں آبادی زیادہ ہے وہاں پر چھوٹے towns ہونے کی وجہ سے towns میں جہاں پر بلدیہ ہے وہاں پر جو لوگ administration دیکھ سکتے ہیں۔ لوگوں سے رائے لے کر ہی یہ اضلاع بنائے گئے ہیں۔ اس لئے میں ہمارے تمام بھائیوں کا شکریہ ادا کرتا ہوں جنہوں نے ہمیں اچھے اچھے مشورے دئے اور یہی گزارش کرتا ہوں کہ اس بل کو پاس کیا جائے تاکہ لوگوں کو اس سے فائدہ پہنچ سکے۔

MADAM DEPUTY SPEAKER: The question is :

"That the Telangana districts (Formation) Amendment Bill, 2016, be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 and 3, CLAUSE 1, ENACTING FORMULA AND TITLE**

MADAM DEPUTY SPEAKER: There are no amendments to the Clause 2 and 3, Clause 1, Enacting Formula and Title and they are before the House. The question is:

"That Clause 2 and 3, Clause 1, Enacting Formula and Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clause 2 and 3, Clause 1, Enacting Formula and Title were added to the Bill.

SRI MOHAMMED MAHMOOD ALI : Madam, I beg to move:

"That the Telangana districts (Formation) Amendment Bill, 2016, be passed ".

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Telangana districts (Formation) Amendment Bill, 2016, be passed ".

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

MADAM DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 10.00 am tomorrow.

(The House then adjourned at 8.23 pm to meet again at 10.00 am on Thursday, the 22nd day of December, 2016)

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of
Business in the Telangana  Legislative Assembly and Printed
at  Assembly Press, Public Gardens, Hyderabad.”